RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

17 వ వసంతంలోకి దిగ్విజయంగా

అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను..

తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణపత్రిక" కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8919586239

కరీంనగర్ | సంపుటి : 17 | సంచిక : 13 | ఎడిటర్ : బి. వెంకటేశం | శనివారం, ఏప్రిల్, 26, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-

## హైకోర్టులో సీఎం రేవంత్‌కు స్వల్ప ఊరట..

### దిగువ కోర్టు ఎదుట హాజరు నుంచి మినహాయింపు..



హైదరాబాద్,ఏప్రిల్,25, తెలంగాణ పత్రిక : 2024 లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీజేపీపై చేసిన వ్యాఖ్యలపై నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టు లో నమోదైన కేసును కొట్టేయాలని సీఎం రేవంత్ రెడ్డి క్వాష్ పిటిషన్ దాఖలు చేసిన విషయం విదితమే. అదేవిధంగా హైకోర్టులో తాను దాఖ లు చేసిన క్వాష్ పిటిషన్‌లో తుది తీ ర్పు వెలువడే వరకు దిగువ కోర్టు ఎదుట హాజరు నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరారు. ఈ నేపథ్యంలో నే ఆయన పిటిషన్‌పై విచారణ చేపట్టిన ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. రేవంత్ అభ్యర్థన మేరకు నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టు విచారణకు వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు ఇస్తున్నట్లుగా పేర్కొంది. ఇక ప్రజాప్రతినిధుల కోర్టు విచారిస్తున్న కేసుపై స్టేకు నిరాకరించింది. కేసులో తదుపరి విచారణను జూన్ 12కు వాయిదా వేస్తున్నట్లుగా పేర్కొంది.

## జమ్మూ కశ్మీర్‌లో ఎన్‌కౌంటర్..

ఏప్రిల్ 25:బండిపోరా :జమ్మూ కాశ్మీర్‌లోని బండిపోరా జిల్లాలో ఉగ్రవాదులు, భద్రతా దళాల మధ్య జరిగిన ఎన్‌కౌంటర్‌లో లష్కరే తోయిబాకు చెందిన ఒక టాప్ కమాండర్ హతమయ్యాడు. లష్కర్ ఉగ్రవాది అల్తాఫ్ లాలిని భద్రతా దళాలు మట్టుబెట్టాయి. శుక్రవారం ఉదయం నుంచి బండి పోరాలో ఎన్‌కౌంటర్ కొనసాగుతోంది. బండిపోరా జిల్లాలో ఉగ్రవాదులు సంచరిస్తున్నారనే సమాచారం అందడంతో భద్రతా దళాలు కార్డన్ సెర్చ్ ఆపరేషన్ చేపట్టాయి. దాగి ఉన్న ఉగ్రవాదులు భద్రతా దళాలపై కాల్పులు జరపడంతో సెర్చ్ ఆపరేషన్ ఎన్‌కౌంటర్‌గా మారింది. ఈ ఎన్‌కౌంటర్‌లో ఒక ఉగ్రవాది గాయపడ్డాడు. ఇద్దరు భద్రతా సిబ్బంది కూడా గాయపడ్డారు. పహల్గామ్ ఉగ్రవాద దాడి తర్వాత, జమ్మూకశ్మీర్‌లో భద్రతా దళాలు, ఏం సాధించారు.. 78 వేల సంవత్సరాలైనా మిల్లీమీటర్ భూమిని లాక్కోలేరు: గవాస్కర్కాగా.. గురువారం తెల్లవారుజామున, ఉధంపూర్‌లోని డూడు బసంత్‌గఢ్‌లో భద్రతా దళాలు కొంతమంది ఉగ్రవాదులను చుట్టుముట్టాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో ఒక ఆర్మీ హవల్దార్ అమరుడయ్యాడు.

# హైదరాబాద్‌లో హై అలర్ట్...

### భాగ్యనగరంలో కొనసాగుతోన్న కట్టుదిట్టమైన భద్రత

హైదరాబాద్,ఏప్రిల్,25, తెలంగాణ పత్రిక : భాగ్యనగరంలో హై అలర్ట్ కొనసాగుతోంది. జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి నేపథ్యంలో హైదరాబాద్‌లో ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. పాతబస్తీలోని చార్మినార్ వద్ద లా అండ్ ఆర్డర్ పోలీసులతో పాటు రాపిడ్ యాక్షన్ ఫోర్స్‌తో భద్రతను పర్యవేక్షిస్తున్నారు. నల్ల రిబ్బన్లు ధరించి ప్రార్థనలకు హాజరవ్వాలని ముస్లింలకు ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ పిలుపునిచ్చారు. చార్మినార్ మక్కా మసీద్ వద్ద ముస్లింల ప్రార్థనలు ప్రారంభంకానున్నాయి. ఈక్రమంలో చార్మినార్ వద్ద భద్రతను సౌత్ జోన్ డిసిపి స్నేహ మిశ్రా పర్యవేక్షిస్తున్నారు. మరోవైపు.. పహల్గామ్ ఉగ్రదాడికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తు తున్నాయి. అమాయకుల ప్రాణాలు తీసిన ఉగ్రవాదులను అంతమొ ందించాలంటూ డిమాండ్లు వినిపిస్తున్నాయి. ఈ ఉగ్రదాడుల్లో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు న్యాయం చేయాలంటూ దేశ వ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో నిరసనలు చేపడుతున్నాయి. అలాగే హైద రాబాద్‌లోని బేగంబజార్లోని వ్యాపారస్తులు నిరసన చేపట్టారు. పహెల్గామ్ టెర్రరిస్ట్ దాడికి నిరసనగా మధ్యాహ్నం వరకు బేగంబజార్ బంద్‌కు బేగంబజార్ వ్యాపారస్తులు పిలుపునిచ్చారు.

### ముమ్మరంగా తనిఖీలు

### పాతబస్తీలోని చార్మినార్ వద్ద లా అండ్ ఆర్డర్ పోలీసులతో పాటు రాపిడ్ యాక్షన్ ఫోర్స్‌తో భద్రత



టెర్రరిస్టుల చిత్ర పటాలను దహనం చేసి పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వ్యాపారస్తులు భారీగా ర్యాలీ నిర్వహించారు. పాకిస్థాన్ ఎన్ని కవ్వింపు చర్యలు చేసిన భారత్ భయపడే ప్రసక్తే లేదన్నారు. ప్రధాని మోడీకి భారత ప్రజలు అండగా ఉంటారని బేగంబజార్ వ్యాపారస్తులు తెలిపారు. దాడికి పాల్పడిన వారిపై అతి త్వరలో భారత్ ప్రతీకారం తీసుకుంటుందని నమ్మకం ఉందన్నారు. దాడిలో మృతి చెందినర్యాలీగా వ్యాపారస్తులు శ్రద్ధాంజలి ఘటించారు.

## నీళ్లు ఆపేస్తే.. మీ అంతు చూస్తాం..

### కశ్మీర్ నదుల్లో హిందువుల రక్తం పారిస్తాం...

### యుద్ధం మొదలు పెడతాం

### నీళ్లు ఆపేస్తే .. శ్వాస ఆపేస్తాం...

### వరల్డ్ మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాది, లష్కరే తోయిబా చీఫ్ హాఫీజ్ సయీద్



ఇస్లామాబాద్,ఏప్రిల్,25: నీళ్లు ఆపేస్తే మోదీ శ్వాస ఆపేస్తాం. కశ్మీర్ నదుల్లో హిందువుల రక్తం పారిస్తాం. యుద్ధం మొదలు పెడతాం. మీ అంతు చూస్తాం" అంటూ వరల్డ్ మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాది, లష్కరే తోయిబా చీఫ్ హాఫీజ్ సయీద్ సంచలన వ్యాఖ్యలు చేశాడు. పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్‌లో జరిగిన సభలో అతడు ఈ తీవ్ర వ్యాఖ్యలు చేశాడు. ఐతే సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియో చాలా ఏళ్ల కాలం నాటిదని అధికారులు ధ్రువీకరించారు. జమ్మూ కాశ్మీర్ పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత భారత్ పాకిస్తాన్ మధ్య యుద్ధ మేఘాలు కమ్ముకున్నాయి. 26 మంది అమాయక టూరిస్టుల్ని లష్కరే తోయిబా అనుబంధ ఉగ్ర సంస్థ టీఆర్ఎఫ్ ఉగ్రవాదులు కాల్చి చంపారు. ఈ ఘటనపై యావత్ భారత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. పాకిస్తాన్‌పై ప్రతీకారం తీర్చుకోవాలని కోరుకుంటోంది. ఈ మేరకు ఇప్పటికే భారత్ "సింధు జలాల ఒప్పందాన్ని" రద్దు చేసింది. పాక్ జాతీయులకు వీసాలను రద్దు చేసింది, అట్టారీ-వాఘా బోర్డర్‌ని క్లోజ్ చేసింది. రెండు దేశాల మధ్య పరిస్థితులు ఉద్రిక్తంగా ఉన్న తరుణంలో, ఈ ఉగ్రవాది పాత వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారింది.

## కస్తూరీరంగన్ మృతి బాధాకరం: మోదీ



న్యూఢిల్లీ,ఏప్రిల్ 25:ఇస్రో మాజీ ఛైర్మన్ కస్తూరీ రంగన్ మృతిపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఆయన మృతి చాలా బాధాకరమని అన్నారు. భారతదేశపు శాస్త్రీయ, విద్యాపరమైన ప్రయాణంలో కస్తూరిరంగన్ ఎంతో కీలకమైన వ్యక్తని ప్రధాని చెప్పారు. కస్తూరీరంగన్ దార్శనిక నాయకత్వాన్ని, ఆయన నిస్వార్థ సేవను ఈ దేశం ఎప్పటికీ మరువబోదని అన్నారు. ఇస్రో ఛైర్మన్‌గా కస్తూరీరంగన్ భారతదేశపు అంతరిక్ష రంగాన్ని కొత్త పుంతలు తొక్కించారని ప్రధాని మోదీ చెప్పారు. కస్తూరీరంగన్ లాంటి మహనీయుల కృషివల్లనే ఇప్పుడు భారత అంతరిక్ష పరిశోధన సంస్థకు అంతర్జాతీయ గుర్తింపు లభించిందని అన్నారు. ఆయన ఆధ్వర్యంలో ఎన్నో ఉపగ్రహ ప్రయోగాలు జరిగాయని తెలిపారు. ప్రధానంగా ఆయన నూతన ఆవిష్కరణలపై దృష్టిసారించారని పేర్కొన్నారు. ఈ మేరకు ప్రధాని తన అధికారిక ఎక్స్‌లో ఒక పోస్టు పెట్టారు. ఇస్రో మాజీ డాక్టర్ కృష్ణస్వామి ఛైర్మన్ కస్తూరి రంగన్ (84) తుది శ్వాస విడిచారు. బెంగళూ రులో తన స్వగృహం లో ఉదయం 10.43కు కన్నుమూ సినట్లుగా ఇస్రో ప్రతినిధులు వెల్లడించారు. ఈ మేరకు ఆయన భౌతికకాయాన్ని ఏప్రిల్ 27 ఆదివారం ఉదయం 10 గంటల నుంచి మ ధ్యాహ్నం వరకు బెంగళూరులోని రామన్ పరిశో ధనా సంస్థలో ప్రజల సందర్శనార్థం ఉంచనున్నారు. కాగా, కస్తూరి రంగన్ జేఎన్‌యూ ఛాన్సలర్‌గా, కర్ణాటక నాలెడ్జ్ కమిషన్ ఛైర్మన్‌గా కూడా వ్యవహరించారు.

## ఎన్‌డీఎస్‌ఏ నివేదిక చూసి సిగ్గుపడండి..

### - బీఆర్ఎస్‌పై ఉత్తమ్ ఆగ్రహం..

హైదరాబాద్,ఏప్రిల్,25,తెలంగాణ పత్రిక : బీఆర్ఎస్‌పై మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై ఎన్‌డీసీఏ (నేషనల్‌డ్యామ్ సేఫ్టీ అథారిటీ) ఇచ్చిన నివేదికను చూసి బీఆర్ఎస్ నేతలు సిగ్గు పడాలంటూ మండిపడ్డారు. కాళేశ్వరంతో అద్భుతాలు సృష్టిస్తున్నా మని చెప్పి లక్ష కోట్ల ప్రాజెక్ట్ కట్టారని.. ఎన్‌డీఎస్ఏ నివేదిక చూసి బీఆర్ఎస్ సిగ్గుపడాలన్నారు. 'మీరే డిజైన్ చేశారు.. మీరే కట్టారు.. మీరుండగానే కూలి ఎయింది' అని తెలిపారు. మేడిగడ్డ సుందిళ్ళ నిరుపయోగంగా ఉన్న రికార్డు స్థాయిలో పంటలు పండాయని తెలిపారు. అబద్ధాలు తప్పులపై బతకాలని బీఆర్ఎస్ అనుకుంటోందని.. అది కుదరదని స్పష్టం చేశారు. నిర్మాణం చేసిన వాళ్ళు.. చేయించిన వాళ్ళు రైతులకు ద్రోహం చేశారని ఆరోపించారు. 'ఎన్‌డీఎస్ఏను రేవంత్ రెడ్డినో.. నేనో వేసింది కాదు. దేశంలో బెస్ట్ ఎక్స్‌పర్ట్స్ ఎన్‌డీఎస్ఏలో ఉన్నారు. మీరు అధికారంలో ఉన్నప్పుడే ఎన్‌డీఎస్ఏ వచ్చింది ' అని చెప్పుకొచ్చారు.



## సావర్కర్ పై కామెంట్స్..

### రాహుల్ గాంధీపై సుప్రీంకోర్టు సీరియస్



న్యూఢిల్లీ,ఏప్రిల్ 25:స్వాతంత్ర్య సమరయోధులను అపహాస్యం చేయవద్దని లోక్ సభలో ప్రతిపక్ష నాయకులు, ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీని సుప్రీంకోర్టు శుక్రవారం హెచ్చరించింది. సావర్కర్ ను ఉద్దేశించి గతంలో రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో సుప్రీంకోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. రాహుల్ గాంధీ ఇలాంటి వ్యాఖ్యలను కొనసాగిస్తే పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని, ఇవే తరహా వ్యవహరిస్తే మేమే స్వయంగా విచారణ చేపడతామని జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ మన్మోహన్ లతో కూడిన ధర్మాసనం మండిపడింది. సావర్కర్ ఆంగ్లేయుల సర్వెంట్ అని, సావర్కర్ బ్రిటిష్ వారి నుండి పెన్షన్ పొందారని 2022 లో రాహుల్ గాంధీ తన భారత్ జోడో యాత్రలో ఆరోపించారు. ఈ వ్యాఖ్యలపై న్యాయవాది నృపేంద్ర పాండే లక్నో మెజిస్ట్రేట్ కోర్టును ఆశ్రయించగా 12 డిసెంబర్ 2024న లక్నో మెజిస్ట్రేట్ కోర్టు రాహుల్ గాంధీకి సమన్లు జారీ చేసింది.

## కూకట్‌పల్లిలోని ట్రూప్స్ బార్‌లో కల్తీమద్యం కలకలం..?!




హైదరాబాద్,ఏప్రిల్,25,తెలంగాణ పత్రిక :నిత్యంఆహారంఇతర నిత్యావసర వస్తువుల్లో కల్తీని చూస్తున్న ప్రజలకు, చివరకు మద్యం కూడా కల్తీ అవుతోందన్న వార్త షాక్‌కు గురిచేస్తోంది.ప్రాథమిక విచాంణలో, గత కొంతకాలంగా ట్రూప్స్‌బార్ యజమానులు లైసెన్స్ ఫీజు చెల్లించలేదని, అలాగేమద్యం డిపోల నుండి నేరుగా మద్యం తీసుకోవడం లేదని తేలిది.ఇతర మద్యం దుకాణాల నుండి తక్కువ ధరలకు మద్యం కొనుగోలు చేసి, అధిక ధర కలిగిన బాటిళ్లలో నింపి విక్రయిస్తూ సొమ్ము చేసకుటున్నారని విచారణలో వెల్లడైంది. తాజాగా,లింగంపల్లి ప్రాంతం లో ఒక బార్‌లో అక్ర మంగా మద్యాన్ని కల్తీ చేస్తూ ఉండగా ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఈఘటన శుక్రవారం వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే,లింగంపల్లి ప్రొహి బిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని అయ్యప్ప సొసైటీ ప్రాంతంలో ఉన్న ట్రూప్స్ బార్ యొక్క లైసెన్స్‌పునరుద్ధరణ జరగలేదు.అంతేకాకుం డా, బార్ యజమానులు బకాయి ఉన్న ఫీజును కూడా చెల్లించలేదు

## ఉగ్రవాది ఇంటిని పేల్చేసిన భద్రతా దళాలు..



బిజ్‌బెహారా,ఏప్రిల్ 24:అనంత్‌నాగ్ జిల్లా బిజ్‌బెహారాలోని గోరి ప్రాంతంలోఉన్న పహల్గామ్ దాడిలో పాల్గొన్న స్థానిక ఉగ్రవాది ఆదిల్ హుస్సేన్ థోకర్ ఇంటిపై భద్రతా దళాలు బాంబు దాడి చేశాయి. భారతదేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి జమ్మూకశ్మీర్ సందర్శించడానికి వచ్చారు. ఉగ్రవాదులలో ఇద్దరు స్థానికులు కూడా ఉన్నారు. స్థానిక ఉగ్రవాదులిద్దరినీ బిజ్‌బెహారా నివాసి ఆదిల్ హుస్సేన్ థోకర్, త్రాల్ నివాసి ఆసిఫ్ షేక్‌గా గుర్తించినట్లు వర్గాలు తెలిపాయి.ఆదిల్ థోకర్ అలియాస్ ఆదిల్ గుర్రీగా గుర్తించబడిన ఉగ్రవాది.. ఏప్రిల్ 22న ప హల్గామ్‌లోని బైసరన్ లోయలో జరిగిన దాడిని ప్లాన్ చేయడం, అమలు చేయడంలో పాకిస్థాన్ ఉగ్రవాదులకు సహాయం చేశాడని ఆరోపణలు ఉన్నాయి. ఈ దాడిలో పాల్గొన్న మరో స్థానిక ఉగ్రవాది ఆసిఫ్ షేక్ ట్రాల్‌లఉన్న ఇంటిని జమ్మూకశ్మీర్ పరిపాలన బుల్డోజర్‌తో కూల్చివేసింది.

## కస్తూరి రంగన్ సేవలు చిరస్మరణీయం.. రేవంత్



హైదరాబాద్,ఏప్రిల్,25, తెలంగాణ పత్రిక :ప్రముఖ శాస్త్రవేత్త, ఇస్రో మాజీ ఛైర్మన్, పద్మ విభూషణ్ డాక్టర్ కృష్ణస్వామి కస్తూరి రంగన్ మృతి పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతాపం తెలియజేశారు. భారతీయ అంతరిక్ష పరిశోధనా రంగంలో కస్తూరి రంగన్ విశేష సేవలు అందించారని గుర్తుచేసుకున్నారు. 1994 నుంచి 2003 వరకు ఇస్రో ఛైర్మన్‌గా, ముఖ్యంగా పీఎస్ఎల్వీ, జీఎస్ఎల్వీ ప్రయోగాల్లో వారు పోషించిన పాత్ర దేశం మరిచిపోదని అన్నారు. ఈ మేరకు ఆయన తన అధికారికి ఎక్స్ ఖాతాలో ట్వీట్ చేశారు.రాజ్యసభ సభ్యుడిగా, జేఎన్‌యూ వైస్ ఛాన్సలర్‌గా, కేంద్ర ప్రభుత్వ అంతరిక్ష విభాగం కార్యదర్శిగా, ప్రణాళికా సంఘం సభ్యుడిగా, ఖగోళ శాస్త్రవేత్తగా విశేష సేవలు అందించిన ఒక గొప్ప వ్యక్తిని దేశం కోల్పోయిందని పేర్కొన్నారు.

## ఉగ్రవాదంపై భారత్ సమైక్య పోరు సాగించాలి: రాహుల్



శ్రీనగర్,ఏప్రిల్ 25: పహల్‌గామ్ ఉగ్రదాడి వెనుక వ్యూహం దేశ ప్రజల ను చీల్చడం అని, ఉగ్రవాదాన్ని శాశ్వతంగా ఓడించేందుకు భారత్ సంఘటితంగా నిలవడం తప్పనిసరి అని లోక్‌సభలోని ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ శుక్రవారం ఉద్ఘాటించారు. 'అది దుర్భర విషాదం. ఏమి జరుగుతోందో తెలుసుకుని, సాయం చేయడానికి ఇక్కడికి వచ్చాను. జమ్మూ కాశ్మీర్ ప్రజలు అందరూ ఈ భీకర దాడిని ఖండిం చారు. వారు దేశానికి పూర్తి మద్దతు ప్రకటించారు' అని రాహుల్ శ్రీనగర్‌లో విలేకరులతో చెప్పారు. శుక్రవారం ఉదయం శ్రీనగర్ చేరుకున్న కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ క్షతగాత్రుల గురించి వాకబు చేయడానికి బాదామిబాఘ్ కంటోన్మెంట్‌లో ఆర్మీ 92 బేస్ ఆసుపత్రిని సందర్శించారు. 'క్షతగాత్రుల్లో ఒకరిని పరామర్శించాను. తక్కినవారు వెనుకకు వెళ్లిపోయినందున వారిని కలుసుకోలేకపోయాను. కుటుంబ సభ్యులను కోల్పోయిన ప్రతి ఒక్కరికీ నా సానుభూతి.

## "వక్ఫ్ బిల్లుపై స్టేకి వ్యతిరేకంగా"

### సుప్రీంకోర్టులో చట్టాన్ని సమర్థించిన కేంద్రం..




న్యూఢిల్లీ,ఏప్రిల్ 25: కేంద్రం తీసుకువచ్చిన వక్ఫ్ చట్టం అమలుపై పాక్షికంగా లేదా పూర్తిగా స్టే విధించడాన్ని తాము పూర్తిగా వ్యతిరేకిస్తామని ప్రభుత్వం శుక్రవారం సుప్రీంకోర్టుకి తెలిపింది. శుక్రవారం మధ్యాహ్నం దాఖలు చేసిన పిటిషన్‌లో.. ఇలాంటి కేసుల్లో ప్రత్యక్షంగా, పరోక్షంగా చట్టబద్ధమైన నిబంధనల్ని నిలిపేసే అధికారం కోర్టులకు లేదని, చట్టంలో అలా లేదని ప్రభుత్వం వాదించింది. "పార్లమెంట్ చేసిన చట్టాలకు రాజ్యాంగబద్ధత ఉంది. మధ్యంతర స్టే అనేది అధికారాల సమతుల్యత సూత్రానికి విరుద్ధం' అని పేర్కొంది. ఉమ్మడి పార్లమెంటరీ కమిటీ సిఫార్సులపై చట్టాన్ని రూపొందిం చామని, ఆ తర్వాత పార్లమెంట్ ఉభయ సభల్లో విస్తృత చర్చ జరిగిందని సుప్రీంకోర్టుకు తేల్చి చెప్పింది. "సుప్రీంకోర్టు నిస్సందే హంగా చట్టంయొక్క రాజ్యాంగబద్ధతను పరిశీలించే అధికారాన్ని కలిగి ఉన్నప్పటికీ, ఈ మధ్యంతర దశలో ఏదైనా నిబంధనల అమలుకు వ్యతిరేకంగా నిషేధం విధించడం దేశంలోని వివిధ శాఖల మధ్య సున్నితమైన అధికార సమతుల్యతను ఉల్లంఘించడమే అవుతుంది" అని కేంద్రం తెలిపింది.

## కర్రెగుట్ట ఆపరేషన్‌ను వెంటనే ఆపాలని మావోయిస్టుల విజ్ఞప్తి

హైదరాబాద్,ఏప్రిల్,25,తెలంగాణ పత్రిక : ములుగు జిల్లాలోని కర్రెగుట్టలో ఆపరేషన్ కగార్ కొనసాగుతోంది. మావోలను ఏరివేసేందుకు భద్రతా దళాలు తీవ్రంగా కృషి చేస్తున్నాయి. మావోయిస్టు సుప్రీం కమాండర్ హిడ్మాతో పాటు భారీగా మావోయిస్టులు కర్రెగుట్టల్లో ఉన్నట్లు భద్రతా బలగాలు గుర్తించాయి. మూడు రోజులుగా ఆపరేషన్ కొనసాగుతోంది. సైనిక ఆపరేషన్ తో వణికిపోయిన మావోలు కర్రెగుట్ట ఆపరేషన్ ను వెంటనే ఆపాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు శాంతి చర్చలకు ముందుకు రావాలని వేడుకున్నారు. మావోయిస్టు బస్తర్ ఇన్‌ఛార్జ్ రూపేష్ పేరుతో ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ సరిహద్దులో కొన ఎగుతున్న సైనిక ఆపరేషన్‌ను వెంటనే ఆపాలని ఆ లేఖలో ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు.మరోవైపు ఆపరేషన్ కగార్ కు సన్ స్ట్రోక్ ముప్పు తలెత్తింది.

## ఉపాధి కూలీలకు పెండింగ్ వేతనాలు చెల్లించాలి... జూకంటి పౌలు



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 25 రాజపేట మండలంలోని మండలం ఉపాధి హామీ పనులు ప్రారంభించి, మూడు,నాలుగు నెలలు డబ్బులు రావడం లేదని శుక్రవారం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పనులు ప్రారంభించి ఐదు నెలలు గడుస్తున్నా కూడా రోజువారి పని చేసుకుంటూ రికార్డుతే గాని దొక్కానిందని పేదజీవులది నేలకు మూడు నెలలు ఆన్లైన్లో రాకపోతే బ్రతికేది ఎలా అని సందర్భంగా ఆయన ప్రశ్నించారు. ఉపాధి కేంద్ర ప్రభుత్వం డబ్బులు తగ్గించిన డబ్బులు కూడా కనీసం అవసరాలు తీర్చుకొని కోసం ఉపాధి హామీలో పని చేస్తున్న ఉద్యోగస్తులకు నాలుగు నెలల నుండి డబ్బులు రావట్లేదని వెంటనే డబ్బులు విడుదల చేయాలని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు,రాష్ట్ర ప్రభుత్వం వెంటనే డబ్బులు విడుదల చేసేటట్టు పనిచేయాలని ఈ సందర్భంగా ఆయనను ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రామచంద్రయ్య, లావణ్య,మధు,ఎల్లయ్య, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు..

## వడదెబ్బతో ఒకరి మృతి



మందమర్రి టౌన్ ఏప్రిల్ 25 (తెలంగాణ పత్రిక ) పట్టణంలోని అంగడి బజార్ కు చెందిన వ్యక్తి వడదెబ్బకు గురై మృతి చెందిన ఘటన పట్టణంలో చోటు చేసుకుంది. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని అంగడిబ జార్ ప్రాంతంలో నివాసముండే వేమూరి కరుణాకర్ (72)గురువారం రాత్రి వడదెబ్బ కు గురై మృతి చెందారు. మృతుడు పనినిమిత్తం పాత బస్టాండ్ కు మధ్యాహ్నం వెళ్లి పనులు చూసుకుని ఇంటికి వచ్చి విశ్రాంతి తీసుకున్నాడు. సాయంత్రం వాంతులు చేసుకోవడంతో కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తీసుకెళ్లెలోగా మృతి చెందాడని మృతుని కుటుంబ సభ్యులు విలపించారు. మృతినికి భార్య,కొడుకు ఉన్నారు.

## రాజన్న సన్నిధిలో భక్తుల సందడి



వేములవాడ, ఏప్రిల్,25, తెలంగాణ పత్రిక. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో శుక్రవారం భక్తులతో సందడి మొదలైంది. ధర్మ దర్శనంలో భక్తులకు ఇబ్బంది లేకుండా ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాటు చేశారు. స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలను అర్చకులు నిర్వహించారు. ముందుగా భక్తులు ధర్మగుండంలో స్నానాలు ఆచరించిన తర్వాత కోడె మొక్కులు చెల్లించుకొని స్వామివారిని దర్శించుకున్నారు.

## భూ భారతి చట్టం - రైతులకు వరంగా తయారైంది డిప్యూటీ తహసిల్దార్ ఎం.జ్యోతి



నిర్మల్ – సోను మండలం రిపోర్టర్ – ఏప్రిల్ 25 ( తెలంగాణ పత్రిక ) తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన కొత్త భూ భారతి చట్టం రైతుల పట్ల ఎంతో ఆశాజనకంగా ఉండబోతుందని సోను మండల డిప్యూటీ తాసిల్దార్ ఎం జ్యోతి అన్నారు. మండలంలోని సాకేర గ్రామంలో నిర్వహించిన భూభారతి చట్టం అవగాహన సదస్సు కార్యక్రమంలో ఆమె పాల్గొని పలు విషయాలను రైతులకు వివరించారు. వారి సందేహాలను క్లుప్తంగా విని వాటన్నిటికీ పరిష్కారం కొత్త భూభారతి చట్టంలో కలదని ఎలాంటి సమస్యలు లేకుండా కొత్త ఆర్ఓఆర్ మరియు సాదా బైనామాలు ఇకపై సాధ్యమైనంత తొందరగా రైతుల పట్టా పాసు బుక్కు లో ఎక్కించడం జరుగుతుందని తెలిపారు. మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్లు జ్ఞానేశ్వర్, ఆల్మోన్, సిబ్బంది సాగర్, మౌనిక రైతుల సందేహాలను నివృత్తి చేశారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ, మాజీ సర్పంచ్ సుప్రజా శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ సిరిగిరి వెంకట నరసయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఐఐటి (కాన్పూర్) విద్యార్థికి స్ఫూర్తి ఫౌండేషన్ చేయూత

సత్తుపల్లి, ఏప్రిల్ 25 (తెలంగాణ పత్రిక)ఖమ్మం కలెక్టర్ ఆఫీస్ నందు కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ద్వారా ఐఐటి కాన్పూర్ లో సీటు పొందిన తేజావత్ శ్రీనివాస్ తల్లిదండ్రులకు స్ఫూర్తి ఫౌండేషన్ వారి ఆర్థిక సహకారంతో ఫౌండేషన్ ప్రతినిధి వరకా రామారావు ఆధ్వర్యంలో రూ. 1,25,000/- కు గాను, తొలి విడతగా 50,000/- చెక్ ను అందజేశారు. కలెక్టర్ స్ఫూర్తి ఫౌండేషన్ వారు చేస్తున్న అనేక కార్యక్రమాలను అడిగి తెలుసుకొని ఫౌండేషన్ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో సీఎంవో రాజశేఖర్, ఫౌండేషన్ వాలంటీర్లు ఉబ్బన బాబురావు, జల్ది రామకృష్ణ, భైర్ల వెంకటేశ్వర్లు (బివి), శిరసాని ఇమ్మానియల్ పాల్గొన్నారు. ఇంతటి సహాయాన్ని అందించిన స్ఫూర్తి ఫౌండేషన్ ధాతలకు, స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ శ్రీ వ్యాల్ కి, విద్యార్థి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

# పహల్గాం ఉగ్రవాదుల దాడులను ఖండించండి

### - ఉగ్రవాదులకు మతం మానవత్వం ఉండదు- సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు

కొత్తగూడెం టౌన్ ఏప్రిల్ 25 ( తెలంగాణ పత్రిక) కాశ్మీర్ రాష్ట్రం పహల్గాంలో పర్యటకులపై ఉగ్రవాదుల దాడులను నిరసిస్తూ సిపిఎం టౌన్ కమిటీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కాశ్మీర్లో ఉగ్రవాదుల దాడులను ప్రజాస్వామికవాదులు తీవ్రంగా ఖండించాలని ఆయన పిలుపునిచ్చారు. ఉగ్రవాదానికి కులం మతం ప్రాంతం మానవత్వం ఉండదని చంపడమే వారి లక్ష్యమని ఇది దుర్మార్గపు చర్య అని ఆయన విమర్శించారు. ఈ ఘటనపై దర్యాప్తు చేయించాలని దోషులను కఠినంగా శిక్షించాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఉగ్రవాదుల దాడిని కూడా కొద్ది మంది స్వార్థ శక్తులు మతకోణంలో చూసి తమ రాజకీయ అవసరాల కోసం ఉపయోగించుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు ఇది రాజకీయాలు చేసే సమయం కాదని కాశ్మీర్ భవిష్యత్తు కోసం ఆలోచించాల్సిన సమయం అని దీనికి కేంద్ర ప్రభుత్వమే చిత్తశుద్ధితో వ్యవహరించాల్సిన బాధ్యత ఉందని ఆయన గుర్తు చేశారు. కాశ్మీర్లో 370 ఆర్టికల్ రద్దు అయితే ఉగ్రవాదం ఉండదని పర్యాటక ప్రాంతంగా కాశ్మీర్ అభివృద్ధి చెందుతుందని ఆర్టికల్ రద్దు చేశారు. అయినా ఉగ్రవాదం పెరిగింది తప్ప తగ్గలేదు దీనికి మోడీ అమిత్ షా ఏం సమాధానం చెబుతారని ఆయన ప్రశ్నించారు. ఉగ్రవాదం అది ఎలాంటిదైనా నరనరానా వ్యతిరేకించాలని అలా వ్యతిరేకించడమే భారత దేశ పౌరులుగా మన కర్తవ్యం అని దేశా ఐక్యతను కాపాడుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. జాతీయ ఉద్యమంలో పరాయి పాలనకు వ్యతిరేకంగా హిందూ ముస్లిం భాయి భాయి అంటూ ఎలా పోరాటం చేసామో ఉగ్రవాదానికి వ్యతిరేకంగా కూడా దేశ ప్రజలు ఐక్యంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం భద్రత బలగాలను పెంచడానికి ఆర్మీ రిక్రూట్మెంట్ చేపట్టాలని ఆయన కోరారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా శాంతి స్థాపనకు పూనుకోవడం భారత



పౌరులు అందరి బాధ్యత అని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు అన్నవరపు సత్యనారాయణ రేపాకుల శ్రీనివాస్ జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్ ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి కే సమ్మయ్య నాయకులు నందిపాటి రమేష్ విజయగిరి శ్రీనివాస్ విజయ్ సతీష్ సరోజ తదితరులు పాల్గొన్నారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా మైనారిటీ జేఏసీ తలపెట్టిన పోరాటానికి సిపిఎం మద్దతు ఉగ్రవాదానికి వ్యతిరేకంగా స్థానిక సూపర్ బజార్ సెంటర్లో కాంగ్రెస్ మరియు మైనార్టీ జేఏసీ సంస్థలు చేపట్టిన నిరసన దీక్షకు మానవహారానికి సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు సంఘీభావం తెలిపి మాట్లాడుతూ ఉగ్రవాదానికి వ్యతిరేకంగా మైనారిటీ సంస్థలు హిందూ ముస్లిం భాయ్ భాయ్ అంటూ చేపట్టిన కార్యక్రమం దేశభక్తికి నిదర్శనమని ఆయన కొనియాడారు. ఉగ్రవాదానికి మతం రంగు పొలమడం సరైనది కాదని ఉగ్రవాదానికి కులం మతం ప్రాంతం మానవత్వం ఉండవు అని హింసే వారి ప్రధాన లక్ష్యమని ఆయన తెలియజేశారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భవిష్యత్తులో భారతీయులందరూ కులం మతం ప్రాంతాలకు అతీతంగా పోరాటాలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## రాముని పట్ల ప్రభుత్వ పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణం పూర్తి

### ఇంచార్జ్ మంత్రి కొండా సురేఖ నియోజకవర్గం ఇన్చార్జ్ పూజల హరికృష్ణలకు ధన్యవాదాలు





న్నకోదూరు, ఏప్రిల్ 25, (తెలంగాణ పత్రిక):సిద్దిపేట నియోజకవర్గంలోని చిన్నకోదూరు మండలం రాముని పట్ల గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణం పనులు పూర్తయ్యాయి. 18 లక్షలతో నిర్మించిన ప్రహరీ గోడ నిర్మాణం పూర్తవడం పట్ల ఎన్ ఎస్ యు ఐ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు అజ్మత్ శుక్రవారం మాట్లాడుతూ గతంలో రాముని పట్ల పాఠశాలలో పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ నాయకులు వెళ్ళినప్పుడు అక్కడ ఉన్న విద్యార్థులు, అధ్యాపకులు పాఠశాల యొక్క సమస్యలు వివరించడం జరిగిందని పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రహరీ గోడ కావాలి అని అడగడం జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే ప్రహరీ గోడ నిర్మాణం పూర్తి చేపిస్తామని చెప్పడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ దృష్టికి తీసుకువెళ్లి పాఠశాల యొక్క సమస్యను వివరించడం జరిగిందని అన్నారు. ఆయన సానుకూలంగా స్పందించి వెంటనే అధికారులకు చెప్పి ప్రహరీ గోడ నిర్మాణం వెంటనే చేపట్టాలని సూచించడం జరిగిందన్నారు. అదేవిధంగా 18 లక్షలతో రాముని పట్ల ప్రభుత్వ పాఠశాల యొక్క ప్రహరీ గోడ నిర్మాణం పూర్తి కావడం జరిగిందణి హర్షం వ్యక్తంచేశారు. గత ప్రభుత్వానికి పాఠశాల అధ్యాపకులు ఎన్నిసార్లు చెప్పిన కనీసం పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రంలో ఎంతో మంది విద్యార్థులు సంతోషంగా ఉన్నారని అన్నారు. ఇదే విధంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో అన్ని పనులు త్వరగా పూర్తి అవుతున్నాయని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు, పాఠశాల అధ్యాపకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఇన్చార్జి మినిస్టర్ కొండ సురేఖకి, సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణకి, ఎన్ ఎస్ యు ఐ జిల్లా ఉపాధ్యక్షుడు అజ్మత్ అలీ,ఎన్ ఎస్ యు ఐ రాముని పట్ల గ్రామ అధ్యక్షుడు కర్రె మధు కు కృతజ్ఞతలుతెలిపారు.

# అంగరంగ వైభవంగా జరిగిన శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నిత్య కళ్యాణోత్సవం

### - సకలైశ్వర్య ప్రధాయిని శ్రీ పద్మావతి అమ్మవారికి కుంకుమార్చన సేవ







యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 25 : కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతఃకాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది. సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు,ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువు తీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది. 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు. ఉదయం 7 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి వేయి నామాల శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం రోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో లోక కళ్యాణం కొరకు సుదర్శన నరసింహ హవనం నిర్వహించారు. ఉదయం 10:30 లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి మరియు సువర్ణభరిత వజ్రాభరణాలతో,సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి విశిష్ట కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు.( బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా ఈరోజు సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30 కు అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య భక్తి గీతాలాపనలతో శ్రీ స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారిని అర్చించి కర్పూర మంగళహారతులు సమర్పించారు. భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో సకలైశ్వర్య ప్రధాయిని అయిన శ్రీ పద్మావతి అమ్మవారికి అష్టోత్తర శతనామాలతో,విశేష కుంకుమార్చన సేవ చేయడం జరిగింది. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నరు.


## కార్మిక వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలి మే 20న దేశ వ్యాప్తంగా జరిగే సమ్మెను జయప్రదం చేయండి

కుకునూరుపల్లి, ఏప్రిల్ 25,(తెలంగాణ పత్రిక):బీజేపీ నాయకత్వంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ, కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా ధరల పెంపుకు కారణం అవుతుందని వెంటనే వాటిని ఉపసంహారించుకోవాలని సిఐటీయు జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం కుకునూరుపల్లి మండల కేంద్రంలో సిఐటీయు మండల విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సందబోయిన ఎల్లయ్య మాట్లాడుతూ మే 20న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను విజవంతం చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు అమ్ముల బాలనర్సయ్య, జాలిగామ ప్రభాకర్, బోగి సాయి కుమార్, గ్రామపంచాయతి కార్మికులు నరహరి,



ఐలయ్య, దాసరి స్వామి, కనకయ్య, నాగరాజు, లక్ష్మన్, రవి, బిక్షపతి, లక్ష్మి, వెంకటమ్మ, భాగ్యమ్మ, రాజమణి తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మట్టా దయానంద్




కల్లూరు, ఏప్రిల్ 25 (తెలంగాణ పత్రిక)కల్లూరు మండలం, కొర్లగూడెం గ్రామానికి చెందిన చాట్ల వెంకటేశ్వర్లు (లేటు) – యేసు మణి కుమారుని వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పాల్గొని నూతన వధూవరులు మహేష్ – లక్ష్మీ శ్రీజ లను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఎఎంసి చైర్మన్ బాగం నీరజ ప్రభాకర్ చౌదరి, మండల సీనియర్ కాంగ్రెస్ నాయ కులు పసుమర్తి చంద్రరావు, మండలం కాంగ్రెస్ నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రియాన్షిక ను ఆశీర్వదించిన మట్టా దయానంద్



కల్లూరు, ఏప్రిల్ 25 (తెలంగాణ పత్రిక)కల్లూరు మండలం, పేరువంచ, ఎన్టీఆర్ కాలనీకు చెందిన కోట కృష్ణ – కృష్ణవేణి కుమార్తె అన్నప్రాసన వేడుకలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పాల్గొని చి. రియాన్షిక ను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఎఎంసి చైర్మన్ బాగం నీరజ ప్రభాకర్ చౌదరి, మండలం సీనియర్ కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చంద్రరావు, మండలం కాంగ్రెస్ నాయుకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేసవిలో త్రాగునీటి వృధాను అరికట్టాలి- ఎంపీడీవో కృష్ణయ్య



ఊరుకొండ ఏప్రిల్ 25( తెలంగాణ పత్రిక) నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలంలో శుక్రవారం మాదారం,గుడిగానిపల్లి గ్రామాలను సందర్శించి వేసవిలో త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టుట కొరకు రోహిత్ ఏఈ మిషన్ భగీరథ,నాగమణి ఏ.ఈ.ఆర్. డబ్ల్యూ.ఎస్, లక్ష్మణ్ ఎంపీఓ తో కలిసి సంబంధిత పంచాయతీ కార్యదర్శులు, మిషన్ భగీరథ (ఇంట్రా ) లైన్ మెన్ లకు సూచనలు చేయడం జరిగింది. త్రాగునీటి సమస్య తలెత్తినట్లయితే గ్రామంలోని గ్రామ పంచాయతీ ట్రాక్టర్ ద్వారా నీటి సరఫరా చేయుటకు,త్రాగునీటి పైప్ లైన్ రిపేర్లు వస్తే వెంటనే మారమ్మత్తు చేయించుటకు,రాబోయే రెండు నెలలు జాగ్రత్తగా నీటిని వినియోగించుకొనుటకు,నీటి వృధాను అరికట్టుటకు అన్ని కాలనీలకు సమానంగా నీటిని సరఫరా చేయుటకు సూచించడం జరిగింది. అలాగే రెండు గ్రామాల్లోని నర్సరీలను సందర్శించడం జరిగింది.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు తప్పవు




రేగోడు ఎస్సై పోచయ్య. (తెలంగాణ పత్రిక రేగోడు ఏప్రిల్ 25) మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పోలీసులకు పట్టుబడితే డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు తప్పవని ఎస్సై పోచయ్య అన్నారు. శుక్రవారం లింగంపల్లి పోచారం రహదారిపై పోలీసులు ముమ్మరంగా వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై పోచయ్య మాట్లాడుతూ ఫోర్ వీలర్ వాహనదారులు సీట్ బెల్ట్, టూ వీలర్ వాహ నదారులు హెల్మెట్ పెట్టుకొని వాహనాలు నడపలనీ వాహనాదారులకు సూచించారు. వాహనానికి సంబంధించిన ధ్రువపత్రాలు దగ్గర ఉంచుకొని వాహనాలు నడపాలని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు తప్పవని హెచ్చరించారు. నంబర్ ప్లేట్ లేని వాహనాలు నడిపితే అట్టి వాహనాన్ని సిజ్ చేయడం జరుగుతుందని తెలిపారు.

## నూతన వస్త్రాధారణ మహోత్సవ వేడుకల్లో పాల్గొన్న టిఎస్ఎస్ సిసిడిసి (ఎస్సి కార్పొరేషన్) మాజీ చెర్మెన్ వై నరోత్తం

జహీరాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 25(తెలంగాణ పత్రిక) జహీరాబాద్ నియోజకవర్గంఝరాసంఘం మండలం నర్సాపూర్ గ్రామంలో ఈ రోజు జరిగిన పెద్దగొల్ల రవీందర్ కుమారుల నూతన వస్త్రాధారణ మహోత్సవ వేడుకల్లో టిఎస్ఎస్ సిసిడిసి (ఎస్సి కార్పొరేషన్) మాజీ చెర్మెన్ వై.నరోత్తం గారు పాల్గొని చిన్నారులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసారు ఈవెడుకల్లో లక్ష్మయ్య,మాజీ సర్పంచ్ స్వామిదాస్ చెంగల్ జైపాల్ దిలీప్ తదితరులు పాల్గొన్నారు

# సంపాదకీయం

## వాణిజ్య యుద్ధం అమెరికాకూ నష్టమే

'విమోచన దినం' పేరిట అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఏప్రిల్ 2న మొదలు పెట్టిన వాణిజ్య యుద్ధానికి అనేక పార్శ్వాలు ఉన్నాయి. చైనా, ఐరోపా యూనియన్, జపాన్, ఇండియా వంటి అతి పెద్ద దేశాలతోపాటు ప్రపంచంలో అతి పేద దేశమైన లెసోతో పాటు అనేక చిన్న దేశాల మీద కూడా వాణిజ్య సుంకాలు విధించాడు. ఇప్పుడంటే అమెరికా–చైనాలు దెబ్బకు దెబ్బ అన్నట్లుగా ఒకదాని మీద ఒకటి 145 శాతం సుంకాలు విధించుకున్నాయి. కాని లెసోతో మీద 50 శాతం సుంకాలు విధించే నాటికి చైనా మీద విధించిన సుంకాలు 45 శాతమే. ట్రంప్, అమెరికాల సుంకాల దెబ్బ పడని 'మిత్ర దేశం' అంటూ ఏదీ మిగలలేదు. స్వేచ్ఛా వాణిజ్యం పేరిట ప్రపంచ వ్యాప్తంగా పెట్టుబడులు ఎక్కడికైనా సంచరించడానికి కల్పించుకున్న వెసులుబాటు కూడా ధనిక దేశాల్లోని పెట్టుబడిదారీ సంక్షోభాన్ని అధిగమించడానికి అక్కరకు రాకుండా పోయింది. అందుకే ఇప్పుడు ప్రపంచాధిపత్యాన్ని నిలబెట్టుకోవడానికి అమెరికా కొత్త వ్యూహాన్ని అనుసరించాలని ట్రంప్ భావిస్తున్నాడు. సుంకాల యుద్ధం ద్వారా బలహీనపడుతున్న అమెరికన్ ఆధిపత్య ఆర్థిక వ్యవస్థను కొత్త మార్గం పట్టించవచ్చని ఊహిస్తున్నాడు. అమెరికా ప్రస్తుతం అనేక దేశాలతో వాణిజ్య లోటు ఎదుర్కొంటున్నది. అంటే ఆ యా దేశాలకు అమెరికా చేసే ఎగుమతుల విలువ కన్నా ఆ యా దేశాల నుండి చేసుకుంటున్న దిగుమతుల విలువ ఎక్కువగా ఉంటుంది. దీనిని సరిదిద్దడానికే ట్రంప్ యంత్రాంగం సుంకాల పెంపును మార్గంగా ఎంచుకున్నది. అమెరికాతో వాణిజ్యం నెరపే ఏ దేశమైనా దానికి వాణిజ్య లోటు వున్నదా? మిగులు వున్నదా? అనే అంశంతో సంబంధం లేకుండా–కప్పం కట్టాల్సిందే. మాతో వ్యాపారం చేసే ఏ దేశమైనా మాకు లాభం చేకూర్చాల్సిందే అనేది ట్రంప్ వాదన. తద్వారా ప్రపంచ దేశాలతో అమెరికాకు ఉన్న భారీ వాణిజ్య లోటును పూడ్చుకోవాలని చూస్తున్నారు. వాస్తవానికి ఏ దేశానికైనా ఒక దేశంతో వాణిజ్య మిగులు ఉంటే ఇంకో దేశంతో వాణిజ్య లోటు ఉండనే ఉంటుంది. కానీ అమెరికా ప్రతి దేశంతో తనకు వాణిజ్య మిగులు ఉండాలని భావిస్తుంది. అందుకు సుంకాల విధింపును మార్గంగా ఎంచుకున్నది. అయితే ట్రంప్ వాణిజ్య వ్యూహం వికటించి అమెరికన్ స్టాక్ మార్కెట్, బాండ్ మార్కెట్ కుదేలైపోయాయి. ఈ అనూహ్య పరిణామాలతో ట్రంప్ సుంకాల అమలును 90 రోజుల పాటు వాయిదా వేశాడు. అయితే అమెరికాతో అతి పెద్ద వాణిజ్య భాగస్వామిగా ఉన్న చైనాతో సుంకాల యుద్ధం మాత్రం తీవ్రతరంగా కొనసాగుతున్నది. మిగిలిన దేశాల మెడల మీద ఈ సుంకాల కత్తి ఇంకా వేలాడుతూనే ఉన్నది. ట్రంప్ ఏకపక్షంగా విధించిన ఈ సుంకాల పర్యవసానంగా అమెరికన్ స్టాక్ మార్కెట్ పతనాన్ని చవిచూసింది. దీని ప్రభావం బాండ్ మార్కెట్ల (అమెరికా వివిధ దేశాల నుండి తెచ్చుకున్న అప్పులకుగానూ హామీగా జారీ చేసే సార్వభౌమ తాకట్టు పత్రాల అమ్మకాలు–కొనుగోళ్లు జరిగే మార్కెట్) మీద కూడా పడింది. ఇది స్టాక్ మార్కెట్ కన్నా అత్యంత కీలకమైనది. ఇది కూడా దెబ్బతినేసరికి ట్రంప్ వెనుకడుగు వేశాడు. సుంకాల అమలును 90 రోజులపాటు వాయిదా వేస్తున్నా. ఈ 90 రోజుల్లోగా ప్రతి దేశం వచ్చి మాతో వాణిజ్య ఒప్పందాలు చేసుకోవాల్సిందే. అప్పటిదాకా ప్రతి దేశం పది శాతం ఫ్లాట్ రేటున సుంకాలు చెల్లించాల్సిందేనని ట్రంప్ ప్రకటించాడు. అంటే మన సినిమాల్లో చూపిస్తున్నట్లు మాఫియా డాన్ ఆధిపత్యాన్ని అంగీకరించడానికి అతని ముందు మోకరిల్లి చేతిని ముద్దాడినట్లు సుంకాల తగ్గింపు కోరుకునే దేశాలన్నీ వచ్చి అమెరికన్ సామ్రాజ్య చక్రవర్తులుంగారుగా తనని తాను భావించుకుంటున్న ట్రంప్ ముందు సాగిలపడాలని కోరుకుంటున్నాడు. అయితే పది శాతం ఫ్లాట్ రేటు సుంకం మీద ఎలాంటి రాయితీ ఉండదని స్పష్టం చేశారు. ట్రంప్ విధించిన ఈ సుంకాల మూలంగా 2024లో 2.5 శాతంగా ఉన్న సుంకాలు ఒక్కసారిగా 22 శాతానికి పెరిగాయని, 1910 తర్వాత అమెరికా విధించిన సుంకాల్లో ఇదే అత్యధికమని 'ఫిచ్' రేటింగ్ కంపెనీ పేర్కొన్నది. చాలా దేశాలు అమెరికాతో వాణిజ్య చర్చలకు సిద్ధపడ్డాయి. కానీ చైనా మాత్రం ట్రంప్ ఆడమన్నట్లు ఆడడానికి సిద్ధపడకపోగా చైనా మీద అమెరికా ఎంత శాతం సుంకాలు విధిస్తే చైనా కూడా అమెరికా మీద అంతే సంకాలు విధిస్తూ వచ్చింది. చైనా అమెరికన్ దిగుమతుల మీద, అమెరికా చైనా ఎగుమతుల మీద 145 శాతం సుంకాలు విధించింది. అయితే ట్రంప్ తనదే పైచేయి అని చాటి చెప్పడానికి చైనా మీద సుంకాలు 245 శాతానికి పెంచినట్లు ప్రకటించాడు. కానీ చైనా మాత్రం ఈ పెంపు 'నామ్ కే వాస్తే' తప్పితే 145 శాతానికి మించి సుంకం విధించడం సాధ్యమయ్యే పని కాదని స్పష్టం చేసింది. ఇప్పుడు నడుస్తున్న అంతర్జాతీయ వాణిజ్యం అంతా ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యుటిఓ) విధివిధానాలకు లోబడి ఉంది. ఇది రూపొందించింది కూడా సామ్రాజ్యవాద శక్తులే. సైన్స్, టెక్నాలజీ రంగాల్లో అగ్రగామిగా ఉన్నందున డబ్ల్యుటిఓ చట్రం ద్వారా ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మొత్తాన్ని శాశ్వతంగా తాను శాసించగలనని అమెరికా భావించింది. అంతర్జాతీయంగా శ్రామికవర్గంలో ఉన్న విభజన కారణంగా పేద దేశాలు నాసిరకం సాంకేతికత కూడిన సరుకులు ఉత్పత్తి చేస్తే ఆధునిక సాంకేతికత ద్వారా తాను ఉత్పత్తి చేసే సరుకులకు మార్కెట్‌లో గిరాకీ ఏర్పడి మంచి లాభాలు సంపాదించుకోవచ్చని తలచింది. పేద దేశాలు ఎంత సాంకేతిక అభివృద్ధి సాధించినా తాము వాటికన్నా పదడుగులు ముందే ఉంటామని సామ్రాజ్యవాద దేశాలు ధీమాగా ఉండేవి. పరిశ్రమలు మాకు, వ్యవసాయం గనుల తవ్వకాలు మీకు అని వలస పాలనాకాలం నాటి విధానాన్ని మక్కికి మక్కిగా కాదు గానీ దాదాపుగా అలాంటి నమూనానే డబ్ల్యుటిఓ ద్వారా బలహీన, పేద దేశాల మీద రుద్దారు. పనిలో పనిగా అమెరికా తన వ్యవసాయ రంగాన్ని కాపాడుకోవడానికి సబ్సిడీలు ఇచ్చుకునే అవకాశాన్ని అట్టేపెట్టుకున్నది. డబ్ల్యుటిఓ చట్రం పరిధిలో కూడా శాస్త్ర సాంకేతిక రంగాలను అభివృద్ధి చేసుకుని, వాటిని పారిశ్రామిక రంగంతో అనుసంధానించుకుని సామ్రాజ్యవాద దేశాలు ఊహించినదానికన్నా వేగంగా, శీఘ్రంగా అంతర్జాతీయ వాణిజ్యంలో పై మెట్టుకు ఎదగడానికి వీలుగా రాజ్యం జోక్యం చేసుకునేందుకు అవకాశం ఉన్నది. సాంకేతిక అభివృద్ధి సాధించడానికి మానవ వనరులు, విజ్ఞానాలను అభివృద్ధి చేయడానికి రాజ్యం ప్రయత్నపూర్వకంగా, ప్రణాళికాబద్ధంగా పెట్టుబడులు పెట్టడానికి, టెక్ రంగానికి రక్షణలు కల్పించడానికి, రాజ్యం ఏ మేరకు సిద్ధపడితే ఆ మేరకు సానుకూల ఫలితాలు సాధించేందుకు అవకాశం ఉంటుంది. డబ్ల్యుటిఓ లో ఉన్న సంక్లిష్టతలు, ముఖ్యంగా మేధో హక్కుల విషయంలో ఉన్న అవాంతరాలన్నింటినీ అధిగమించి భారతదేశం ఫార్మాస్యూటికల్ రంగంలో ప్రపంచ అగ్రగామిగా నిలిచిందన్న అంశాన్ని మనం ఇక్కడ గుర్తుచేసుకోవాలి. చాలా వరకు మన ఫార్మా రంగం చైనా దిగుమతుల మీదే ఆధారపడి ఉన్నది. ఎలక్ట్రానిక్స్ రంగంలో కూడా మన దృష్టి మసకబారిపోయింది. అభివృద్ధి చెందుతున్న దేశాలు–దక్షిణ కొరియా, చైనాలు సహా– సి.డాట్ ద్వారా సాంకేతిక పరిజ్ఞానాన్ని మార్పిడి చేసుకుని సాంకేతిక రంగంలో శీఘ్రగతిన అభివృద్ధి చెందేందుకు అవకాశాలు ఏర్పడ్డాయి. కానీ మన పాలకులు సాఫ్ట్‌వేర్ రంగం మీద ఆధారపడితే చాలు, త్వరితగతిన అభివృద్ధి చెందుతాం అని సరిపెట్టుకున్నారు తప్పితే ఏకకాలంలో సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ రంగాలను అభివృద్ధి చేసుకోవచ్చన్న ఆలోచన చెయ్యలేదు.

# ధాన్యం కొనుగోలు ప్రభుత్వ నిర్లక్ష్యం....

### - హరీశ్ రావు, మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే





నంగునూరు, ఏప్రిల్ 25(తెలంగాణ పత్రిక): వడ్ల కొనుగోలులో కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు మండి పడ్డారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలోని పాలమాకుల గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా వడ్ల కొనుగోలు తీరుపై రైతులను ఆరా తీశారు. కొనుగోలు కేంద్రంలో సౌకర్యాలపై అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట వంటి జిల్లాల్లో ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయక పోవడం వల్ల రైతులు దళారులకు అమ్ముకుంటున్నారని చెప్పారు. క్వింటాలుకు రూ.2,320లు మద్దతు ధర రావాల్సి ఉండగా దళారులకు రూ.రెండు వేల నుండి రూ.2,100లకే అమ్ముకుంటూ ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అకాల వర్షాలు, వడగండ్ల వానల భయంతో రైతులు కల్లాల్లో ధాన్యాన్ని దళారులకు అమ్ముకునే దుస్థితి నెలకొందన్నారు. గత ఏడాది వానాకాలంలో మొత్తం 1.53 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరిస్తామని చెప్పి కేవలం 52 వేల మెట్రిక్ టన్నులు మాత్రమే ప్రభుత్వం సేకరించారని చెప్పారు. మిగతా 90 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని బయట వదిలి వేసిందన్నారు. అంటే మూడు వంతుల్లో ఒక వంతు మాత్రమే కొనుగోలు చేసిందని చెప్పారు. రెండొంతుల ధాన్యాన్ని రైతులు తక్కువ ధరకు అమ్ముకున్నారని తెలిపారు. యాసంగి పంట కొనుగోళ్లలో ప్రభుత్వం అదే నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తోందని విమర్శించారు. ఇది రైతు వ్యతిరేక ప్రభుత్వమని, రుణ మాఫీ చేస్తామని చెప్పి సగం మంది రైతులకు చేయలేదని విమర్శించారు. రైతుబంధును వానాకాలంలో ఎగ్గొట్టిందని అన్నారు. యాసంగిలో రెండు మూడు ఎకరాలకు మాత్రమే ఇచ్చారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అకాల వర్షాలు, గాలి దుమారం వల్ల మూడు నాలుగు లక్షల ఎకరాల్లో పంట దెబ్బతిన్నదని అన్నారు. ఎకరానికి రూ.20 వేల పంట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. తక్షణమే జిల్లా కలెక్టర్ల ద్వారా నివేదిక తెప్పించుకొని రైతులను ఆదుకోవాలని కోరారు. పాలమాకుల వడ్ల కొనుగోలు కేంద్రంలో వడ్లు కొని వారం రోజులు అయినా రైతులకి డబ్బులు చెల్లించ లేదని ఆరోపించారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి 48 గంటల్లో రైతులకు డబ్బులను అకౌంట్లో వేస్తున్నామని హైదరాబాద్ లో చెప్తున్నప్పటికీ వాస్తవ పరిస్థితులు విరుద్ధంగా ఉన్నాయన్నారు. గోనె సంచులు నాణ్యంగా లేకపోవడం వల్ల హమాలీలు ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. తూకంలో క్వింటాలుకి రెండు కిలోలు తరుగు తీస్తున్నారని ఆరోపించారు. అటు అకాల వర్షాలు, ఇటు రైతు బంధు, మద్దతు ధర రాక ఇబ్బందులు పడుతున్న రైతాంగాన్ని వెంటనే ఆదుకునేందుకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# భూ యాజమాన్య హక్కులు కాపాడేందుకే ప్రభుత్వం భూభారతి చట్టం తీసుకొచ్చింది

## కలెక్టర్ రాహుల్ రాజ్



నార్సింగి ఏప్రిల్ 25 తెలంగాణ పత్రిక :మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం రోజున స్థానిక తహశీల్దార్ షేక్ కరీం ఆధ్వర్యంలో భూ భారతి – ఆర్.ఓ.ఆర్ చట్టంపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. అనంతరం స్థానిక అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్, ఆర్డీఓ జయచంద్రారెడ్డి,షేక్ కరీం మాట్లాడుతూ భూ భారతి చట్టంతో రైతుల భూములకు భద్రత లభిస్తుందని,రైతులు,ప్రజలు పడుతున్న ఇబ్బందులను గమనించిన రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి నిపుణుల కమిటీతో వివిధ రాష్ట్రాల్లో అధ్యయనం చేసి, పటిష్టమైన చట్టాన్ని రూపొందించి అమల్లోకి తెచ్చిందని అన్నారు.గతం లో ఉన్న ధరణి పోర్టల్ ద్వారా ప్రజలు, రైతులు అనేక సమస్యలను ఎదుర్కొన్నారని,నూతన భూ భారతి చట్టం ద్వారా ఆ సమస్యలు సులభంగా పరిష్కరించ వచ్చని తెలిపారు.ఈ చట్టంలో భూ సమస్యలపై రైతులు మీ – సేవా లో దరఖాస్తు చేసుకోవచ్చని, ధరణి పోర్టల్ లో ఎలాంటి అవకాశం లేదని, సివిల్ కోర్టుకు వెళ్లాల్సి వచ్చేదని అన్నారు.భూ భారతి చట్టంలో భూ సమస్యల పై తహసీల్దార్ కు ఆపై ఆర్డీఓ, ఆర్డీఓ నుంచి కలెక్టర్,కలెక్టర్ నుంచి ల్యాండ్ ట్రిబ్యునల్ కు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించారని వివరించారు.ఈ చట్టం ద్వారా రికార్డుల్లో తప్పుల సవరణకు కూడా సరి చేసేందుకు అవకాశం ఉందని పేర్కొన్నారు.ఈ నెల 29 వరకు జిల్లా వ్యాప్తంగా భూ భారతి అవగాహన సదస్సులను పూర్తి చేస్తామని,జూన్ 2 నుంచి భూ భారతి చట్టం జిల్లా వ్యాప్తంగా అమలు లోకి వస్తుందని,ప్రభుత్వ ఆదేశానుసారం త్వరలోనే గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి,రైతుల నుంచి వారి సమస్యల వివరాలను సేకరిస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ జయచంద్ర రెడ్డి, తహసిల్దార్ షేక్ కరీం,ఎంపిడిఓ ఆనంద్,ఆర్.ఐ శ్రీధర్, మేఘన,ఎం.ఏ.ఒ యాదగిరి,ఎం.పీ.ఓ సయీద్, పీ.ఏ.సీ.ఎస్ చైర్మన్ శశిధర్ రెడ్డి, ఏ.ఈ.ఓ విజృంభణ,దివ్య,ఎస్ఐ అహ్మద్ మోహిఉద్దీన్,ఐకేపీ సీసీ శంకర్, సుల్తానా వివిధ రాజకీయ పార్టీల నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# చలో వరంగల్ సభ ఆటోలకు పోస్టర్లను అంటించిన మాజీ కార్పొరేటర్ మక్కల నర్సింగరావు

### మళ్లీ కెసిఆర్ రే కావాలంటున్న తెలంగాణ ప్రజలు



సికింద్రాబాద్/కంటోన్మెంట్ ఏప్రిల్ 25 తెలంగాణ పత్రిక :తెలంగాణ రాష్ట్రం కోసం పోరాటాలు, ఉద్యమాలు నిర్వహించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందని మక్కల నర్సింగ్ రావు అన్నారు.బిఆర్ఎస్ రజతోత్సవ సభ నేపథ్యంలో మాజీ కౌన్సిలర్,బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు మక్కల నర్సింగ్ రావు ఆధ్వర్యంలో ఓల్డ్ బోయిన్ పల్లి హస్మత్ పేట్ కూడలి వద్ద 200 ఆటోలకు పోస్టర్లను అంటించారు.అనంతరం మక్కల నర్సింగరావు ఆటో నడుపుతూ బిఆర్ఎస్ శ్రేణులలో నూతన ఉత్సాహాన్ని నింపారు.ఈ సందర్భంగా మక్కల నర్సింగరావు మాట్లాడుతూ బిఆర్ఎస్ రజతోత్సవ సభ చరిత్రలో కనివిని ఎరగని రీతిలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.తెలంగాణ రాష్ట్రం సిద్ధించడంలో అహర్నిశలు పోరాటాలు ఉద్యమాలు చేసిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందని అన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం గత బిఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమానికి పెద్ద పీట వేసి ప్రజల మన్ననలు పొందినట్లు తెలిపారు.16 నెలల్లోనే కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో వ్యతిరేకత మొదలైందని, అన్ని రంగాలకువర్గాలకు చెందిన ప్రజలు తీవ్ర నిరాశ లోఉన్నారని అన్ని నర్సింగరావు అన్నారు.రజతోత్సవ సభలో కెసిఆర్ ప్రసంగం కోసం అందరూ ఎంతో ఆతృతగా ఎదురు చూస్తున్నారని అన్నారు. తిరిగి మళ్లీ బిఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమని కెసిఆర్ నే ప్రజలు తిరిగి ముఖ్యమంత్రిగా ప్రజలు కోరుకుంటున్నారని మక్కల నర్సింగరావు పేర్కొన్నారు.మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేంద్ర గౌడ్, వేణుగోపాల్ రెడ్డి,కుమ్మరి బాలరాజ్,ఐలేష్, రాజగౌడ్,రాజు ముదిరాజ్, ఆటో యూనియన్ ప్రెసిడెంట్ హబీబ్,రాజు, మిరాజ్,ఖదీర్, మొక్కల అశోక్,అంజి, దేవేందర్,బబ్లు,చిన్న,రవి,అమీర్,గణేష్, పి.ఆంజనేయులు,మక్కలు శ్రావణ్, దస్తగిరి, సంపత్,సురేష్,నాగరాజు ,వెంకటేష్,ధనరాజ్,బాబా,దశరథ్, వెంకటయ్య, కార్యకర్తలు, అభిమానులు,తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

# మలేరియాపై అవగాహన ర్యాలీ



కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 25: ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భముగా శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో జిల్లా అదనపు వైద్యాధికారి డాక్టర్ సుధ మలేరియా దినోత్సవ అవగాహన ర్యాలీ ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజారోగ్యానికి ప్రధాన శత్రువులైన దోమల ద్వారా సంభవించే వ్యాధులు రాకుండా ఉండుటకు దోమలను పుట్టనివ్వద్దు కుట్టనివ్వద్దు అందుకు ప్రతి ఒక్క రూ బాధ్యత తీసుకోవాలని కోరారు. జిల్లా మలేరియా అధికారి డాక్టర్ ఉమా శ్రీ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ మలేరియా దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యం, మలేరియా నివారణ, మరణాల సంఖ్యను తగ్గించడం అని తెలిపారు. ఈరోజు జిల్లా వ్యాప్తముగా అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ర్యాలీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. "మలేరియా ప్లాస్మోడియం" అనే పరాన్నజీవి ద్వారా మలేరియా వస్తుందని, ముఖ్యముగా ఆడ అనాఫిలస్ దోమ కుట్టడము ద్వారా మలేరియా వ్యాధి వస్తుందని తెలిపారు. ఆడ అనాఫిలస్ దోమలు మంచి నీటి వనరులలో పెరుగుతాయని తెలిపారు. కావున ఇంటి పరిసర ప్రాంతాలలో కూలర్లు, డ్రమ్ములు, పాత టైర్లు మొదలగువాటిలో నీటి నిల్వలు లేకుండా చూడటం ప్రతి శుక్రవారం డ్రైడేగా పాటించడం ద్వారా, దోమలు పుట్టకుండా, కుట్టకుండా జాగ్రత్తలు తీసుకొనడము ద్వారా మలేరియా వ్యాధి రాకుండా అరికట్టవచ్చని ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రతి సంవత్సరం ప్రపంచ మలేరియా దినోత్సవమును కొత్త థీమ్ తో జరుపుకుంటున్నామని ఈ 2025 సంవత్సరములో తిరిగి పెట్టుబడులు పెట్టడం ,తిరిగి ఊహించడం తిరిగి ప్రేరేపించడం ముందుకు వెళ్తున్నామని తెలిపారు. ఈ అవగాహన ర్యాలీ కార్యక్రమంలో పిఓఎంహెచ్ఎన్ డాక్టర్ సన జవేరియా, జిల్లా మాస్ మీడియా అధికారి రాజగోపాల్, సబ్ యూనిట్ అధికారి రామనాథం, ఎన్ హెచ్ఎం డిపిఓ స్వామి, హెల్త్ ఎడ్యుకేటర్ కైక, సూపర్వైజర్స్ ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు.

# కొబ్బరికాయల వేలంపాటను కైవాసం చేసుకున్న గందె అనిల్



చిగురుమామిడి,ఏప్రిల్ 25(తెలంగాణ పత్రిక):మండలంలోని సుందరగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో మే నెలలో జరిగే శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా శుక్రవారం నిర్వహించిన కొబ్బరికాయల సీల్డ్ టెండర్ కం,బహిరంగ వేలం పాటను సుందరగిరి గ్రామానికి చెందిన గందే అనిల్ కుమార్ 40వేల రూపాయలకు కైవసం చేసుకున్నట్లు దేవదాయ శాఖ ఇన్స్పెక్టర్ పాము సత్యనారాయణ,ఈవో కొండపర్తి రాజకుమార్ తెలిపారు.జాతర సందర్భంగా భక్తులు కొట్టే కొబ్బరి ముక్కలను ప్రోగు చేసుకునే హక్కును ఓదెల మండలానికి చెందిన పరుశురాములు అనే గుత్తేదారు 6వేలకు కైవసం చేసుకున్నట్లు చెప్పారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు శ్రీవెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను మే 8నుండి 16వరకు పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు చెప్పారు.ఈ టెండర్ మే ఒకటి నుండి 31వరకు అమలులో ఉంటుందని, స్వామివారి భక్తులు సహకరించాలని అధికారులు కోరారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు శేషం నరసింహ చార్యులు,శేషం నవీన్ అచార్యులు,ఆలయ జూనియర్ అసిస్టెంట్ బూట్ల కవిత శ్రీనివాస్, భక్తులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఈసీఐఎల్ రిటైర్డ్ ఎంప్లాయిస్ 2025 ముఖ్యఅతిథిగా డైరీ ఆవిష్కరణ చేసిన కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్.



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 25 ( తెలంగాణ పత్రిక ) మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ రాజీవ్ పార్క్ లో ఈసీఐఎల్ రిటైర్డ్ ఎంప్లాయిస్ 2025 వారు నిర్వహించిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని డైరీ ఆవిష్కరణ చేసిన కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్. ఈ సమావేశంలో అమరులైన కె ప్రమీల గోవర్ధన్కు జమ్మూకాశ్మీర్ దారుణకాండలో అమరులైన హిందువులకు సంతాపం ప్రకటించి రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాలనీల సంక్షేమ సంఘం నాయకులు ప్రతాపరెడ్డి మల్లేష్ గౌడ్, పి.వీరభద్రరావు, రామ శర్మ చైర్మన్ షేక్ లాల్, వైస్ చైర్మన్ నర్సింగరావు, కోఆర్డినేటర్ చిట్టిబాబు, కన్వీనర్ బేతి పాండు, కోశాధికారి రామచందర్ తదితరులు పాల్గొన్నారు.


# భూ భారతి చట్టం అవగాహన సదస్సులలో పాల్గొన్న ఎమ్మెల్యే మాణిక్ రావు



జహీరాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 25(తెలంగాణ పత్రిక) జహీరాబాద్ నియోజకవర్గం ఝరసంఘం మండల కేంద్రం రైతు వేదికలో జరిగిన భూ భారతి చట్టం పై అవగాహన సదస్సులలో పాల్గొన్న శాసనసభ్యులు కోనింటీ మాణిక్ రావు డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్ ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కార మార్గాలు సులభం గా ఉం డేలా అధికారాలు చర్యలు చేపట్టాలని భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పని చేయాలని అలాగే భూ భారతి చట్టంపై రైతులు పరిపూ ర్ణమైన అవగాహన రైతులకు కల్పించి భూ సమస్యలను పరిష్కరించాలని సూచించారు ఈ కార్యక్రమంలో మాజి మార్కెట్ చైర్మన్ గుండప్ప నియోజకవర్గ మండలల పార్టీ అధ్యక్షులు వెంకటేశం తట్టు నారాయణ మాజి కేతకీ సంగమేశ్వర స్వామి ఆలయ చైర్మన్ నర్సింహ గౌడ్ మాజి సర్పంచ్ లు బస్వరాజు పటేల్ పరమేష్ పాటిల్,శ్రీనివాస్ రెడ్డి నాయకులు డాక్టర్ నాగన్న మాజి సర్పంచ్ లు ఎంపీటీసీ లు రైతు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు చీడెం సాయి ప్రకాష్,కుటుంబాన్ని పరమానించారు

(తెలంగాణ పత్రిక) వెంకటాపురం ఏప్రిల్ 25 ములుగు జిల్లా వెంకటాపురం మండలానికి చెందిన చిడెం సాయి ప్రకాష్ చేత స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు హన్మకొండలో హత్యకు గురైన విషయం తెలిసిందే విధితమే విధితమే భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు శుక్రవారం వెంకటాపురం వాజేడు మండలాలలో పర్యటన భాగంగా సాయి ప్రకాష్ ఇంటికి వెళ్లి వారి తల్లిదండ్రులను పరిమాణంఇచ్చారు. అంతకులను కరిటంగా శిక్షించే విధంగా చర్యలు తీసుకునే విధంగా పోలీసులు ఉన్నంత అధికారులతో మాట్లాడుతన్నని ఎటువంటి ఆధర్య పడద్దని తల్లిదండ్రులకు మనోధైర్యం కల్పించారు. సాయి ప్రకాష్ ప్రజల మనిషిగా పేదల గుండెల్లో దాగి ఉన్నాడని చిన్న వయసులోనే అనేక సేవ కార్యక్రమాలలో పాల్గొని ప్రజల మనిషిగా చిరస్థాయిగా నిలిచిపోతారు. అని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం సొసైటీ అధ్యక్షులు చిడెం మోహన్ రావు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్, కాంగ్రెస్ నాయకులు మన్యం సునీల్ బాబు, చిడెం శివ, అధికార ప్రతినిధి శ్రీరాములు, రమేష్, వాజేడు కాంగ్రెస్ నాయకులు చెన్నం ఎల్లయ్య, విక్రాంత్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఫామ్ పాండ్స్ ద్వారా భూగర్భ జలాల అభివృద్ధితోపాటు
# రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్





భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ 25 ఏప్రిల్( తెలంగాణ పత్రిక) వ్యవసాయ భూముల్లో ఫామ్ పౌండ్స్ నిర్మాణాల ద్వారా భూగర్భ జలాల అభివృద్ధితోపాటు రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. శుక్రవారం చంద్రుగొండ పర్యటనలో భాగంగా స్థానికంగా ఉపాధి హామీ పథకం లో రైతు చేపల మడుగు తిరుపతి వ్యవసాయ క్షేత్రంలో 20/20 విస్తీర్ణంలో సుమారు రెండు లక్షల 25 వేల రూపాయల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న ఫామ్ పాండ్ నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రైతు తన వ్యవసాయ క్షేత్రంలో ఈ ఫామ్ పౌండ్ నిర్మాణాలు కచ్చితంగా చేపట్టాలని దీని ద్వారా భూగర్భ జలాలు అభివృద్ధి చెందుతాయి అన్నారు. ఈ ఫామ్ పాండ్ లద్వారా చేపల పెంపకం చేపట్టి రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు అన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా రైతులకు కల్పిస్తున్న ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం పరుచుకోవాలని కలెక్టర్ సూచించారు. రైతులు ఒక్క పంట పైనే ఆధారపడకుండా అంతర పంటగా చేపల పెంపకం, మునగ, అజోల్ల వంటివి సాగు చేయడం ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు అని అన్నారు. అనంతరం కలెక్టర్ చేపలమడుగు నాగేంద్ర బాబు అనే రైతు ఉపాధి హామీ పథకం ద్వారా ఒక ఎకరంలో సాగు చేస్తున్న మునగ సాగును పరిశీలించి మునగ సాగు చేయడానికి ముందుకు వచ్చినందుకు రైతుని అభినందించారు . ఈ సందర్భంగా కలెక్టర్ రైతుకు మునగ సాగు లో తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు పద్ధతులు గురించి వివరించారు. ఉపాధి హామీ పథకం ద్వారా ఎకరం పొలంలో 1000 మొక్కలను నాటినట్లు ఆయన తెలిపారు. మునగ మొక్కలు నిటారుగా పెరగడం ద్వారా గాలి దుమ్ము వంటి సమయాల్లో మొక్కలు విరిగిపోయే అవకాశం ఉందని కాబట్టి చిన్న ముక్కలుగా ఉన్నప్పుడే తలవిరుపు చేపట్టాలని రైతుకు సూచించారు. మునగ సాగు వలన వచ్చే లాభాలను గురించి వివరించారు. మునగాకు పౌడర్ ద్వారా లాభాలు ఆర్జించవచ్చని రైతులకు తెలిపారు. మునగ సాగు చాలా లాభసాటి మరియు పర్యావరణ అనుకూలమైన పంట అని అన్నారు. మునగ ఆకులు, కాయలు, విత్తనాలు, పూలు మరియు వేర్లు అన్నింటిలోనూ పోషకాలు సమృద్ధిగా ఉంటాయన్నారు. ఇది చిన్న, సన్నకారు రైతులందరికీ ఒక మంచి ఆదాయ మార్గం, ఎందుకంటే దీనికి తక్కువ నీరు మరియు కూలీల అవసరం ఉంటుందని, అంతేకాకుండా, ఎరువులు, పురుగు మందులు కూడా ఎక్కువగా వాడాల్సిన అవసరం ఉండదు. తక్కువ విస్తీర్ణంలో సాగు చేసుకుంటారు కాబట్టి , కాయలను సులభంగా, తకువ కాలంలోనే స్థానిక మార్కెట్లకు తరలించవచ్చు అని కలెక్టర్ తెలిపారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట చంద్రుగొండ తాసిల్దార్ సంధ్యారాణి, ఎంపీడీవో అశోక్ మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి చట్టం ద్వారా రైతులు సులభంగా తమ యొక్క పరిష్కారాలు మండలంలోనే సులభంగా తీర్చిదిద్దుకోవచ్చు

### లక్ష్మణచందా మండలంలో భూభారతి అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్





నిర్మల్ -జిల్లా ప్రతినిధి-( సాయన్న ) ఏప్రిల్ 25 - తెలంగాణ పత్రిక: భూభారతి చట్టం అమలు ద్వారా ఎన్నో సంవత్సరాలుగా ప్రజలు ఎదుర్కొంటున్న భూ సమస్యలన్నీ మండల స్థాయిలోని పరిష్కారానికి వీలుంటుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. శుక్రవారం లక్ష్మణచందా మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన భూభారతి అవగాహన సదస్సులో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ అవగాహన సదస్సులో భాగంగా కలెక్టర్ మాట్లాడుతూ, భూభారతి చట్టం అమలు ద్వారా ప్రజల భూ సమస్యలన్నీ సులభంగా వేగంగా పరిష్కరించేందుకు వీలు పడుతుందన్నారు. భూముల రిజిస్ట్రేషన్, తదితర అంశాల పరిష్కారానికి దరఖాస్తులు చేసుకున్న వాటికి నిర్ణిత గడువు ఉంటుందని, ఆ గడువు లోపలే అధికారులు వీటన్నింటిని పరిష్కరించాల్సి ఉంటుందని తెలిపారు. ఎక్కువ శాతం భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు సమస్యలు మండలంలోని తహాసీల్దార్ స్థాయిలోనే పరిష్కరించబడతాయన్నారు. క్రయవిక్రయాల ద్వారా పట్టా మార్పిడి, వారసత్వ పట్టా మార్పిడి వంటి అనేక పనులు సులభతరంగా చేసుకోవచ్చున్నారు. ఈ నూతన భూభారతి చట్టాన్ని అనుసరించి ప్రజలకు ఉచిత న్యాయ సహాయం లభిస్తుందన్నారు. సాదాబైనామా ప్రక్రియ తిరిగి వినియోగంలోకి తీసుకురావడం వల్ల ఎంతో మంది రైతులకు లబ్ధి చేకూరుతుందన్నారు. ఈ చట్టం ద్వారా భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియ సరళతరం చేయడం వల్ల అధికారుల చుట్టూ మాటిమాటికి తిరగాల్సిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజల భూ సమస్యలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ భూభారతి అవగాహన సదస్సులో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, తహసిల్దార్ జానకి, ఎంపీడీవో రాధా రాథోడ్, మండల ప్రత్యేక అధికారి మోహన్ సింగ్,మండల వ్యవసాయ అధికారి వసంతరావు, ఇతర అధికారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదులది దేశ సమైక్యతను దెబ్బతీసే కుట్ర

### - టెర్రరిస్టు మూలలను సమూలంగా నిర్మూలించాలి- ఉగ్రవాద అంతానికి సమైక్యంగా పోరాడుదాం- 'జమ్ము-కాశ్మీర్' ముమ్మాటికీ భారత్లో అంతర్భాగమే- కాశ్మీర్ ప్రజలకు భారత సమాజం అండగా ఉంటుంది- సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె సాబీర్ పాషా, ఉర్దూ ఘర్ చైర్మన్ నయీమ్ ఖురేషి- ముస్లిం జేఏసీ ఆధ్వర్యంలో మానవహారంతో నిరసన..మృతులకు నివాళి




కొత్తగూడెం టౌన్ ఏప్రిల్ 25 ( తెలంగాణ పత్రిక) పెహల్గాంలో జరిగిన పాక్ ప్రేరేపిత ఉగ్రదాడి భారతదేశ సమగ్రత, సమైక్యతను, మత సామరస్యాన్ని దెబ్బతీసే కుట్రని, ఈ కుట్రలను సమిష్టిగా తిప్పికొట్టాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్, సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు, ఉర్దూ ఘర్ చైర్మన్ నయీమ్ ఖురేషి, కాంగ్రెస్ నాయకులు నాగ సీతారాములు, ఆళ్ల మురళి అన్నారు. పెహల్గాంలో యాత్రికులపై జరుగిన టెర్రరిస్టుల దాడికి నిరసనగా, మృతులకు నివాళులర్పిస్తూ కొత్తగూడెం ముస్లిం జాయింట్ యాక్షన్ కమిటి ఆధ్వర్యంలో శుక్రవారం రైల్వే స్టేషన్ సెంటర్లో మానవహారం నిర్మించి మృతులకు నివాళులర్పించిన అనంతరం జరిగిన సభలో నాయకులు మాట్లాడుతూ జమ్ము-కాశ్మీర్ భారత భూభాగంలో అంతర్భాగమేనని, ఎప్పటికీ దేశం నుంచి వేరుచేయలేరన్నారు. కాశ్మీర్ సమస్యను ఆసరాగా చేసుకుని పాక్ ఉగ్రవాదులు అమాయక ప్రజలపై దాడులకు తెగబడటం దుర్మార్గమన్నారు. పెహల్గాంలో జరిగిన ఉగ్రదాడి అత్యంత హేయమని అన్నారు. నాడు బ్రిటిష్ దొరలను దేశంనుంచి వెళ్లగొట్టేందుకు కులమతాలకతీతంగా పోరాటం చేశామని, నేడు ఉగ్రవాదులను తరిమేందుకు పోరాడదామని, దేశ సమైక్యతకు పాటుపడదామని పిలిపునిచ్చారు. ఉగ్రవాదానికి మతం రంగు పులిమి దేశాన్ని విచ్చిన్నం చేయాలనే వారి ఆకాంక్షను నెరవేరనివ్వబోమని స్పష్టం చేశారు. కార్యక్రమంలో జేఏసీ ఉమర్ ఫరూక్, అబ్దుల్ రబ్, ఎండి షరీఫ్, ఎండి అబిద్, అమీర్ ఖాద్రి, జావేద్, ఎండి అయూబ్, అన్వర్, బాబు జానీ తదితరులు పాల్గొన్నారు.

## రుణాల మంజూరిలో
# అన్ని వర్గాల వారికి న్యాయం చేయండి

### - బీసీ వెనుకబడిన కులాల వారి జీవితాల్లో వెలుగులు నింపండి- ప్రతి దరఖాస్తుదారుడికి లబ్ధి చేకూరాలి - విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోట శివశంకర్



భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ 25 ఏప్రిల్( తెలంగాణ పత్రిక) రుణాల విషయంలో నిజమైన బీసీలకు అత్యంత వెనుకబడిన కులాల లబ్ధిదారులకు న్యాయం చేయండి అంటూ బీసీ కార్పొరేషన్ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ మల్లయ్య బట్టుకి శుక్రవారం తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోట శివశంకర్ వినపత్రం అందించి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా బీసీ కార్పొరేషన్ రుణాలకు రాజీవ్ యువశక్తి పథకం కింద అనేకమంది బిసి విద్యార్థులు నిరుద్యోగ యువత బిసి కులాల్లో అత్యంత వెనుకబడినటువంటి మోస్ట్ బ్యాక్వర్డ్ క్లాసెస్ లోని నిరుద్యోగులు దరఖాస్తులు చేసుకోవడం జరిగిందని వీరందరికీ రుణాలు అందే విధంగా చూడాలని పేర్కొన్నారు. యువకులు ఉన్నత చదువులు చదువుకొని సొంత కాళ్ళ మీద ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయంతో వ్యాపారాలని చేతివృత్తులను అభివృద్ధి చేయడానికి అనేకమంది యువత బిసి కార్పొరేషన్ లోన్లు అప్లై చేసుకున్నారని నీతి నిజాయితీగా పైరవీలకు తావు లేకుండా రాజకీయాల కతీతంగా నిజమైన లబ్ధిదారులకు నిజంగా యూనిట్లు స్థాపించి బిసి బిడ్డలకు విద్యార్థులకు యువతకు మహిళలకు న్యాయం చేయాలని తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం ఆధ్వర్యంలో హైదరాబాదులో బీసీ కార్పొరేషన్ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ మల్లయ్య బట్టుని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం ఇచ్చినట్లు కోట శివశంకర్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా బీసీ విద్యార్థులు యువకులు అనేకమంది ఉన్నత చదువులు చదువుకొని నిరుద్యోగులుగా ఉన్నారని వివరించారు. తెలంగాణలో గత 15 సంవత్సరాల నుంచి ఉద్యోగాలు లేక ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఒక 15 సంవత్సరాలు ఉద్యోగాలు లేక మొత్తం 30 సంవత్సరాలు చదువుకున్న చదువుకు తగ్గ ఉద్యోగం లేక అనేక మంది నిరుద్యోగులుగా మిగిలిపోవడం జరిగిందన్నారు. ముఖ్యంగా బీసీ కులాల విద్యార్థులు యువకులు బీసీలో అత్యంత వెనుకబడిన కులాలైనటువంటి అనేక ఉప కులాలు ఇంకా దారిద్రరేఖకు దిగువ ఉండి అత్యంత పేదరికం అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయంతో లబ్ధిదారులలో వెలుగులు నిండాలన్నారు. సబ్సిడీ ద్వారా అనేక యూనిట్లను స్థాపించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకొని అవగాహన సదస్సులు ఏర్పాటుచేసి నిజమైన లబ్ధిదారులకు న్యాయం చేయాలని తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోట శివశంకర్ మల్లయ్య బట్టుకు విజ్ఞప్తి చేశారు.

## బిఆర్ఎస్ రజతోత్సవ సభతో మరో పోరాటానికి నాంది

### - వేలాదిగా తరలి రండి సభను విజయవంతం చేయండి..
### -బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కొత్త శ్రీనివాస్ రెడ్డి..



చిగురుమామిడి,ఏప్రిల్25 (తెలంగాణ పత్రిక):భారత రాష్ట్ర సమితి రజతోత్సవ బహిరంగ సభ పార్టీ ఏర్పడి25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఏర్పాటు చేస్తున్న బహిరంగ సభకు చిగురుమామిడి మండల వ్యాప్తంగా బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు, ప్రజలు వేలాదిగా తరలివచ్చి సభను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం రోజున నవాబుపేట గ్రామంలో రజతోత్సవ బహిరంగ సభ పోస్టర్ ఆవిష్కరించారు.రాష్ట్రంలో బూటకపు హామీలతో అమలులోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ పతనానికి ఈ బహిరంగ సభ నాంది కావాలని,కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండ కట్టడానికి గ్రామ గ్రామాన కార్యకర్తలు కంకణ బద్ధులై, గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న మోసాలను వివరిస్తూ ప్రజలను బహిరంగ సభకు తోడుకొని రావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ చిగురుమామిడి మండల పార్టీ అధ్యక్షుడు మామిడి అంజయ్య,మాజీ మండలాధ్యక్షుడు రామోజ్ కృష్ణమాచారి,గ్రామ శాఖ అధ్యక్షుడు పిల్లి వేణు,బీసీ సెల్ మండల అధ్యక్షుడు సత్యనారాయణ,మాజీ కో ఆప్షన్ సభ్యుడు మక్బూల్ పాషా, నాయకులు శరభంద రెడ్డి, కిష్టారెడ్డి, బోయిని సతీష్, కొక్కిస రవీందర్,ఆగయ్య, కూతురు రాజిరెడ్డి,ఎడెల్లి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం పేదల సంక్షేమం కోసమే వక్ఫ్ చట్ట సవరణ

### - బిజెపి పార్టీ మండల అధ్యక్షులు ర్యాకం శ్రీనివాస్



కమలాపూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి( ఏప్రిల్25) కమలాపూర్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు ర్యాకం శ్రీనివాస్ ఆధ్వర్యంలో వక్ఫ్ చట్ట సవరణ 2025 అవగాహన సదస్సు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కమలాపూర్ మండలాధ్యక్షుడు ర్యాకం శ్రీనివాస్ మాట్లాడుతూ పేదల భూములు కొంతమంది పెత్తందారుల చేతిలో ఉండి వక్ఫ్ పేరిట పేద అమాయకమైన ముస్లింలను ముస్లిమేతరుల ను ఇబ్బంది పెడుతున్న క్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ చట్టానికి సవరణ అవసరమని దేవుడు పేరిట ఇచ్చే భూములను వాటి ద్వారా వచ్చే ఆదాయాన్ని పేదలకు పంచాలని, కనీసం సామాన్యుడు తమ మురళి కోర్టుకు చెప్పుకోలేని పరిస్థితి నుంచి ఈరోజు ఈ చట్ట సవరణ ద్వారా తమ బాధను కోర్టుకు విన్నవించుకునేలా ఈ చట్టాన్ని రూపొందించడం ఆనందదాయకంగా ఉందని అభిప్రాయపడ్డారు. మండల కన్వీనర్ భూపతి ప్రవీణ్, తుమ్మ శోభన్ బాబు, బండి కోటేశ్వర్, మోకిడ ప్రసాద్, కనుకుంట్ల అరవింద్, ఇనుగాల రత్నాకర్, పెండ్యాల ప్రభాకర్ రెడ్డి, పెండ్యాల తిరుపతిరెడ్డి, చిట్టి సుందరయ్య,మేడిపల్లి రాజు, పూస్కురి రాంబాబు,చెరి పెల్లి రతన్, వాసాల సత్తయ్య, ఎగ్గోజు శ్రీనివాస్, అకినపల్లి రవీందర్, శనిగరం సంపత్, మౌటం అశోక్,జె అశోక్, మార్గం చైతన్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదంలో 50వేల విలువ చేసే పంట దగ్ధం

### - కంటతడి పెట్టిన కౌలు రైతు రమేష్ కుటుంబ సభ్యులు..- బాధిత రైతును ప్రభుత్వం ఆదుకోవాలి..




చిగురుమామిడి,ఏప్రిల్ 25(తెలంగాణ పత్రిక):కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామంలో శుక్రవారం మధ్యాహ్నం జరిగిన అగ్ని ప్రమాదంలో దాదాపు 50వేల రూపాయల విలువచేసే వరి పంట దగ్ధమైనట్లు బాధిత కౌలురైతు పోతుల రమేష్ కుటుంబ సభ్యులు రోదిస్తూ తెలిపారు. ఈ సందర్భంగా రైతు రమేష్ మాట్లాడుతూ బొమ్మనపల్లి గ్రామానికి చెందిన సుకోషి రాజయ్య,రవీందర్ లకు చెందిన రెండున్నర ఎకరాల భూమిని కౌలుకు తీసుకొని అప్పులు చేసి పంట సాగు చేశానని చెప్పారు. రాత్రనక పగలనక కష్టపడి సాగునీటిని పొదుపు చేస్తూ పంటను పండించానని,పంట కోసేందుకు హార్వెస్టర్ తో వెళ్ళగా అగ్నిప్రమాదానికి గురై పంట కాలిపోయిందని గుండెలు విలిసేలా రైతు రోదించారు. కోసేందుకు సిద్ధంగా ఉన్న 20గుంటల సీడ్ వరి,కోసి పక్కన పెట్టిన వరి కాలిపోయిందని తీవ్ర కన్నీరు మున్నీరుగా విలపించారు. అగ్ని ప్రమాదం జరిగిన సమాచారం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు కానుగంటి సత్యనారాయణ రెడ్డి,బద్దిపడగ మల్లికార్జున్ రెడ్డి,సుకోషి సమ్మయ్యలు మండుటెండలో అక్కడికి వెళ్లి బాధిత రైతు కుటుంబ సభ్యులను ఓదార్చారు. మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకువెళ్లి బాధిత రైతు రమేష్ ను ఆదుకునేలా తమ వంతు కృషి చేస్తామని చెప్పారు. మండల ఆర్ ఐ అరుణ్ కుమార్,వ్యవసాయ విస్తరణ అధికారి అఖిల బాధిత రైతు పొలం వద్దకు వెళ్లి కాలిపోయిన పంటను పరిశీలించి రైతుకు భరోసా కల్పించారు. అగ్ని ప్రమాదానికి గల కారణాలను పూర్తిస్థాయిలో విచారణ చేసి పేదకౌలు రైతుకు న్యాయం చేయాలని తోటి రైతులు కోరుతున్నారు. ఇలాంటి ఘటనలు మరల పునరావృత్తం కాకుండా బాధ్యులపై చర్యలు తీసుకోవాలని బొమ్మనపల్లి,రేకొండ గ్రామస్తులు కోరుతున్నారు.

## రైతు శ్రేయస్సు కోసమే భూ భారతి చట్టం
# భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

### తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్ గిరిధర్ రెడ్డి





జహీరాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 25(తెలంగాణ పత్రిక) జహీరాబాద్ నియోజకవర్గం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన భూభారతీ చట్టంపై అవగాహన సదస్సు కార్యక్రమాలు శుక్రవారం రోజున జహీరాబాద్ నియోజకవర్గం కోహీర్ ఝరాసంఘం మరియు న్యాల్కల్ మండల కేంద్రాలల్లో నిర్వహించారు ఈ కార్యక్రమాల్లో సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి అడిషనల్ కలెక్టర్ మాధూరి కలిసి పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్ గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొస్తున్న భూ భారతి చట్టం భూముల సమస్యలను పరిష్కారానికి ఒక మంచి అవకాశమని భూ సంబంధిత వివాదాలు త్వరగా పరిష్కరించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు భూ భారతి చట్టాన్ని క్షేత్ర స్థాయికి సమర్థవంతంగా తీసుకెళ్లేందుకు ఈ చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పించడానికి ప్రతి గ్రామంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు భూభారతి చట్టంలో రెవెన్యూ యంత్రాంగమే ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని తెలిపారు భూభారతి చట్టం దేశానికి ఆదర్శం కాబోతుందని అని ప్రతి రెవెన్యూ గ్రామానికి ఓ పరిష్కారానికి సవరణలు సూచనలు అమలు చేస్తామని తీర్మానం చేశారు. ఈకార్యక్రమంలో ఆర్డీవో పి.రామ్ రెడ్డి వివిధ మండలాల తహశీల్దార్లు,ఎం.పి.డి.వోలు వ్యవసాయ శాఖ అధికారులు మరియు జహీరాబాద్ నియోజకవర్గ ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ యం.పి.పిలు మాజీ జెడ్పీటీసీ లు యం.పి.టి.సిలు,మాజీ సర్పంచ్ లు ప్రజాప్రతినిధులు యూత్ కాంగ్రెస్ నాయకులు వివిధ శాఖల అధికారులు మరియు వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ఎన్నో రోజుల కసరత్తు
# తర్వాత భూభారతి చట్టం అమలు

**- సారంగాపూర్ లో భూభారతి అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్- ప్రజలకు అవగాహన కల్పించడమే లక్ష్యం, భూభారతి యొక్క చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని అవగాహన**

నిర్మల్- జిల్లా ప్రతినిధి ( సాయన్న) ఏప్రిల్ 25-( తెలంగాణ పత్రిక) భూభారతి చట్టం ద్వారా ప్రజల భూ సమస్యలన్నీ పరిష్కారమౌతాయాన్ని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. శుక్రవారం సారంగాపూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో నూతన భూభారతి చట్టంపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సదస్సులో భాగంగా కలెక్టర్ మాట్లాడుతూ, భూ చట్టాల నిపుణులు, అనుభవజ్ఞులైన రెవెన్యూ ఉద్యోగులు, న్యాయ నిపుణులు ఎన్నో రాష్ట్రాల భూ చట్టాలను అధ్యయనం చేసి, ఎన్నో రోజులు సుదీర్ఘ కసరత్తు చేసిన తర్వాత ఈ పటిష్టమైన భూభారతి చట్టాన్ని ప్రభుత్వం అమలులోకి తీసుకువచ్చారని తెలిపారు. ఈ నూతన భూభారతి చట్టం ద్వారా గ్రామస్థాయిలోని రెవెన్యూ రికార్డుల నిర్వహణ పటిష్టంగా మారుతుందని అన్నారు. ఈ చట్టాన్ని అనుసరించి గ్రామ స్థాయిలో గ్రామ పాలన అధికారులను నియమించడం ద్వారా ప్రజల భూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని తెలిపారు. ధరణి చట్టం అమలుకు ముందు భూముల క్రయ, విక్రయాలకు సాదా బైనామా పద్ధతి ఉండేదని, ధరణి అమలులోకి వచ్చిన తర్వాత సాదా బైనామా నిలిచిపోయిందని తెలిపారు. భూభారతి చట్టం ద్వారా సాదా బైనామా ప్రక్రియ తిరిగి అమలులోకి రానున్నందున ఎంతోమంది రైతుల భూ సమస్యలు తీరనున్నట్లు తెలిపారు. పట్టాదార్ పాస్ పుస్తకాలలో రైతుల భూముల హద్దులకు సంబంధించి వివరాలు మ్యాపుల రూపంలో పొందుపరచబడతాయన్నారు. భూకమతాలకు భూదారుకార్డులు రూపొందించడం ద్వారా భవిష్యత్తులో భూ వివాదాలు తలెత్తకుండా ఉంటాయని తెలిపారు. అనంతరం అంతర్జాతీయ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకొని, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్,



జిల్లా వైద్యాధికారి రాజేందర్ తదితరులతో కలిసి గోడ ప్రతులను కరపత్రాలను ఆవిష్కరించారు. వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రతను పాటించడం ద్వారా దోమలు వ్యాపించకుండా ఉండి మలేరియా వ్యాధిని నిర్మూలించవచ్చని కలెక్టర్ తెలిపారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, తహసిల్దార్ శ్రీదేవి, మండల ప్రత్యేక అధికారి బాలిక్ అహ్మద్, ఎంపీడీవో లక్ష్మీకాంత్ రావు, రైతులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మేడేను జయప్రదం చేయండి

**- మేడే స్ఫూర్తితో కార్మిక వర్గం చట్టాలను, హక్కులను కాపాడుకోవాలి- మే 20న అఖిల భారత సమ్మెను విజయవంతం చేయండి- బి సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు పిలుపు**



వెల్దుర్తి, ఏప్రిల్ 25, (తెలంగాణ పత్రిక): అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే 1వ తేదీన మేడే ను జయప్రదం చేయాలని, మే 20న అఖిలభారత సమ్మెను విజయవంతం చేయాలని సిఐటియు మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు అన్నారు. శుక్రవారం ఆయన విలేకరుల తో మాట్లాడుతూ 1886 మే 1న అమెరికా చికాగో నగరంలోని హే - మార్కెట్లో శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా 8 గంటల పని దినం కోరుతూ లక్షలాది మంది కార్మికులు ప్రపంచ కార్మికులందరికీ కోసం కార్మిక హక్కుల రక్షణకై తమ ప్రాణాలను ప్రాణప్రాయంగా అర్పించారన్నారు. ఇది మేడే అంతర్జాతీయ కార్మిక వర్గ ఐక్యతకు సంకేతమన్నారు. దీంతో పాలకవర్గం దిగివచ్చి 1890 మేము ఒకటవ తేదీన కార్మిక సంస్థ (ఏ.ఎఫ్.ఎల్) ప్రతి ఏటా మే 1న అంతర్జాతీయ కార్మిక దినోత్సవం జరపాలని పిలుపునిచ్చిందని గుర్తు చేశారు. 139 ఏళ్ల క్రితం కార్మికులు సాగించిన సమశీల పోరాటాల ఫలితంగానే ప్రపంచ కార్మిక వర్గానికి కొన్ని హక్కులు దక్కాయన్నారు. ఇవాల్టి కార్మికుల దుస్థితిని పాలకవర్గాల నియంత పోకడలను గమనిస్తే మళ్లీ మేడే ఆవిర్భావం నాటి పరిస్థితులు పునరుత్తమవుతాయన్నారు. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న హక్కులను కేంద్రంలోని మోడీ సర్కార్ ఎన్డీఏ గా అధికారంలోకి వచ్చి 4 లేబర్ కోడ్లను తెచ్చి కార్మిక హక్కులను, చట్టాలను కాలరాస్తుందన్నారు. ప్రశ్నించే హక్కును, యూనియన్ పెట్టుకునే హక్కును కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం హరిస్తుందని మండిపడ్డారు. స్వాతంత్ర ఉద్యమ కాలంలో సాధించుకున్న కార్మిక వర్గం సమిష్టి హక్కులను అన్నింటిని స్వదేశీ, విదేశీ కార్పొరేట్లకు ఆర్థిక వ్యవస్థను అప్పగించడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. లౌకిక, ప్రజాతంత్ర మౌలిక విలువలను మట్టుపెట్టచూస్తుందన్నారు. మత విద్వేషాలను రెచ్చగొట్టి, తమ పబ్బం గడుపుకోవాలని బిజెపి ప్రయత్నిస్తుందన్నారు. ప్రజల మధ్య, కార్మికుల మధ్య చీలికలు సృష్టిస్తూ కార్మికులు తమ సమస్యలకు కారణం ప్రభుత్వ విధానాల్లో ఉందని గుర్తించకుండా, వారిలో పోరాట చైతన్యాన్ని మొద్దు పరిచే ప్రయత్నం చేస్తుందన్నారు. ప్రత్యామ్నాయ భావజాలంతో కార్మిక వర్గం సంఘటితం కావడం హిందుత్వ శక్తులకు గిట్టడం లేదని వాపోయారు. బిజెపి దాని అనుబంధ సంఘాలైన ఆర్ఎస్ఎస్, బజరంగ్దళ్, హిందూ విశ్వ పరిషత్ లాంటి అభివృద్ధి నిరోధక సంస్థలు అభ్యుదయ ప్రగతిశీల శక్తులపై మైనార్టీ, దళిత, సామాజిక తరగతులపై దాడులు చేసి అఘాయిత్యాలకు పాల్పడుతుందన్నారు. మేడే స్ఫూర్తితో పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని దినం కార్మిక చట్టాలు హక్కులను రక్షించుకోవాలని, మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలని, కార్మిక వ్యతిరేక కార్పొరేట్ మతోన్మాద బిజెపి పార్టీని సంఘటితంగా కార్మిక వర్గం ఓడించాలన్నారు. పెట్టుబడిదారి వర్గాలను, పాలకవర్గాలను కూల్చడానికి, కార్మికులు వారి హక్కులను, చట్టాలను కాపాడుకోవడానికి 2025 మే 20 తేదీన దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని, అంతర్జాతీయ కార్మిక దినోత్సవం అయిన మేడే మే 1వ తేదిన అన్ని రంగాల కార్మికులు, ఉద్యోగులు ఉపాధ్యాయులు మేడేను, దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని వారు కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. పారిశ్రామిక వాడల్లో, వాడ,వాడల్లో మేడే రోజున జెండాలు ఎగురవేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నర్సింలు, ఆంజనేయులు, హన్మంత్, నవీన్, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# షెడ్యూల్డ్ ప్రాంత చట్టాలు పటిష్టంగా అమలు చేయాలి

**ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్**



వెంకటాపురం (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 25: ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షులు తుర్స కృష్ణబాబు అధ్యక్షనలో షెడ్యూల్డ్ ప్రాంత చట్టాల అమలుకై 5 మే 2025 ములుగు జిల్లా కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్ మాట్లాడుతూ ఐదవ షెడ్యూల్డ్ భూభాగంలో ఆదివాసుల షెడ్యూల్డ్ ప్రాంత చట్టాలు రక్షణకై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసులపై కుట్టిల కుతంత్రాలు చేస్తూ ఆదివాసుల జీవన విధానాన్ని సంస్కృతి సాంప్రదాయాలను విచ్ఛిన్నం చేస్తూ ఆదివాసుల చట్టాలు నిర్వీర్యం చేస్తూ ఆదివాసుల జీవన మరణ పోరాటంలోకి నెట్టివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఐదవ షెడ్యూల్డ్ ప్రాంతలలో 1/70 చట్టానికి విరుద్ధంగా ప్రభుత్వ భూములు మరికాల(జెడ్), అంకన్న గూడెం(జెడ్) వాడగూడెం(జడ్) వీరభద్రారం(జడ్) వెంకటాపురం (జడ్)లలో వలస గిరిజనేతరులు ఆక్రమించి అక్రమ పట్టాలను పొందియున్నారు సమగ్ర విచారణ జరిపి రద్దు చేయాలని ప్రభుత్వ అధికారులను హెచ్చరించారు. ఆదివాసుల స్వయంపాలన సాధికారత సాధించేందుకు రూపొందించిన రాష్ట్ర షెడ్యూల్డ్ ప్రాంత పంచాయతీల విస్తీరణ చట్టం( పెసా) అమలుకు నోచుకోవడం లేదని అన్నారు. ఆదివాసి ప్రాంతాలలో పంచాయతీ రాజ్ సంస్థల మౌలిక స్వరూపం వాటి అధికారాలు సూచించవలసిందిగా కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ దిలీప్ సింగ్ భూరియా అధ్యక్షతన కమిటీని నియమించింది. షెడ్యూల్డ్ ప్రాంతలలో గ్రామసభలకు విస్తృత అధికారాలు సిఫార్సు చేస్తూ భూరియా కమీటి 1995లో కేంద్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించిందని అన్నారు. పీసా నిబంధనలు పాటించని అధికారులపై చర్యలు తీసుకోవాలని, షెడ్యూల్ ప్రాంత చట్టాలను ప్రతిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ వెంకటాపురం మండల అధ్యక్షులు తుర్స కృష్ణ బాబు, ఆదివాసి సంక్షేమ పరిషత్ వెంకటాపురం మండల ఉపాధ్యక్షులు తాటి రాంబాబు, సోడి గోపి, కేక్కెం తేజ, సూరిటి నవదిప్, మిడియం అర్జున్, బొగ్గుల రాంబాబు, బొగ్గుల రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐ ఆధ్వర్యంలో ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దగ్ధం

**- ఉగ్రవాద సంస్థలను తుదమొట్టించేందుకు కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి.- ఉగ్రవాద సంస్థలను గుర్తించడంలో కేంద్రం వైఫల్యం.- కాల్పుల్లో మృతి చెందిన కుటుంబాలను ఆదుకోవాలి- సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి.**



కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 25: ఉగ్రవాదులను ఉగ్రవాద సంస్థలను తుదమొట్టించేందుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని, ఉగ్రవాదుల కాల్పుల్లో మృతి చెందిన కుటుంబాలను ఆదుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాంలో ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ శుక్రవారం సీపీఐ కరీంనగర్ జిల్లా సమితి ఆధ్వర్యంలో కమాన్ చౌరస్తా వద్ద ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వెంకటస్వామి మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్ పర్యటనకు వచ్చిన పర్యటకులపై ఉగ్రవాదులు విచక్షణ రహితంగా కాల్పులు జరిపి భార్యలను వదిలిపెట్టి భర్తలను తమ కళ్ళముందే చంపడం ఉగ్రవాదుల దుర్మార్గపు చర్య అని, అమాయక ప్రజలు,పర్యాటకులు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని,ఉగ్రవాదులను కట్టడి చేయడంలో కేంద్ర ప్రభుత్వం వైఫల్యం చెందినదని,ఉగ్రవాదులను,సంస్థలను గుర్తించడంలో గూఢచార్య వ్యవస్థ కూడా పూర్తిగా వైఫల్యం చెందడం మూలంగా ఉగ్రవాదులు చెలరేగిపోయి పర్యటకులపై కాల్పులు జరిపి ప్రాణాలు తీయడం హేయమైన చర్య అని, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 370 ఆర్టికల్ రద్దు చేయడం మూలంగా, మతాల మధ్య వైషమ్యాలు సృష్టించిందని,ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, హోంశాఖ మంత్రి అమిత్ షా ల అసమర్ధ పరిపాలన మూలంగా దేశంలో టెర్రరిస్ట్ సంస్థలు, ఉగ్రవాదులు పెట్రేగిపోతున్నారని ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం కళ్లు తెరిచి ఉగ్రవాద సంస్థలను తుద మొట్టించేందుకు కఠినమైన చర్యలు తీసుకోవాలని,ఉగ్రవాదుల కాల్పుల్లో మృతి చెందిన కుటుంబాలను ఆదుకోవాలని వెంకటస్వామి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్,కసిరెడ్డి సురేందర్ రెడ్డి, టేకుమల్ల సమ్మయ్య, జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు,కిన్నెర మల్లవ్వ,పిట్టల సమ్మయ్య, బీర్ల పద్మ,కటికరెడ్డి బుచ్చన్న యాదవ్,బ్రామండ్ల పెల్లి యుగేందర్,నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఉత్సాహంగా సాగుతున్న పాదయాత్ర....



నంగునూరు, ఏప్రిల్ 25(తెలంగాణ పత్రిక): బీ ఆర్ ఎస్ వజ్రోత్సవ సభలో పాల్గొనేందుకు విద్యార్థులు, యువకులతో పాదయాత్ర ప్రారంభమైంది. సిద్దిపేటలో రంగధాంపల్లి అమరవీరుల స్తూపం వద్ద మాజీ మంత్రి హరీశ్ రావు శుక్రవారం ఉదయం ఆరు గంటలకి జండా ఊపి పాదయాత్ర ప్రారంభించారు. సిద్దిపేట నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన1,500 మంది విద్యార్థి యువకులు ఈ పాదయాత్రలో ఉత్సాహంగా సాగుతున్నారు. శుక్రవారం పాదయాత్ర రంగధాంపల్లి, మిట్టపల్లి, సురభి మెడికల్ కళాశాల చౌరస్తా, అమ్మ కుంట, ముంద్రాయి, రాజగోపాలపేట, పాలమాకులకు ఉదయం 10 గంటలకు చేరుకుంది. పాలమాకులలోని రేణుక ఎల్లమ్మ గుడి వద్ద పాదయాత్రలో పాల్గొన్న విద్యార్థులు యువకులు మధ్యాహ్న భోజనం చేసి విశ్రాంతి తీసుకున్నారు. మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు పాలమాకులలోని రేణుక ఎల్లమ్మ దేవాలయం వద్ద విద్యార్థులు, యువకులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. సందర్భంగా హరీశ్ రావు వారితో మాట్లాడుతూ విద్యార్థుల పాదయాత్ర భవిష్యత్ గులాబీ జెండా విజయ యాత్ర అవుతుందని పేర్కొన్నారు. పాదయాత్రలో క్రమశిక్షణతో వెళ్లాలని, రోడ్డు మీద వెళ్లే వాహనాలను చూస్తూ వారిని సూచించారు. పాదయాత్ర కు అన్నివిధాలా ఏర్పాట్లు చేశామని, పాద యాత్రలో పాల్గొంటున్న గుండె గులాబీలను తన గుండెల్లో పెట్టుకుంటానన్నారు. తాను కూడా పాదయాత్రలో విద్యార్థులు యువకులతో ప్రతిరోజు కొంత దూరం కలసి నడుస్తానని, మూడు రోజులపాటు మధ్యాహ్నం రాత్రి వారితో కలిసి భోజనం చేస్తానని తెలిపారు. అనంతరం సాయంత్రం నాలుగున్నర గంటలకు పాలమాకులలో టీ, స్నాక్స్ తీసుకుని అయిదు గంటలకు తిరిగి పాద యాత్ర బయలుదేరింది. రాంపూర్ క్రాసింగ్, జెరిపోతుల తండా స్టేజి, బద్దిపడగ గ్రామాల మీదుగా జ్యోతి రామ్ తండా స్టేజి వద్ద ఉన్న ఎల్వీఆర్ వేడుకమందిరానికి రాత్రి ఎనిమిది గంటలకు చేరుకుంది. అక్కడే భోజనం చేసి విద్యార్థులు, యువకులు రాత్రి బస చేశారు. శనివారం(26 వ తేదీ) ఉదయం ఆరు గంటలకు ఎల్వీఆర్ వేడుక మందిరం నుంచి బయలు దేరి కోహెడ మండలం బస్వాపూర్, ఆరెపల్లి, నాగసముద్రాల స్టేజి, కోహెడ క్రాసింగ్ మీదుగా ఉదయం 10 గంటలకు పెద్ద సముద్రాల చేరుకుంటుంది. పెద్ద సముద్రాలలోని సుమంగళి వేడుక మందిరం వద్ద మధ్యాహ్నం భోజనం చేసి సాయంత్రం నాలుగున్నర గంటల వరకు పాదయాత్రకు విరామం ఇస్తారు. టీ,స్నాక్స్ తీసుకొని సాయంత్రం ఐదు గంటలకు పాదయాత్ర తిరిగి ప్రారంభం అవుతుంది. పెద్ద సముద్రాల నుంచి ఇందిరానగర్, అంబేద్కర్ నగర్, రేగొండ స్టేజీ, పందిళ్ళ, హుస్నాబాద్ పట్టణ ప్రధాన వీధి మీదుగా హుస్నాబాద్ మండలంలోని పోతారం గ్రామానికి రాత్రి 8 గంటలకు చేరుకుంటుంది. పోతారంలోని హెచ్ఏఎల్ వేడుక మందిరంలో రాత్రి భోజనం చేసి బస చేస్తారు. మరునాడు అంటే ఈనెల 27వ తేదీ ఉదయం పోతారం నుండి పాదయాత్ర బయలుదేరి భీమదేవరపల్లి మండలం ముల్కనూరు వరకు సాగుతుంది. ఉదయం 11 గంటలకు ముల్కనూరులోని శ్రీ గార్డెన్ వేడుక మందిరంలో మధ్యాహ్న భోజనం చేసిన తర్వాత పాదయాత్ర బయలుదేరి మధ్యాహ్నం మూడు గంటలకు రజతోత్సవ సభ ప్రాంగణానికి చేరుకుంటుంది. సభ ముగిసిన తర్వాత బస్సులు ఇతర వాహనాలలో తిరిగి స్వస్థలాలకు పయనం అవుతారు.

# గొర్లవీడు, వజినేపల్లి, నేరేడుపల్లి గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే జీఎస్సార్



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్,25 (తెలంగాణ పత్రిక): శుక్రవారం సాయంత్రం భూపాలపల్లి నియోజకవర్గం భూపాలపల్లి మండలంలోని గొర్లవీడు, వజినేపల్లి, నేరేడుపల్లి గ్రామాలల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే మాట్లాడారు.

రైతులు మద్దతు ధర పొందాలంటే ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకే వరి ధాన్యాన్ని తీసుకురావాలన్నారు. దళారులను నమ్మి మోసపోకుండా జాగ్రత్తపడాలని రైతులకు సూచించారు. ధాన్యం తీసుకు రాబోతున్న రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే అక్కడున్న వివిధ శాఖల అధికారులకు ఆదేశించారు. కొనుగోలు ప్రక్రియ సాఫీగా సాగేలా అధికారులు ప్రతిరోజూ పర్యవేక్షణ చేయాలని తెలిపారు. అంతకుముందు పలువురు అధికారులు ఎమ్మెల్యే కు శాలువాలు కప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే%బ% వెంట కాంగ్రెస్ పార్టీ నేతలు, వివిధ శాఖల అధికారులు, కార్యకర్తలు, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన రాష్ట్ర చీఫ్ రీజనింగ్ అధికారి...



నంగునూరు, ఏప్రిల్ 25(తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలోని ముంద్రాయి, పాలమాకుల ఐకేపీ సెంటర్లను రాష్ట్ర చీఫ్ రైజనింగ్ అధికారి, ఐఏఎస్ అధికారి ఫణీందర్ రెడ్డి శుక్రవారం సందర్శించారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమీషనర్ ఆదేశాల మేరకు ధాన్యం కొనుగోలు సెంటర్లను డీఆర్డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ జయదేవ్ ఆర్యా, అదనపు ప్రాజెక్టు డైరెక్టర్ మధుసూదన్, డీఎస్వో తనూజా, డీ ఎం ప్రవీణ్ తదితరులతో కలిసి కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఏమైనా ఇబ్బందులు తలెత్తుతున్నాయా అనే విషయాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు ప్రక్రియ ఎలా జరుగుతుంది, ధాన్యం దిగుమతి చేసుకోవడంలో మిల్లర్ల ద్వారా ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ఐకేపీ అధికారులను, సెంటర్ నిర్వాహకులను ఆరా తీశారు. ఈ సందర్భంగా ఫణిందర్ రెడ్డి రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఈ యాసంగి సీజన్ లో ధాన్యం కొనుగోళ్లు ప్రారంభం అయ్యాయని చెప్పారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమీషనర్ ఆదేశాల మేరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి సమస్యలను తెలుసుకుని అక్కడికక్కడే పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు ప్రక్రియ సాఫీగా సాగుతోందని, రైతులకు సంబంధించిన కొన్ని సమస్యలు తమ దృష్టికి వచ్చాయని తెలిపారు. వాటిని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ దృష్టికి తీసుకు వెళ్తామని అన్నారు. వాటి పరిష్కార దిశగా చర్యలు చేపడుతామని చెప్పారు. కార్యక్రమంలో ఏపిఎం మహిపాల్, సీసీ లింగం పలువురు పాల్గొన్నారు.

# రైతుల ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేయాలి:కామారెడ్డి జిల్లా కలెక్టర్



కామారెడ్డి , ఏప్రిల్ 25,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) రైతులు కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చిన వరి ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేయాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శుక్రవారం గాంధారి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ లోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ను కలెక్టర్ పరిశీలించారు. అకాల వర్షాలు కురిసే ఆస్కారం ఉన్నందున రైతులకు టార్పాలిన్స్ అందజేయాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటది వెంటనే మిల్లులకు తరలించాలని అన్నారు. ఇప్పటి వరకు వచ్చిన ధాన్యం వివరాలు, కొనుగోళ్లు జరిగిన వాటి వివరాలు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రాజేందర్, జిల్లా పౌరసరఫరాల అధికారి మల్లికార్జున్ బాబు, జిల్లా సహకార అధికారి రామ్ మోహన్, తహసీల్దార్, రైతులు, పాల్గొన్నారు.

# శ్రీస్వామి వారికి నిత్యకళ్యాణం



మఠంపల్లి, ఏప్రిల్ 25(తెలంగాణ పత్రిక ) సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం మట్టపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీలక్ష్మి నరసింహాస్వామి వారికి శుక్రవారం నిత్యకళ్యాణం నిర్వహించడం జరిగింది. ఈకళ్యాణం దేవాలయ అర్చకులు తుమాటి శ్రీనివాసచార్యులు, పద్మనాభాచార్యులు, లక్ష్మినరసింహమూర్తి వార్లచే శాస్త్రోత్తముగా నిర్వహించారు.

# మాన్య నాయక్ మృతి కాంగ్రెస్ పార్టీ కి తీరని లోటు



మఠంపల్లి: ఏప్రిల్ 25 (తెలంగాణ పత్రిక) సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం గుర్రంపోడు తండా కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రమావత్ మన్యా నాయక్ గురు వారం రాత్రి మృతి చెందారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాముల శివారెడ్డి, మాజీ ఎంపీపీ మూడవత్ కొండ నాయక్, చౌటపల్లి శివాలయం చైర్మన్ సింగారపు సైదులు, ఇస్లావత్ చెన్నా నాయక్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమావత్ హనుమాన్ నాయక్ లు మన్యా నాయక్ మృతదేహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు అనంతరం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసి వారి ఆత్మకు శాంతి చేకూరాలనిఅన్నారు. నివాళులు అర్పించిన వారిలో రమావత్ రవీందర్ నాయక్ ,మట్ట నాయక్ ,దీప్లా నాయక్,చందు నాయక్, హాతిరాం నాయక్ డాకు ,సత్యం, రామారావు, తదితరులు ఉన్నారు.

# కాశ్మీర్లో ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన వారికి సంఘీభావంగా వాకర్స్ అసోసియేషన్ బైక్ ర్యాలీ



ఏప్రిల్ 25 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణం కాశ్మీర్లోని పహల్గంలో ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన వారికి సంఘీభావంగా జగిత్యాల పట్టణంలోని వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించి నివాళి అర్పించడం జరిగింది. ఇట్టి ర్యాలీలో జగిత్యాల పట్టణంలోని అన్ని వాకర్స్ అసోసియేషన్ సంఘ సభ్యులు మరియు నాయకులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వాకర్స్ అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ కాశ్మీర్లో జరిగిన ఉగ్రదాడి అత్యంత హేయమైన పిరికిపంద చర్యగా అభివర్ణించారు ఇట్టి దాడి చేసిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదలకూడదని దాడికి ప్రతి దాడి చేసి మృతి చెందిన వారికి నివాళి అర్పించాలని సంఘ సభ్యులు సూచించారు. ఇట్టి దాడిని అసోసియేషన్ తీవ్రంగా వ్యతిరేకించింది. భవిష్యత్తులో ఇలాంటి దాడులు జరగకుండా భారత ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని అన్ని పార్టీల నాయకులు ఇట్టి దాడిని వ్యతిరేకించాలని అగ్రహం వ్యక్తం చేశారు. ఇట్టి కార్యక్రమంలో జగిత్యాల పట్టణంలోని అన్ని వాకర్స్ అసోసియేషన్ సభ్యులు స్వచ్ఛందంగా పాల్గొన్నారు.

# జమ్మూ కాశ్మీర్ పహాల్గం ప్రాంతంలో హిందువులపై దాడి అమానుషం

**- భారతీయ జనతా పార్టీ గరిడేపల్లి మండల యూత్ అధ్యక్షుడు నర్సింగ్ వినయ్**



గరిడేపల్లి:ఏప్రిల్ 25(తెలంగాణ పత్రిక)జమ్మూ కాశ్మీర్లో పహల్గాం పాకిస్తాన్ ఉగ్రముఖ జరిపిన కాల్పుల్లో 28 మంది పర్యాటకులు సామాన్య ప్రజలు చనిపోయారు... రాక్షస ఆనందం పొందుతున్న పాకిస్తాన్ తీవ్రవాదుల్లారా మీరు తీసిన అమాయక ప్రజల ప్రాణాల ఫలితం ఊరికే పోదు ఇంతకు ఇంత అనుభవిస్తారు. భారతీయ జనతా పార్టీ గరిడేపల్లి మండల యూత్ అధ్యక్షుడు నర్సింగ్ వినయ్ మాట్లాడుతూ భారత్ మాతాకీ జై పహిల్గాం జరిగిన ఉగ్రదాడికి పిరికిపందల చర్య. చాలా బాధాకరం. కాల్పుల్లో గాయపడిన వారు తొందరగా కోలుకోవాలని... మరణించిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని ఆ దేవుని ప్రార్థిస్తూ..గరిడేపల్లి మండలం కీతవారిగూడెం గ్రామం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో అమరులైన వారికి అశ్రునివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో నర్సింగ్ అంజయ్య, నర్సింగ్ వెంకన్న, జెనిగల శ్రీనివాస్, పోకల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# వేసవిలో ప్రజలు జాగ్రత్త వహించాలి...

**- ఎస్ఐ ప్రవీణ్ కుమార్**



మునగాల - ప్రతినిధి, ఫిబ్రవరి 24, (తెలంగాణ పత్రిక)వేసవిలో రైతులు పశువులను మేతకు వదలడం వల్ల అనేక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని మునగాల ఎస్ ఐ ప్రవీణ్ కుమార్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ రాత్రి సమయంలో పశువులు రోడ్డు మీదకు రావడం వల్ల చాలా ప్రమాదాలు జరిగాయన్నారు. సాగర్ కెనాల్ వెంట ఉన్న వ్యవసాయ మోటర్లు, పొలాల్లో బావుల దగ్గర ఉన్న మోటార్లను వ్యవసాయ పనిముట్లను జాగ్రత్త పరచుకోవాలని, రైతుల పొలాలు పూర్తైన వెంటనే మోటార్లు, వైర్లను తీసుకొని ఇంటి దగ్గర జాగ్రత్త పరుచుకోవాలన్నారు, లేనిచో వాటిని దొంగలు దొంగలించే అవకాశం కలదు. వ్యవసాయ కరెంటు ట్రాన్స్ఫార్మర్లు వైర్లు ప్రమాదవశాత్తు పశువులకు, మరేదైనా జీవాలకు తగిలి మరణించే అవకాశం కలదు. కనుక వ్యవసాయ కరెంటు ట్రాన్స్ఫార్మర్లు బందు చేయవలెనని తెలిపారు. వేసవిలో యాత్రలకు, ఊర్లకు వెళ్ళే వాళ్ళు మీ విలువైన వస్తువులను జాగ్రత్తగా భద్రపరుచుకోవాలని తెలిపారు. మైనర్ పిల్లలకు వాహనాలు ఇచ్చి ప్రమాదాలకు గురికావద్దన్నారు.

# ఐపిఎస్ సాధించిన హెడ్ కనిస్టేబుల్ కుమారుడిని సన్మానం చేసి, అభినందించిన పోలీస్ కమిషనర్



నిజామాబాద్ జిల్లా( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) ఏప్రిల్ 25:జక్రాన్ పల్లి పోలీస్ స్టేషన్ నందు విధులు నిర్వహిస్తున్నటువంటి జే. గోవిందరావు, హెడ్ కానిస్టేబుల్ 2847 కుమారుడు జే. సాయి చైతన్య యూ పి ఎస్ సీ లో 68వ ర్యాంకు సాధించి ఐఏఎస్ కావడం జరిగింది. ఈ సందర్భంగా నేడు నిజామాబాదు పోలీస్ క్యాంప్ కార్యాలయం నందు జే.గోవింద్ రావు కుమారుడు శ్రీ జే. సాయి చైతన్య ని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, ఐపీఎస్., శాలువాతో సత్కరించడం జరిగింది.ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ ని అభినందించడం జరిగింది.అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది 24 / 7 విధులు నిర్వహిస్తూ తమ పిల్లలను చక్కని చదువులు చదివించి ఉన్నత స్థాయి అధికారులు చేయడం ఎంతో అభినందనీయమని కొనియాడారు.ఇదే స్ఫూర్తితో సిబ్బంది ప్రతి ఒక్కరు తమ పిల్లలను ఉన్నత స్థాయి చదువులు చదివించి తమ పిల్లలు భవిష్యత్తును చక్కని మార్గంలో పెట్టేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలియజేశారు.ఈ సందర్భంగా డిచ్పల్లి సిఐ మల్లేష్ , రిజర్వ్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్ ( అడ్మిన్ ), తిరుపతి ( వెల్ఫేర్ ) పోలీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీ షకిల్ పాషా మరియు తదితరులు పాల్గొన్నారు.

# సమ్మె కాలపు ఒప్పందాన్ని అమలు చేయాలి

**- ఏఐటీయూసీ బెల్లంపల్లి రీజియన్ ప్రెసిడెంట్ బోగే ఉపేందర్**
**- డ్రైవర్లకు హై స్కిల్డ్ వేతనాలు చెల్లించాలి**
**- కాంట్రాక్టర్లకు ఊడిగం చేస్తున్న సింగరేణి అధికారులు**



తెలంగాణ పత్రిక రెబ్బెన ఏప్రిల్ 25: బెల్లంపల్లి ఏరియా గోలేటిలో పనిచేస్తున్న కోల్ ట్రాన్స్పోర్టు కార్మికులైన డ్రైవర్లు క్లీనర్లకు సమ్మె కాలపు అగ్రిమెంట్ ప్రకారం వేతనాలు చెల్లించాలని, సమస్యలు పరిష్కరించాలని కోరుచూ ఏ ఐ టి యు సి ఆధ్వర్యంలో రాష్ట్ర రోకో నిర్వహించారు. శుక్రవారం రోజున ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కార్మికులందరూ విధులు బహిష్కరించి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ బెల్లంపల్లి రీజియన్ ప్రెసిడెంట్ బోగే ఉపేందర్ మాట్లాడుతూ గతంలో సమ్మె చేసినప్పుడు ట్రాన్స్పోర్ట్ యాజమాన్యానికి యూనియన్కి మధ్య అగ్రిమెంట్ జరిగిందని ఆ అగ్రిమెంట్ ప్రకారం వారు వేతనాలు చెల్లించడం లేదని అన్నారు సింగరేణి యాజమాన్యం దృష్టికి ట్రాన్స్ పోర్ట్ దగ్గరికి అనేకసార్లు తీసుకెళ్లిన రేపు మాపు అంటూ కాలయాపన చేసుకున్నారని అన్నారు సింగరేణిలో కొంత మంది అధికారులు కాంట్రాక్టర్లు ఇచ్చే కమిషన్లకు,లంచాలకు అలవాటపడుతూ కార్మిక వర్గానికి తీవ్రమైన అన్యాయం చేస్తున్నారని అన్నారు.ఇప్పటికైనా అధికారులు తమ వైఖరి మార్చుకొని పని చేయాలని హెచ్చరించారు.. అగ్రిమెంట్ ప్రకారం ప్రతినెల 15వ తేదీలోపు వేతనాలు చెల్లించాలని ఉన్నప్పటికీ వేతనాలు చెల్లించడంలో ఆలస్యం చేస్తున్నారని అన్నారు.ఈఎస్ఐ.పీఎఫ్ సౌకర్యం కల్పించాలని అన్నారు.బొగ్గు ఉత్పత్తిపై ఉన్న శ్రద్ధ కార్మికుల సంక్షేమంపై లేదని అన్నారు. సింగరేణి అధికారులు పైరవీకారులకే పెద్దపీట వేస్తున్నారని అన్నారు, ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం వెంటనే స్పందించి అగ్రిమెంట్ ప్రకారం వేతనాలు చెల్లించేలా చేయాలని లేనిపక్షంలో నిరవధిక సమ్మెలోకి వెళ్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కోల్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ యూనియన్ గోలేటి బ్రాంచ్ ప్రెసిడెంట్ అరికిల్ల స్వామి,కార్యదర్శి లక్ష్మినారాయణ, నాయకులు తిరుపతి,మనేమ్ సంతోష్,చందర్ లాల్,సతిష్ తోపాటి తదితరులు పాల్గొన్నారు

# దేవాలయ పునర్నిర్మాణానికి విరాళం...

**- మాజీ ఎంపీపీ బంగారు శ్రీనివాసులు**
**- 3 లక్షల రూపాయలు విరాళం అందజేత**



వనపర్తి జిల్లా ఆత్మకూర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 25 వనపర్తి జిల్లా ఆత్మకూరు మండల పరిధిలోని పిన్నంచర్ల గ్రామంలోని అభయాంజనేయ స్వామి దేవాలయ పునర్నిర్మాణానికి పిన్నంచర్ల గ్రామ పెద్దలు. మాజీ ఎంపీపీ బంగారు శ్రీనివాసులు మూడు లక్షల రూపాయలు విరాళాన్ని ఆలయ కమిటీ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి గారికి అందజేశారు ఈ కార్యక్రమంలో బసయ్య శెట్టి. శ్రీనివాస్ శెట్టి.నరేష్ శెట్టి.బంగారు భాస్కర్. శివానందరెడ్డి. మాజీ సర్పంచ్ వెంకటేష్. మాసన్న. శ్రీనివాస్ రెడ్డి. మనోహర్ గౌడ్ కురువ నరసింహ. తదితరులు పాల్గొన్నారు. ఆలయ కమిటీ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి గారు మాట్లాడుతూ మన గుడి మన ఆలయం నిర్మాణానికి గ్రామంలోని ప్రతి ఒక్కరూ తమకు తోచిన విధంగా ధన వస్తు రూపేనా సహాయ సహకారం అందించి ఆలయ పునర్నిర్మాణంలో భాగం పంచుకోవాలని కోరారు

# ఉగ్రవాద దాడిని నిరసిస్తూ కొవ్వొత్తుల ప్రదర్శన

**- "విలేజ్ వారియర్స్ టీం" ఆధ్వర్యంలో పిప్రి గ్రామ యువకుల నిరసన**



నిర్మల్ జిల్లా లోకేశ్వరం ఏప్రిల్ 25 (తెలంగాణ పత్రిక ): జమ్ము కాశ్మీర్ లోని పహల్గాం దగ్గర పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడిని నిరసిస్తూ లోకేశ్వరం మండలం పిప్రి గ్రామంలో గురువారం రాత్రి అంబేద్కర్,గాంధీ విగ్రహాల వద్ద 'విలేజ్ వారియర్స్ టీం' ఆధ్వర్యంలో గ్రామ యువకులు కొవ్వొత్తులు వెలిగించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాశ్మీర్లో జరిగిన ఉగ్రవాదుల దాడిలో సుమారు 26 మంది చనిపోయారని, 20 మందికి పైగా క్షతగాత్రులు అయ్యారని ఉగ్రవాదులు జరిపిన ఈ హేయమైన చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామని అదేవిధంగా ఈ చర్యకు ప్రతి చర్యగా దేశం మొత్తం ఐక్యంగా వారికి తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. అలాగే మన దేశంలో ఉంటూ మన ఉప్పు తింటూ పరాయి దేశానికి వంతపాడే కొందరు నీచులను కేంద్ర ప్రభుత్వం మన దేశం నుంచి తరిమికొట్టాలని డిమాండ్ చేశారు. మతాల మధ్య చిచ్చు పెడుతూ దేశాన్ని విచ్ఛిన్నం చేయాలని చూసే ఇలాంటి చర్యల పట్ల దేశ ప్రజలంతా అప్రమత్తంగా ఉంటూ ఐకమత్యంతో ఎదుర్కోవాలని అన్నారు. ఉగ్రదాడికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఇలాంటి సంఘటనలు పునారవృతం కాకుండా మన దేశ శక్తిని ప్రపంచానికి తెలిసేలా చేయాలని అన్నారు. అనంతరం ఉగ్రదాడిలో అసువులు బాసిన వారికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు

# ఇచ్చోడ ఏప్రిల్ 27 నా భూ భారతి అవగాహన సదస్సు

**- షార్ప్ గార్డెన్ లో సోమవారం ఉదయం 9:00 గం...**




తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- ఏప్రిల్ 25 :-తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ధరణి పోర్టల్ బదులుగా కొత్త భూ భారతి ఆర్ ఓ ఆర్ యాక్ట్ 2025 భూమి హక్కుల భద్రత, భూ సమస్యల సత్వర పరిష్కారం అలాగే రైతు మేలు కోసం ప్రవేశ పెట్టడం జరిగింది. అట్టి చట్టంపై ముఖ్యంగా రైతులకు అవగాహన కల్పించుటకు నిర్ణయించినారు. అందులో భాగంగా ఏప్రిల్ 27. సోమవారం రోజున ఉదయం 9.00 గంటకు, షార్ప్ గార్డెన్ ఇచ్చోడ స్థలం నందు రైతు అవగహన సదస్సు తహసీల్దార్ ఇచ్చోడ ఆధ్వర్యంలో జరుగును. ఇట్టి సదస్సులో కొత్త ఆర్ ఓ ఆర్ చట్టం గురించి వివరించడం జరుగుతుంది. ఇట్టి కార్యాక్రమానికి గ్రామాల ప్రజలు, రైతులు, యువకులు ప్రజా ప్రతినిధులు, అందరూ అధిక సంఖ్యలో హాజరై కొత్త ఆర్ ఓ ఆర్ చట్టం గురించి తెలుసుకోవాలని కోరడమైనది. ముఖ్యంగా ధరణి లో సమస్యలు పరిష్కారం కాని రైతులు ఇట్టి చట్టంను ఉపయోగించుకోవాలని కోరనైనది. అలాగే భూ సమస్యలు ఏవైనా ఉంటే రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించబడుతుంది.

# ఉన్నత డిగ్రీలతో సమ్మెలో పాల్గొన్న పార్ట్ టైం అధ్యాపకులు



కామారెడ్డి ఏప్రిల్ 25,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) తమ ఉన్నత డిగ్రీలైనా పీహెచ్డీ, నెట్ (నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్) , సెట్ (స్టేట్ లెవల్ ఎలిజిబిలిటీ టెస్ట్) లను ప్రదర్శిస్తూ శుక్రవారం తెలంగాణ విశ్వవిద్యాలయం దక్షిణ ప్రాంగణంలోని పార్ట్ టైం అధ్యాపకులు నాలుగవ రోజు నిరవధిక సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్ట్ టైం అసోసియేషన్ అధ్యాపకులు మాట్లాడారు. తాము అనేక కష్టాలను పడి దేశం, రాష్ట్రంలోనే ఉన్నత చదువులైన పీహెచ్డీ, నెట్, సెట్ లను సాధించామని తెలిపారు. అంతేకాకుండా వివిధ రంగాల్లో పరిశోనలు చేసి ఉన్నత అర్హతలను పొందమని అన్నారు. యూనివర్సిటీల వారు నిర్వహించిన అన్ని రకాల పరీక్షలలో ఉతీర్ణత సాధించి తాము పార్ట్ టైం అధ్యాపకులుగా వివిధ విభాగాలలో గత కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం తమ సేవలను గుర్తించలేదని వాపోయారు. కాంగ్రెస్ ప్రభుత్వం మమ్మల్ని గుర్తించి మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ అనగా ఉద్యోగ భద్రత, మినిమం టైం స్కేల్ అమలు, నియామకాలలో మొదటి ప్రాధాన్యత ఇచ్చి రేవంత్ రెడ్డి సర్కార్ మాట నిలబెట్టుకోవాలని వారు డిమాండ్ చేశారు. వారికి యూనివర్సిటీలోని కాంట్రాక్ట్ అధ్యాపకులు సైతం సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో వివిధ విభాగాలకు చెందిన పార్ట్ టైం అధ్యాపకులు పాల్గొన్నారు.

# నేరాల నిర్మూలన, శాంతి భద్రతల పరిరక్షణ కొరకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం తనిఖీలు వనపర్తి డిఎస్పీ

## ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు సన్మానం



తెలంగాణ పత్రిక ఏప్రిల్ 25 ఇల్లంతకుంట ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం ఫలితాల్లో ఇల్లంతకుంట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలోప్రతిభ చూపిన విద్యార్థులను ఘనంగా సన్మానించిన ప్రిన్సిపాల్ కి దేవరాజం.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల కృషి, అధ్యాపకుల పట్టుదల విద్యార్థులకు ఈ విజయాన్ని తీసుకువచ్చిందన్నారు.టాపర్ల వివరాలు ఈ విధంగా ఉన్నాయి:కె .సాగర్ %-% 986/1000, పి,ఉదయశ్రీ -918/100,సి.మహాలక్ష్మి %-% 842/1000,వి. వినయ్ - 778/1000,బి .అనిల్ - 635/1000 విద్యార్థులు మాట్లాడుతూ తమ విజయం అధ్యాపకుల ప్రోత్సాహం, ప్రిన్సిపాల్ మార్గదర్శకత్వం వల్లనే సాధ్యమైందని, వారు తమని ఎంతో విశ్వాసంతో ముందుకు నడిపించారని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మల్లాపూర్ మండలం లో బంద్ ని విజయవంతం చేయండి



### - భారతీయ జనత పార్టీ అధ్యక్షులు గోపిడి శ్రీనివాస్ రెడ్డి

మల్లాపూర్ ఏప్రిల్ 25 2025 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండల కేంద్రంలోజమ్మూ కాశ్మీర్లో జరిగిన సంఘటన నిరసిస్తూ ఈనెల 26 శనివారం రోజు మల్లాపూర్ పరిధిలో భారతీయ జనత పార్టీ ఆధ్వర్యంలో బంద్ నిర్వహించనున్నరూహొఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ బంద్ కు వర్తక, వాణిజ్య, విద్య, హొటల్స్ ,కూరగాయల మార్కెట్ తదితర సంబంధించిన వ్యాపారులు స్వచ్ఛందంగా బంద్ లో పాల్గొనాలని మన భారతదేశ ఐక్యతను హిందువుల ఐక్యతను ప్రపంచానికి చాటి చెప్పాలని జమ్మూ కాశ్మీర్లో జరిగిన సంఘటనలో మృత్యు కుటుంబాలకు మనందరం ఇచ్చే మనోధైర్యమే ఈ బంద్ అని కాబట్టి ప్రతి ఒక్కరు ఈ బంద్ కు సహకరించి విజయవంతం చేయాలనిహొకుల మతాలకు అతీతంగా బంద్ లో భాగ్యసాములు కావాలని కోరడం జరిగినది.మల్లాపూర్ హిందూ ఐక్యవేదిక తరపున పిలుపునిచ్చారు.

## సంగారెడ్డి మధుర నగర్ కాలనీవాసుల రాస్తారోకో



సంగారెడ్డి(తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి. సంగారెడ్డి లోని మధుర నగర్ కు వెళ్లే రోడ్ ను జంక్షన్ చేశారని ఆరోపిస్తూ మాజీ తపాలా శాఖ ఉద్యోగులు మాజీ కౌన్సిలర్ నాగరాజు ఆధ్వర్యంలో బైపాస్ రహదారిపై శుక్రవారం రాస్తారోకో నిర్వహించారు. అనంతరం సంగారెడ్డి లోని కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ కలిసి వినతి పత్రం సమర్పించారు. ఇలాంటి కాలనీ మాకు ఉంటుంది కాబట్టి మా రోడ్డును మూసి వేయకూడదని మేము మధుర నగర్ కాలనీ వేసుకున్నాము కాబట్టి మా కాలనీకి రోడ్డు ఉండాలని కలెక్టర్కు విన్నవించారు. రోడ్డుపై ధర్నాలు చేయకుండా ఈ సమస్యను మేము పరిష్కరిస్తామని అదనపుకలెక్టర్ చంద్రశేఖర్, హామీ ఇవ్వడంతో వారు ధర్నా విరమించుకున్నారు

### - అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపైన చర్యలు తప్పవు
### - కాలనీలలో కొత్త వ్యక్తుల కదలికను పోలీసులకు సమాచారం ఇవ్వాలి
### - వనపర్తి ఐపీఎస్ రావుల గిరిధర్





వనపర్తి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 25 తెలంగాణ పత్రిక: వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వర రావు, వనపర్తి సీఐ ఎం.క్రిష్ణయ్య ఆధ్వర్యంలో సీఐలు -01, ఎస్సైలు -11 మంది మొత్తం 70 మంది పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి వనపర్తి పట్టణ పోలీస్టేషన్ పరిధిలోని పీర్లగుట్ట డబుల్ బెడ్ రూమ్స్ దగ్గర పోలీసులు ఆకస్మికంగా కమ్యూనిటీ కాంటాక్ట్ తనిఖీలు నిర్వహించి సుమారు 100 ఇళ్లను సోదాలు చేశారు. పత్రాలు సరిగా లేని నెంబర్ ప్లేట్ లేని ద్విచక్రవాహనాలు మొత్తం 24 వాహనాలు అదుపులోకి తీసుకొని సీజ్ చేసి వనపర్తి పట్టణ పోలీస్టేషన్'కు తీసుకువెళ్లారు. సంబంధిత వాహనాల యజమానులు తమ వాహనాల పత్రాలను చూపించి వాహనాలను తీసుకువెళ్లాలని అన్నారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ నేరాల నిర్మూలన కొరకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతుందని, ప్రజల రక్షణ, ప్రజలకు భద్రత భావం, సెన్సాఫ్ సెక్యూరిటీ కల్పించడం గురించి, ఎవరైనా కొత్త వ్యక్తులు గాని నేరస్తులు గాని వచ్చి షెల్టర్ తీసుకుంటున్నారా అనే విషయం కూడా తెలుస్తుందని. ఈ కార్యక్రమం ) నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రభుత్వ పాలసీకి వ్యతిరేకంగా నిషేధిత గుట్కాల, గుడుంబా, తయారీ. గంజాయిని, విక్రహిచడం, పీడీస్ రైస్ అక్రమ రవాణా, కలప అక్రమ రవాణా వంటి చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గుడుంబా, గుట్కా, గంజాయి లాంటి అక్రమ వ్యాపారం, చట్ట వ్యతిరేకమైన కార్యాకలాపాలకు పాల్పడకూడదన్నారు.వాహనాలు నడిపే టప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలి అని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్ అందరు కలిగి ఉండాలి అన్నారు. చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని సూచించారు. వాహనాల సంబందించిన ధ్రువపత్రాలు రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్, పొల్యూషన్ కలిగి ఉండాలి అన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా ఉండి ఏదైనా ప్రమాదం జరిగిన సమయంలో ఇన్సూరెన్స్ వర్తించదు ఇన్సూరెన్స్ గడువు ముగిషాక ముందే దానిని రెనివల్ చేపించుకోవాలని సూచించారు. మహిళల భద్రతే పోలీసుల లక్ష్యం అన్నారు. మహిళలు, యువతులు, చిన్నపిల్లలతో మర్యాదగా ప్రవర్తించి వారిని గౌరవించాలి. మన కుటుంబ సభ్యులతో ఎంత మర్యాదగా ఉంటామో బయట వారితో కూడా అలాగే మెదలాలని సూచించారు.మహిళ పట్ల, చిన్న పిల్లలపట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన, వారిని మానసిక, శారీరకంగా హింసించిన వారిపట్ల చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటాం కేసులు నమోదు చేయడం జరుగుతుంది అని తెలిపారు. ప్రజలు, మహిళలు ఆపద సమయంలో, ఎవరైనా చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడిన, యువకులు గుంపులుగా ఏర్పడి బహిరంగ మద్యపానం సేవించిన, ప్రజా శాంతికి భంగం కలిగించే విధంగా ప్రవర్తించిన వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ 100 కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని తెలిపారు. సమాచారం ఇచ్చే అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి అన్నారు. ప్రజల రక్షణ, ప్రజలకు పోలీసులు ఎప్పుడు అందుబాటులో ఉంటారు అనే భరోసా నమ్మకం కలిగించే కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమంలో భాగంగానే కమ్యూనిటీ కాంటాక్ట్ పోలీసింగ్ ప్రోగ్రాం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని దీనికి ప్రజలు సహకరించాలని కోరారు. కాలనలలో మరింత స్వీయ రక్షణ కొరకు సీసీ. కెమెరాలను అమర్చుకోవాలని ఈ విషయంలో పోలీసుల సహకారం ఉంటుందని, భద్రతా పరమైన అంశాలలో సీసీ కెమెరాలు కీలక పాత్ర వహిస్తాయని తెలిపారు. మీ కాలనీ లో ఎవరైనా కొత్తవారు అనుమానాస్పదంగా తిరుగుతూ ఉంటే వెంటనే డయల్ 100కు గాని సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేసిన వెంటనే చర్యలు చేపడతామన్నారు. తనిఖీలు నిర్వహించడం వలన నేరాల రేటు తగ్గుతాయని ప్రజలకు మరింత రక్షణ కల్పించవచ్చని తెలిపారు. సైబర్ నేరగాళ్ల పట్ల జాగ్రత్తగా ఉండాలని మనకు తెలిసినటువంటి నెంబర్ నుంచి వచ్చిన మెసేజ్లను లింకును ఓపెన్ చేయొద్దని, అత్యాశకు పోయి లాటరీ వచ్చిందని, లోన్ వచ్చిందని వచ్చిన, ఏదైనా గిఫ్ట్ లు వచ్చాయని ఫోన్ కాల్స్ వచ్చిన మెసేజ్ లు వచ్చినా వెంటనే వాటికి సమాధానమిస్తూ ఓటిపిలను పిన్ నెంబర్లను చెప్పకూడదు. సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన ట్లయితే వెంటనే 1930 లేదా డయాల్ 100 కి కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా అదనపు ఎస్పీ, రాందాస్ తేజావత్, వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వర్ రావు, వనపర్తి సిఐ, ఎం,కృష్ణయ్య, వనపర్తి పట్టణ ఎస్సై, హరిప్రసాద్ వనపర్తి రూరల్ ఎస్సై, జలేందర్ రెడ్డి, అన్ని పోలీస్టేషన్ల ఎస్సైలు, ఏఎస్సైలు, హెడ్ కానిస్టేబుల్, మరియు కానిస్టేబుల్స్, మహిళ కానిస్టేబుళ్లు. హొంగార్డ్స్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక..





తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- ఏప్రిల్ 25 :- బోథ్ మండల లో మహిళా సమాఖ్య కార్యాలయంలో గురువారం మధ్యాహ్నం మండల మహిళా సమాఖ్య నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొని పాత కార్యవర్గ సభ్యులకు సన్మానించి వీడ్కోలు పలికారు. బోథ్ మండల మహిళా సమాఖ్య నూతన అధ్యక్షుడు కార్యదర్శి కోశాధికారులుగా మామిడిపల్లి వసంత కుంట శోభారాణి జాదవ్ శవంత బాయి ఈ ఎన్నికల సమావేశానికి హాజరైన మండల సమైక్య కార్య నిర్వాహక సభ్యులందరు కలిసి బైలా ప్రకారం ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నికల నిర్వహణకు ముఖ్య అతిథిగా మండల ప్రత్యేక అధికారి స్టిచ్చింగ్ డిపిఎం ఏ శోభారాణి ఎస్విఈపి ఏపిఎం మాధవి ఎన్నికల పరిశీలలుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి శోభారాణి మాట్లాడుతూ అధ్యక్షులు కార్యదర్శి కోశాధికారుల మండల సమాఖ్యలో వారి విధి విధానాలను బాధ్యతలు ఎవరికి ఏ బాధ్యతలు చేయాలా ఏలా విధంగా మండల సమైక్యాలు వివరించాలి ఎవరు ఏ బాధ్యతలు తీసుకోవాలి మండల సమాఖ్యలో వారి గురుతల బాధ్యత ఏంటిది పూర్తిగా వాళ్లకు వివరించడం జరిగింది. అనంతరం గత మూడు సంవత్సరాలు నుంచి మండల సమాఖ్యకు ఓబిలుగా వ్యవహరిస్తున్న తోడిశెట్టి ప్రేమలో ద్యాగలరాని పాత మండల సమాఖ్య ఓబీలకు శాలువతో సన్మానించి గత మూడు సంవత్సరాల నుంచి ఇటు మండల సమాఖ్య కు జిల్లా సమైక్యకు రాష్ట్రస్థాయిలో వారు చేసిన సేవలను గుర్తిస్తూ వారిలను చేసిన సేవలను అందరిని వివరించి వారిని సన్మానించి వీడుకోలు పలికారు. అనంతరం మండల సమైక్యాల్లో నూతనంగా ఎన్నికైన మండల సమాఖ్య ఓబీలు అయినా మామిడిపల్లి వసంత కుంట శోభ రాణి జాదవ్ సేవంత బాయి నీ శాలువాతో సన్మానించి. రామయ్య రోజులలో మండల సమైక్యాలు వాళ్ల విధి విధానాలు వాళ్ళు చేపట్టే కార్యక్రమాల గురించి మండల ప్రత్యేక అధికారి శోభారాణి వారికి వివరించడం జరిగింది. ఈ కార్యవర్గ ఎన్నికల్లో సమావేశంలో ఏపీఎం మాధవ్ సీసీలు విజయలక్ష్మి పోసాని గంగాధర్ లక్ష్మయ్య గంగాధర్ సంజీవ్ మౌనిక సుభద్ర మండల సమాఖ్య కార్యనిర్వాక సభ్యులు కార్యాలయ సిబ్బంది అశోక్ జ్యోతి వర్మ సర్వేశ్వర్ వర్మ పోశెట్టి మామ తదితరులు పాల్గొన్నారు.

## మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత...

చిట్యాల, తెలంగాణ పత్రిక: ఊహించని రీతిలో అనారోగ్యంతో అకాల మరణం పొందిన చిరకాల స్నేహితుని కుటుంబానికి అండగా మేమున్నామంటూ ముందుకువచ్చి మైత్రి అన్న మాటకు సరైన నిర్వచనాన్ని అందించారు సాటి పూర్వ విద్యార్థి మిత్రులు. చిట్యాల మండల కేంద్రానికి చెందిన అనుమ రాజు ఇటీవల కాలంలో అనారోగ్యంతో అకాల మరణం చెందారు.[illegible]షయం తెలుసుకున్న 2005-06 పదవ తరగతి[illegible]బ్యాచ్ మిత్రులు తమవంతుగా మిత్రుని కుటుంబానికి అండగా నిలవాలని సంకల్పించి రూ.40,000 లను సేకరించిన నగదును మృతుని పిల్లల పేరు మీదుగా పోస్ట్ ఆఫీస్ లో జమ చేసి[illegible]మ చేసిన ధ్రువపత్రాలను శుక్రవారం మృతుని దశదినకర్మ రోజు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు స్నేహితులు మాట్లాడుతూ.. ఈ లోకంలో స్నేహానికి మించిన బంధం మరొకటి లేదని అందరితో మమేకమై కలివిడిగా కష్టసుఖాలను పాలుపంచుకునే ఆప్త మిత్రుడు దూరమవ్వడం చాలా బాధాకరమని, భౌతికంగా మా మధ్య లేకపోయినా అతని భావాలు మాపై చూపించిన ఆధారాభిమానాలు ఏనాటికి చెరగని స్మృతులుగా మా మధ్య మెదలాడుతూనే ఉంటాయని జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. మిత్రుడు రాజు కుటుంబానికి ఎల్లవేళలా తమవంతుగా పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. [illegible] కార్యక్రమంలో చింతల మహేందర్, మురహరి భానుచందర్, ఉయ్యాల[illegible]మేష్, కల్వచర్ల రాము, పాసిగంటి మహేందర్, ఏకు అశోక్, రాయిని శ్రీకాంత్, ఎండి సాజిత్, కమ్మగాని బాలకృష్ణ, శ్రీపతి రమేష్, నాగబాబు, తిరుపతి, క్రాంతి, రామచందర్, రవీందర్, రాజు తదితరులు తల్గొన్నారు.



## ఇచ్చోడ లో వి.డి.సి. హిందూ సంఘాల ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ..

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- ఏప్రిల్ 25 :-ఇచ్చోడ మండల కేంద్రంలో కాశ్మీర్ లోని పహ్లగావ్ లో జరిగిన దుర్ఘటనకు నిరసనగా విడిసి, హిందూ సంఘాల ఆధ్వర్యంలో తీవ్రవాదుల చేతులలో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మలకు శాంతి కలగాలని క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు.మండల కేంద్రం లోని సిరిచెల్మ చౌరస్తా దగ్గర నుండి దేవి టిఫిన్ సెంటర్ వరకు అటుగా అంబేద్కర్ చౌక్ వరకు ర్యాలీ గా వచ్చి తీవ్రవాదులను వెంటనే పట్టుకోవాలని...ఇలాంటి సంఘటనలు జరగకుండా దేశ ప్రధాన మంత్రి ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో విడిసి అధ్యక్షుడు పెర్మాండ్ల నారాయణ ,ప్రధాన కార్యదర్శి రేణికుంట సురేష్, అంబేకర్ పాండు రంగ్,మాజీ ఎంపీటీసీ నిమ్మల శివ కుమార్ రెడ్డి , బీజేపీ సీనియర్ నాయకులు గుమ్మడి భీం రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు టెప్రే రమేష్,సనాతన హిందూ ధర్మ సేవా సమితి సభ్యులు మౌళి,గీత్తే నాందేవ్,ఉత్తర్వర్ నాగేందర్,ప్రముఖ ఆదివాసి సకల కళా సంక్షేమ సంఘం అధ్యక్షుడు కాత్లే శ్రీధర్, యువకులు ముక్కా శ్రీనివాస్, డికొండ మహేష్,కరణ్ సింగ్,ఉమాకంత్, తది తరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## వీణవంక పున్నమ జాతర పోస్టర్ ఆవిష్కరణ..

### - ఆలయ చైర్మన్ పాడి రామకృష్ణారెడ్డి...



తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, ఏప్రిల్ 25.వీణవంక మండల కేంద్రంలోని అతి పురాతనమైన వైష్ణవ దేవాలయంగా ప్రసిద్ధిగాంచిన,శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు (వీణవంక పున్నమ జాతర)శ్రీ విశ్వవసు నామ సంవత్సరం వైశాఖ శుద్ధ సప్తమి తేదీ 04-05-2025 ఆదివారం నుండి వైశాఖ బహుళ పాడ్యమి 14-05-2025 మంగళవారం వరకు04-05-2025నుండి 06-05-2025 అధ్యయనోత్సవం:07-05-2025 దశమి బుధవారం సాయంకాలం స్వస్తిశ్రీ పుణ్య వాచనం , విశ్వక్సేన ఆరాధన, రక్షాబంధనం ఋత్విక్ కరణము, అంకురార్పణ తేదీ08-05-2025 ఏకాదశి గురువారం సాయంకాలం 7:00 లకు స్వామి వారి కళ్యాణ మహోత్సవ09-05-2025 ద్వాదశి శుక్రవారం ఉదయము 9 గంటలకు లక్ష్మి సహస్రనామ కుంకుమార్చన ( కుంకుమ పూజ)10-05-2025 త్రయోదశి శనివారము ఉదయము 9 గంటలకు 108 కలశములతో పంచామృతముల అభిషేకము 12-05-2025 పౌర్ణమి సోమవారము సకడోత్సవము సాయంకాలం 6గంటలకు బండ్లు తిరుగుట,13-05-2025 పాడ్యమి మంగళవారము స్వామివారి రథోత్సవము మధ్యాహ్నం 12 గంటలకు చక్రస్నానము, మహా అన్నదానము, సాయంకాలము 6 గంటలకు నాగబలి కార్యక్రమాలు జరుగుతాయని, ఆలయ ధర్మకర్త, ఆలయ చైర్మన్ పాడి రామకృష్ణారెడ్డి,వీణవంక గ్రామ ప్రజలు, భక్తులు కలిసి బ్రహ్మోత్సవాల పోస్టర్ ను ఆవిష్కరించారు.

## బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి



**- 27న గ్రామగ్రామాన గులాబీ జెండాలు ఎగురవేయాలి.**
**- మండల మాజీ ప్రజాప్రతినిధులు...**

తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, ఏప్రిల్ 25.ఎల్కతుర్తిలో ఈ నెల 27న నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు గులాబీ దండులా తరలిరావాలని పార్టీ శ్రేణులకు మాజీ ఎంపీపీ ముసిపట్లరేణుక–తిరుపతిరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వాల బాలకిషన్రావు, మాజీ జడ్పీటీసీ మాడ వనమాల–సాదవరెడ్డి, ఫ్యాక్స్ చైర్మన్ విజయభాస్కర్రెడ్డి ప్రకటనలో పిలుపునిచ్చారు.మండలంలోని వీణవంక వాగుపై, మానేరు వాగుపై చెక్ డ్యాంలు నిర్మించి రైతులకు పుష్కలంగా నీరు అందించిన ఘనత రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అని కొనియాడారు.రాష్ట్ర సాధన ఉద్యమ పార్టీగా, పదేండ్లు అధికార పార్టీగా, 16 నెలలు ప్రతిపక్ష పార్టీగా తెలంగాణ ప్రజల గొంతుకగా బీఆర్ఎస్ పార్టీ దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీల పేరుతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందని తెలిపారు. రజతోత్సవ సభకు తరలివెళ్ళడానికి సుమారు 100 బస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు, పార్టీ శ్రేణులు ఈ నెల 27న గ్రామగ్రామాన బీఆర్ఎస్ జెండాలు ఎగురవేసి స్వచ్ఛందంగా తరలిరావాలని కోరారు. తెలంగాణ తొలిముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో జరిగే ఈ రజతోత్సవ సభకు మండలం నుండి 6 వేలకు పైగా బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు తరలి వెళ్ళనున్నట్లు తెలియజేశారు.

## సూర్య ధన్వంతరి ఆలయంలో కుంకుమ పూజలు



జగిత్యాల పట్టణం, ఏప్రిల్ 25, (తెలంగాణ పత్రిక): శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో శుక్రవారము రోజున శ్రీ ధనలక్ష్మి సేవా సమితి వారి అధ్వర్యంలో కుంకుమార్చన మరియు లలితా సహస్ర నామాల స్తోత్ర పారాయణం నిర్వహించారు. ఈ సందర్భంగా మాతలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించారు. అనంతరం లక్కీ డిప్ ధార ఒకర్ని సెలెక్ట్ చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రంతో ఆలయ పూజారి ఆశీర్వచనములతో సత్కరించారు.

## ఉజ్వల జూనియర్ కళాశాల స్టేట్ ర్యాంకర్లను సన్మానించిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్



సదాశివపేట,ఏప్రిల్ 25, ( తెలంగాణ పత్రిక ) ఇటీవల విడుదలైన ఇంటర్ ఫలితాల్లో సదాశివపేటలోని ఉజ్వల కళాశాల విద్యార్థులు జూనియర్ ఇంటర్ సి ఇ సి లో 489 మార్కులతో స్టేట్ 5%ష్ట్ర% ర్యాంకు సాధించిన ఆఫ్రా బేగం, సీనియర్ ఇంటర్ బై పి సి లో 985 మార్కులతో టౌన్ ఫస్టు ర్యాంకు సాధించిన నేహ ఫిర్దోస్ ను, 950 మార్కులతో ఎంపీసీ లో టౌన్ ఫస్ట్ ర్యాంకు సాధించిన మోమినబేగంను, 939 మార్కులతో సి ఇ సి లో టౌన్ ఫస్ట్ ర్యాంకు సాధించిన అక్షితను, మరియు టౌన్ టాపర్లుగా నిలిచిన విద్యార్థులందరిని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ వారి క్యాంపు కార్యాలయంలో శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులందరూ జీవిత లక్ష్యాలకు అనుగుణంగా తమ ప్రణాళికలు ఉండాలని, తల్లిదండ్రులు యొక్క ఆశలను నెరవేర్చాలని, మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా ముందుకు సాగాలని విద్యార్థులకు చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కూచి శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ అమరేందర్ రెడ్డి, డైరెక్టర్లు ముద్దా నాగనాథ్, రఘువర్ధన్ రెడ్డి, కరస్పాండెంట్ పోల వెంకటేశం విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# చిన్నారికి బాసటగా నిలిచిన... సిద్దిపేట ఎమ్మెల్యే.!

**- ఆత్మీయంగా పలకరించి ఆత్మవిశ్వాసం కల్పించిన హరీశ్ రావు**
**- వ్యాపారవేత్త తిరుమలరెడ్డి సహకారంతో రూ.2 లక్షల ఆర్థిక సాయం**

సిద్ధిపేట జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 25 (తెలంగాణ పత్రిక):తండ్రిని కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న చిన్నారి సాత్వికకు హరీశ్ రావు బాసటగా నిలిచారు. హైదరాబాద్ కు చెందిన వ్యాపారవేత్త తిరుమలరెడ్డి సహకారంతో చిన్నారికి రూ.రెండు లక్షల ఆర్థిక సహాయం అందించారు. విద్యార్థుల అవగాహన కార్యక్రమంలో విద్యార్థిని ఆవేదన విన్న హరీష్ రావు సభా వేదిక పైనే కన్నీరు మున్నీరయ్యారు. వారం కిందట సిద్ధిపేటలో భద్రంగా ఉండండి.. భవిష్యత్ లో ఎదగాలి అనే కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థుల కోసం నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్ప్రింగ్ డేల్స్ స్కూల్ లో ఆరవ తరగతి చదువుతున్న సిద్ధిపేట పట్టణానికి చెందిన విద్యార్థిని సాత్విక తల్లిదండ్రుల గురించి వివరించే క్రమంలో " నాకు నాన్న లేడు. సంవత్సరం కిందట మా నాన్న నాగరాజు చనిపోయాడు. మా అమ్మ విజయ కష్టపడి నన్ను చదివిస్తోంది. నేను అమ్మను ఇబ్బంది పెడుతున్నా" అంటూ ఒక్కసారిగా ఏడ్చింది. ఈ ఘటన అదే వేదికపై



ఉన్న హరీశ్ రావు మనసును కదిలిచించింది. ఉద్వేగానికి గురైన హరీశ్ రావు చిన్నారి మాటలకు కన్నీటి పర్యంతం అయ్యారు. చిన్నారిని పిలిచి ఆత్మీయంగా ముచ్చటించారు. బాగోగులుః తెలుసుకున్నారు. సమావేశం పూర్తయ్యేలోపు హరీశ్ రావు మిత్రుని సహాయంతో హైదరాబాద్ కు చెందిన వ్యాపారవేత్త తిరుమల రెడ్డి చిన్నారి కుటుంబానికి అండగ ఉంటానని, తన వంతుగా రూ.రెండు లక్షల ఆర్థిక సహాయం చేస్తానని హరీశ్ రావుకు ఫోన్ లో చెప్పారు. వెంటనే హరీశ్ రావు చిన్నారి సాత్విక తల్లితో ఫోన్లో మాట్లాడి సాత్విక, సాత్విక తల్లి విజయను ఈ నెల 25 వ తేదీన ఉదయం క్యాంప్ కార్యాలయంలో అల్పాహారానికి హాజరు కావాలని కోరారు. ఈ మేరకు శుక్రవారం ఉదయం క్యాంప్ కార్యాలయంలో వారితో కలసి అల్పాహారం చేశారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్కు చెందిన వ్యాపారవేత్త తిరుమల్ రెడ్డి కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీశ్ రావు సాత్విక తల్లి విజయతో మాట్లాడి వారి పరిస్థితి అడిగి తెల్సుకున్నారు. అనంతరం వ్యాపారవేత్త తిరుమలరెడ్డి అందించిన రూ.రెండు లక్షల చెక్ ను వారికి అందజేశారు. ఆర్థిక సాయం చేసి మానవత్వం చాటుకున్న తిరుమలరెడ్డిని హరీశ్ రావు ప్రత్యేకంగా అభినందించారు. చిన్నారి భవిష్యత్తుకు తాను భరోసాగా ఉంటానని ఆవేదన చెందవద్దని హరీశ్ రావు హామీ ఇచ్చారు.

### అమ్మను కష్ట పెట్టొద్దు... అమ్మ ప్రేమ గొప్పది..

ఈ సందర్భంగా చిన్నారి సాత్వికను బాగా చదువుకోవాలని చిన్నారి సాత్వికకు సూచించారు. మంచిగా చదవడమే నీవు అమ్మకు ఇచ్చే గొప్ప సంతోషం అని చెప్పారు. అమ్మను ఇబ్బంది పెట్టొద్దు. అమ్మ ప్రేమ చాలా గొప్పది అని హరీశ్ రావు చిన్నారితో ఆత్మీయంగా చెప్పారు. చదువుకుని మంచి ఉద్యోగం సంపాదిస్తే సందర్భం అమ్మకు ఎంతో ఆనందంగా ఉంటుందనీ, అమ్మకు ఇచ్చే గొప్ప బహుమానం అదేనని చెప్పారు.

# సిద్దిపేటతో... బీఆర్ఎస్ పార్టీకి "పేగు బంధం"







**- మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు**
**- రంగధాంపల్లి అమరవీరుల స్తూపం వద్ద విద్యార్థి యువత పాదయాత్ర ప్రారంభం**
**-జెండా ఊపి ప్రారంభించిన హరీశ్**
**- తెలంగాణ అమరవీరులకు నివాళులు**
**- పెహల్గాంలో ఉగ్ర దాడిలో అమరులైన పౌరులకు శ్రద్ధాంజలి**

సిద్ధిపేట జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 25 (తెలంగాణ పత్రిక):తెలంగాణ ఉద్యమానికి సిద్ధిపేటకు అవినాభావ సంబంధం ఉందని... సిద్ధిపేటతో... బీఆర్ఎస్ పార్టీకి "పేగు బంధం" ఉందని మాజీమంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు అన్నారు. సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం కోనాయిపల్లి వెంకటేశ్వర ఆలయంలో 2001 ఏప్రిల్ 27వ తేదీన పూజలు చేసిన అనంతరం తెలంగాణ ఉద్యమాన్ని ప్రారంభిస్తున్నట్లు కేసీఆర్ ప్రకటించిన సందర్భానికి, 2009 నవంబర్ 29వ తేదీన కేసీఆర్ ప్రారంభించిన ఆమరణ నిరాహార దీక్షకు సిద్ధిపేటతో పేగుబంధం ఉందని పేర్కొన్నారు. సిద్ధిపేటలోని రంగధాంపల్లి అమర వీరుల స్థూపం వద్ద శుక్రవారం తెలంగాణ అమరవీరుల నివాళులు అర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. కాశ్మీర్ లోని పెహల్గాంలో ఉగ్రవాదుల దాడిలో అమరులైన పౌరులకు రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి పాతిక సంవత్సరాలు అయిన సందర్భంగా.. 25 మీటర్ల గులాబీ జెండా ప్రదర్శించారు.కెసిఆర్ ప్రవేశ పెట్టిన పథకాలు, హరీష్ రావు సిద్ధిపేటలో చేపట్టిన అభివృద్ధి, తెలంగాణ ఉద్యమ సందర్భాలను ఈ జెండాలో పొందుపరిచారు. ఈ కార్యక్రమానికి విద్యార్థి, యువత భారీగా తరలి వచ్చారు. తర్వాత వరంగల్ లో నిర్వహించే బీ ఆర్ ఎస్ రజతోత్సవ సభకు వెళ్లే విద్యార్థి, యువత పాద యాత్రను హరీశ్ రావు జెండా ఊపి ప్రారంభించారు. పాదయాత్రలో హరీశ్ రావు విద్యార్థులు యువకులతో కలిసి కొంత దూరం నడిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు, యువకులు చేస్తున్న పాదయాత్ర బీఆర్ఎస్ పార్టీ తిరిగి అధికారంలోకి రావడానికి విజయ యాత్రగా మారుతుంది అన్నారు. టీఆర్ఎస్ పార్టీ పుట్టిన నాడు చాలామంది చాలా రకాలుగా మాట్లాడారని తెలిపారు. నాడు బీ ఆర్ ఎస్ ను గాలి బుడగ, పాల పొంగుతో పోల్చారని చెప్పారు. అమావాస్యకు పుట్టి పున్నమికి పోతుందని హేళనగా మాట్లాడారని గుర్తు చేశారు. హేళనగా మాట్లాడిన వారు ఆగమయ్యారే తప్ప టీఆర్ఎస్ ఆగం కాలేద న్నారు. "పార్టీలు పుడుతుంటాయి. పోతుంటాయి. బీఆర్ఎస్ పార్టీ లక్ష్యాన్ని ముద్దాడింది. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన పార్టీగా చరిత్రలో నిలిచింది" అని పేర్కొన్నారు. కేసీఆర్ నాయకత్వంలో అంబేద్కర్, గాంధీల మార్గంలో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించామని చెప్పారు. బోధించు, సమీకరించు, పోరాడు అని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పిన పద్ధతిలో కెసిఆర్, ప్రొఫెసర్ జయశంకర్ ప్రజలందరికీ తెలంగాణ అవసరాన్ని వివరించారని తెలిపారు. సమైక్య వాదులతో పోరాడుతూ, ఉద్యమం ద్వారా ఢిల్లీ పెద్దలను ఒప్పించి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారన్నారు. "తెలంగాణ ఉద్యమంలో 1969లో చాలా మంది అమరులయ్యారు. ఎంతో మంది విద్యార్థులు మరణించారు. పోలీస్ కాల్పుల్లో 369 మంది చనిపోయారు. ఆనాటి హింసను దృష్టిలో పెట్టుకొని మలిదశ ఉద్యమంలో కేసీఆర్ గాంధీ చూపిన బాటలో తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు నడిపారు" అని తెలిపారు. నాడు 14 ఏళ్ల తెలంగాణ ఉద్యమంలో, తర్వాత పదేళ్ల ప్రభుత్వంలో, ప్రస్తుతం ఏడాదిన్నర ప్రతిపక్షంలో.. ఎప్పుడైనా బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రజల పక్షమని చెప్పారు. రాష్ట్ర సాధన కోసం, తెలంగాణ ఆత్మగౌరవం కోసం 14 ఏళ్లు పోరాటం చేసినట్లు తెలిపారు. పదేండ్ల టీఆర్ఎస్ పాలనలో కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి సంక్షేమాల్లో దేశానికి ఆదర్శంగా నిలిపామన్నారు. ధాన్యం ఉత్పత్తి, తలసరి ఆదాయం, జీఎస్డీపీలలో తెలంగాణను ప్రథమ స్థానంలో నిలిపినట్లు తెలిపారు. వైద్యుల తయారీలో తెలంగాణది మొదటి స్థానమేనన్నారు. తెలంగాణ రాష్ట్రం ప్రారంభించిన మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, రైతు బంధు పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ 420 హామీలు ఇచ్చి హామీని కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేదు. దీంతో కాంగ్రెస్ చెప్పినవన్నీ మోసపూరిత మాటలు, అబద్ధపు హామీలు అని ప్రజలకు అర్థం అయ్యాయని వివరించారు. రాజకీయాలలో గెలుపు ఓటములు సహజమని, ఓడినా, గెలిచినా ప్రజల పక్షాన, ప్రజల మధ్యలో ఉండి కొట్లాడే పార్టీ బిఆర్ఎస్ మాత్రమేనన్నారు. నాడు వరంగల్ సభకు సిద్దిపేట నుంచి కేసీఆర్ సైకిల్ యాత్ర చేపట్టి ఊళ్లకు ఊళ్లు కదిలించారని గుర్తు చేశారు. కేసీఆర్ ఒక గొంతు కోట్ల గొంతులను ఏకం చేసిందని చెప్పారు. ప్రస్తుతం చేపడుతున్న ఈ పాదయాత్ర కాంగ్రెస్ పార్టీకి చెంపపెట్టు కావాలన్నారు. "రామాయణ కాలంలో లంకలో రావణుడు చేసే అరాచకాలను ఎదిరించడానికి రామ దండు కదిలింది. ఈరోజు కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో చేస్తున్న అరాచకాలను ఎదిరించడానికి ఈ గులాబీ దండు కదులుతోంది" అని చెప్పారు. పాదయాత్రలో పాల్గొనేందుకు 44 డిగ్రీల సెంటిగ్రేడ్ ఎండను లెక్క చేయకుండా 1,500 మంది స్వచ్ఛందంగా తరలివచ్చిన విద్యార్థులు యువకులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. మూడు రోజులపాటు 70 కిలోమీటర్లు పాదయాత్ర చేసి రజతోత్సవ సభను విజయవంతం చేయడానికి గులాబీ సైన్యం కదిలిందన్నారు. పాదయాత్రలో పాల్గొంటున్న విద్యార్థులు, యువకులు ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడకుండా క్రమశిక్షణతో మెదలాలని సూచించారు. పాద యాత్రలో ప్రజలకు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అరాచకాలను వివరించాలని తెలిపారు. మూడు రోజుల పాటు పాదయాత్రలో ప్రతిరోజు మధ్యాహ్నం, రాత్రి భోజన సమయంలో విద్యార్థులు యువకులను కలుసుకుంటానని తెలిపారు. గ్రామాలు, మండలాలు, పట్టణాల వారీగా ఏర్పాటైన బృందాలు క్రమశిక్షణతో ముందుకు సాగాలని సూచించారు. కంటికి రెప్పలా చూసుకునేందుకు పార్టీ సీనియర్ నాయకులు పాదయాత్రను పర్యవేక్షిస్తారని వివరించారు.

# లక్ష్మి ప్రసన్న చావుకు కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలి

**- కుటుంబాన్ని ఆదుకోవాలనిదళిత సంఘాల డిమాండ్**

తెలంగాణ పత్రిక, ఏప్రిల్, 25 ( ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా బ్యూరో):మంచిర్యాలలోనీ సాంఘిక సంక్షేమ శాఖ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ రెండవ సంవత్సరం చదువుతున్న లక్ష్మి ప్రసన్న శుక్రవారం ఉదయం చనిపోయినా అధికారులు స్పందించడం లేదని, ఆమె మృతిపై అనేక నుమానాలు ఉన్నట్లు కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేసిన అధికారులు స్పందించడం లేదని వారు పేర్కొన్నారు.ఆమె మృతిపై విచారణ చేయాలని దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.శుక్రవారం కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల కేంద్రంలో నీ జేత్వాన్ బుద్ధ విహార్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు డిమాండ్ చేశారు.ఆమె అస్వస్థతకు గురైన వెంటనే సంభంధించిన అధికారులు సకాలంలో స్పందించలేదని, వెంటనే అధికలు స్పందించి ఉంటే లక్ష్మి ప్రసన్న బ్రతికేదని వారు పేర్కొన్నారు.అధికారుల నిర్లక్ష్యానికి నిండు ప్రాణం పోయిందని,ఎస్సి వసతి గృహాల్లో గాని,గురుకుల పాఠశాలల్లో సరియగు వసతులు కల్పించడంలో అధికారులు విఫలం చెందడంతో ఇలాంటి మరణాలు సంభవిస్తున్నాయనీ వారు అన్నారు.దళిత అమ్మాయిల పట్ల అధికారుల నిర్లక్షం వీడి, సరైన వసతులు కల్పించక పోవడం వల్ల విద్యార్థినులు బలి అవుతున్నారని,గతంలో వాంకిడి మండల కేంద్రంలో నీ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల లో సైతం ఇలాంటి మరణాలు సంభవించాయని, ఆది మరచిపోక ముందే మంచిర్యాల సాంఘిక సంక్షేమ శాఖ గురుకులలో డిగ్రీ కళాశాల విద్యార్థి మరణించడం అధికారుల నిర్లక్ష్యాన్ని నిదర్శనమని వారు పేర్కొన్నారు. నిరుపేద లక్ష్మి ప్రసన్న కుటుంబాన్ని అధికారులు ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కార్, ఆర్గనైజర్



విజయ్ ఉప్రే , ఎస్ ఎస్ డి, బాధ్యులు దుర్గం సందీప్,అంబేద్కర్ యువజన సంఘం నాయకులు దుర్గం మనోజ్ (చింటూ),ఉప్రె. రోషన్,సురేందర్,రమేష్, జైపాల్, స్వాగథ్ ,ఛంద్రమని,ప్రశాంత్,ప్రకాష్,మారుతి తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల దుష్ఫలితాలపై అవగాహన కల్పించిన పిఎమ్ఆర్సి డిగ్రీ విద్యార్థినిలు

ఏటూరునాగారం(ములుగు) ఏప్రిల్25 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: తెలంగాణ గిరిజన సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాల నందు ఏటూర్ నాగారం పోలీస్ శాఖ వారి సమన్వయంతో మాదక ద్రవ్యాల వినియోగం వాటి వల్ల కలిగే దుష్ఫలితాలను డిగ్రీ కళాశాల విద్యార్థినీలు చక్కని వీధి నాటకం రూపం లో ఏటూర్ నాగారం ఐటీడీఏ ఆవరణ ప్రాంగణంలో ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి శ్రీవాణి, ఎస్సై తాజుద్దీన్, ఐటిడిఏ అధికారులు,కళాశాల సిబ్బంది, విద్యార్థినిలు, ప్రజలు పాల్గొన్నారు .డ్రగ్స్ వినియోగం వల్ల యువత ఏవిధంగా తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారో కుటుంబ కథ నేపథ్యంతో విద్యార్థినిలు చక్కగా ప్రదర్శించారు.



# పర్యాటకులపై ఉగ్ర దాడి అమానుషం



తెలంగాణ పత్రిక ఏప్రిల్ 25 దండేపల్లి దండేపల్లి మండలంలోని తాళ్లపెట్ గ్రామానికి చెందిన ముస్లిం సోదరులుజమ్మూ కాశ్మీర్ లోని పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేయడం అమానుషమని ముస్లిం మైనార్టీ వెల్ఫేర్ నాయకులు అన్నారు. ఈ సందర్భంగా మండలంలోని తాళ్లపేట మసీదుల వద్ద మౌన ప్రదర్శన నిర్వహించారు. నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మసీదు కమిటీ సదర్ దావూద్ ఖాన్ మాట్లాడుతూ మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. ఉగ్ర మూకలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు పాల్గొన్నారు,,,

# అమాయకులైన టూరిస్ట్ ల మీద ఉగ్ర దాడి పిరికి పంద చర్య....



మఠంపల్లి, ఏప్రిల్ 25(తెలంగాణ పత్రిక) కాశ్మీర్ పహెల్ గావ్ లోయ లో మొన్న టూరిస్ట్ ల మీద జరిగిన ఉగ్ర దాడి కి నిరసన గా సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం ముస్లిం మైనారిటీల సంక్షేమం సంఘం ఆధ్వర్యంలో భాదితుల ఆత్మకు శాంతి కలగాలని శుక్ర వారం ప్రార్థన అనంతరం మస్జిద్ అంజుమ్ వద్ద రెండు నిముషాల పాటు మౌనం పాటించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు సయ్యద్ వహబ్ మాట్లాడుతూ పాకిస్తాన్ ఆర్మీ,ఐఎస్ఐ ప్రేరిత ఉగ్రవాదులు భారత దేశం లో మత సామరస్యాన్ని చెడ గొట్టే విధంగా మతం పేరు అడిగి మారణ హెూమం సృష్టించడం వాళ్ళ నర రూప రాక్షసత్వం కి నిదర్శనం అని తెలిపారు. ముఖ్యంగా దేశ సరిహద్దు వద్ద పాక్ ఆక్రమిత కాశ్మీర్ నుండి ఉగ్ర వాదులు కాశ్మీర్ లోకి చొరబడి ఉగ్ర దాడి చేస్తారని ఇంటెలిజెన్స్ వర్గాలు ముందే చెప్పిన కేంద్ర ప్రభుత్వం పెడ చెవిన పెట్టిందని తెలిపారు. గతం లో పుల్వమ అటాక్స్ సాధారణ ఎన్నికల ముందే జరిగిందని ఇప్పుడు కూడా బీహార్ ఎన్నికల ముందే జరిగిందని దీనిపై మాకు అనుమానాలు ఉన్నాయి అని తెలిపారు. కేంద్రం ఈ ఉగ్ర దాడి ఘటన భాద్యులకు కఠినం గా శిక్షించి మరణించిన భాదితులకు,క్షతగాత్రులకు తక్షణ ఆర్థిక, ఉ పాధి అవకాశాలు కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ వహబ్,బాబు,ఉమర్, సిద్దిక్, హాఫీజ్ సుభానీ,పాషా మరియు తదితర ముస్లీం యువకులు పాల్గొన్నారు.

# పహాల్గామ్ దాడిపై మత పెద్దల ఖండన



**- బీజేపీ ప్రభుత్వ నిర్లక్ష్యం.**
**- ఇంటెలిజెన్స్ వ్యవస్థ ఫెయిల్యూర్ దాచి,ప్రజలకు మతాల పేరిట భయానకం సృష్టించడం సరికాదు.**

గోదావరిఖని:ఏప్రిల్:25( తెలంగాణ పత్రిక ప్రతినిధి)కాశ్మీర్‌లోని పహాల్గామ్‌లో పర్యాటకులపై జరిగిన ముష్కరుల దాడిని తీవ్రంగా ఖండిస్తూ, గోదావరిఖని లక్ష్మీ నగర్లోని జామా మసీద్ మత పెద్దలు పత్రికా ప్రకటన చేశారు. శాంతిని భంగపరిచే ఇటువంటి చర్యలు ఇస్లాం తత్వాలకు విరుద్ధమని వారు స్పష్టంచేశారు.ఈ సందర్భంగా మసీదు ఇమామ్ మాట్లాడుతూ, “ఇలాంటి దాడులు దేశ సమైక్యతను దెబ్బతీయడమే కాక, సామాన్య ప్రజల భద్రతపై కేంద్ర ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్యాన్ని కూడా బయటపెడుతున్నాయి. పర్యాటక ప్రాంతంగా పేరొందిన పహాల్గామ్‌లో ఇలాంటి ఘటనలు జరుగుతుండటం చాలా శోచనీయమైందని” అన్నారు.దేశ ప్రజల రక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకోవాల్సిన భద్రతా చర్యలు సరిగా అమలవట్లేదని, ఇంటెలిజెన్స్ ఫెయిల్యూర్‌ను దాచి, ప్రజలకు మతాల పేరిట భయానక వాతావరణం సృష్టించడం బాధాకరమని మత పెద్దలు పేర్కొన్నారు.పర్యాటకులపై జరిగిన ఈ దాడి దేశ ప్రతిష్టను తగ్గించేదిగా ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. బాధితులకు తక్షణమే న్యాయం చేయాలని, దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. కేంద్రం బాధ్యతాయుతంగా వ్యవహరించకపోవడమే ఇలాంటి ఘటనలకు కారణమవుతోందని వారు అభిప్రాయపడ్డారుమసీదు ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ముస్లింలు పాల్గొన్నారు..

# బహుజన్ సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు కొండా కౌషిక్ తెలంగాణ ఎక్స్ ప్రెస్ పత్రికా విలేకర్ పవన్ కుమార్ పై ప్రభుత్వ భూ కబ్జా ధారులు దాడి

**- ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యమే ఈ దాడికి కారణం**
**- బహుజన్ సమాజ్ పార్టీ (బీ ఎస్ పీ) చర్ల మండల కమిటి**

చర్ల ఏప్రిల్ 25 (తెలంగాణ పత్రిక ) బహుజన్ సమాజ్ పార్టీ చర్ల మండల అధ్యక్షుడు కొండా కౌషిక్, చర్ల మండల తెలంగాణ ఎక్స్ ప్రెస్ పత్రిక విలేకర్ చెన్నం పవన్ కుమార్ పై భూ కబ్జా దారులు గురువారం సాయంత్రం భౌతిక దాడికి పాల్పడ్డారని, చేతగాని తనంతో అనైతిక పిరికి పంద చర్య అని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధన కార్యదర్శి కొండా చరణ్, భద్రాచలం నియోజక వర్గ బీఎస్పీ అధ్యక్షులు కుమ్మరి రాంబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. చర్ల మండలం లోని 117 సర్వే నవంబర్లో ప్రభుత్వ భూమిని కొందరు అక్రమంగా ఆక్రమించారని అక్రమ కట్టడాలు కట్టారని పలువురు ప్రజలు బహుజన్ సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు కొండా కౌషిక్ దృష్టి కి తీసుకు రాగా స్థల పరిశీలన చేసి ఆక్రమణకు గురైన విషయాన్ని గమనించి కలెక్టర్ కి పిర్యాదు చేయడం, అనంతరం రెవిన్యూ శాఖ చర్యలలో భాగంగా ఆక్రమిత ప్రదేశానికి వెళ్లి ఆక్రమణ దారులను కాళీ చేయాలని హెచ్చరించడంతో చట్ట ప్రకారంగా ఎదుర్కోలేక భౌతిక దాడులకు పాల్పడ్డారని అన్నారు. తక్షణమే భూ కబ్జా దారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. బహుజన్ సమాజ్ పార్టీ రాజ్యాంగాన్ని ప్రజాసామ్య చట్టాన్ని గౌరవిస్తుందని, ప్రభుత్వ భూమి ప్రభుత్వం చేతుల్లోనే ఉండాలని, ప్రజా అవసరాలకు వినియోగించేందుకు భూమిని ప్రభుత్వం దగ్గర ఉండాలనే చట్ట పరమైన అంశాన్ని గౌరవించే పార్టీ నాయకుడిగా తన బాద్యతను పోశించిన తమ నాయకున్ని చట్టపరంగా ఎదుర్కోలేక ఇలాంటి తప్పుడు పద్దతులు అవలంబిస్తున్నారని అన్నారు. రెవిన్యూ శాఖలో ఉ ద్యోగం చేస్తూ ప్రభుత్వ భూమిని ఆక్రమించి నిర్మాణాలు చేస్తూ ఉంటే రెవిన్యూ శాఖ అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ఈ రోజు కొండా కౌశిక్ పై విలేకరి చెన్నం పవన్ కుమార్ పై ఈ దాడి జరిగిందనీ ఈ దాడి జరిపిన వ్యక్తులు పాముల సాంబశివరావు, కుప్పాల శివ, చింతల నాగేశ్వరావు, గుర్తుతెలియని వ్యక్తులుఅయిన ప్రభుత్వ భూ కబ్జా ధారులపై పోలీసు వారు దర్యాప్తు చేసి కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలి, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని, హత్యాయత్నం కేసు నమోదు చేయాలన్నారు. ప్రభుత్వ భూమిని ఆక్రమించి అక్రమంగా కట్టడాలు నిర్మించిన వారిపై రెవెన్యూ వారు తక్షణమే కేసు నమోదు చేయాలని,ప్రభుత్వ భూమిని ఆక్రమించి నిర్మించిన ఇళ్లను తక్షణమే కూల్చి వేయాలనీ ఆ ప్రభుత్వ భూమిని రెవెన్యూ వారు స్వాధీన పరుచుకోవాలని, ప్రభుత్వ ఉద్యోగిగా ఉంటూ ప్రభుత్వ భూమి ని ఆక్రమించి నిర్మాణం చేసిన వ్యక్తి పై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని, ఇతర ఆక్రమణ దారులను భౌతిక దాడులకు పాల్పడిన వారిని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూ కబ్జ కోరులే తిరిగి మహిళలను ఉపయోగించుకొని తప్పుడు కేసులు బనాయిస్తున్న



సంగతి పోలీసులు గ్రహించాలని కోరారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎక్ ప్రెస్ పత్రిక చర్ల విలేకరి చెన్నం పవన్ కుమార్, బీఎస్పీ భద్రాచలం నియోజకవ్గ ఉపాధ్యక్షులు గుండెల మధు, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సామల ప్రవీణ్, నియోజకవర్గ కార్యదర్శి చల్లగుండ్ల సతీష్ చౌదరి, చర్ల మండల అధ్యక్షులు కొండా కౌశిక్, వెంకటాపురం మండల బీఎస్పీ అధ్యక్షులు సొల్లెటి గణేష్ చారి, వెంకటాపురం బీఎస్పీ మండల ప్రధాన కార్యదర్శి బొల్లె సతీష్, చర్ల మండలం బీఎస్పీ ఉపాధ్యక్షులు చెన్నం మోహన్, ప్రధాన కార్యదర్శి ఎకుల వేంకటేశ్వర్లు, మండల కోశాధికారి పంభి కుమారి, పార్టీ నాయకులు సూరమ్మ, లక్ష్మీ, కృష్ణవేణి, ధన లక్ష్మి, సుశీల, ముసలయ్య, పున్నారావు తదితరులు పాల్గొన్నారు.

# సూరారం గ్రామాన్ని సందర్శించిన విదేశీ ప్రతినిధుల

సదాశివపేట, ఏప్రిల్ 25, (తెలంగాణ పత్రిక సదాశివపేట మండలం, సూరారం గ్రామంలో 25 మంది విదేశీ ప్రతినిధుల పర్యటించారు. తెలంగాణ రాష్ట్రంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (%వీ+చీ=జు+టా%) అమలు తీరును సమీక్షించేందుకు వివిధ దేశాలకు చెందిన ప్రతినిధుల బృందం శు క్రవారం పర్యటించారు. వారి వెంట తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ కమిషనర్ సృజన, అధికారులు వున్నారు.విదేశీ ప్రతినిధుల బృందానికి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు స్వాగతం పలికారు. పథకానికి అనుసంధానంగా గ్రామీణ ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించరూ బృందం సభ్యులు పథకానికి లబ్ధి పొందుతున్న గ్రామీణ కార్మికులతో మాట్లాడారు. ఉ పాధి అవకాశాలు, వేతన చెల్లింపులు, మహిళల భాగస్వామ్యం వంటి అంశాలపై సమగ్ర సమాచారం సేకరించారు. వారు పథకం ద్వారా గ్రామీణ జీవన విధానంలో జరిగిన మార్పులను దగ్గరగా గమనించారుపర్యటన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు, జిల్లా కలెక్టర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు విదేశీ బృందానికి నీటి సంరక్షణ, పల్లె ప్రగతి కింద చేపడుతున్న పనులపై, సామాజిక తనిఖీ పై వివరించారు.విదేశీ ప్రతినిధులు తెలంగాణలో పథకం



అమలు పద్ధతులను మెచ్చుకున్నారు. ప్రత్యేకించి, డిజిటల్ మానిటరింగ్ విధానాలు, పారదర్శక చెల్లింపుల వ్యవస్థలు, మహిళల భాగస్వామ్యం వంటి అంశాలను వారు ప్రశంసించారు. తెలంగాణలో %వీ+చీ=జు+టా% పథకం గ్రామీణ అభివృద్ధికి ఒక ఆదర్శంగా నిలుస్తోందని వారు అభిప్రాయపడ్డారు. ప్రపంచవ్యాప్తంగా ఏ దేశాల్లో లేని ఈ ఉపాధి హామీ పథకం భారతదేశంలో మాత్రమే ఉన్నదని వారు ప్రశంసించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు వందరోజుల పని కల్పించడ%శీ% గొప్ప విషయం అన్నారు. అంతకుముందు ఉపాధి



హామీ పథకంలో చేసిన పనులతో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ను తిలకించారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ పరితోష్ పంకజ్ ,అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి,అడిషనల్ కమిషనర్ శేషుకుమార్,స్పమ్ మురళి , పిడి డిఆర్డిఏ జ్యోతి, అదనపు డి ఆర్ డి ఓ లు బాలరాజు, జంగారెడ్డి, ఎన్జీవో ప్రతినిధులు వర్షిని, పంచాయతీరాజ్ రెవెన్యూ శాఖల అధికారులు, సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# స్వయం ఉపాధియే లక్ష్యంగా సిడిప పలు రాష్ట్రాల్లో సీడీప సేవలు అభినందనీయం

**- కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమంలో ఆర్డిఓ రాజేందర్ గౌడ్**

కల్లూరు ఏప్రిల్ 25(తెలంగాణ పత్రిక):ఇంటికి దీపం ఇల్లాలంటారు.ఏ ఇంట్లో అయితే మహిళలు ఆర్థికంగా వెలుగుతుంటారో ఆ కుటుంబాలు అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో ముందుంటాయనే సంగతి జగమెరిగిన సత్యం. ఆ సత్యాన్ని నెరవేర్చాలనే లక్ష్యంతో మహిళల ఆర్థిక అభివృద్ధికి" సెంటర్ ఫర్ డెవలప్మెంట్ యాక్షన్" సంస్థ పనిచేయడం గర్వించదగ్గ విషయమని శుక్రవారం మున్సిపాలిటీ కేంద్రంలోని చంద్రుపట్ల రోడ్డు నందు సి డి ఏ ద్వారా మహిళలకు ఉచిత కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమంలో ఆర్డిఓ రాజేందర్ గౌడ్ అన్నారు. ఆరు నెలల పాటు శిక్షణ ఇచ్చి స్వయం ఉపాధితో మహిళల ఆర్థిక అభివృద్ధికి కృషి చేయడం హర్షణీయమన్నారు.సి డి ఏ నిర్వాహకులు రెవరెండ్ పి ఎనోష్ కుమార్ ఏర్పాటు చేసిన మహిళలకు ఉచిత కుట్టుమిషన్ ల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు నాలుగు బ్యాచ్ లకు శిక్షణ పూర్తిచేసుకొని 5వ బ్యాచ్ కి శిక్షణ ఇచ్చేందుకు సిద్ధంగా ఉండడం సంతోషకరమన్నారు. తెలంగాణలోనే కాకుండా ఆంధ్ర ప్రదేశ్, ఒరిస్సా, బీహార్ వంటి రాష్ట్రాల్లో సేవలు అందించటం గొప్ప విషయమన్నారు. భవిష్యత్తు లో సి డి ఏ సేవలు సామాన్యులకు



అందుబాటులో ఉండేలా పనిచేయాలని కోరుతున్నట్లు తెలిపారు.సి డి ఏ సంస్థ ద్వారా ప్రజలకు సేవలు అందిస్తున్న పి ఏనోష్ కుమార్ ని అభినందించారు. తదుపరి శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్ తో పాటు కుట్టు మిషన్ అందజేశారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి సి డి ఎ నిర్వాహకులు రెవరెండ్ పి ఏనోశ్ కుమార్ మాట్లాడుతూ ఒక్కొక్క బ్యాచ్ కి శిక్షణ పూర్తయ్యేసరికి 3 లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని తెలిపారు. బ్యాచ్ కి 20 మంది మహిళలకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. మహిళల అభ్యున్నతతో పాటు ప్రజల స్థానిక అవసరాల మేరకు గ్రామాలలో మంచినీటి కోసం చేతి బోర్లు వేయించడం జరిగిందని



ఇప్పటికే 40 బోర్లు వేయించామని తెలిపారు.నిరుపేద పిల్లలకు, అనివార్య కారణాలతో గాని, అనారోగ్య పరిస్థితుల వల్ల గాని తండ్రి లేదా తల్లిని కోల్పోయిన పిల్లలకు ఎడ్యుకేషన్ ఫీడింగ్ ఇస్తూ ఉన్నత విద్యకు సి డి ఏ సహకరిస్తుందని తెలిపారు.సామాన్యుల జీవన శైలికి తగ్గట్టుగా పని చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పి.చంద్రలీల, కాటేపల్లి రజనీకాంత్, కాటేపల్లి కిరణ్,ఏఐసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్నాశి బాలరాజు, మీడియా సెల్ జిల్లా అధ్యక్షులు డేవిడ్ రాజు,తేళ్ళ ఎబినేజర్,సమర్పణ పాల్, టెక్నో నాగిరెడ్డి, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# సమాజాన్ని చైతన్యపరిచేది కవి యాత్ర...

**- ఖమ్మం కవియాత్ర విజయవంతం అయిన సందర్భంగా కారం శంకర్,బి. వెంకట్ లకు సన్మానం**

నిర్మల్- మామడ- మండల రిపోర్టర్-ఏప్రిల్ 25-( తెలంగాణ పత్రిక)పోలీసు శాఖలో పని చేస్తూ కవిగా కవిత్వం ద్వార సమాజాన్ని చైతన్యపరుస్తున్న శంకర్ అభినందనీయుడని పలువురు మామడ గ్రామస్తులు,యువకులు పేర్కొన్నారు. ఇటీవల ఈనెల 20వ తేదీనఖమ్మం కవియాత్రలో మామడ పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్,కవియాత్ర జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు కారం శంకర్, ప్రముఖ పద్యకవి, కవి యాత్ర జాతీయ ప్రధానకార్యదర్శి, వ్యాఖ్యాత డా బి వెంకట్ లు పాల్గొని విజయవంతం చేసినందుకు మామడ గ్రామయువకులు,పెద్దలు సంతోషాన్ని వెలిబుచ్చారు.ఈ సందర్భంగా మామడ అడ్వకేట్ బి రంజిత్ కుమార్, గ్రామయువకులు- పి సురేందర్, కే పవన్ కుమార్, ఏ నరేందర్ రెడ్డి, జాదవ్ జాలం సింగ్ లు మామడ పోలీస్ స్టేషన్ కు వచ్చి,ఇక్కడే సన్మానసభను ఏర్పాటు చేసి, మాట్లాడారు.లి కారం శంకర్ మామడకేగాక తెలంగాణ రాష్ట్రానికే గర్వకారణంగా నిలిచారని పేర్కన్నారు.కారం శంకర్ ,బి వెంకట్ ల సాహితీ పాత్ర చాలా కీలకమైనదని అన్నారు.జనులమధ్యకు ప్రేమ శాంతి జ్ఞానంఅనే వాక్యముతో సమాజమునకు వెళ్ళడం కవియాత్ర వినూత్నమైనదని అన్నారు.ఈ ఇద్దరికవులను అభినందించి, సన్మానించారు. ఈ కార్యక్రమంలో మామడ పోలీస్ స్టేషన్ ఎస్ఐ అశోక్, ఏఎస్ఐ. షేక్ అహమ్మద్, ఎరాల్గొని కవియాత్రను విజయవంతం చేసిన కారం శంకరును అభినందించారు.లి కవులు కారం శంకర్, బి వెంకట్ లు మాట్లాడుతూ- ఖమ్మం కవియాత్ర వందమందితో నడిచిందని,ఖమ్మం నుండి నెలకొండపల్లి, బౌ ద్ధారామంవరకులి నిర్వహించామని, విజయవంతం కావడం సంతోషమును నింపిందని అన్నారు. అక్కడి వికాస వేదిక సాహిత్య సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సాధనాల



వెంకటస్వామి నాయుడు, ప్రధానకార్యదర్శి. లెనిన్ శ్రీనివాసులి లు.పూర్తిగా సహకరించి, ఖమ్మం కవియాత్రకు కీలకభూమికను పోషించారని చెప్పారు.వారికి సన్మానం చేసిన మమడ గ్రామ యువకులకు, పోలీసు సిబ్బందికి ధన్యవాదాలను తెలిపారు.

# పుల్లర్ చర్ల గ్రామంలో ఐకెపి వరి కొనుగోలు కేంద్రాని ప్రారంభించిన ఎపిఎం బిచ్చన్న

వనపర్తి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 25 తెలంగాణ పత్రిక: వీపనగండ్ల మండలం పుల్లర్ చర్ల గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని వీపనగండ్ల ఎపిఎం బిచ్చన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా బిచ్చన్న మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో వచ్చిన వడ్లు తేమ శాతం, నిర్వహిస్తున్న రిజిస్టర్లను పరిశీలించారు. వడ్లు సన్న రకమా లేక దొడ్డు రకమా అనేది శాస్త్రీయంగా క్యాలీపర్ మీటర్ ద్వారా చూపించమని అడిగారు. సెంటర్ ఇంచార్జి క్యాలీపర్ మిషన్ ఎలా ఉపయోగించాలి, వడ్లలో తాలు, గడ్డి అధికంగా కనిపించడంతో పెడస్టల్ ఫ్యాన్, పాడి క్లీనర్ ద్వారా శుభ్రం చేసి కొనుగోలు చేయాలని సెంటర్ ఇంచార్జీలను ఆదేశించారు. దొడ్డు రకం, సన్న రకం కొనుగోలు కేంద్రాలు వేరు వేరుగా నిర్వహించాలని ఆదేశించారు. వరి ధాన్యం కొనుగోలు వివరాలు నమోదు చేసుకొని, ఖచ్చితంగా రైతుకు రసీదు ఇవ్వాలి అన్ని చెప్పారు. వేసవి కాలం కావడంతో ఎండ తీవ్రత ఉన్న కారణంగా రైతుకు టెంట్లు వేయాలి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో



మాజీ ఉప్ప సర్పంచ్ బిజ్జ నరేష్ కుమార్, బుసిరెడ్డి కోటిరెడ్డి, బత్తుల సుభాష్, గురక మద్దిలేటి, బత్తుల బాలరాజు, వడ్డెమాను నరేష్, మదుగం రామచంద్రయ్య, మదుగం మహేశ్వర్, నరసింహ రెడ్డి, ఏడేల సురేష్, సీపీఎం రాములు, హెచ్. శివాజీ, మధుగం రామచంద్రయ్య, మల్లయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నిష్పక్షపాతంగా ఇందిరమ్మ లబ్ధిదారులు ఎంపిక

మెట్టుపల్లి, ఏప్రిల్, 25 , ( తెలంగాణ పత్రిక )కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ జువ్వాడి నరసింగరావు, జువారి కృష్ణారావు ఆదేశాల మేరకు అధికారుల సమన్వయంతో లబ్ధిదారుల ఎంపిక నిష్పక్షపాతంగా జరుగుతుంది. అలాగే రేషన్ కార్డులో కొత్త పేర్ల నమోదు కొరకు అప్లై చేసుకున్న వారికి రేషన్ కార్డులు వచ్చినందున స్థానిక మీ సేవ కేంద్రాల్లో సంప్రదించాలని మరియు నూతన రేషన్ కార్డుల అప్లై కొరకు ప్రభుత్వం అవకాశము ఇచ్చినందున ప్రజలు పథకాన్ని సద్వినియోగం చేసుకోగలరు. త్వరలోనే కొత్త పింఛను పథకం కూడా ప్రారంభమవుతుందని అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం పథకాలను అందిస్తుందని ఎలాంటి అపోహలకు గురి కావద్దని పథకాలు వర్తింప చేస్తామని ఆశ చూపి ఎవరైనా దళారులు డబ్బులు అడిగితే స్థానిక పట్టణ కాంగ్రెస్ కార్యాలయంలో తెలియజేయాలని, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలను కోరారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు



జెట్టి లింగం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ సమావేశంలో పట్టణ ప్రధాన కార్యదర్శి తుమ్మనపల్లి రాంప్రసాద్, సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు నాయిని సురేష్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పుల్లూరి వెంకటేష్,నాయకులు సుంకే ప్రసాద్, 1,6,7 వ వార్డు ల ఇంచార్జి లు పెద్దగొండ నరేష్, బుర్ర మహేందర్, దేవులపల్లి శంకర్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయండి

**- భారీ సంఖ్యలో తరలిరావాలని రాజా రమేష్**

భీమారం ఏప్రిల్ 25 (తెలంగాణ పత్రిక) భీమారం మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ పార్టీ రజతోత్సవ గోడ ప్రతులను విడుదల చేయడం జరిగింది. ఈనెల27 ఆదివారం రోజున వరంగల్ లోని ఎల్కతుర్తిలో జరుగబోయే బిఆర్ ఎస్ పార్టీ 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రజతోత్సవ సభ గోడ ప్రతులను చెన్నూర్ మాజీ శాసనసభ్యులు మంచిర్యాల జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు బాల్కసుమన్ ఆదేశాలమేరకు భీమారం మండలకేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు కలగూర రాజకుమార్ అధ్యక్షతన నియోజకవర్గం ఇంచార్జి డాక్టర్ రాజారమేష్ చేతుల మీదుగా విడుదల చేశారు. అనంతరం సభకు భారీ సంఖ్యలో తరలిరావాలని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో,చెన్నూరు నియోజకవర్గ మాజీ యూత్ అధ్యక్షులు వేముల శ్రీకాంత్ గౌడ్, భీమారం మండల మాజీ అధ్యక్షులు పోటు రాజేశ్వర్ రెడ్డి, చెన్నూరు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ భూక్యా రాజకుమార్ నాయక్,సుంకరి గోపాల్,దాసరి



మనిధీప్,మాజీ వార్డు మెంబర్ గుడిమల్ల నరహరి,మాజీ వార్డు మెంబర్ వేముల ప్రణీత్ గౌడ్,వడ్లకొండ పవన్,చెవుల నరేష్, బిఆర్ఎస్ సోషల్ మీడియా ఇన్చార్జ్ వీరగోని రమేష్ గౌడ్, దుర్గం లాజర్,నవీన్, జనంపల్లి సమ్మయ్య , ఆత్కూరి రాము, దాసరి చంద్ర మౌళి, తదితరులు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి..

తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, ఏప్రిల్ 25. వీణవంక మండలంలోని వల్బాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ మరుముల్ల కొమురయ్య తల్లి స్వర్గస్తులైనరని తెలిసిన వెంటనే, బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి వల్బాపూర్ కు చేరుకొని ఆమె భౌతికాయానికి పూలమాలవేసి, నివాళులర్పించారు. అనంతరం లస్మక్కపల్లి మాజీ ఉపసర్పంచ్ మేకల సమ్మి రెడ్డి తండ్రి స్వర్గస్తులు కాగా, లస్మక్కపల్లి లో వారి ఇంటికి వెళ్లి, మృతుడి చిత్రపటానికిపూలమాలవేసి, నివాళులర్పించి,వారి కుటుంబాన్ని ఓదార్చారు.వారి వెంట నాయకులు బిజెపి మాజీ మండల అధ్యక్షుడు ఆదిరెడ్డి,మల్లారెడ్డి ,శ్రీనివాస్ యాదవ్, ఉడుత కుమార్,కొండల్ రెడ్డి, అప్పని కొమురయ్య, ఈదునూరికుమార్ ,సమ్మిరెడ్డి,శంకర్, మోటం



శ్రీనివాస్, పల్లె రాయమల్లు, బూత్ అధ్యక్షులు, బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జవహర్ బాల్ మంచ్ రాష్ట్ర సదస్సును ను విజయవంతం చేయండి...

**- కొడారి వెంకటేష్ జే బి ఎం -జిల్లా చైర్మన్**

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 25 హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో శనివారం (ఏప్రియల్ 26 న) జరిగే మొట్టమొదటి రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని జవహర్ బాల్ మంచ్ జిల్లా చైర్మన్ కొడారి వెంకటేష్ కోరారు.శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు.11 నుండి 18 సంవత్సరాల వయసు కలిగిన బాల బాలికలకు రాష్ట్ర సదస్సులో ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. శిక్షణ లో విద్యార్థులకు ఓరియెంటేషన్, క్రీడలు, పర్సనాలిటీ డెవలప్మెంట్,తెలంగాణ ఉద్యమం,పంచాయతీ రాజ్ వ్యవస్థ,స్థానిక సంస్థల ఎన్నికలు తదితర అంశాలపై అవగాహన కల్పిస్తారని ఆయన అన్నారు.శిక్షణ పొందిన విద్యార్థులకు అతిథులచే సర్టిఫికెట్లు ప్రదానం చేస్తారని ఆయన అన్నారు.రాష్ట్ర సదస్సులో జవహర్ బాల్ మంచ్ జాతీయ చైర్మన్ జి. వి.హరి జీ,తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, టి పి సి సి ఇంచార్జీ మీనాక్షీ నటరాజన్ జీ మరియు నాయకులు పాల్గొంటారని ఆయన అన్నారు.సదస్సులో జవహర్ బాల్ మంచ్ తెలంగాణ రాష్ట్ర కమిటీని ఎన్నుకుంటారని ఆయన తెలిపారు.ఈ సదస్సులో తెలంగాణ రాష్ట్ర




వ్యాప్తంగా 33 జిల్లాల నుండి సుమారు 300 మంది బాలబాలికలు పాల్గొంటారని ఆయన అన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికే భూభారతి చట్టం

**- సూర్యాపేట కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్**

మునగాల - ప్రతినిధి, ఏప్రిల్ 25, (తెలంగాణ పత్రిక): భూ భారతి చట్టం పట్ల రైతులందరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ అన్నారు. శుక్రవారం మునగాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన ' భూ భారతి చట్టం' పై అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ధరణిలో అనుభవదారు కాలం లేదని, భూ భారతిలో అనుభవదారుకు హక్కు కలిగించే అవకాశం ఉందని అన్నారు. భూ భారతి చట్టం రైతుల భూ సమస్యల పరిష్కారానికి చక్కటి అవకాశం ఉన్న దృష్ట్యా రాష్ట్రప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రత్యేకంగా అన్ని మండలాలలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేశామని తెలిపారు. జూన్ 2 నుండి ఈ చట్టం పూర్తిగా అమల్లోకి వస్తుందని, అందువల్ల రైతులు వారికున్న భూ సమస్యలపై దరఖాస్తులను తహసిల్దార్ కు ఫిర్యాదు చేసుకోవచ్చన్నారు. ఇందుకుగాను ఏలాంటి ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదని, గతంలో రైతుల మధ్య గెట్టు పంచాయతీ జరిగేవని, భూముల అన్యాక్రాంతం కావడంతో రైతులు సర్వే కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ పరిష్కారం చూపలేకపోయామన్నారు. రైతుల భూములను సర్వే చేయించి హద్దులు నిర్ణయించి మ్యాప్ తో సహా రిజిస్ట్రేషన్ సమయంలో ఇవ్వడం జరుగుతుందని, దీనిద్వారా ఎవరు భూములను కబ్జా చేసేందుకు అవకాశం ఉండదు అన్నారు. భూముల వివరాలన్నింటిని ఆన్లైన్లో చూసుకోవచ్చని, గతంలో ఏదైనా భూ సమస్యలు వస్తే పరిష్కారం కోసం ఆర్డిఓ, తహసిల్దార్ ల చేతుల్లో ఉండేది కాదని, సివిల్ కోర్టుకు వెళ్ళమని చెప్పే వాళ్ళమని, అప్పీళ్లకు అవకాశం కూడా లేదని, కానీ భూ భారతి చట్టం ద్వారా దాదాపు 90 శాతం



సమస్యలు తహసిల్దార్ వద్ద పరిష్కారం చేయవచ్చన్నారు. లేదంటే ఆర్డీవోకు, అదనపు కలెక్టర్ కుఅప్పిలు చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ రాంబాబు, ఆర్డీవో సూర్యనారాయణ, ఏడిఏ ఎల్లయ్య, మునగాల తహసిల్దార్ ఆంజనేయులు, ఎంపిడిఓ రమేష్ దీన్ దయాల్, మండల వ్యవసాయ అధికారి బుంగరాజు, కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరరావు, పిఎసిఎస్ చైర్మన్లు, మాజీ వైస్ ఎంపీపీ కొలిశెట్టి బుచ్చి పాపయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్లపాటి శ్రీనివాస్, జానకి రెడ్డి, వేనపల్లి వీరబాబు, గన్న నరసింహారావు, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు బచ్చు అశోక్, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తొగరు రమేష్, బిజెపి మండల అధ్యక్షులు భద్రం రాజు కృష్ణ ప్రసాద్, సిపిఐ నాయకులు బుర్రి శ్రీరాములు, ములకలపల్లి రాములు, బసవయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పహల్గం టెర్రరిస్ట్ లకు నిరసనగా కొవ్వొత్తుల ప్రదర్శన

మెట్టుపల్లి, ఏప్రిల్, 25, ( తెలంగాణ పత్రిక ). మెట్టుపల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శాస్త్రీయ చౌరస్తా వద్ద మొన్న కాశ్మీర్లో పాకిస్తాన్ తీవ్రవాదులు హిందువులపై కాల్పులు జరిపిన సంఘటనపై 26 మంది హిందువులు మరణించడం పై ఆందోళన వ్యక్తం చేస్తూ ఈ సంఘటనను నిరసనంగా ఖండిస్తూ కొవ్వొత్తులతో నివాళులు అర్పించారు .ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఇల్లెందుల శ్రీనివాస్, సెక్రెటరీ గుండా రాకేష్ క్యాషియర్ నాంపల్లి వేణు, లయన్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



# నంబర్ ప్లేట్లు మర్చి వాహనాలు నడుపుతున్న వారిపై కేసులు నమోదు

**- ఆదిలాబాద్ వన్ టౌన్ లో ఒకరు, బజారత్నూర్ లో మరొకరి పై నా కేసులు నమోదు..**

**- డి.ఎస్.పి జీవన్ రెడ్డి**

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ-ఏప్రిల్ 25 :- ఆదిలాబాద్ సబ్ డివిజనల్ పరిధిలోని ఓవాహనం నంబర్ ప్లేట్లు మార్చి వేరే నెంబర్లు పెట్లతో తిరుగుతున్న ఇద్దరిపై కేసరి నమోదు చేయడం జరిగిందని ఆదిలాబాద్ డిఎస్పీ ఎస్ జీవన్ రెడ్డి తెలిపారు. ఆదిలాబాద్ ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ నందు రాథోడ్ సతీష్ ద్విచక్ర వాహనానికి తన " నెంబర్ కాకుండా బేలాకు సంబంధించిన కారు నెంబర్తో తిరుగుతున్న సందర్భంలో, అతనిపై ట్రాఫిక్ చలాన్లు, జరిమానాలు పడాలని దురుద్దేశంతో నంబర్ ప్లేట్ మార్చడం జరిగిందని తెలిపారు.అదే విధంగా బజార్హత్నూర్ పోలీస్ స్టేషన్ నందు సూర్యవంశీ ప్రకాష్ ముత్యంపేటకు సంబంధించిన వ్యక్తి వాహనానికి ఇతర నెంబర్ వేసుకొని నడపడం వల్ల ఇతనిపై అతనిపై కేసు



నమోదు అయిందని తెలిపారు. ఇతని న్యాయస్థానం వద్ద నుండి అనుమతి తీసుకున్న తర్వాత అరెస్ట్ %మీఫ్ప్రం% జరుగుతుందని తెలిపారు. ఇలాంటి నేరాలు మరెవరు పాల్పడకుండా ఉండాలని సూచించారు. నియమ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.

# హస్తాల్ పూర్ లో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన వెల్దుర్తి మండల తహసిల్దార్ కృష్ణ

వెల్దుర్తి, ఏప్రిల్ 25, (తెలంగాణ పత్రిక): మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం హస్తాల్ పూర్ గ్రామంలో శుక్రవారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ చైర్మన్ అనంతరెడ్డి, తహసిల్దార్ కృష్ణ ప్రారంభించారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించడం కోసం ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిందని, ఈ అవకాశం రైతులు సద్వినియోగం చేసుకొని పండించిన పంట కొనుగోలు కేంద్రాలకు తరలించి గిట్టుబాటు ధర పొందాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు ప్రకారం ధాన్యం కొనుగోలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ కృష్ణ సొసైటీ చైర్మన్ అనంత రెడ్డి ఆర్ఐ నర్సింగ్ యాదవ్ సొసైటీ సీఈఓ సిద్ది రాములు అశోక్ మాజీ సర్పంచ్ పాండు ,మాజీ ఉప



సర్పంచ్ రమేష్ ,నరసింహారెడ్డి ,సతేందర్ రెడ్డి, కురుమ లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు

# నేలకొరిగిన భారీ వృక్షం...

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ-ఏప్రిల్ 25 :- బోథ్ మండలంలోని పొచ్చేర షుగర్ ఫ్యాక్టరీ సమీపంలోని వాటర్ ప్లాంట్ వద్ద గురువారం అర్ధరాత్రి ప్రమాదవశాత్తు ఒక భారీ వృక్షానికి మంటలు అంటుకున్నాయి. దీంతో చెట్టు క్రింది భాగం సుమారు తొంభై శాతం కాలిపోయి ప్రమాదకర స్థితిలోకి చేరుకుంది. ఈ దృశ్యాన్ని గమనించిన స్థానికులు మాట్లాడుతూ... చెట్టు పూర్తిగా అగ్నికి ఆహుతి కావడంతో ఏ క్షణానైనా కూలిపోయే అవకాశం ఉందని తెలిపారు. ప్రక్కనే విద్యుత్ తీగలు ఉండటంతో, చెట్టు విద్యుత్ తీగలపై పడితే విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగొచ్చని, అలాగే వాహనదారులపై వృక్షం పడితే అనుకోని ప్రమాదాలు సంభవించవచ్చని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో, చెట్టు కూలిపోక ముందే అధికారులు స్పందించి ముందు జాగ్రత్త చర్యలు



తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సమాచారం విద్యుత్ శాఖ అధికారులకు తెలియగానే, వారు శుక్రవారం జెసిబి సహాయంతో ఆ చెట్టును తొలగించారు. ప్రమాదం సంభవించక ముందే తక్షణం స్పందించిన విద్యుత్ శాఖ అధికారులకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

# మట్టపల్లి రజకసత్రంకు నారాయణకు సంబంధం లేదు

## - మట్టపల్లి రజక సత్రం కమిటీ అధ్యక్షులు పిల్లుట్ల క్రిష్ణయ్య



హుజూర్ నగర్, ఏప్రిల్25,(తెలంగాణ పత్రిక) మట్టపల్లి రజకసత్రం కమిటి కి దాసరాజు నారాయణ (కాచవారిగూడెం) అనే వ్యక్తి కి సంబంధం లేదని రజక సత్రం కమిటి అధ్యక్షులు పిల్లుట్ల కృష్ణయ్య అన్నారు. శుక్రవారం హుజూర్ నగర్ పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో జరిగిన రజక సంఘం సమావేశంలో వారు మాట్లాడుతూ... రెండు తెలుగు రాష్ట్రాల రజక కులస్తుల సమక్షంలో మట్టపల్లి రజక సత్రం కమిటిని ఎన్నుకుని ఆ కమిటీ ద్వారా సత్రం అభివృద్ధి ఇతర కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దాసరాజు నారాయణ మట్టపల్లి రజక సత్రం పేరుతో నకిలీ చందా రశీదు పుస్తకాలు ముద్రించుకొని వివిధ ప్రాంతాలలో మన రజక కులస్తులనే కాకుండా మిగతా వేరే కులాల వారినుండి దాసరాజు నారాయణ చందాలు వసూళ్ళు చేస్తున్న విషయం మా కమిటీ దృష్టికి వచ్చింది. ఇదే విషయంలో మట్టపల్లి రజక సత్రం కమిటి సభ్యులు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న దాసరాజు నారాయణ పై మఠంపల్లి పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయడంతో పాటు మన రజక కమిటి సంఘాల కు కూడా తెలియపరచి ఉన్నాము. ఉభయ తెలుగు రాష్ట్రాలు తెలంగాణ ఆంధ్ర రాష్ట్రాలకు చెందిన రజక కులస్తులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మట్టపల్లి రజక సత్రం కమిటి సభ్యులు సట్టు నాగేశ్వర రావు, రేపాకుల కోటయ్య దుగ్గి వర్మ, పొనుగోటి కోటయ్య, రంగా, చిలకరాజు లింగయ్య, ఉల్లెందుల రమణయ్య రేపాకుల నారాయణ కొమర్రాజు పిచ్చయ్య, చిత్తలూరి సునీత, వడ్లానపు శ్రీనివాస్, ఇందిరాల రామకృష్ణ, ఉద్దగిరి శ్రీనివాస్, దుగ్గి ఉషశ్రీ, కొమర్రాజు అంజయ్య, పిల్లుట్ల ఆదినారాయణ, రమేష్ లు పాల్గొన్నారు.

# పొన్కల్ గ్రామంలో సిసి రోడ్ల పనులు ప్రారంభం



నిర్మల్ - మామడ మండలం రిపోర్టర్- ఏప్రిల్ 25 ( తెలంగాణ ప్రతిక):మామడ మండలంలోని పొన్కల్ గ్రామంలో శుక్రవార 15 లక్షల నిధులతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించారు.ఈ సందర్భంగా మండల నాయకులు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ తోటి సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మంగు లింగన్న సల్కం శేఖర్ రెడ్డి అట్లా ఉమేష్ కోరుట్ల గంగన్న గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి సెక్టార్-2 లో స్పోకెన్ ఇంగ్లీష్ ఉచితం

## - అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి- సెక్రటరీ జి. శ్రీనివాస్.

గోదావరిఖని ఏప్రిల్ 25( తెలంగాణ పత్రిక ప్రతినిధి)సింగరేణి పాఠశాల సెక్టార్ బి2 లో వేసవి సెలవులలో సింగరేణి ఎడ్యుకేషనల్ సోసైటీ సెక్రెటరీ జి.శ్రీనివాస్ ఆదేశాల మేరకు స్థానిక విద్యార్థినీ, విద్యార్థులకు 8,9,10 వ తరగతుల వారికి మరియు ఇంటర్మీడియట్ విద్యార్థిని, విద్యార్థులకు పూర్తిగా ఉచితంగా స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు ఉచితంగా నిర్వహించబడునని పాఠశాల కరస్పాండెంట్ డి.కిరణ్ బాబు, పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయురాలు స్వర్ణలత ఒక ప్రకటనలో తెలిపారు.ఆసక్తి గలవారు సింగరేణి పాఠశాల సెక్టార్.2 ఇంచార్జి ప్రధానోపాధ్యాయురాలు ఫోన్ నంబర్: 98497 72512 సంప్రదించగలరు తరగతులు ఈ నెల 28వ తేదీ నుండి ప్రారంభం అని తెలియజేసారు.

# ఉగ్రవాద దాడికి నిరసనగా విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ ఆధ్వర్యంలో మెట్ పల్లి బంద్ ప్రశాంతం



మెట్టుపల్లి, ఏప్రిల్, 25 ( తెలంగాణ పత్రిక ). కోరుట్ల నియోజకవర్గం మెట్ పల్లి పట్టణం లో బజరంగ్దళ్ విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో మున్నా పహల్గాం లో జరిగిన హింసాఖండ కు నిరసనగా బంద్ కు పిలుపు నివ్వడం జరిగింది. పట్టణంలో వ్యాపారులు స్వచ్ఛందంగా వ్యాపార సముదాయాలను మూసివేశారు, పట్టణంలోని ప్రధాన కూడలిల వద్ద ఎస్సై కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ పిలుపు మేరకు మెట్ పల్లి లో వ్యాపారస్తులు సహకరించినందుకు విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మెగా ఉచిత గుండె వైద్య శిబిరం




నేరేడుచర్ల తెలంగాణ పత్రిక ఏప్రిల్ 25నేరేడుచర్లలో మెగా ఉచిత వైద్య శిబిరం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జ్యోతి హాస్పిటల్, మిర్యాలగూడ వారి సౌజన్యంతో కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ ఎడవల్లి అశోక్ రెడ్డి ప్రారంబించారు. ఈ శిబిరంలో గుండె, గ్యాస్ట్రో, కిడ్నీలో రాళు ,, మోకాళ్ళ నొప్పులు వంటి ఆరోగ్య సమస్యలపై ప్రముఖ వైద్యులు ఉచితంగా పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రామస్వామి, జ్యోతి హాస్పటల్ యాజమాన్యం డాక్టర్ మువ్వ రామారావు పాల్గొని మాట్లాడుతూ"ప్రస్తుతం గుండెపోటు వల్ల మరణాలు అధికమవుతున్నాయి. అలాంటి పరిస్థితుల్ని ముందుగానే గుర్తించి సరైన వైద్యం అందించగలిగితే గుండె ఆరోగ్యాన్ని రక్షించుకోవచ్చు. ప్రజలు ఈ క్యాంపులను ఉపయోగించుకొని ఆరోగ్య పరిరక్షణలో ముందుండాలి" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో, -జోన్ చైర్మన్, చల్లా ప్రభాకర్ రెడ్డి - క్లబ్ కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి,కోశాధికారి యూసుఫ్ చార్టర్ ప్రెసిడెంట్, కొణతం సీతారాంరెడ్డి - డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ బట్టు మధు, హాస్పటల్ యాజమాన్యం %ాఖ% సైదా, లయన్స్ క్లబ్ సభ్యులు గుండా సత్యనారాయణ, మాశెట్టి సైదయ్య, చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి, చిలకరాజు శ్రీను, మూలగుండ్ల వెంకటరెడ్డి, బసవ కోటేశ్వరరావు, మరియు లాయర్ విశ్వనాథం ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మల్లాపూర్ గ్రామంలో కన్న కొడుకు ని కిరాతకంగా నరికి చంపిన కసాయి తండ్రి



నిర్మల్- జిల్లా ప్రతినిధి(సాయన్న)ఏప్రిల్25(తెలంగాణ పత్రిక)నిర్మల్ జిల్లా లక్ష్మణ మండల కేంద్రంలో చెందిన మల్లాపూర్ గ్రామంలో దారుణం జరిగింది కన్నకొడుకును గొడ్డలితో నరికి చంపిన తండ్రి బైనం ఎర్రన్న, తన సొంత కొడుకు అయినా బైనం అశోక్ వయస్సు 29 అతని తండ్రి కిరాతకంగా రాత్రి వేళలో చంపివేషసాడు, బైనం ఎర్రన్న నే చంపి వేశారని గ్రామస్తులు పేర్కొన్నారు. చంపిన అనంతరం పోలీస్ స్టేషన్ కి వెళ్లి లొంగిపోయాడు ఎస్సై మాలిక్ రెహమాన్, సోన్ సిఐ గోవర్ధన్ రెడ్డి పోలీస్ సిబ్బంది ఘటన స్థలానికి వెళ్లి దర్యాప్తు చేసినారు కానీ పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# కారుణ్య నియామక పత్రం అందజేత, జీఎం వెల్లడి

మందమర్రి టౌన్ ఏప్రిల్ 25 (తెలంగాణ పత్రిక ) మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మెడికల్ ఇన్ వాలిడేషన్ డిపెండెంట్లు ఒక్కరికీ ఏరియా జనరల్ మేనేజర్ జి.దేవేందర్ చేతుల మీదుగా కారుణ్య నియామక పత్రాలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ జి.దేవేందర్ మాట్లాడుతూ మందమర్రి ఏరియాలో ఇప్పటి వరకు కారుణ్య నియామకాల ద్వారా 1973 మందికి ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందని అన్నారు. ఇతర పరిశ్రమలతో పోలిస్తే సింగరేణిలో పని స్థలాలు సమయాలు భిన్నంగా ఉంటాయని, విధులకు గైర్హాజరు అయితే ఉద్యోగ భద్రతకు ముప్పు వాటిల్లే అవకాశం ఉందని చెప్పారు. ఈ నేపథ్యంలో సింగరేణి కార్మికులు, ఉద్యోగులు కష్టించి పని చేసి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్, ఏఐటీయూసీ జీఎం స్ట్రక్చర్ కమిటీ మెంబర్ సివి.రమణ, అధికారుల సంఘం అధ్యక్షులు కే.రవి పాల్గొన్నారు.



# జమ్మూ కాశ్మీర్ పహాల్గంలో జరిగిన మారణకాండను నిరసిస్తూ




మందమర్రి టౌన్ ఏప్రిల్ 25 (తెలంగాణ పత్రిక) మందమర్రి పట్టణంలో అమ్మ ఆదర్శం యూత్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ దాడి హేయమైన చర్య, పిరికిపంద చర్య అని వ్యవస్థాపకులు బండారి రవికుమార్ తీవ్రంగా ఖండించారు అనంతరం మార్కెట్ వీధుల గుండా కొవ్వొత్తులు పట్టుకొని జాతీయ జెండాలను పట్టుకుని పాకిస్తాన్ డౌన్ డౌన్ భారత్ మాతాకీ జై, భారతీయుల ఐక్యత వర్ధిల్లాలి అంటూ ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమం లో బిజెపి నాయకులు రోడ్డమోహన్,బీసీ సంఘం నాయకులు బోలిశెట్టి రాజన్న, పులి చందు మరియు అమ్మ ఆదర్శం యూత్ ఉపాధ్యక్షులు మంతెన సుమన్,వెంకటేష్ రాయమల్లు, శ్రీధర్, సదానందం, రాం మూర్తి, మల్లేష్, రాంబాబు, సతీష్ మరియు సభ్యులు పాలుగోన్నారు

# భూ భారతి చట్టంతో... జిల్లాలోనే భూ సమస్యలు పరిష్కారం





## - జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 25 (తెలంగాణ పత్రిక):అత్యంత పారదర్శకంగా రైతులకు, పట్టెదార్లకు మేలు జరగాలని జిల్లా స్థాయిలోనే భూ సమస్యలు పరిష్కరించాలన్నే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టం తీసుకురావడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి అన్నారు. శుక్రవారం జిల్లాలోని దుల్మిట్ట మండల కేంద్రంలోనీ రైతు వేదికలో, మద్దూర్ మండల కేంద్రంలోని తాజ్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన భూ భారతి చట్టంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కలెక్టర్ ఎం.మను చౌదరి, జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హామీద్ తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో ఎంతో మంది భూ సమస్యలు ఎదుర్కున్న విషయాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం మేధావులు, ప్రజలు, ఇతలరులందరితో చర్చించి సలహాలు, సూచనలు స్వీకరించి 14 ఏప్రిల్ 2025 తేదీ నాడు ఈ భూ భారతి చట్టం అమలులోకి తెచ్చింది. ఈ చట్టం లో అందరికీ అనుకూలంగా ఉండడం కోసం కొన్ని మార్పులు చేశారు. సాదా బైనామా లో తెల్ల కాగితం మీద భూ విక్రయాలు జరిగిన వాటి గూర్చి భూ భారతి లో కొత్త చట్టం తీసుకొచ్చారు. దీనికి సంబంధించిన ప్రక్రియ గూర్చి అధికారులు మీకు క్లుప్తంగా విని మీకున్న సందేహాలు తెలిపితే నివృత్తి చేస్తారు.రెవెన్యూ రికార్డు లో ఒకరి పేరు మీది ఇంకొకరి రావడం, వారసత్వ పరమైన వాటికి ఈ చట్టం లో వెసులుబాటుతో పాటు డాక్యుమెంట్ వెరిఫై మరియు ఫీల్డ్ ఎంక్వైరీ చేసి, ఇరు వర్గాలను పిలిపించి ఇద్దరీ వద్ద డాక్యుమెంట్ వెరిఫై చేసి నిర్ణిత కాల వ్యవధిలో పరిష్కరించే అవకాశం ఈ చట్టం లో కల్పించారు. భూమికి సంబంధించిన ఎలాంటి విషయాలైనా జిల్లా లో ఆర్డీవో, అదనపు కలెక్టర్, కలెక్టర్ స్థాయిలో జరుగుతాయి. మనిషికి ఆధార్ భూమికి భూ దార్ కార్డ్ అని భూమి యొక్క హద్దులు %ఠూ=ూ% లో పొందుపరిచే విధంగా పగడ్బండిగా ఉంచడం లో ఈ చట్టం భూ దార్ కార్డ్ ఉపయోగపడుతుందని దీని ద్వారా భూ ఆక్రమణలకు చెక్ పెట్టవచ్చని తెలిపారు. భూ సమస్యలపై అధికారులు అందించిన ఆర్డర్ల పై భూ భారతి చట్టం ప్రకారం అప్పీల్ చేసుకునే అవకాశం ఉందని, రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయం పై కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయం పై భూమి ట్రిబ్యునల్ వద్ద అపీల్ చేసుకోవచ్చని, గతంలో ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని, నేడు ఆ అవసరం లేకుండా అప్పీల్ వ్యవస్థకు అవకాశం కల్పించిందని అన్నారు. గ్రామ స్థాయిలో మెయింటైన్ చేసే రికార్డ్స్, పట్టేదార్, రైతు, ఇతరులు రికార్డు కావాలని అప్లై చేసుకుంటే నిర్ణీత కాల వ్యవధిలో తీసుకునే వెసులుబాటు ఈ చట్టం లో ఉందన్నారు. ముందుగా జిల్లా అదనపు కలెక్టర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా భూ భారతి చట్టం గురించి క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ రామ్మూర్తి, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ జీవన్ రెడ్డి, ఆయా మండల ప్రత్యేక అధికారులు, మండలం తహసిల్దార్ ఎంపీడీవో ప్రజాప్రతినిధులు, ఆయా మండలాల రైతులు పాల్గొన్నారు.

# జిల్లా ఏరువాక కేంద్రం ఆధ్వర్యంలో వ్యవసాయ అనుభవ కార్యక్రమం

## - వానాకాలం పంటలపై రైతులతో శాస్త్రవేత్తల చర్చ గోష్ఠి కార్యక్రమం



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మార్చి, 25)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం జిల్లా ఏరువాక కేంద్రం, కరీంనగర్ వారి ఆధ్వర్యంలో గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా బాబు జగ్జీవన్ రామ్, వ్యవసాయ కళాశాల, జిల్లెల విద్యార్థులు తడగొండ గ్రామంలో రైతు సదస్సు మరియు వ్యవసాయ ప్రదర్శనతో పాటు వానకాలం పంటల ప్రణాళిక మీద రైతులతో శాస్త్రవేత్తల చర్చా గోష్ఠి కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా ఏరువాక కేంద్రం, కోఆర్డినేటర్ డా. కె. మదన్ మోహన్ రెడ్డి, మాట్లాడుతూ ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశాన్ని వివరిస్తూ, వ్యవసాయం లో వస్తున్న అధునాతన సాంకేతిక విధానాలని అందిపుచ్చుకోవాలని సూచించారు. అలాగే రాబోయే వానకాలంలో రైతులందరూ పంటల సాగులో శాస్త్రవేత్తలు చెప్పే మెళకువలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన సంచాలకులు డాక్టర్ డి శ్రీలత, మాట్లాడుతూ రైతులందరూ మారుతున్న వాతావరణానికి అనుగుణంగా పంటల సరళిని మార్చాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. అదే విధంగా మార్కెట్లో డిమాండ్ ఉన్న పంటలను సాగు చేసినట్లయితే రైతులకు లాభం ఉంటుందని తెలియచేసారు. బాబు జగ్జీవన్ రామ్, వ్యవసాయ కళాశాల జిల్లెల్ల , అసోసియేటెడ్ డీన్ డాక్టర్ కే.బి.సునీత దేవి మాట్లాడుతూ వివిధ పంటలలో నూతన పద్ధతులను మరియు నీటి యాజమాన్యం పై రైతులకు తెలిపారు. జిల్లా వ్యవసాయ అధికారినీ అఫ్జల్ బేగం, మాట్లాడుతూ పంటల మార్పిడి మరియు యాజమాన్య పద్ధతులపై రైతులకు సూచనలు ఇచ్చారు. తదనంతరం వ్యవసాయ పరిశోధన స్థానం, కరీంనగర్ శాస్త్రవేత్త డాక్టర్ మధుకర్ రావు, వానకాలం ఆరుతడి పంటల సాగు మరియు ఎరువుల యాజమాన్యం గురించి వివరించారు. తరువాత డా. జి ఉషారాణి, వ్యవసాయ విశ్వవిద్యాలయం నుండి విడుదలైన వంగడాల గురించి తెలిపారు. తరువాత జిల్లా ఏరువాక కేంద్రం, శాస్త్రవేత్త డా. ఎమ్.రాజేంద్రప్రసాద్ వివిధ పంటలలో చీడపీడల గురించి తెలిపారు. వ్యవసాయ ప్రదర్శనలో భాగంగా గ్రామీణ వ్యవసాయం కృషి అనుభవ కార్యక్రమం విద్యార్థులు, వ్యవసాయ ప్రదర్శనలు ఏర్పాటు చేసి వాటి ప్రాముఖ్యతను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఏరువాక కేంద్రం, కరీంనగర్ కోఆర్డినేటర్ డా. కె. మదన్ మోహన్ రెడ్డి, మరియు శాస్త్రవేత్త డా. రాజేంద్రప్రసాద్, వ్యవసాయ పరిశోధన స్థానం, కరీంనగర్ హెడ్, డా. జి. ఉష రాణి, మరియు శాస్త్రవేత్త డా. పి. మధుకర్ రావు, బాబు జగ్జీవన్ రావు వ్యవసాయ కళాశాల, సిరిసిల్ల అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. ఇందుజా, డా. మాధవి, డా. అరుణ్, జిల్లా వ్యవసాయ అధికారిని శ్రీమతి అఫ్జల్ బేగం, వ్యవసాయ సహా సంచాలకులు రామారావు, మాజీ సర్పంచ్ చిందం రమేష్ , మాజీ ఎంపీటీసీ ఉయ్యాల శ్రీనివాస్ , మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుడి రాజశేఖర్ రెడ్డి,గుడి శ్రీనివాస్ రెడ్డి ,మండల వ్యవసాయ అధికారులు కవిత, వ్యవసాయ విస్తరణ అధికారులు మరియు అర్ఏడబ్ల్యూఈపి విద్యార్థినులు మరియు రైతులు పాల్గొన్నారు.

# తెలంగాణ అస్తిత్వం ఆత్మగౌరవం ఇంకా ప్రశ్నార్ధకమేనా..?

## ఏ నినాదం వెనుక ఎవరి ప్రయోజనాలు దాగున్నాయో తెలుసుకోవనంత కాలం ప్రజలు మోసపోతూనే ఉంటారు. - ప్రపంచ ప్రసిద్ధ శ్రామిక రాజకీయ తత్వవేత్త

నీళ్లు నిధులు నియామకాలు లి తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో ట్యాగ్ లైన్ ఇది. మలిదశ ఉద్యమంలో ప్రజలను నిరుద్యోగులను యువకులను ప్రభావితం చేసిన నినాదం ఇది. అంతే కాక అమాయక ప్రజల్ని మిక్కిలి మోసపుచ్చిన నినాదం కూడా ఇదే. భూస్వాముల భూములే నూటికి 85% ఉంటే , మిగతా బీసీ ఎస్సీ ఎస్టీ కులాల వ్యవసాయ యోగ్యమైన చిన్న కమతాలు కలిగిన భూములు పదిహేను శాతం ఉన్నాయి. అంటే నీళ్లు ఎవరి భూములను తడుపుతాయి. నీళ్ల యొక్క లోగుట్టు ఇది . ఇకపోతే కార్పొరేటీకరణ కాలంలో నిధులు ఎవరి వశం అవుతాయి.ఇక మూడవ నినాదం విషయంలో గత దశాబ్దం కాలం ఏలిన ప్రభుత్వం నియామకాలు చేపట్టనే లేదు. ఒకవేళ అడపాదడపా చేపడితే కోర్టు వివాదాల్లో పరోక్షంగా ఉండేలా అధికార పార్టీ పర్యవేక్షించింది .

ఆహారం కోసం మాటు వేసిన క్రూర జంతువులా అధికారం కోసం గోతికాడి నక్కలా ఎదిగి చూసిన ఉద్యమ నాయకత్వం చతురత వలన, నీళ్లు నిధులు నియామకాల నినాదం వెనుక ఉన్న ప్రయోజనాన్ని తెలుసుకోకపోవడం వలన మరోసారి తెలంగాణ మోసపోయింది. నాయకత్వం ఆత్మహత్యల దిశగా ఉసిగొల్పే తప్పటడుగుల వలన అనేకమంది వెనుకబడిన తరగతులకు ,అట్టడుగు వర్గాలకు చెందిన యువకులు వేల సంఖ్యలో బలిదానాలు చేసుకున్నారు. చైతన్యవంత మైన తెలంగాణ మేధావిలోకం ఈ రహస్యాన్ని పసిగట్టడంలో జనానికి వివరించడంలో ఘోరంగా విఫలం చెందడం జరిగింది. తద్వారా తెలంగాణ మెజారిటీ సమాజం పూడ్చుకోలేని నష్టానికి, కష్టానికి గురయ్యింది.

అస్తిత్వం ఆత్మగౌరవం పేరున 2014 జూన్ 2 తెలంగాణ రాష్ట్రము అధికారికంగా ఏర్పడినది. తెలంగాణ రాష్ట్రానికి కావలి కుక్కలా ఉంటానన్న పెద్ద మనిషి, దళితుడే తొలి ముఖ్యమంత్రి అని చెప్పిన నాయకుడు ఎన్నికలలో మెజార్టీ వచ్చిన తర్వాత తానే ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశాడు. పార్టీ అధినాయకత్వం అప్పటికే అడిగే వారిని అనే వారిని ఒక పథకం ప్రకారం బట్ట కాల్చి మీద వేసి బయటకు పంపించివేసింది.
తనకు ఎదురు లేకుండా చూసుకున్నాడు. ఆయన స్వభావం, వ్యక్తిత్వం తెలిసినవారు ప్రజలకు వివరించలేక మౌనం వహించడం వలన ఆయా వర్గానికి మేలు జరగొచ్చు కానీ ప్రజలకు మాత్రం మానని గాయాలను మిగిల్చింది. తెలంగాణ నేనే తెచ్చిన అని చెప్పుకునే నాయకుడు అంతకు ముందు మాట్లాడిన సుమతి శతకం నీతి మాటలన్ని వట్టి నీటి మూటలు అయ్యాయి .

తెలంగాణ రాష్ట్రం గత పది సంవత్సరాలుగా రాష్ట్ర గీతం ప్రకటించకుండా లేకుండా నడిచింది. గత డిసెంబర్లో ప్రభుత్వ వ్యతిరేకత ఒకవైపు, మరోవైపు తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని సమర్ధవంతమైన రాష్ట్ర నాయకత్వం మాటలను వాగ్దానాల పట్ల ప్రజలు విశ్వాసం ప్రకటించారు. ఇందుమూలంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా ముఖ్యమంత్రి ఆయన మంత్రివర్గ సహచరులు సాధ్యమైనంతవరకు హామీలను నెరవేర్చే ప్రయత్నం చేస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం ముఖ్యంగా కరెంటు విద్యుత్తు కొనుగోలు అవకతవకల పైన, కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం ఆర్థిక అనర్థాల పట్ల పైన జుడీషియల్ విచారణకు ఆదేశించారు. మరోవైపు విద్యుత్ కొనుగోలు నిర్మాణం అవకతవకలపై జ్యుడిషియల్ కమిషన్ తన ఫైండింగ్స్ తో నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది అట్టి నివేదికను రాష్ట్ర క్యాబినెట్ ఆమోదించింది
కానీ కొనుగోలు నిర్మాణాల పైన జరిగిన అక్రమాలపై తదుపరి చర్యలు ఎందుకో ఏమో ఆగిపోయాయి . కాళేశ్వరం ప్రాజెక్టు అక్రమాలపై కమిషన్ విచారణ ఇంకా కొనసాగుతుంది. టీఎస్పీఎస్సీ గత నియామకల పట్లా ఫోన్ టాపింగ్ విషయం పై చెప్పిన గంభీరపు మాటల కనీసం ఊసే లేదు. ఒకవైపు ముఖ్యంగా సామాజిక కుల గణన చేపట్టి ప్రభుత్వం ఎవరి జనాభా దామాషా ఎంతో తేల్చింది. అయినప్పటికీ సామాజిక సమీకరణల మేరకు ఆశించిన ఫలితాలు పెద్దగా అందుబాటులోకి రాలేదు. ప్రజలలో సామాన్య ప్రజలలో గత సంవత్సరం తెలంగాణ ఎన్నికల సమయంలో చేసిన వాగ్దానాలు హామీల ప్రభుత్వ నాయకత్వం పైన ఇంకా సామాన్య ప్రజలలో విశ్వాసం నమ్మకం ఆశాజనకంగానే ఉంది.

తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి దాదాపు 15 నెలలు దాటింది. కానీ ప్రతిపక్షం టిఆర్ఎస్ పార్టీ పిడికెడు మంది కుటుంబ నాయకులు అధికార వ్యామోహంతో అసహనంతో సోషియల్ మీడియానే తమను ఓడించింది అనే భ్రమలో అడ్డగోలుగా దోసెలు సోషియల్ మీడియా 100కు పైగా ఒక ఛానల్ ని పెట్టి ప్రభుత్వం పైన కృత్రిమంగా ప్రతిరోజూ దుమ్మెత్తి పోస్తూ తూర్పారా పడపడుతుంది. ఈ విపరీత ప్రచారం వల్ల టిఆర్ఎస్ పార్టీకి దాని నాయకత్వానికి మేలు జరగకపోవడం కాకుండా ప్రజలలో వ్యతిరేకత మరింత పెంచడానికి కారణభూతమవుతుంది. అంతేగాక గత పది సంవత్సరాల కాలంలో ఆ పార్టీ నాయకులు అనుసరించిన మితిమీరిన అహం, అహంకారం ,అక్రమాలను జన సామాన్యానికి ప్రింట్ ఎలక్ట్రానిక్ సోషియల్ మీడియాల ద్వారా వండి వార్చే వందిమాగదుల వ్యాసాలు వార్తలు కథనాలు క్షణక్షణం పదేళ్ల పాలనను గుర్తు చేస్తున్నట్టుగా ఉంది. చివరగా తెలంగాణ అస్తిత్వం ఆత్మగౌరవం ఇంకా ప్రశ్నార్థకంగానే మిగిలిపోయింది. తెలంగాణ నేల చేసుకున్న కడు విషాదము శోచనీయం.


**"సిరా చుక్క మౌనం పాటిస్తే**
**మద్యం చుక్క రాజ్యం ఏలుతుంది**
**మేధావులు మౌనంగా ఉన్నంతకాలం**
**మూర్ఖులు రాజ్యం ఏలుతారు "**

ఈ సత్యం ఇప్పటికీ దూడీగా ఉంటుందో లేక ప్రభుత్వం తలకిందులు చేస్తుందో ఎదురు చూడాలి .

**-జూకంటి జగన్నాథం, కవి,రచయిత**

# వాఘా సరిహద్దు మూసివేస్తే ఏం జరుగుతుంది...?

## రెండు దేశాల మధ్య వ్యాపారం జరిగే ఏకైక భూ మార్గం. - భారత్ పాకిస్తాన్ లో ఎవరికి ఎక్కువ నష్టం..?



తెలంగాణ పత్రిక బ్యూరో, ఏప్రిల్ 25 పహల్గాం లో జరిగిన ఉగ్ర దాడి తర్వాత భారతదేశం,పాకిస్తాన్ ఒకరి తర్వాతఒకరు కఠిన నిర్ణయాలు తీసుకున్నారు. ఇందులో వాఘా అట్టారి బోర్డర్ కీలకమైనది. ముందు ఇండియా సమావేశమై ఐసిపి మూసివేయాలని నిర్ణయించింది. తర్వాత ఇవాళ పాకిస్థాన్ వాఘా సరిహద్దు పూర్తిగా క్లోజ్ చేయాలని ఆదేశించింది.మొత్తానికి ఇరు దేశాల నిర్ణయంతో వాఘా అట్టారీ సరిహద్దు మూతపడబోతోంది.
సరైన పత్రాలు చూపించిన వాళ్లు ఎవరైనా అటు నుంచి ఇటు రావచ్చని కేంద్రం ఆదేశించింది.అది కూడా మే 1కంటే ముందే రావాలని షరతులు పెట్టింది.ఈ నిర్ణయం భారత్,పాకిస్థాన్ మధ్య జరిగే వ్యాపారంపై ఎలాంటి ప్రభావం చూపుతుంది? ఎవరికి ఎక్కువగా నష్టం వాటిల్లుతుందో చూద్దాం.
అట్టారి సరిహద్దు రెండు దేశాల మధ్య వ్యాపారం జరిగే ఏకైక భూ మార్గం.భారతదేశం ఈ మార్గం ద్వారా పాకిస్థాన్‌కు సోయాబీన్,కోడిపిల్లలకు మేత,కూరగాయలు,ప్లాస్టిక్ గింజలు,ప్లాస్టిక్ దారం,ఎర్ర మిరపకాయలు వంటి వస్తువులు పంపుతుంది. పాకిస్థాన్ కూడా డ్రైఫ్రూట్స్, సిమెంట్,గ్రైసమ్,రాక్‌సాల్ట్‌ను ఎగుమతి చేస్తుంది.
అట్టారి-వాఘా సరిహద్దు ద్వారా రూ. 3,886.53 కోట్ల వ్యాపారం అమృత్‌సర్ నుంచి కేవలం 28 కిలోమీటర్ల దూరంలో ఉన్న అట్టారి,భారతదేశపు మొట్ట మొదటి ల్యాండ్ పోర్ట్, పాకిస్థాన్‌తో వ్యాపారం జరిగే ఏకైక భూ మార్గం.ఈ పోర్ట్ 120 ఎకరాలలో విస్తరించి ఉంది. నేషనల్ హైవే-1తో నేరుగా అనుసంధానించి ఉంది. అట్టారి చెక్ పోస్ట్ భారత్-పాకిస్థాన్ వ్యాపారంలో మాత్రమే కాకుండా,ఆఫ్ఘనిస్థాన్ నుంచి వచ్చే వస్తువుల దిగుమతిలో కూడా కీలక పాత్ర పోషిస్తుంది. అట్టారి-వాఘా కారిడార్ ద్వారా ప్రతి సంవత్సరం వ్యాపారం,ప్రయాణికుల రాకపోకల్లో హెచ్చుతగ్గులు కనిపిస్తాయి. 2023-24 సంవత్సరంలో ఈ పోర్ట్ ద్వారా 6,871 కార్గో వాహనాలు వెళ్ళాయి. 71,563 మంది ఈ మార్గం ద్వారా ప్రయాణించారు.ఈ సమయంలో మొత్తం రూ. 3,886.53 కోట్ల వ్యాపారం జరిగింది.ఈ పోర్ట్ భారత్, పాకిస్థాన్ మధ్య ఒక ముఖ్యమైన వ్యాపార మార్గంగా ఉంది.ఇప్పుడు ఈ సరిహద్దు మూసివేయడం వల్లవ్యాపారంపై ప్రభావం పడుతుంది. ముఖ్యంగా ఈ సరిహద్దు దాటి వ్యాపారం పై ఆధారపడిన చిన్న వ్యాపారులు కంపెనీలపై మరింత ప్రభావం ఉంటుంది.
దీని ప్రభావం ఏమిటి?
భారత్,పాకిస్థాన్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తల కారణంగా ఇప్పటికే బలహీనపడిన వ్యాపార సంబంధాలకు మరో పెద్ద షాక్ తగలనుంది.అట్టారి చెక్ పోస్ట్ మూసివేత నిర్ణయం వల్ల ముఖ్యంగా చిన్న వ్యాపారులు, రోజువారీ అవసరాల వ్యాపారంపై ఆధారపడిన పరిశ్రమలపై ప్రభావం పడుతుంది.భారత్,ఆఫ్ఘనిస్థాన్ మధ్య జరిగే దిగుమతి-ఎగుమతులు కూడా ప్రభావితం కావచ్చు. ఎందుకంటే వీటిలో చాలా వస్తువులు పాకిస్థాన్ మీదుగా ఈ మార్గం ద్వారా వస్తాయి. ఇప్పుడు ఈ మార్గం మూసివేయడం వల్ల వస్తువులను చేరవేయడంలో చాలా ఇబ్బందులు తలెత్తవచ్చు.దీనివల్ల లాజిస్టిక్స్ అంటే సరకు రవాణాకు సంబంధించిన సమస్యలు పెరిగే అవకాశం ఉంది.



## వాట్సప్‌లోనూ వినియోగదారుల కమిషన్‌కు ఫిర్యాదు చేయొచ్చు




తెలంగాణ పత్రిక బ్యూరో, ఏప్రిల్ 25 ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరకువస్తువులు విక్రయిస్తున్నారా?నాసిరకం ఉత్పత్తులు అంటగట్టి సేవా లోపానికి పాల్పడ్డారా? అయితే ఇక నుంచి మీ ఇంటి నుంచే వినియోగదారుల కమిషన్‌కు ఫిర్యాదు చేయొచ్చు .కేంద్ర వినియోగదారుల మంత్రిత్వ శాఖ ఇందు కోసం వాట్సప్ చాట్ బాట్ సేవలను తీసుకొచ్చింది. వాట్సప్ నంబర్ 88000 01915 లో మొదట హాయ్ అని టైప్ చేయాలి.అక్కడి సూచనల ఆధారంగా వివరాలు నమోదు చేస్తే జాతీయ వినియోగదారుల కమిషన్ హెల్ప్ లైన్‌లో ఫిర్యాదు నమోదవుతుంది. అనంతరం కేసు పరిష్కారం కోసం ఈ వివరాలు ఆయా జిల్లా వినియోగదుల కమిషన్‌కు పంపుతారు.కేసు పరిష్కారం అయ్యే వరకు అవసరమైన సలహాలు, సూచనలు ఇస్తారు.దీంతో పాటు 180011 4000లేదా 1915 నంబర్‌కు కాల్ చేసి సైతం (ఉదయం 8గంటల నుంచి రాత్రి 8గంటల వరకు) ఫిర్యాదు చేయొచ్చు. ప్రరోజూ వేల ఫిర్యాదులు నమోదవుతుండగా అందులో పరిష్కార మైన కేసులకు సంబంధించిన వివరాలను కేంద్ర వినియోగదా రుల మంత్రిత్వశాఖ https:/consumerhelpli ne.gov.వెబ్‌సై ట్‌లో ఎన్‌సీహెచ్ సక్సెస్ స్టోరీస్ పేరుతో పొందుపరుస్తోంది.

## భూభారతితో రైతులకు అనేక లాభాలు

# రైతుకు ఆత్మీయ చట్టం...

### - జూన్ 2 నుండి ఆన్లైన్లో భూభారతి చట్టం: ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి - మండల స్థాయిలో 80శాతం సమస్యలు పరిష్కారం - జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ ఏప్రిల్ 25: రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన ప్రతిష్టాత్మక భూభారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించేందుకు ఉద్దేశించి ఎమ్మార్వో పుష్పలత ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం వేములపల్లి మండల పరిధిలోని సల్కునూర్ ఎక్స్ రోడ్ వద్ద ఎల్లమ్మ ఫంక్షన్ నందు ఏర్పాటుచేసిన సదస్సుకు ముఖ్యఅతిథిగా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం రాత్రికి రాత్రే ఏకపక్షంగా ధరణి పోర్టల్ తీసుకొచ్చిందని దీనివల్ల ఎంతో మంది రైతులు వారి సమస్యలను పరిష్కరించుకోలేక ఇబ్బందులు పడ్డారని తెలిపారు.వేములపల్లి మండలంలో రైతులకు భూములు అత్యధిక ఉన్నాయని భూమికి రైతుకు అవినాభావ సంబంధం ఉందన్నారు. అలాంటి భూములకు సంబంధించిన సమస్యలను తీర్చడంలో గత ప్రభుత్వం రైతులకు తీవ్రమైన అన్యాయం చేసిందన్నారు. ధరణి పోర్టల్ కొద్దిమందికి మాత్రమే దృష్టిలో పెట్టుకొని చేసిందని, తమ ప్రభుత్వం వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా భూభారతి వంటి విప్లహాత్మక చట్టాన్ని తెచ్చిందన్నారు. భూభారతి వల్ల 80 శాతం సమస్యలు తాసిల్దార్ ఆర్డీవో స్థాయిలో పరిష్కరించేలాగా అధికారుల వికేంద్రీకరణ చేయడం జరిగిందని తెలిపారు. భూముల విషయంలో రైతులకు అన్యాయం జరిగితే సహించేది లేదని ఎక్కడైనా భూముల విషయంలో అన్యాయం జరిగినట్లయితే తమ దృష్టికి లేదా సమీప అధికారుల వద్దకు రావాలని కోరారు. రాబోయే రోజులలో భారత చట్టంలో మరిన్ని వెసులుబాట్లు కల్పించి రైతులకు మరింత సులభతరం చేస్తామని తెలిపారు. ముఖ్యంగా రైతులు ఎలాంటి ఆపోహాలు ఉండకూడదని, అందుకే రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం పథకాల అమలు చేసిందని అన్నారు. ఈ చట్టం అమలులో భాగంగా ప్రతి గ్రామానికి ఒక గ్రామ పరిపాలన అధికారిని నియమించనున్నామని తెలిపారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ అధికారులు ప్రజలకు రైతులకు అందుబాటులో ఉంటూ అందరికీ పారదర్శకంగా ఉండేలాగా ఈ చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వ తీసుకువచ్చిందని రైతులందరూ చట్టం పట్ల అవగాహన కల్పించుకొని చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ధరణిలో పరిష్కారం కానీ ఎన్నో సమస్యలు భూభారతి ద్వారా మండల స్థాయిలోనే సమస్యలు పరిష్కారం అవుతాయని అధికారులు భూభారతి లో రైతులకు సహకరించాలని గతంలో ధరణిలో మాదిరిగా భూభారతి చట్టంలో అధికారులు అవకతవకలకు పాల్పడితే డిస్మిస్ చేయడమే కాకుండా శాశ్వతంగా ఉద్యోగాలను తొలగించడం జరుగుతుందని అన్నారు.నల్గొండ జిల్లాలో 1 పర్సంటేజ్ కూడా చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జరగకుండా జిల్లాను రాష్ట్రస్థాయిలో గుర్తింపు వచ్చేలా అభివృద్ధి చేస్తానని మహిళా కలెక్టర్ గా మహిళలు అని రంగాల్లో ముందుండేలాగా సహకార సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.భూభారతిలో భూ సమస్యల పరిష్కారం కోసం రైతులు కార్యాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని రికార్డుల సవరణ చూసే అవకాశం భూభారతిలో ఉందన్నారు. రిజిస్ట్రేషన్ సమయంలో భూమి సర్వే చేయించి మ్యాప్ తో సహా పట్టాభి పాస్ బుక్ లో ఎక్కించే విధంగా భూభారతిలో ఉందని తెలిపారు.రైతుల భూముల్లో సర్వే గురించి ప్రతి రెవిన్యూ విలేజ్ కి నలుగురు లైసెన్స్ సర్వేలను రాష్ట్ర ప్రభుత్వం నియమించిన తెలిపారు. తాసిల్దార్ పుష్పలత ముఖ్యఅతిథిగా విచ్చేసిన కలెక్టర్ కు పుష్పగుచ్ఛంతో



ఘన స్వాగతం పలికారు.అనంతరం వారు మాట్లాడుతూ రైతులకు భూ సమస్యలు ఉన్నా వెంటనే నా దృష్టికి తీసుకురండి నేను పరిష్కారం చేస్తానని రైతులకు హామీ ఇచ్చారు. భూభారతి అవగాహన సదస్సుకు విచ్చేసి విజయవంతం చేసిన అధికారులకు ప్రజాప్రతినిధులకు రైతులకు ధన్యవాదాలు తెలిపారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్ , వేములపల్లి ఎస్సై డి.వెంకటేశ్వర్లు,వేములపల్లి మండల అధికారులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాలి కాంతారెడ్డి,నల్లగొండ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు పుట్టల శీను, ఆమనగల్లు మాజీ సర్పంచ్ సలహాదారుడు వల్లంపట్ల ప్రవీణ్,మాజీ సర్పంచులు ప్రజాప్రతినిధులు అధికారులు ఈ అవగాహన సదస్సుకు హాజరయ్యారు.

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8341110 143

## భారత్ సమిత్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రాగమయి దయానంద్,



సత్తుపల్లి, ఏప్రిల్ 25 (తెలంగాణ పత్రిక)హైదరాబాద్, నోవాటల్ హెూటల్ లో శుక్రవారం జరిగిన హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెంక్షన్ భారత్ సమిత్ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి తో కలిసి సమిత్ లో కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పాల్గొన్నారు.

## జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి మాజీ సర్పంచ్ మోటి ధర్మారావు



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్,25(తెలంగాణ పత్రిక): భూపాల పల్లి జిల్లా కేంద్రంలో పుష్ప గ్రాండ్ కన్వెన్షన్ హాల్లో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఆధ్వర్యంలో. ఈనెల 27న జరిగే మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని మొగుళ్ళపల్లి తాజా మాజీ సర్పంచ్ మోటే ధర్మారావు తెలిపారు. శుక్రవారం రోజున ఆయన మాట్లాడుతూ. మొగు ళ్లపల్లి మండలంలోని అన్ని గ్రామాలలోని నిరుద్యోగ యువతీ,యువకులకు జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. జాబ్ మేళాకు హాజరయ్యే నిరుద్యోగ యువతీ యువకులు . ఈ జాబ్ మేళాకు 18 నుండి 35 సంవత్సరాల వయసుగల చదువుకున్న, చదువు లేని నిరుద్యోగ యువతీ యువకులు అర్హులని మోటె ధర్మారావు తెలిపారు.

## వేడుకగా వేంకటేశ్వర కళ్యాణం... - పూజలు చేసిన ఎమ్మెల్యే హరీశ్ రావు



నంగునూరు ఏప్రిల్ 24(తెలంగాణ పత్రిక): సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం పాలమాకులలోని వేంకటేశ్వరాలయంలో శుక్రవారం మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు ప్రత్యేక పూజలు చేశారు. వెంకటేశ్వర ఆలయంలో జరుగుతున్న 13వ వార్షికోత్సవాలు గురువారం నుంచి కొనసాగుతున్నాయి. ఈ ఉత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పద్మావతి, సమేత వెంకటేశ్వర స్వామి గారి కళ్యాణం కనుల పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లకి సేవ, పూర్ణాహుతి, స్వామివారి చక్రస్నానం, పుష్పాలంకరణ పూజ నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే హరీశ్ రావు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. వేద పండితులు హరీశ్ రావుకు తీర్థ ప్రసాదాలను అందించి ఆశీర్వదించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## కేరళ హై స్కూల్ పూర్వ విద్యార్థులకు సన్మానం



మల్లాపూర్, ఏప్రిల్ 25 2025 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండలంలోని కేరళ హై స్కూల్ కొత్త ధాం రాజ్ పల్లి లో విద్యాభ్యాసం చేసి ఇంటర్ లో రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించిన పూర్వ విద్యార్థులకు కేరళ హై స్కూల్ ప్రిన్సిపాల్ సీబీ అనిల్ సింగ్,కరస్పాండెంట్ సీనా లు ఘనంగా సన్మానించారు. కేరళ హై స్కూల్ లో విద్యాభ్యాసం చేసిన కాటిపల్లి సాహిత్య రెడ్డి ఎంపీసీ విభాగంలో 992 మార్కులతో ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో రాష్ట్ర స్థాయి లో ర్యాంకు సాధించింది. అలాగే మామిడాల. రవళి 990 మార్కులు సాధించింది. ఇంటర్ మొదటి సంవత్సరం లో మామిడల లిఖిత ఎంపీసీ విభాగంలో 463 మార్కులు సాధించింది. ఉన్నత ప్రతిభ కనబరిచి, మంచి మార్కులు సాధించి,పూర్వ పాఠశాలలకు మంచి పేరు సాధించిన విద్యార్థులకు సన్మానించడం సంతోషకరంగా ఉందని అనిల్ సింగ్ అన్నారు.

## పహల్గామ్ ఉగ్రదాడిని ఖండించిన మైనార్టీలు

తెలంగాణ పత్రిక ఏప్రిల్ 25 ఇల్లంతకుంట ఇల్లంతకుంట మండల కేంద్రంలో ముస్లింల ఆధ్వర్యంలో శుక్రవారం జమ్మూ కాశ్మీర్ పహల్గామ్ లోని పర్యటకులపై భయంకరమైన ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించిన ముస్లింలు అనంతరం 5 నిముషాలు పాటు మౌనం పాటించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో కులం, మతం, ప్రాంతం అనే బేధాలు లేకుండా అందరం కలిసి మెలిసి ఒక రిలేషన్ మెంటెన్స్ చేస్తూ జీవిస్తున్నాం ఇందులో కొందరు ఎవరికి వారి స్వార్థం కొరకు వారు ఈ దేశం లో మతం పేరు తో మారణహెూమం సృష్టించాలను కోవడం చాలా దారుణం అన్నారు. ఈ కార్యక్రమం లో నయీమ్, సాదుల్, అజీమ్,ఫహీం, ఇమ్రాన్, అసిఫ్ రజా,అశ్వక్, బబ్లు,జావీద్, అభిద్, ఖధీర్, నవాబ్, ఖలీల్ మరియు గ్రామ,మండల మైనారిటీ సభ్యులు పాల్గొనడం జరిగింది.



# భూభారతి చట్టంపై అవగాహన సదస్సు

**- రెండంచెల అప్పీలు వ్యవస్థతో రైతులకు మేలు- ప్రతి గ్రామంలో నాలుగు రకాల రికార్డుల నిర్వహణ- అందరికీ కనబడేలా భూముల వివరాలు- అవగాహన సదస్సుల్లో కలెక్టర్ పమేలా సత్పతి**



హుజురాబాద్ ఏప్రిల్ 25 (తెలంగాణ పత్రిక) నిర్ణీత గడువులోగా రైతుల భూ సమస్యలను పరిష్కరించేందుకే రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టం తీసుకొచ్చినట్లు కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. శుక్రవారం జమ్మికుంట మున్సిపల్ కార్యాలయం, ఇల్లందకుంట రైతు వేదికల్లో ఏర్పాటుచేసిన భూభారతి చట్టంపై అవగాహన సదస్సుల్లో కలెక్టర్ మాట్లాడారు. ధరణి చట్టంలో నిబంధనలు సరిగా లేకపోవడంతో తమ భూ సమస్యలను పరిష్కరించుకునేందుకు రైతులు కోర్టుల చుట్టూ తిరిగే వారన్నారు. కేవలం కలెక్టర్ కే బాధ్యతలు అప్పగించడంతో పని భారం పెరిగి దరఖాస్తులు పరిష్కరించలే కపోయామని అన్నారు. ధరణి చట్టంలో ఉన్న 33 మాడ్యూల్స్ లో తమ సమస్య ఏం మాడ్యూల్ లోకి వస్తుందో తెలియక .. ఎలా ఫిర్యాదు చేయాలో తెలియక రైతులు ఇబ్బంది పడేవారని పేర్కొన్నారు. భూభారతి చట్టంలో తహసిల్దార్, ఆర్డీవో, కలెక్టర్ కు అధికారాలు ఇవ్వడంతో రైతుల సమస్యలు సులువుగా పరిష్కారం అవుతాయని వివరించారు. కొత్త చట్టంలో మనిషికి ఆధార్ మాదిరి భూమికి భూదార్ సంఖ్య కేటాయించినట్లు తెలిపారు. దీంతో భూ ఆక్రమణలకు అడ్డుకట్ట పడుతుందన్నారు. న్యాయ నిపుణులు, రెవెన్యూ ఉన్నతాధికారులు, రైతు సంఘం నాయకులతో సమావేశం నిర్వహించి భూభారతి చట్టం రూపొందించారన్నారు. ధరణి చట్టంలో కబ్జాదారు కాలమ్ అనుభవదారు కాలమ్ పక్కన పెట్టడంతో సమస్యలు తలెత్తాయని.. భూభారతి చట్టంలో మాత్రం క్షేత్రస్థాయిలో సర్వే, విచారణ జరిపిన తర్వాతే భూమి రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేయనున్నట్లు వివరించారు. ప్రతి గ్రామంలో నాలుగు రకాల రికార్డులను నిర్వహిస్తారని.. ఏటా జరిగే భూమార్పుల రిజిస్టర్, చెరువులు, కుంటలు వంటి భూముల రిజిస్టర్, గ్రామ పహాణీ, ప్రభుత్వ భూముల రిజిస్టర్ వంటి రికార్డులు నిర్వహిస్తారన్నారు. రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ సమయంలో తప్పులు జరిగితే అప్పీలు చేసుకునే హక్కు రైతులకు కల్పించారని వివరించారు. రైతులెవరు ఆందోళన చెందవద్దని.. అందరి భూ సమస్యలను పరిష్కరిస్తామని కలెక్టర్ సూచించారు. గతంలో దరఖాస్తులను పరిష్కరించే అధికారం కలెక్టర్ కు మాత్రమే ఉండేదని.. ఇటీవల ప్రభుత్వం డెలిగేషన్ ఆఫ్ పవర్స్ తీసేసి పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించే అధికారం తహసిల్దార్, ఆర్డిఓ లకు అప్పగించిందన్నారు. దీంతో జిల్లాలో ఉన్న భూ సమస్యలు 11 వేల నుంచి రెండు వేలకు తగ్గాయని పేర్కొన్నారు. హుజురాబాద్ ఆర్డీఓ రమేష్ బాబు మాట్లాడుతూ.. భారతి చట్టంలో ఉ



న్న వివిధ సెక్షన్లను వివరించారు. ధరణి చట్టంలో తమ భూముల వివరాలను ఎవరికి కనిపించకుండా బ్లాక్ చేసే అధికారం రైతుకు ఉ ఒడేదని.. భూభారతి చట్టంలో బ్లాక్ చేసే అధికారం ఎత్తివేశారన్నారు. దీంతో రైతుల భూముల వివరాలు అందరికీ తెలుస్తాయని వివరించారు. మోకాపై వివాదాలు ఎత్తకుండా చట్టంలో పకడ్బందీ చర్యలు తీసుకున్నట్లు వివరించారు. ఈ సదస్సుల్లో ఇల్లందకుంట తహసీల్దార్ రాణి, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ హెచ్,9 సీఈఓ.ముత్తినేని శ్రీనివాస్ తండ్రి దశదిన కర్మల్లో పాల్గొన్న. రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్,మాజీ చైర్మన్ కొత్వాల



కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 25 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండల కేంద్రంలోని. శుక్రవారం ఆయన దశదిన కర్మల్లో రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్,మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, పాల్గొని, నివాళులర్పించారు. ఆయన మృతి పట్ల సంతాపం, ప్రఘాడ సానుభూతి తెలిపారు. ఆయన కుమారుడు ముత్తినేని శ్రీనివాస్, తోపాటు కుటుంబసభ్యలను,కొత్వాల, పరామర్శించారు. ఈ కార్యక్రమంలో,పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, రిటైర్డ్ ఏ ఈ డి, వై,వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, కాపర్తి వెంకటాచారి, సందు ప్రభాకర్, గంధం యాదగిరి, ఆటో మల్లిఖార్జున్, ఆటో ప్రవీణ్, తదితరులుహాపాల్గొన్నారు.

# ఉగ్రవాదులది హేయమైన చర్య

**- దుండగులను కఠినంగా శిక్షించాలి- నసీరొద్దీన్,మజిద్- ఉన్- నసీర్ సొసైటీ అధ్యక్షుడు**





సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 25 (తెలంగాణ పత్రిక): కాశ్మీర్లోని పహల్గామ్ లో ఉగ్రవాదులు అమానుషంగా హిందూ బంధువులను కాల్చి చంపడం హేయమైన చర్య అని మస్జిద్-ఉన్-నసీర్ సొసైటి వ్యవస్థాపక అధ్యక్షుడు మొహమ్మద్ నసీరొద్దీన్ అన్నారు. దుండగులను వెంటనే గుర్తించి కఠినంగా శిక్షించాలని కోరారు. సిద్దిపేటలో శుక్రవారం నమాజ్ అనంతరం ముస్లింలతో కలిసి రెండు నిమిషాలు మౌనం పాటించి పహల్గాంలో ఉగ్ర దాడిలో చనిపోయిన వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని వేడుకున్నారు. ప్రత్యేకంగా దువా చేసారు. ఈ సందర్భంగా ముస్లింలతో కలిసి ఆయన మాట్లాడుతూ కొత్తగా పెళ్ళైన వారు, అధికారులు, పర్యాటకుల్లో పురుషులను వేరు చేసి భార్యా బిడ్డల ముందే హతమార్చడాన్ని ఖండిస్తున్నామన్నారు. ప్రాణాలు కోల్పోయిన మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. గాయపడిన క్షతగాత్రులందరు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. భారతీయుల మంతా కలిసిమెలిసి కులమతాలకు అతీతంగా సహజీవనం గడుపుతామని చెప్పారు. చిన్నప్పటి నుండే పాఠశాలల్లో భారత దేశం నా మాతృభూమి భారతీయులందరూ నా సహెూదరులు అని ప్రతిజ్ఞ చేస్తామని చెప్పారు. భారతీయులు ఎవరి బాధనైనా తన బాధగా స్వీకరిస్తారని తెలిపారు. ఇలాటి దుశ్చర్యలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత మనం దరిపై ఉందన్నారు. కాశ్మీర్లోని ప్రజలు వచ్చే పర్యాటకులకు అక్కడి అందాలు చూపిస్తూ వారి బాగోగులు చూస్తూ కాలం వెళ్ళదీస్తారని తెలిపారు. పర్యాటకుల ప్రాణాలు కాపాడటంలో వారు కూడా స్వర్గస్థులు కావడం బాధాకరమన్నారు. మానవ మనుగడలో శాంతి పువ్వులు పూయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఫారుక్ హుస్సేన్, మగ్దూం, తస్లీమ్, సాజిత్, జుబేర్, ఎజాస్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన డాక్టర్ భూక్యా మురళీ నాయక్



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఏప్రిల్ 25. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం పరిధిలోని, బొల్లెపల్లి గ్రామానికి చెందిన సంగెపు విజయ- వెంకన్న (లేటు) కుమారుడు చి? ప్రవీణ్ కుమార్ వివాహము ప్రియల వివాహానికి హాజరైన నూతన నవ వధూవరులను ఆశీర్వదించిన, మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళీ నాయక్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వివాహం మన సంస్కృతిలో ఎంతో ప్రాముఖ్యత కలిగిన పర్వదినమని, ఇది రెండు కుటుంబాలను ఒక్కటిగా కలిపే పవిత్ర బంధమని పేర్కొన్నారు. వధూవరులు తమ వైవాహిక జీవితంలో పరస్పర విశ్వాసం, ప్రేమ, సమన్వయం వంటి విలువలను పాటించి, సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. అదనంగా, సమాజంలో వివాహ వ్యవస్థ ప్రాముఖ్యతను గుర్తుచేస్తూ, కుటుంబ బంధాలను మరింత బలపరచడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే వెంట జిల్లా నాయకులు, మండల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, యువజన నాయకులు, తదితరులు, ఉన్నారు.

# బిఆర్ఎస్ సభకు చీమలదండువులే తరలి వెళ్దాం

**- భూక్య తిరుపతి నాయక్-**



కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 25: చింతకుంట గ్రామ ముఖ్య కార్యకర్తల సమావేశం గ్రామ శాఖ అధ్యక్షులు పైడిపాల సతీష్ అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి హాజరైన కొత్తపెల్లి మాజీ వైస్ ఎంపీపీ భూక్యా తిరుపతి నాయక్ మాట్లాడుతూ ప్రపంచంలోనే కనీవిని ఎరుగని రీతిలో మొట్టమొదటిసారి 12 లక్షల మందితో భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్న పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని ఈ సభ చరిత్రలో నిలిచిపోతుందని ఈ సభకు చింతకుంట గ్రామం నుండి చీమలదండులా తరలిరావాలని పిలుపునిచ్చారు తెలంగాణ ప్రజల గుండె ధైర్యమే కేసీఆర్. ఆయన నాయకత్వమే శ్రీరామరక్ష. ఇది ప్రజల్లో ఉన్న భావన. తెలంగాణ భవిష్యత్తును ఉజ్వలంగా మార్చాలనేది కేసీఆర్ సంకల్పం. ఈ దిశగా వరంగల్ సభా వేదిక నుంచి ప్రజలకు కెసిఆర్ విశ్వాసం కల్పిస్తారు అని అన్నారు. 25వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న గులాబీ జెండా.. మరో 50 ఏళ్ల పాటు కూడా తెలంగాణ ప్రజలకు అండగా ఉంటుంది. వచ్చే రెండు, మూడు దశాబ్దాల పాటు కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వాలే ఉంటాయి. మన గళం, బలం, దళం.. గులాబీ దండు. ఈ దండులో చింతకుంట గ్రామం నుండి చీమలదండులా కదలి రావాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో యువజన విభాగం మండల అధ్యక్షులు గుర్రాల జయప్రకాశ్ రెడ్డి టిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రేణిగుంట రాజు మైనార్టీ విభాగ%శీ% అధ్యక్షులు సయ్యద్ చాంద్ పాషా, బిఆర్ఎస్ నాయకులు కర్ణ కంటిస్వప్న గుబిరె సుజాత వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# మల్లాపూర్ మండలం లో బంద్ ని విజయవంతం చేయండి

**భారతీయ జనత పార్టీ అధ్యక్షులు గోపిడి శ్రీనివాస్ రెడ్డి**




మల్లాపూర్ ఏప్రిల్ 25 2025 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండల కేంద్రంలోజమ్మూ కాశ్మీర్లో జరిగిన సంఘటన నిరసిస్తూ ఈనెల 26 శనివారం రోజు మల్లాపూర్ పరిధిలో భారతీయ జనత పార్టీ ఆధ్వర్యంలో బంద్ నిర్వహిం చనున్నరూ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ బంద్ కు వర్తక, వాణిజ్య, విద్య, హెూటల్స్ ,కూరగాయల మార్కెట్ తదితర సంబంధించిన వ్యాపారులు స్వచ్ఛందంగా బంద్ లో పాల్గొనాలని మన భారతదేశ ఐక్యతను హిందువుల ఐక్యతను ప్రపంచానికి చాటి చెప్పాలని జమ్మూ కాశ్మీర్లో జరిగిన సంఘటనలో మృత్యు కుటుంబాలకు మనందరం ఇచ్చే మనోధైర్యమే ఈ బంద్ అని కాబట్టి ప్రతి ఒక్కరు ఈ బంద్ కు సహకరించి విజయవంతం చేయాలనిహా కుల మతాలకు అతీతంగా బంద్ లో భాగ్యసాములు కావాలని కోరడం జరిగినది. మల్లాపూర్ హిందూ ఐక్యవేదిక తరపున పిలుపునిచ్చారు.

## ఉద్యమ స్ఫూర్తితో ఓరుగల్లుకు దండై కదులుదాం:పల్లె నర్సింహారెడ్డి



తెలంగాణ పత్రిక ఏప్రిల్ 25 ఇల్లంతకుంట తెలంగాణ ఉద్యమంలో బీఆర్ఎస్ నాయకులు, ప్రజలు,రైతులు, విద్యార్థులు, ఉద్యమకారులు ఎలాగైతే ఉద్యమాన్ని 14 ఏళ్ల పాటు ఉవ్వెత్తున తీసుకెళ్లి ఢిల్లీ పీఠాన్ని కదిలించి తెలంగాణ సాధించుకున్నామో. అదే ఉద్యమ స్ఫూర్తితో ఓరుగల్లు సభకు దండై కదులుదామని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి పిలుపునిచ్చారు. ఈనెల 27 ఆదివారం మండలంలోని ఊరూరా బీఆర్ఎస్ జెండాలను ఎగురవేసి ప్రతి గ్రామం నుంచి బస్సుల్లో బీఆర్ఎస్ నాయకులు, అభిమానులు దండై తరలిరావాలన్నారు. పోయింది అధికారం మాత్రమేనని ఇప్పటికి ఎప్పటికి ప్రజల గుండెల్లో గులాబీ జెండానే ఉందని, పదేళ్ల కాలంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలు ఎప్పటికి మరిచిపోలేరని అన్నారు. ఓరుగల్లు సభకు తెలంగాణ నలుమూలల నుంచి లక్షలాది మంది తరలిరాబోతున్నరని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలు కేసీఆర్ మాట వినాలని ఆతృతతో ఉన్నారని అన్నారు.

# వికలాంగులసామూహిక భవనాని స్థలం కేటాయించమని ఎమ్మెల్యేకు వినతి పత్రం



చేర్యాల,ఏప్రిల్ 25బీ (తెలంగాణ పత్రిక): చేర్యాల మండలంలోని వికలాంగులకు సామూహిక భవనం కొరకు ప్రభుత్వ స్థలం కేటాయించమని జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్నిఅందజేశారుచేర్యాల,కొమురవెల్లి మద్దూరు, దూల్మిట్ట ఈ నాలుగు మండలాలలోని వికలాంగులు పెన్షన్ పొందేవారు 1800 పైచిలుకు అలాగే పెన్షన్ పొందని వారు 600 మంది పైచిలుకు వికలాంగులు ఉన్నారన్నారు. ఈ నాలుగు మండలానికి చెందిన వికలాంగులమంతా కలిసి ప్రతినెల మా యొక్క సమస్యలపై ఇతరత్రా విషయాలపై చేర్యాల పరిధిలో దొరికిన చోటల్ల ఖాళీ ప్రదేశాలలో చెట్లల్లో పుట్లలో ఎండనక వానక అవస్థలు ఎల్లబోస్తూ తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని అన్నారు .వారికంటూ ప్రత్యేక స్థలాన్ని అయినాలేకుంటే ప్రభుత్వ భవనం అయినావికలాంగులకు కేటాయించమని కోరినారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ...ప్రభుత్వ స్థలాన్ని వికలాంగులకు తప్పకుండా కేటాయిస్తానని హామీ ఇచ్చినాడు ఈ కార్యక్రమంలో తెలంగాణ వికలాంగ వేదిక సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు పర్వతం మల్లయ్య,జిల్లా అధ్యక్షుడు ఆరగొండ మల్లేశం ప్రధాన కార్యదర్శి తుమ్మలపల్లి అనిల్,వి హెచ్ పి ఎస్ ఉమ్మడి వరంగల్ సీనియర్ నాయకుడు మోటం గణేష్ ,ఎన్ పి ఆర్ డి సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు జేరిపోతుల నరసింహులు,ఎన్ పి ఆర్ డి ఇండియా మహిళా అధ్యక్షురాలు మేకల అండాలు, మండల అధ్యక్షుడు సింగారపు యాదగిరి, తెలంగాణ వికలాంగుల వేదిక సంఘం సభ్యులు ఏ మల్లేశం,సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

## నర్సింగం సార్ స్పోర్ట్స్ క్లబ్
# ఆధ్వర్యంలో అమరులకు ఘన నివాళి



మల్లాపూర్ ఏప్రిల్ 25 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండలంలోని వివి రావు పేట గ్రామాల్లో ఉగ్రవాదుల దాడిలో అమరులైన వారికి నర్సింగం సార్ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం దగ్గర నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ కాశ్మీర్‌లోని పహాల్గామ్‌లో పర్యాటకులపై జరిగిన ముష్కరుల దాడిని తీవ్రంగా ఖండిస్తూ, శాంతిని భంగపరిచే ఇటువంటి ఉగ్రవాదచర్యలు తరిమికొట్టాలని "ఇలాంటి దాడులు దేశ సమైక్యతను దెబ్బతీయడమే కాక, సామాన్య ప్రజలను భయాందోళనలకు గురిచేస్తున్నాయని పర్యాటక ప్రాంతంగా పేరొందిన పహాల్గామ్‌లో ఇలాంటి ఘటనలు జరుగుతుండటం చాలా శోచనీయమైందని" అన్నారు. ప్రజలకు మతాల పేరిట భయానక వాతావరణం సృష్టించడం బాధాకరమన్నారు. పర్యాటకులపై జరిగిన ఈ దాడి దేశ ప్రతిష్టను తగ్గించేదిగా ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. బాధితులకు తక్షణమే న్యాయం చేయాలని, దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలనిడిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ క్లబ్ సభ్యులు ప్రజాప్రతినిధులు గ్రామ యువకులు పాల్గొన్నారు

# పౌష్టికాహారం తీసుకుంటేనే సంపూర్ణ ఆరోగ్యం

## - చిన్నారులను అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలి- ప్రభుత్వ ఔషధాలను అర్హులకు అందించాలి - శుక్రవారం సభలో కలెక్టర్ పమేలా సత్పతి..

హుజురాబాద్ ఏప్రిల్ 25 (తెలంగాణ పత్రిక) ప్రతి ఒక్కరూ పౌష్టికాహారం తీసుకుంటే రోగాల బారిన పడకుండా సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటామని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. శుక్రవారం ఇల్లందకుంట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన శుక్రవారం సభలో కలెక్టర్ మాట్లాడారు. రూ. 40 వేల విలువైన 54 రకాల వైద్య పరీక్షలను ఆరోగ్య మహిళ కార్యక్రమం కింద ఉచితంగా అందిస్తున్నామని మహిళలు తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయవద్దని.. ఆరు నెలలకు ఒకసారి ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. క్యాన్సర్, ట్యూమర్ వంటి ప్రమాదకర వ్యాధులను సకాలంలో గుర్తించి చికిత్స పొందితే నయం చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఆరోగ్యశ్రీ కింద 10 లక్షల వరకు వైద్య సహాయం ప్రైవేట్ ఆస్పత్రుల్లోనూ పొందవచ్చన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం, పూర్వ ప్రాథమిక విద్య అందిస్తున్నామని చిన్నారులను కేంద్రాలకు పంపించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ఇల్లందకుంటలో ఏడుగురు చిన్నారులు తక్కువ ఎత్తుతో, 9 మంది పోషకాహార లోపంతో బాధపడుతున్నట్లు తెలిపారు. అబా కార్డులకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రైవేటు కంటే నాణ్యమైన ఔషధాలను ప్రభుత్వం సరఫరా చేస్తుందని.. వీటిని అర్హులకు



చేరవేయాలని వైద్య సిబ్బందిని, ఆశ వర్కర్లను ఆదేశించారు. ఈ సందర్భంగా గర్భిణులకు సీమంతం, చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో పలువురికి వైద్య పరీక్షలు చేశారు. వైద్య శిబిరం వద్దకు వెళ్లి కలెక్టర్ పలు వివరాలు తెలుసుకున్నారు. జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, డీఎంహెచ్ఓ వెంకటరమణ, పర్వీన్, తహసీల్దార్ రాణి , అధికారులు తదితరులు ఉన్నారు.

## జమ్మూ కాశ్మీర్ పహాల్గాం ఉగ్రదాడిని
# తీవ్రంగా ఖండించిన షబ్బీర్ అలీ



కామారెడ్డి ,ఏప్రిల్ 25,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) జమ్మూ కాశ్మీర్ పహల్గామ్ ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించిన ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ శుక్రవారం హైదరాబాద్ లోని ఆయన నివాసంలో ముస్లిం మత పెద్దలతో సమావేశం నిర్వహిం చారు ముక్త కంఠంతో అందరూ ఈ దాడిని ఖండిస్తూ ఈరోజు శుక్రవారం రోజున చనిపోయిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబాలకు దేవుడు ధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించాలన్నారు ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్ పహాల్గామ్ లోని పర్యటకుల బృందాన్ని లక్ష్యంగా చేసుకొని వారిపై జరిగిన భయంకరమైన ఉగ్రదాడిని కండిస్తున్నాం అని అన్నారు ఇది అమానవీయ చర్య అని విచారం వ్యక్తం చేస్తూ.. ఉగ్రవాద దాడిలో మరణించిన వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నాను అన్నారు ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న వారిని బహిరంగంగా కఠినాతి కఠినంగా శిక్షించాలని కలలో కూడా ఇలాంటి చర్యలు పాల్పడాలంటే వెన్నులో వణుకు పుట్టే విధంగా శిక్ష అమలు చేయాలన్నారు కాశ్మీర్ లోని పహల్గామ్ లో జరిగిన ఉగ్రవాద దాడిని భారతదేశాన్ని మాత్రమే కాకుండా యావత్ ప్రపంచాన్ని కుదిపేసింది. ఈ దాడిలో చాలా మంది పర్యాటకులు చనిపోయారు. అనేక మంది తీవ్రంగా గాయపడ్డారు. మృతుల కుటుంబాల కు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఉగ్రవాదానికి మతం ఉండదని చిన్న చీమకు కూడా హాని తలపెట్ట వద్దని ఇస్లాం చెప్తుంది అన్నారు ప్రభుత్వం ఉగ్రవాదంపై తీసుకునే ఎలాంటి చర్య అయినా సరే మా మద్దతు ఉంటుంది మానవత్వం ఉన్నవారు ఎవరైనా సరే ఈ హేయమైన చర్యను ఖండించాల్సిందే అన్నారు

# ఉగ్రవాదాన్ని తుద ముట్టించాలి

## టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు.

కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 25 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గంలోని. 3 టౌన్ ఏరియా లోని. ధర్నా చౌక్ పాల్గొని మాట్లాడుతూ.దేశంలో ఉగ్రవాదాన్ని తుదముట్టించాలనీ టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొత్తగూడెం పౌరసమాజం ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన దీక్షలో పాల్గొన్న ఆయన మాట్లాడుతు పహిల్గమ్ ఘటనలో అమాయకులైన పర్యాటకులను అత్యంత కిరాతకంగా కాల్చి చంపడం హేయమైన చర్య అని అన్నారు. దేశంలో అలజడి సృష్టించడానికి మతవిద్వేషాలు రగిలించడానికి ఉగ్రవాదులు చేసిన ఈ ప్రయత్నం ఎట్టి పరిస్థితుల్లో ఫలించబోదని దేశంలో ప్రజలు అందరూ ఈ సంఘటనతో ఐక్యం అవుతున్నారన్నారు. అమాయక ప్రజల ప్రాణాలు బలిగొంటున్న ఉగ్రవాదులను ఈ దేశం నుండి తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. దేశంలో ఉగ్రవాదులు ప్రవేశించకుండా కేంద్ర ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. 370 ఆర్టికల్ కాశ్మీర్ తదితర అంశాలను దృష్టిలో పెట్టుకుని ఎప్పటికప్పుడు కేంద్ర ప్రభుత్వం నిఘా వ్యవస్థను పటిష్టం చేయాలని భారత్ ను విచ్ఛిన్నం చేయడానికి పక్క దేశాలు ఎన్నో కుట్రలు పన్నుతున్నాయని వీటి నుండి దేశాన్ని కాపాడుకొని ప్రజలను సురక్షితంగా కాపాడటంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. నిఘా వ్యవస్థ నిద్రావస్తలో ఉండకుండా చూడాల్సిన బాధ్యత కేంద్రానిదే అని పేర్కొన్నారు. దేశంలో ప్రతి ఒక్కరూ ఏకతాటిపైకి వచ్చి మతాలకు



అతీతంగా రాజకీయాలకు అతీతంగా ఉగ్రవాదులను ఏరివేసేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఉగ్రవాదులను ఈ దేశం నుండి ప్రతి పౌరుడు తరిమికొట్టే విధంగా స్వీయ యుద్ధం చేయాలని ప్రకటించారు. ఉగ్రవాదులను ఎదుర్కొనే విషయంలో దేశ ప్రజలంతా ఐక్యంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దేవి ప్రసన్న, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ళ మురళి, నాగేంద్ర త్రివేది, జెవిఎస్ చౌదరి, పెద్దబాబు, సొసైటీ చైర్మన్ మండే వీర హనుమంత్ రావు, సుజాతనగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, మాజీ ఏఎంసీ చైర్మన్ రాంబాబు, కనకరాజు, కున్సోత్ కిషన్, మాజీ కౌన్సిలర్స్ వై శ్రీనివాస్ రెడ్డి, తలుగు అనిల్, బాలిశెట్టి సుందర్ రాజ్, మసూద్, నాయకులు కృష్ణార్జునరావు, ఓబీసీ జయప్రకాశ్, బొబ్బల వెంకట్ యాదవ్, చందు, బాలపాసి తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రదాడిని ఖండిస్తూ చిల్కానగర్లో కొవ్వొత్తుల ర్యాలీ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఏప్రిల్ 25 ( తెలంగాణ పత్రిక ) భారతీయ జనతా పార్టీ పిలుపుమేరకు పి రామరాజు ఆధ్వర్యంలో జమ్ము కాశ్మీర్ లోని వహల్గావ్ వద్ద హిందూ పర్యటకులపై పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాద దాడిని ఖండిస్తూ ఉప్పల్ చిల్కానగర్ లోని బ్యాంక్ కాలనీ చౌరస్తా నుండి దుర్గామాత గుడి వరకు కొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించడం జరిగింది. ఉగ్రవాద దాడిలో అమరులైనటువంటి భారతీయులకు శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సీనియర్ నాయకులు పర్వేష్సింగ్ దేవసాని బాలచందర్ పలుకులు యాదగిరి పుప్పాల వెంకటేశ్వర్లు, అజయ్ గుప్తా చంద్రయ్య, విద్యాసాగర్ విజయ్ కుమార్ గుప్తా పురుషోత్తం రెడ్డి ఆకుల ఆంజనేయులు అశోక్ రెడ్డి బిక్షపతి శ్రీనివాస్ చారి మల్లారెడ్డి వెంకట రెడ్డి సదాశివ రెడ్డి సురేంద్ర గుప్త?%స్త్ర% శ్రీకాంత్ ఆదినారాయణ గరామ్ రెడ్డి , ఆది, స్టాలిన్, దీపక్ కాలనీవాసులు పాల్గొనడం జరిగింది,

# భూభారతి చట్టంతో (భూ భారతి పోర్టల్) సులభతరంగా పరిష్కరించుకోవచ్చు

## తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 25 భూవివరాలు రికార్డులలో తప్పుగా నమోదైన,రికార్డుల్లో నమోదు కాకపోయిన భూభారతి చట్టంతో (భూ భారతి పోర్టల్) సులభతరంగా పరిష్కరించుకోవచ్చని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ అన్నారు. శుక్రవారం అడ్డగూడూరు మండల కేంద్రంలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వీరారెడ్డి అధ్యక్షతన జిల్లా కలెక్టర్ హనుమంతరావు తో కలిసి భూభారతి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ మాట్లాడుతూ... భూమి ఉన్న ప్రతి రైతుకు భూమి హక్కులను కాపాడేలా,కష్టాలను తీర్చేలా ప్రభుత్వం కొత్త భూ హక్కుల చట్టం భూ భారతి (ఆర్ ఓ ఆర్ చట్టం) తీసుకొచ్చిందని, ఇక పై భూ సమస్యలు ఉండవని, భూ భారతి చట్టం ద్వారా పరిష్కారం అవుతాయన్నారు. భూ రికార్డుల్లో తప్పుల సవరణతో పాటు అక్రమంగా పట్టాలు అయిన ప్రభుత్వ, భూదాన్,దేవాదాయ భూముల పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి చట్టం మోక్షం కల్పించిందన్నారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం అందించడంతోపాటు భూ సమస్యల పరిష్కారానికి అపీల్ వ్యవస్థని తీసుకొచ్చిందన్నారు. భూ సమస్య ఉన్న ప్రతి రైతుకు భూభారతి– 2025 చట్టం ద్వారా రెవెన్యూ సిబ్బంది గ్రామాలకు వచ్చి సమస్య పరిష్కారానికి కృషి చేస్తారన్నారు. భూమి ఉన్న ప్రతి రైతుకు ఆధార్ కార్డు మాదిరిగానే భూధార్ కార్డు ప్రభుత్వం అందిస్తుందన్నారు. భూ రక్షణ కొరకు ప్రభుత్వం సర్వే నెంబర్ తో పాటు హద్దులతో రూపొందించిన మ్యాప్ ను పాస్ బుక్ లో ఉంచడం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ... భూమి హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు అవకాశం భూభారతి చట్టం ద్వారా కల్పించడం జరిగిందన్నారు. రిజిస్ట్రేషన్, మ్యూ టేషన్, భూముల సర్వే ఇక పై సులభతరంగా అవుతాయన్నారు. ధరణిలో అప్పీల్ వ్యవస్థ లేదని, నేరుగా కోర్ట్ కు మాత్రమే వెళ్ళవలసి వచ్చేదన్నారు. ఇప్పుడు భూభారతి చట్టం ద్వారా అప్పీల్ వ్యవస్థ ఉండడం ద్వారా సమస్యలు పరిష్కార మవుతాయని,భూ సమస్య ఉన్న ప్రతి పేద కుటుంబానికి భూ భారతి చట్టం వరంగా నిలుస్తుందన్నారు. ముఖ్యంగా పేదలకు న్యాయం జరుగుతుందని, వారి భూములు కాపాడేందుకే భూరక్షణకు చట్టం తీసుకురావడం జరిగిందని వివరించారు .రెవెన్యూ శాఖ సిబ్బంది గ్రామాలలో భూ సమస్య దరఖాస్తులు స్వీకరిం చడమే కాకుండా వారి పక్షాన నిలిచి పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తారని, లేని పక్షంలో ఆర్డీఓ కు అప్పీల్ చేసుకోవచ్చునని, అప్పటికీ పరిష్కారం కాకపోతే కలెక్టర్ ను కలవాల్సి ఉంటుందన్నారు. ఆపై ట్రిబ్యునల్ పరిష్కరిస్తుందన్నారు. ఇకపై భూముల సర్వే నెంబర్లు నమోదు చేయడమే కాకుండా, సర్వేయర్ తో హద్దులు ఏర్పాటు చేయించి మ్యాపులతో సహా భూ రికార్డులలో నమోదు చేస్తూ, కంప్యూటరీకరణ చేస్తామని,భూ భద్రత కై ప్రతి సంవత్సరం డిసెంబర్ మాసంలో భూ రికార్డులలో నమోదు చేసి భద్రపరుస్తామన్నారు. ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతి చట్టం ద్వారా భూ సమస్యలు ఇకపై ఉండవన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కృష్ణ రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందు పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్

## సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి : ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్





కొత్తగూడెం టౌన్ ఏప్రిల్ 25( తెలంగాణ పత్రిక):శుక్రవారం రోజు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఇల్లందు పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ కు వచ్చిన భాదితుల సమస్యలను తెలుసుకుని తక్షణమే విచారణ చేపట్టి న్యాయం చేకూరేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్లో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కంటికి కనపడకుండా ఆన్లైన్ ద్వారా సైబర్ నేరగాళ్లు చేస్తున్న మోసాలను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించేలా కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. సైబర్ నేరాల బారిన పడకుండా జిల్లా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ విస్తృతస్థాయిలో ప్రచారం చేయాలని తెలిపారు. బెట్టింగ్,గంజాయి రవాణా వంటి అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగే విధంగా ప్రవర్తించే వ్యక్తులను గుర్తించి అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు డిఎస్పి చంద్రభాను,సిఐ సత్యనారాయణ,ఎస్సై శ్రీనివాసరెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## ప్రగతి సేవా సమితి జిల్లా కో ఆర్డినేటర్ ఐనాల పరశురాములు





డోర్నకల్ ఏప్రిల్ 25 (తెలంగాణ పత్రిక)ఈనెల 27 ఆదివారం చిల్లంచర్ల గ్రామంలోని ప్రభుత్వ మండల ప్రాథమిక పాఠశాలలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం
చేసుకోవాలని ప్రగతి సేవా సమితి మహబూబాబాద్ జిల్లా కో ఆర్డినేటర్ ఐనాల పరశురాములు తెలిపారు. ప్రగతి సేవా సమితి వ్యవస్థాపకులు గద్దల జాన్ ఆదేశానుసారం మండల నలుమూలలకు ఉచిత కంటి ఆపరేషన్ పై అవగాహన కల్పిస్తు ప్రచారం చేస్తున్న సందర్భంగా శుక్రవారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని చిల్లంచర్ల గ్రామ స్థానిక ప్రభుత్వ మండల ప్రాథమిక పాఠశాలలో రివ్యూ సమావేశం నిర్వహించిన అనంతరం ఐనాల పరశురాములు మాట్లాడుతూ ఈనెల 27 ఆదివారం రోజున మరిపెడ మండలం చిల్లంచర్ల గ్రామంలోని స్థానిక ప్రభుత్వ పాఠశాల ఆవరణ లో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు శంకర కంటి ఆసుపత్రి, జిల్లా అంధత్వ నివారణ సంస్థ, ప్రగతి సేవా సమితి ఆధ్వర్యంలో పూర్తి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి శంకర కంటి ఆసుపత్రి నందు ఉచితంగా కంటి ఆపరేషన్ లు చేయిస్తామని తెలిపారు. ఉచిత కంటి ఆపరేషన్ శిబిరానికి వచ్చే రోగులు ఆధార్ కార్డు, ఆరోగ్యశ్రీ కార్డు జీరాక్స్ లు మరియు ఫోన్ నెంబర్, వారు వివిధ జబ్బులకు రోజు వాడే మందులు తప్పని సరిగా వెంట తెచ్చుకోవాలని తెలిపారు. వినికిడి లోపం ఉన్నవారు మాత్రమే వెంట సహాయకులను తీసుకొని రావాలని , వెంట ఒక జత బట్టలు అవసరమైన సామాగ్రి తెచ్చుకోవలని కోరారు. ఈకార్యక్రమంలో ప్రగతి సేవా సమితి మరిపెడ మండల కో ఆర్డినేటర్ జినక సువార్త, తానంచర్ల ఏరియా కో ఆర్డినేటర్ తప్పేట్ల సతీష్, చిల్లంచర్ల కో ఆర్డినేటర్ ఆలువాల మంజుల మరిపెడ టౌన్ కో ఆర్డినేటర్ బోడ తుల్సా నాయక్, అబ్బాయి పాలెం కో ఆర్డినేటర్ జినక క్రిష్ణమూర్తి, యల్లంపేట కో ఆర్డినేటర్ నలబోతు విజయ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికులపై బెదిరింపులకు దిగితే ఊరుకునేది లేదు

సంగారెడ్డి ఏప్రిల్ 25 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి. మున్సిపల్ కార్మికులపై అధికారులు బెదిరింపులకు దిగితే లేదని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి యాదగిరి తెలిపారు. సంగారెడ్డి లోని సుందరయ్య భవన్లో మున్సిపల్ కార్మికుల సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల వేతనాలను ఉంచాలని కోరారు. లేకుంటే సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. ఎప్పుడు అడిగినా పెంచుతామని చెప్తున్నారు గానీ పెంచడం లేదని మున్సిపల్ అధికారులు సిబ్బందిని ఇబ్బందిలో పడేసి మీరు చేస్తే పని చేయాలి లేదంటే వెళ్లిపోవాలి అనే విధంగా చూపిస్తున్నారని తెలిపారు. ఇలాంటి కార్మికులపై బెదిరింపులకు దిగితే ఊరుకోమని సీఐటీయూ తరపున సమ్మెకు దిగే అవకాశం ఉంటుందని ఆయన పెల్లి పురం జరిగినది. మున్సిపల్ అధికారులు ఎన్నిసార్లు బిల్డింపులకు దిగిన పడుకున్నాము కానీ గుర్తుండేది లేదని యాదగిరి డిమాండ్ చేశారు. ప్రజాపాలన అని చెప్పుకునే పార్టీలు అన్నీ జీతాలు ఇచ్చే స్థితిలో కూడా లేవని ఇలాంటి ప్రభుత్వాలు ఎందుకని





ఆయన కార్మికుల సమావేశంలో డిమాండ్ చేశారు. కార్మికులకు సరైన జీతాలు ఇచ్చి పని చేయని వారికి తగిన చర్యలు తీసుకొని వారిపై కఠినమైన నిర్ణయాలు తీసుకోవాలని ఆయన సూచించారు.

## దత్తత తల్లిదండ్రులకు ఉత్తర్వులు అందజేసిన కలెక్టర్



కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 25:మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ పరిధిలోని కరీంనగర్ శిశు గృహలో పెరుగుతున్న ఆరు నెలల శిశువును పూనేకు చెందిన దంపతులు రెండు నెలల క్రితం దత్తత తీసుకున్నారు. దత్తత తల్లిదండ్రులకు దత్తత ఉత్తర్వులను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలు లేని దంపతులు చట్టబద్ధమైన దత్తత తీసుకోవాలని అన్నారు. ఇందుకు జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం భగత్ నగర్ కరీంనగర్ లో సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, డిసిపిఓ పర్వీన్, పిఓ తిరుపతి, శిశు గృహ మేనేజర్ తేజస్వి, సోషల్ వర్కర్ రాజేష్ పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ గృహాలు మంజూరు చేయాలి :కామారెడ్డి జిల్లా కలెక్టర్



కామారెడ్డి, ఏప్రిల్ 25,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శుక్రవారం బిచ్కుంద మండల కేంద్రం లోని కే.జయశ్రీ ఇంటిని కలెక్టర్ పరిశీలించారు. తాను, తన భర్త కూలీ పనిచేస్తూ ఇద్దరు పిల్లలను పోషించు కుంటున్నామని, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలనీ కలెక్టర్ ను కోరారు. ప్రస్తుతం ఉన్న షెడ్ లో నివసిస్తున్నామని, తన కున్న ఇంటి స్థలంలో ఇల్లు కట్టుకుంటానని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చే 5 లక్షల రూపాయలతో పాటు ఇతర మార్గాల ద్వారా ఇల్లు నిర్మించుకుంటానని ఆమే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ, ఇతర సిబ్బంది ఉన్నారు.

## మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూక్య రాయసేల్ కు ఘనంగా సన్మానం



మఠంపల్లి: ఏప్రిల్ 25 (తెలంగాణ పత్రిక)సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం మంచ్యాతండ గ్రామ పంచాయతీకి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భూక్యా రాయసెల్ ను హుజూర్ నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాలోతు బాబు నాయక్, మాజీ సర్పంచ్ కోట్యా నాయక్ లు డైరెక్టర్ భూక్య రాయిసేల్ కు పుష్పగుచ్ఛం అందజేసి ,శాలువా కప్పి ఘనంగా సన్మానం చేయడం జరిగింది.

## యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో హుజురాబాద్ ఎంపీడీవో కి పిర్యాదు

హుజురాబాద్ ఏప్రిల్ 25 (తెలంగాణ పత్రిక)ఈ నెల అనగా 27/04/2025 రోజున జరుగుతున్నటువంటి బిఆర్ఎస్ భారత రాష్ట్ర సమితి ఎల్కతుర్తి సమావేశానికి ప్రచార నిమిత్తం స్థానిక హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హుజురాబాద్ మండలంలోని సింగపూర్ గ్రామం నుండి చిన్నపాపయ్యపాలి గ్రామం వరకు మరియు పరకాల క్రాస్ రోడ్ నుండి కందుగుల గ్రామం వరకు రహదారులకు ఇరువైపుల గల చెట్లకు బిఆర్ఎస్ పార్టీ జరుపుతున్న రజతోత్సవసభను ప్రచారం చేస్తూ పర్యావరణానికి నష్టం కలిగించే విధంగా మరియు పర్యావరణాన్ని పార్టీ సమావేశానికి వాడుకొని చెట్లకు అన్నిటికీ బిఆర్ఎస్ పార్టీకి సంబంధించిన గులాబీ రంగు వేయడం జరిగింది. అ రంగులో ఉన్నటువంటి కెమికల్స్ వల్ల చెట్లు చనిపోయే ప్రమాదం ఉంది కావున ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడినటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసువాలని యువజన కాంగ్రెస్ నాయకులు హుజూరాబాద్ ఎంపీడీవో కి పిర్యాదు చేయడం జరిగింది. ఆ తరువాత బి ఆర్ ఎస్ పార్టీ చెట్లకి వేసినటువంటి గులాబీ రంగుని తొలగించి చెట్లకి సున్నాన్ని వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు చిన్నాల శ్రీకాంత్, నియోజికవర్గ కార్యదర్శి ఉమ్మడి సందీప్, హుజురాబాద్ మండల అధ్యక్షులు పంజాల అరవింద్, ఇల్లంతకుంట మండల ఉపాధ్యక్షులు వాలసాని సుమన్, జమ్మికుంట మండల ఉపాధ్యక్షులు దేవునూరి వినయ్,అకినపల్లి శ్యామ్ మరియు జమ్మికుంట పట్టణ ఎం ఎస్ యు ఐ అధ్యక్షులు బీసాడి వంశీ కృష్ణ పాల్గొన్నారు.



# మీసేవ కేంద్రాల్లో దరఖాస్తులు సమర్పిస్తే భూభారతి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం

### కామారెడ్డి జిల్లా కలెక్టర్



కామారెడ్డి , ఏప్రిల్ 25,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) 14 ఏప్రిల్ 2025 నుండి మీ సేవా కేంద్రంలో భూ సమస్యలపై దరఖాస్తు సమర్పిస్తే భూ భారతి చట్ట ప్రకారంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, భూ భారతి చట్టం పై కామారెడ్డి జిల్లాలోని ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రతీ మండల కేంద్రంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. భూ భారతి చట్టం పై అవగాహన సదస్సులను జిల్లాలో ప్రారంభించడం జరిగిందని, అందులో భాగంగా శుక్రవారం జుక్కల్ మండల కేంద్రంలోని రైతువేదిక, బిచ్కుంద మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో నిర్వహించిన అవగాహన సదస్సులలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భూ భారతి చట్టం 14 ఏప్రిల్ 2025 న ప్రారంభించడం జరిగిందని . చట్టం పై ప్రజలకు, రైతులకు అవగాహన సదస్సుల ద్వారా అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ధరణీ స్థానంలో భూ భారతి భూమి హక్కుల చట్టం తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఇందులో అన్ని రకాల అప్లికేషన్స్ ఉన్నాయని, హక్కుల రికార్డులలో తప్పుల సవరణ చేసుకోవచ్చని, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేయడానికి ముందు భూముల సర్వే, పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం జరుగుతుందని, 2014 జూన్ 2 కంటే ముందు గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ భూమిని సాదా బైనామ ద్వారా కొనుగోలు చేసి%ష్ట్ర%లో క్రమబద్ధీకరణ కోసం రైతులు పెట్టుకున్న దరఖాస్తులపై ఆర్డీఓ లు విచారణ చేసి అర్హత ఉన్న వారి నుండి ప్రస్తుత రిజిస్ట్రేషన్ , స్టాంప్ డ్యూటీ వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారని తెలిపారు. అట్టి వాటిని రికార్డు లలో నమోదు చేసి పట్టాదారు పాసు పుస్తకం ఇస్తారని తెలిపారు. వారసత్వంగా వచ్చిన భూములకు మ్యుటేషన్ చేసే ముందు నిర్ణీత కాలంలో విచారణ చేయడం జరుగుతుందని తెలిపారు. పాసు పుస్తకాలలో భూమి పటం, భూముల సమస్యలు పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉంటుందని తెలిపారు. తహసీల్దార్ చేసిన మ్యుటేషన్లపై లేదా జారీచేసిన పాసుపుస్తకాలపై అభ్యంతరాలు ఉంటే ఆర్డీఓ కు అప్పీలు చేసుకోవచ్చని, ఆర్డీఓ ఇచ్చిన తీర్పు పై అభ్యంతరం ఉంటే జిల్లా కలెక్టర్ కు అప్పీలు చేసుకోవచ్చని, కలెక్టర్ ఇచ్చిన తీర్పు పై అభ్యంతరం ఉంటే భూమి ట్రిబ్యునల్ కు అప్పీలు చేసుకోవచ్చని తెలిపారు. ఆధార్ తరహాలో రైతులకు భూదార్ కార్డుల జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు. ఇట్టి చట్టంలో ఏమైనా అభ్యంతరాలు, అనుమానాలు ఇంతే నివృత్త చేసుకోవచ్చని తెలిపారు. గతంలో ధరణీలో అప్పీలు కు ఆస్కారం లేనందున సివిల్ కోర్టుకు వెళ్ళవలసి ఉండేదని, ప్రస్తుతం తహసీల్దార్ ఇచ్చిన తీర్పులో అభ్యంతరం ఉంటే ఆర్డీఓ కు, ఆర్డీఓ తీర్పులో అభ్యంతరం ఉంటే కలెక్టర్ కు అప్పీలు. చేసుకోవచ్చని, కలెక్టర్ ఇచ్చిన తీర్పు అభ్యంతరం ఉంటే భూమి ట్రిబ్యునల్ కు అప్పీలు చేసుకునే ఆస్కారం ఉంటుందని తెలిపారు. హక్కుల రికార్డుల్లో ఉన్న వ్యక్తి లైసెన్సు గల సర్వేయర్ తో భూమి సర్వే చేయించుకొని మ్యాప్ తయారు చేయించుకున్నట్లయితే మండల సర్వేయర్ సరి చూసిన తర్వాత తహసీల్దార్ పాసుపుస్తమలో సర్వే మ్యాప్ ను ఉంచడం జరుగుతుందన్నారు. ఏ మైన భూ సమస్య ఉంటే సదరు పార్టీలకు నోటీసులు జారీ చేయాలని ఎవిడెన్స్ రికార్డు చేయాలనీ స్పీకింగ్ ఆర్డర్స్ స్పష్టమైన రీమార్కులతో నమోదు చేయాలని తెలిపారు. ప్రస్తుతం మీ సేవలో దరఖాస్తు పెడితే భూ భారతి చట్ట ప్రకారం విచారణ చేపట్టి నిర్ణీత సమయంలోగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. దీర్ఘకాలిక సమస్యలపై విచారణ చేసి స్పీకింగ్ ఆర్డర్స్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. భూ భారతి చట్టం లింగంపేట్ మండలంలో పైలెట్ ప్రాజెక్ట్ కింద అమలు జరుగుచున్నదని తెలిపారు. ప్రజలందరూ భూ భారతి పై అవగాహన కల్పించుకోవాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పంటలు సాగు చేసే పొలాల్లో ఫాం పాండ్స్ నిర్మించుకోవాలని, భూ గర్భ జలాలు అంతరించి పోతున్న తరుణంలో వర్షపు నీటిని భూమిలోకి ఇంకిపోయేవిధంగా ఫాం పాండ్స్, ఇంకుడు గుంతలు, కాంటూరు కందకాలు ఏర్పాటుచేసుకోవాలని రైతులకు సూచించారు. వీటి నిర్మాణాలవలన భూగర్భ నీటి సాంద్రత పెరుగుతుందని తెలిపారు. ప్రతీ గ్రామ పంచాయతీలో కనీసం 5 ఫామ్ పాండ్స్ నిర్మించాలని, ఉపాధి హామీ పథకం క్రింద ఈ పనులు చేపట్టవచ్చని తెలిపారు. ఉపాధి హామీ సిబ్బంది రైతులకు వివరించి ప్రోత్సహించాలని తెలిపారు. జుక్కల్ లో జరిగిన అవగాహన సదస్సులో రైతులు రమేష్, రాములు మాట్లాడుతూ రైతుల సమస్యలు దృష్టిలో పెట్టుకొని భూ భారతి చట్టం తీసుకురావడం జరిగిందని తెలిపారు. స్థానిక అధికారులు ద్వారా సమస్యలు పరిష్కరించే విధంగా చట్టం తేవడం మంచి పరిణామం అని అన్నారు. అంతకుముందు చట్టం పై రూపొందించిన వివరాలను ఆయా తహసీల్దార్లు వివరించారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు భూ భారతి పై రూపొందించిన వీడియో ప్రదర్శించారు. ఈ సదస్సులోఆయా మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓ లు, రెవిన్యూ సిబ్బంది, గ్రామస్తులు, రైతులు, పలువురు ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ జాతీయ పురస్కారానికి డాక్టర్ బాలు ఎంపిక

### తలసేమియా చిన్నారుల కోసం రక్తదాన శిబిరాల నిర్వహణ

కామారెడ్డి ,ఏప్రిల్ 25,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ తెలుగు రాష్ట్రాల జాతీయ స్థాయి పురస్కారాలు -2025 కు ప్రకటించిన జాతీయ స్థాయి పురస్కారానికి కామారెడ్డి రక్తదాతల సమూహ వ్యవస్థాపకుడు,ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు ఎంపిక కావడం జరిగిందని ఆదివారం నాడు గోదావరిఖనిలో అందుకోవడం జరుగుతుంది.ఈ అవార్డుకు ఎంపిక చేసిన సంస్థ చైర్మన్ లయన్ డాక్టర్ సురభి శ్రీధర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వేలాది మంది



చిన్నారులు తలసేమియా వ్యాధితో బాధపడుతున్నారని వారి కోసం మెగా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి 2500 ల యూనిట్ల రక్తాన్ని సేకరించి అందజేయడం జరిగిందని ఈ సేవను గురించి ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు దక్కించుకొని దేశంలోనే మొదటి సంస్థగా కామారెడ్డి రక్తదాతల సమూహం,ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఐవిఎఫ్ లు సంయుక్తంగా నిలవడం జరిగిందని అన్నారు.ఈ పురస్కారం ఆదుకోవడానికి సహకరించ రక్తదాతలకు మీడియా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేశారు

## జమ్మూ కాశ్మీర్ పహల్గం ప్రాంతంలో హిందువులపై దాడి అమానుషం



గరిడేపల్లి:ఏప్రిల్ 25(తెలంగాణ పత్రిక)జమ్మూ కాశ్మీర్లో పహల్గాం పాకిస్తాన్ ఉగ్రముఖ జరిపిన కాల్పుల్లో 28 మంది పర్యాటకులు సామాన్య ప్రజలు చనిపోయారు... రాక్షస ఆనందం పొందుతున్న పాకిస్తాన్ తీవ్రవాదుల్లారా మీరు తీసిన అమాయక ప్రజల ప్రాణాల ఫలితం ఊరికే పోదు ఇంతకు ఇంత అనుభవిస్తారు. భారతీయ జనతా పార్టీ గరిడేపల్లి మండల యూత్ అధ్యక్షుడు నర్సింగ్ వినయ్ మాట్లాడుతూ భారత్ మాతాకీ జై పహిల్గాం జరిగిన ఉగ్రదాడికి పిరికిపందల చర్య. చాలా బాధాకరం. కాల్పుల్లో గాయపడిన వారు తొందరగా కోలుకోవాలని... మరణించిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని ఆ దేవుని ప్రార్థిస్తూ..గరిడేపల్లి మండలం కీతవారి గూడెం గ్రామం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో అమరులైన వారికి ఆశ్రునివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో నర్సింగ్ అంజయ్య, నర్సింగ్ వెంకన్న, జెనిగల శ్రీనివాస్, పోకల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## పద్మశ్రీ వనజీవి రామయ్య పెద్దకర్మలో కుమ్మరి సంఘం సంఘం నాయకులుపాల్గొనడం జరిగింది

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా ఏప్రిల్ 25): దరిపల్లి రామయ్య (అలియాస్ వనజీవి రామయ్య) గారు తెలంగాణలోని ఖమ్మం జిల్లా రెడ్డిపల్లీ గ్రామానికి చెందిన ప్రముఖ పర్యావరణ ప్రేమికుడు మరియు సామాజి ఆక కార్యకర్త. స్థానికంగా "ట్రీ మ్యాన్ ఆఫ్ ఇండియా"గా గుర్తింపు పొందిన ఆయన పూర్తి జీవితం చెట్లు నాటడం, సంరక్షించడం అనే ధ్యేయానికి కట్టుబడి ఉండింది. కోటికి పైగా మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు దశాబ్దాలుగా అంకితభావంతో పనిచేశారు . 2025 ఏప్రిల్ 12న గుండెపోటుతో ఆయన ఈ శ్వాస విడిచారు. రోజూ ఉదయం ఐదు గంటలకు మొదలయ్యే తన దైనందిన కార్యక్రమంలో %వజవఅ% విత్తనాల సేకరణను చేసేవారు. మరణానికి ఒక్క రోజు ముందు కూడా తన స్వగృహంలో భోజనం తర్వాత నిద్రపోయారుబీ అనంతరం ఆయన భార్య అనుమానంతో చూడగా హృదయశాపం కారణంగా చికిత్సా కేంద్రానికి తరలించి ఉన్నా ఆ సమయంలోనే మరణమైనట్లు నివేదికల జారీ . పద్మశ్రీ అవార్డు గ్రహీతగా కూడా గుర్తింపు పొందిన వనజీవి రామయ్య సేవలు వివిధ పార్టీల నేతలు, ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు ప్రముఖంగా స్మరించారు. కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఎంపీయేలు, ఎమ్మెల్యేలు, అనేక పర్యావరణ సంస్థలు ఆయన త్యాగాన్ని ప్రశంసిస్తూ నివాళులు అర్పించారు . కోటి మొక్కల వృక్షారోపణ: పచ్చదనాన్ని పెంపొందించేందుకు విస్తృతంగా మొక్కలు నాటడం.పర్యావరణ సదుపాయాల ఏర్పాట్లు ప్రతివసతి ప్రాంతాల్లో పూలర్, మాదిరిగ మొక్కలతో ఉష్ణోగ్రతను నియంత్రించే హరిత మండలాలు ఏర్పాటు.



జాతీయ%-%అంతర్జాతీయ గుర్తింపు: భారత ప్రభుత్వం ద్వారా "పద్మశ్రీ" పురస్కారం పొందడం, పర్యావరణ పరిరక్షణలో చేసిన విప్లవాత్మక కృషికి ఖ్యాతి. సామాజిక చైతన్య కార్యక్రమాలు గ్రామీణ వనవాస ప్రజలకు పర్యావరణ పరిరక్షణలో శిక్షణా శిబిరాలు, విత్తన ఘటన, మొక్కల సంరక్షణ పాఠశాలల్లో చేర్చడం . ఈ పోరాటం, పెద్దకర్మ ఆధారంగా ఆయన తెలంగాణ రాష్ట్రంలోనే కాదు, దేశవ్యాప్తంగా ఎంతో మంది పర్యావరణ ప్రేమికులకు ప్రేరణగా నిలిచారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కుమ్మర సంఘం నాయకులు పాల్గొనడం జరిగింది. వారిలో కానుగుల రాధాకృష్ణ తెగుళ్ల వెంకటరమణ కాంపాటి రమేష్ కొత్తపల్లి సర్వయ్య అశోక్ రాజు చందు దరిపల్లి కిరణ్ చలిగంటి శ్రీనివాస్ మరికొందరు పాల్గొనడం జరిగింది.

## సంగారెడ్డిలో ప్రపంచ మలేరియానివారణ ర్యాలీ



సంగారెడ్డి (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి. మలేరియా నివారణ ప్రపంచ దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్యశాఖ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా ఆసుపత్రిలో ర్యాలీ నిర్వహించారు. జిల్లా పరిషత్ కార్యాలయం నుంచి జిల్లా వైద్యాధికారి కార్యాలయం వరకు ర్యాలీ కొనసాగింది. జిల్లా వైద్యాధికారి డాక్టర్ గాయత్రీ దేవి మాట్లాడుతూ, మలేరియా నివారణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. పరిశుభ్రత మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని పరిసర ప్రాంతాలన్నీ పరిశుభ్రంగా ఉంటే మలేరియాను అరికట్టవచ్చునిఆమె తెలిపారు. మొదలు ప్రతి వైద్యశాలలో సున్నితంగా చెత్తాచెదారం లేకుండా చూసుకోవాలని ఆమె సూచించారు ప్రతి ఒక్క రోడ్డు గదులు పరిశుభ్రంగా ఉంటే మలేరియాను తప్పకుండా అరికట్ట వచ్చు అని ఆమె తెలిపారు. ఉన్నతమైన పరిశుభ్రత ప్రాంతాలు కొన్ని ఉంటాయి కానీ ఆ శుభ్రతమైన ప్రాంతాల్లో మలేరియా ఉండదని వల్లే పట్టణ ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంటే మలేరియా నివారించవచ్చని ఆమె సూచించారు. నివారణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు బృందం అందరు పాల్గొన్నారు.

## ఉప్పల్ ప్రాథమిక వైద్యశాలలో ప్రపంచ మలేరియా దినోత్సవం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 25 (తెలంగాణ పత్రిక)ప్రపంచం మలేరియా దినోత్సవం సందర్భంగా ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మేడ్చల్ మల్కాజగిరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వరల్డ్ మలేరియా డే...2025 కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ .ఉమా గౌరీ ముఖ్య అతిధిగా వచ్చి జండా ఊపి ర్యాలీ ని ప్రారంభిచారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్.ఉమా గౌరీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మలేరియా ఎలా వస్తుందో అవగాహన కలిగి ఉండాలని దోమలు వ్యాపించ కుండా చర్యలు తీసుకోవాలని అందుకు ప్రతి ఒక్క ఆశ కార్యకర్తలు వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ప్రజలకు అవగాహన శిబిరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఎన్ వి డి సి పి డిస్ట్రిక్ట్ ప్రోగ్రాము ఆఫీసర్ డాక్టర్ .వై.శ్రీదేవి మాట్లాడుతూ దోమలు పెరగకుండా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని అందుకోసం ప్రతి రోజూ నిలవ ఉన్న నీటిని శుభ్రం చేసుకోవాలని కూలర్ లలో,నీటి తొట్టిలో, కొబ్బరి చిప్పలలో, ఇతర వాటిల్లో నీరు నిలువ ఉండ కుండా చూడాలని వీటిపై అవగాహన కల్పించ వలసిన గురుతర భాద్యత ఆశ లపై ఆరోగ్య సిబ్బంది పై ఉందని అన్నారు. అందరూ కలిసి కట్టుగా అంకిత భావంతో పనిచేస్తే 2030 వరకు మలేరియా వ్యాధి ని పూర్తిగా నిర్మూలించ వచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్కాజగిరి డివిజన్ డిప్యూటీ డీఎంహెచ్వో



డాక్టర్.శోభా రాణి ,కీసర డివిజన్ డిప్యూటీ డీఎంహెచ్వో డాక్టర్ సత్యవతి , డిస్ట్రిక్ట్ ప్రోగ్రాము ఆఫీసర్స్ డాక్టర్ చంద్రకళ డాక్టర్ గీత డాక్టర్ మల్లేశ్వరి డాక్టర్ కౌశిక్ ఏవో డాక్టర్.వినోద్ , యూపీహెచ్ సి ఉప్పల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ .సౌశీల్య రాణి సి హెచ్ ఓ మహేష్ గౌడ్,పి హెచ్ ఎన్ .కరుణ దేవి ,హెల్త్ సూపెర్వైసోర్ బోగా ప్రకాష్ ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో పనిచేస్తున్న ఆశ వర్కర్లు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## హిమ్మత్ నగర్ లో ముందస్తు బడిబాట కార్యక్రమం..

### మండల విద్యాధికారిణి శోభారాణి..

తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, ఏప్రిల్ 25. వీణవంక మండలం హిమ్మత్ నగర్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాల నందు ముందస్తు బడిబాట కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారిణి శోభారాణి హాజరై, మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలో ఉత్తమమైన ఉపాధ్యాయులచే బోధించే విద్యను గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందంతో పాటు గ్రామ కార్యదర్శి శ్రీనివాస్, అంగన్వాడీ టీచర్లు, గ్రామ పెద్దలు, విద్యార్థిని విద్యార్థులు బడిబాట కార్యక్రమంలో పాల్గొని 25 మంది విద్యార్థులను పాఠశాలలో చేర్పించారు

## ఆరెంపుల.సతీష్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్



( తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా ఏప్రిల్ 25): ఎదులాపురం మున్సిపాలిటీ, కార్తికేయ టౌన్షిప్ నందు ఖమ్మం జిల్లా కళాకారుల సంఘం కార్యదర్శి ఆరెంపుల.సతీష్ ఇటీవల ఖమ్మం రూరల్ మండల చింతపల్లి దగ్గర యాక్సిడెంట్ కు గురై ఖమ్మం లోని ప్రైవేట్ హాస్పిటల్ నందు చికిత్స పొంది వారి ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్న విషయం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ దృష్టికి రాగ వెంటనే స్పందించి వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన వంతు సహాయంగా 3000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.వారికి మనోధైర్యం కల్పించి ఎల్ల వేళలా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా వారితో పాటు ఎదులాపురం మున్సిపల్ నాయకులు నారపొంగు.కోటేశ్వరరావు, టేకుమట్ల.శ్రీనివాస్,ఆంజనేయులు,సిద్ధు, వేణు,వినయ్,నవీన్ తదితరులు పాల్గొన్నారు

## నేలకొండపల్లి డిసిఎంఎస్ కేంద్రాన్ని, రైస్ మిల్లును సందర్శించిన పోలీస్ కమిషనర్



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా ఏప్రిల్ 25): నేలకొండపల్లి మండలంలో గల జిల్లా కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ (డిసిఎంఎస్) కేంద్రాన్ని, రాజేశ్వరపురం లోని అరుణచల రైస్ మిల్లును శుక్రవారం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సందర్శించారు. దాన్యం, కొనుగోలు, ట్రాన్స్‌పోర్ట్, కాంటాలు, బిల్లులు తదితర అంశాలపై రైతులతో మాట్లాడారు. మిల్లర్లతో మాట్లాడారు. రైతులకు ఏలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని, మిల్లర్లకు, అధికారులకు సూచించారు. దాన్యం కొనుగోలు నుండి రైస్ మిల్లులకు తరలింపు వరకు కొనసాగుతున్న ప్రక్రియలో ఏలాంటి సమస్యలు తలెత్తకుండా ప్రశాంతంగా కొనసాగించాలని సూచించారు. కార్యక్రమంలో సిఐ సంజీవ్, ఎస్సై సంతోష్ పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ రజితోత్సవ సభకు భారీగా తరలిరండి : బన్నాల



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 25 (తెలంగాణ పత్రిక)వరంగల్ ఎల్కతుర్తి లో 27వ తారీకు జరగబోయే బి ఆర్ ఎస్ పార్టీ రజితోత్సవ సభ ఏర్పాట్లలో భాగంగా పిస్తా హౌస్ చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ నూతన జెండా దిమ్మెను ఏర్పాటు చేస్తూ దిమ్మెకు బిఆర్ఎస్ పార్టీ గులాబీ రంగును వేస్తున్న టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ చిల్కానగర్ డివిజన్ టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, అనంతరం టిఆర్ఎస్ పార్టీ రజితోత్సవ సభ పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగింది , కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎదుల కొండల్ రెడ్డి , కొకొండ జగన్, ముద్దం శ్రీనివాస్ యాదవ్, అశోక్ చారి, శ్రీశైలం, శ్యామ్ బాలు, జిల్లాల ప్రవీణ్, రవి వర్మ, రవీందర్, మొదలగువారు పాల్గొన్నారు.

## భారాస అధినేత కేసీఆర్ సైకత శిల్పంను ఆవిష్కరించిన ఎమ్మెల్సీ కవిత..

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఏప్రిల్ 25, (తెలంగాణ పత్రిక) భారాస నిర్వహిస్తున్న రజతోత్సవ సభకు సంబంధించి పూరీ తీరాన ఏర్పాటు చేసిన సైకత శిల్పాన్ని ఎమ్మెల్సీ కవిత ఆవిష్కరించారు. ఒడిశా రాష్ట్రం పూరీ తీరాన ఛలో వరంగల్ సభ పేరిట శేరిలింగంపల్లికి చెందిన రవీందర్ యాదవ్ సైకత శిల్పాన్ని ఏర్పాటు చేయించారు. అధినేత కేసీఆర్ చిత్రపటంతో పాటుగా ఛలో వరంగల్, 25 ఏళ్ల ప్రస్థానంకు సంబంధించిన వివరాలను అందులో పేర్కొన్నారు. తెలంగాణలోని ప్రతి ఒక్కరు సభకు తరలి రావాలని కోరుతూ ఏర్పాటు చేసిన సైకత శిల్పంకు సంబంధించిన వీడియోను రవీందర్ యాదవ్ ఎమ్మెల్సీ కవితను కలిసి వివరించారు. సైకత శిల్పం వీడియోను చూసి చాలా బాగుందని కితాబు ఇచ్చారు. అందుకు సంబంధించిన వీడియోను ఎమ్మెల్సీ కవిత రవీందర్ యాదవ్ తో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా పూరీకి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే శేరిలింగంపల్లి నుంచి పెద్ద ఎత్తున ప్రజలు తరలి రావాలని, వారికి అన్ని దగ్గరుండి చూసుకోవాలని రవీందర్ యాదవ్ కు ఎమ్మెల్సీ కవిత సూచించారు. ఉద్యమ స్ఫూర్తిని చాటేలా శేరిలింగంపల్లి గులాబీ సైన్యం కదిలి రావాలని స్పష్టం చేశారు. భారీ సంఖ్యలో సభకు తరలి వస్తామని రవీందర్ యాదవ్ ఈ సందర్భంగా కవితకు తెలిపారు. ఇంటికి ఒక్కరూ తమ నియోజకవర్గం నుంచి తరలి రానున్నట్లుగా స్పష్టం చేశారు..



# చిల్కానగర్ డివిజన్ కుమ్మరి కులస్తుల వైకుంఠధామానికి మహర్దశ, కార్పొరేటర్ బన్నాల

## చిల్కానగర్ డివిజన్ కుమ్మరి కులస్తుల వైకుంఠధామం పనులు పూర్తి, త్వరలో అందుబాటులోకి తెస్తాం, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఏప్రిల్ 25 (తెలంగాణ పత్రిక) చిల్కానగర్ డివిజన్లోని కుమ్మరి కులస్తుల వైకుంఠధామంలో అన్ని హంగులతో పనులు పూర్తి చేశామని అతి త్వరలో ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి తో కలిసి వైకుంఠ దామాన్ని ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ తెలిపారు. శుక్రవారం కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ జిహెచ్ఎంసి అధికారులు డిఈ వెన్నెల గౌడ్ ఏఈ రాధిక తో కలిసి కుమ్మరి కులస్తుల వైకుంఠధామం పనులను పర్యవేక్షిస్తూ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారితో కలిసి వైకుంఠధామాన్ని ప్రారంభిస్తామని తెలుపుతూ గత 30 , 40 సంవత్సరాల నుంచి కుమ్మరి కులస్తుల ప్రత్యేక వైకుంఠధామం కల ఒక కలగా మిగిలిపోయిందని అన్నారు. కుమ్మరి కులస్తులకు ప్రత్యేక వైకుంఠధామాన్ని ఏర్పాటు చేయాలని వారి ప్రతిప్రాధనను పూర్తి చేసామని తెలిపారు. అనంతరం కుమ్మరి కులస్తుల కుల సంఘం నాయకులు మాట్లాడుతూ గత 40 సంవత్సరాల నుండి కుమ్మరి కులస్తులకు ప్రత్యేకమైన వైకుంఠధామం లేక ఎన్నో అవస్థలు పడ్డామని ఎంతో మంది నాయకులకు మొర పెట్టుకున్న వారి పదవీ కాలం పూర్తి చేసుకున్నారు కానీ కుమ్మరి కులస్తులకు ప్రత్యేక వైకుంఠధామం ఏర్పాటు చేయలేదని వాపోయారు. ఈనాడు చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ కుమ్మరి కులస్తుల సంఘం నాయకులు అడిగిన



వెంటనే ప్రత్యేకమైన వైకుంఠధామాన్ని అతి స్వల్ప సమయంలో ఏర్పాటు చేయడం నిజంగా కూడా చాలా గొప్ప విషయమని కుమ్మరి కులస్తులు ఎప్పటికీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్‌కి రుణపడి ఉంటామని, వారి నాయకత్వాన్ని బలపరుస్తామని వారికి అండగా నిలుస్తామని, వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు జిహెచ్ఎంసి డీఈ వినీల్ గౌడ్ , రాధిక, వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్, టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఎద్దుల ఎదుల కొండల్ రెడ్డి, కోకొండ జగన్, బాలకృష్ణ గౌడ్ బుద్ధం శ్రీనివాస్ యాదవ్, శ్యామ్, కుమ్మరి సంఘం నాయకులు గుమ్మడిల్లి మల్లేష్, గుమ్మిడేల్లి యాదయ్య, కుమ్ముడేల్లి మహేష్, పెంటయ్య, భాస్కర్, అశోక్, జంగయ్య మొదలవురు పాల్గొన్నారు

# ప్రపంచ మలేరియా దినోత్సవ ర్యాలీ

## - వైద్యాధికారి డాక్టర్ రాజేష్..

హుజురాబాద్ ఏప్రిల్ 25 (తెలంగాణ పత్రిక):ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా ఈరోజు వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని ఆరోగ్య ఉప కేంద్రాలలో వైద్య సిబ్బంది ప్రపంచ మలేరియా దినోత్సవం ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా వావిలాల గ్రామంలో నిర్వహించిన ర్యాలీలో వైద్యాధికారి డాక్టర్ రాజేష్ మాట్లాడుతూ ప్రపంచ మలేరియా దినోత్సవం ప్రతి సంవత్సరం ఏప్రిల్ 25 వ తేదీన నిర్వహిస్తారని మలేరియా వ్యాధి నిర్మూలన, ప్రజలలో ఈ వ్యాధి పట్ల అవగాహన కల్పించడం ప్రపంచ మలేరియా దినోత్సవం ముఖ్య ఉదేశం. 2008 నుంచి ప్రతి సంవత్సరం ఏప్రిల్ 25 వ తేదీన ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటున్నారు. మలేరియా వ్యాప్తి సాధారణంగా దోమకాటు వలన జరుగుతుంది. అయితే అన్ని దోమలూ మలేరియాను వ్యాప్తి చేయవు. కేవలం అనోఫిలస్ అనే జాతిలోని ఆడ దోమల వల్ల మాత్రమే మనుషులకు వ్యాధి సోకుతుంది. ఇతర మార్గాల ద్వారా కూడా ఈ వ్యాధి సోకవచ్చు. గర్భంలో ఉన్న శిశువుకు తల్లి నుండి వ్యాధి రావచ్చు. వ్యాధిగ్రస్తుని రక్తం ఎక్కించడం వలన, లేదా వ్యాధిగ్రస్తునికి వాడిన సిరంజిని వాడడం వలన కూడా ఈ వ్యాధి వ్యాపిస్తుంది. మలేరియా లక్షణాలు: స్పోరోజాయిట్స్ మొదట మానవుడిలో ప్రవేశించింది మొదలు మలేరియా జ్వర లక్షణాలు వచ్చే వరకు పట్టేకాలాన్ని పొదిగే కాలం అంటారు. ఇది దాదాపు 10 నుండి 14 రోజులు పడుతుంది.జ్వరం, చలిగా ఉండటం, వాంతులు, వికారం, ఒంటినొప్పులు, తలనొప్పి, దగ్గు మరియు డయేరియా వంటివి మలేరియా వ్యాధిలో కనిపించే కొన్ని లక్షణాలు.ఈ వ్యాధి వలన



ఎర్ర రక్తకణాలు క్షీణించి, రక్తహీనత (ఎనీమియా) కు దారితీస్తుంది. మెదడులో రక్త నాళాల విచ్ఛిత్తి కలుగును. కాలేయంపై కూడా ప్రభావం చూపును.క్రింది జాగ్రత్తలు తీసుకోవాలి దోమ తెర ఉపయోగించాలి. దోమలను చంపడానికి ఇంట్లో దోమల మందు కొట్టాలి. వీల్కైతే తలుపులు, కిటికీలకు దోమలు రాకుండా ఆపే నెట్ లు బిగించాలి. దోమలు వచ్చి నిలవకుండా ఉండేందుకు ఫ్యాన్లు, ఎ.సి.లు ఉపయోగించాలి. లేత రంగులో ఉండి, శరీరాన్ని మొత్తం కప్పే బట్టలు వేసుకోవాలి. దోమలు కొన్ని చెట్లు, పొదల దగ్గరగా గుంపులుగా ఉంటాయి. వీల్కైతే, అలాంటి చోట్లకు వెళ్లకూడదు. నీళ్లు ఎక్కడా నిల్వ ఉండకుండా చూసుకోవాలి. ఎందుకంటే దోమలు అక్కడ గుడ్లు పెడతాయి. ఈ ర్యాలీలో అన్ని ఆరోగ్య ఉప కేంద్రాల వైద్యులు డాక్టర్ చందన డాక్టర్ హిమబిందు డాక్టర్ సంధ్యారాణి డాక్టర్ సంధ్య డాక్టర్ ఫర్హానుద్దీన్ డాక్టర్ కార్తీక్ డాక్టర్ విజయ్ , సూపర్వైజర్స్ రత్నకుమారి అరుణ కుసుమ కుమారి సదానందం,హెల్త్ అసిస్టెంట్ నరేందర్ మరియు ఆరోగ్యశాఖ సిబ్బంది ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రదాడులపై సమగ్ర విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలి

## - పర్యాటకులపై ఉగ్రవాదుల దాడులను తీవ్రంగా ఖండిస్తున్నాం..- సుందరగిరి సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి ఎనగందుల రాజు

చిగురుమామిడి,ఏప్రిల్ 25(తెలంగాణ పత్రిక):జమ్మూ కాశ్మీర్ లోని పహల్గామ్ వద్ద జరిగిన ఉగ్రవాదుల దాడి హేయమైన చర్య అని,పూర్తిస్థాయిలో విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం సీరియస్ గా తీసుకోవాలని సిపిఐ పార్టీ సుందరగిరి గ్రామ శాఖ కార్యదర్శి ఎనగందుల రాజు కోరారు.శుక్రవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరిలో విలేకరులతో రాజు మాట్లాడుతూ ఈ దాడిని సిపిఐ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని,దేశ సమైక్యతను దెబ్బతీసే ఉగ్రవాద చర్యలను ఎట్టి పరిస్థితుల్లో సహించరాదని అన్నారు.పర్యాటకులను లక్ష్యంగా చేసుకుని ఉగ్రవాదులు చేసిన ఈ దాడి, దేశ శాంతి భద్రతలను భంగ పరిచే విదంగా ఉందని,రాజకీయాలకు అతీతంగా,ఈ దాడులకు వ్యతిరేకంగా అందరూ ఐక్యంగా పోరాడవలసిన సమయం ఆసన్నమైందని వారి స్పష్టం చేశారు. బాధితులకు తగిన న్యాయం జరిగే విదంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే ముష్కరులపై కఠిన చర్యలు




తీసుకోవాలని,భవిష్యత్తులో ఇటువంటి దాడులు జరగకుండా పూర్తిస్థాయిలో సైనికులను రిక్రూట్మెంట్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ ఘటనలో మరణించిన బాధిత కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# పాకిస్తాన్ ఉగ్రవాదుల దాడి హేయమైన చర్య ఉగ్ర దాడిని ఖండిస్తున్నాం.. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలి

## -మరిపెడ జామా మస్జిద్ మౌలానా బది ఉజ్జమా

డోర్నకల్ ఏప్రిల్ 25 (తెలంగాణ పత్రిక): కాశ్మీరులో టూరిస్టులపై జరిగిన ఉగ్రదాడి యావత్ భారతదేశంపై జరిగిన దాడిగా భావిస్తున్నామని, అమాయక టూరిస్టులను బలిగొన్న పాకిస్థాన్ ఉగ్రవాద దాడిని ఖండిస్తున్నామని మరిపెడ జామా మసీద్ పెద్ద మౌలానా బది ఉజ్జమా తెలిపారు. మరిపెడ మండల కేంద్రంలో ఉన్న జామా(మర్కస్)మసీద్ కమిటీ సభ్యులు జమ్మూ కశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి కి నిరసనగా శుక్రవారం నమాజ్ ప్రార్థనలకు చేతికి నల్ల బ్యాడ్జీలు ధరించి ప్రార్థనలు చేశారు. ప్రార్థనల అనంతరం గెస్ట్ హౌస్ ఎదురుగా గాంధీ విగ్రహం దగ్గర భారీ ఎత్తున ముస్లిమ్స్ పాల్గొని పాకిస్తాన్ ముర్దాబాద్, హిందుస్థాన్ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మజీద్ కమిటీ పెద్దలు మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాం లో పాకిస్తాన్ ఉగ్రవాదులు టూరిస్టులపై విచక్షణ రహితంగా కాల్పులు జరపటం అమానవీయ ఘటన అన్నారు. యావత్ భారతదేశం కుల మతాలకతీతంగా ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పోరాడాల్సిన సమయం అన్నారు. 28 మంది పొట్టన పెట్టుకున్న ఉగ్రవాదులను వెంటనే పట్టుకొని ఉరితీయాలని, ఉగ్రవాదాన్ని భూస్థాపితం చేయడంతోపాటు వారికి మద్దతిస్తున్న శక్తులకు గట్టి గుణపాఠం నేర్పాల్సిందేనని అన్నారు.జామా మసీద్ సదర్ రజబ్ అలీ,తాజుద్దీన్, మక్సుద్,యాకూబ్ జానీ,రిటైర్డ్ ఏఎస్ఐ అఫ్జల్ మియా, నవజవాన్ కమిటీ సభ్యులు సర్దార్, అబ్దుల్ సత్తార్,డాక్టర్ పాషా, మహబూబ్, సుభాన్,వలి,గౌస్, పాషా, మోమిన్ ఇతరులు పాల్గొన్నారు.



## ఉప్పల్ లో చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 25 (తెలంగాణ పత్రిక) కాంగ్రెస్ నాయకులు వేసవిలో దాహం తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందయమని పరమేశ్వర్ రెడ్డి అన్నారు ఉప్పల్ శాంతినగర్ బస్టాప్ లో కాంగ్రెస్ నాయకుడు ఈగ రాజేష్ ముదిరాజ్ ఏర్పాటు చేసిన చలివేంద్రం ని పరమేశ్వర్ రెడ్డి ప్రారంచారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ముందుకు వచ్చిన ఈగ రాజేష్ ని అభినందిస్తున్నట్లు చెప్పారు. చలివేంద్రం ఏర్పాటు చేయడం గొప్ప విషయమని అన్నారు.ఉప్పల్ ప్రజలు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో లింగంపల్లిరామకృష్ణ ,తెల్కల మోహన్ రెడ్డి ,తిక్క ప్రకాష్,ఈగ శంకర్ ముదిరాజ్,తుమ్మల దేవి రెడ్డి,వెంకటేష్ గుప్తా,రాజేందర్ రెడ్డి ,మధుసూదన్ రెడ్డి ,అలుగుల అనిల్ కుమార్,జనగాం రామకృష్ణ,విజయ్ కుమార్ గుప్తా,కుషంగుల్ల సతీష్ ముదిరాజ్ ,రాముజు సత్యనారాయణ,బోడిగా మల్లేష్ గౌడ్,లఖన్,మమత, రాణీ ,శ్రీనివాస్ ,మోహన్ ,పాల్గొన్నారు

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే జీఎస్సార్



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,ఏప్రిల్,25(తెలంగాణ పత్రిక):జయ శంకర్ భూపాలపల్లి నియోజకవర్గం రేగొండ మండలంలోని జూబ్లీనగర్, రేగొండ, దమ్మన్నపేట, రూపిరెడ్డిపల్లి, కొత్తపల్లిగోరి మండలంలోని జగ్గయ్యపేట, దామరంచపల్లి గ్రామాలల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఇతర అధికారులతో కలిసి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే మాట్లాడారు. రైతులు మద్దతు ధర పొందాలంటే ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకే వరి ధాన్యాన్ని తీసుకురావాలన్నారు. దళారులను నమ్మి మోసపోకుండా జాగ్రత్తపడాలని రైతులకు సూచించారు. ధాన్యం తీసుకురాబోతున్న రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే అక్కడున్న వివిధ శాఖల అధికారులకు ఆదేశించారు. కొనుగోలు ప్రక్రియ సాఫీగా సాగేలా అధికారులు ప్రతిరోజూ పర్యవేక్షణ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ నేతలు, వివిధ శాఖల అధికారులు, కార్యకర్తలు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం నుండి ఇల్లందు వెళ్లే బైపాస్ రోడ్డు గుంతలు పూడిపించిన స్థానిక మాజీ వార్డ్ మెంబర్. మాగం నరేష్ యాదవ్



కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 25 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. లక్ష్మీదేవి పల్లి మండల కేంద్రంలోని. శేషగిరి నగర్ గ్రామపంచాయతీ ఆనుకుని ఉన్న. కొత్తగూడెం నుండి ఇల్లెందు వెళ్లే బైపాస్ రోడ్డు. గుంతల మయంగా ఏర్పడింది. అది గమనించిన స్థానిక మాజీ వార్డ్ మెంబర్. తన సొంత ఖర్చులతో. గుంతల గుంతలుగా ఏర్పడిన. రోడ్డును. మొరం మట్టితో. గుంతలు పూరిపించడం జరిగింది. ఈ రోడ్డున పోయే వాహనదారులు. మాజీ వార్డ్ మెంబర్ని. అభినందించినారు. ఇకనైనా. స్థానిక సింగరేణి యాజమాన్యం. ఆర్ అండ్ బి.వారు చొరవ తీసుకొని. ఈ రోడ్డు పనులు వెంటనే చేపట్టాలని. ఆ ప్రాంత ప్రజలు కోరుకుంటున్నారు. లేనిపక్షంలో. ఈ రోడ్డు వెంట తిరిగే వాహనాల అడ్డుకునే ప్రయత్నం చేస్తామని. వారు హెచ్చరిస్తున్నారు ఈ యొక్క కార్యక్రమంలో. (తెలంగాణ పత్రిక. ) కొత్తగూడెం ఆర్ సి,రిపోర్టర్. కొప్పుల రమేష్ మహారాజ్. తరాల మహేష్. మాగం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు సదస్సులలో వచ్చిన దరఖాస్తుల ను కేటగిరీల వారీగా ఉంచాలి కామారెడ్డి జిల్లా కలెక్టర్



కామారెడ్డి , ఏప్రిల్ 25,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :కామారెడ్డి జిల్లా లింగంపేట్ మండలంలో జరుగుతున్న రైతు సదస్సులలో రైతులు సమర్పించిన దరఖాస్తులను క్యాటగిరి వారీగా సేకరణ చేయడం జరుగుచున్నదని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శుక్రవారం లింగంపేట్ మండల తహసీల్దార్ కార్యాలయంలో రైతు సదస్సుల దరఖాస్తులను పొందుపరచడం తీరును కలెక్టర్ పరిశీలించారు. మండలం లో గురువారం వరకు 12 రెవిన్యూ గ్రామాలలో సదస్సులు నిర్వహించి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించినట్లు, ఇప్పటి వరకు పలు రకాల సమస్యలపై 1416 దరఖాస్తులు రావడం జరిగాయని తెలిపారు. ప్రతీ దరఖాస్తును పరిశీలించాలని సూచించారు. సదస్సుల అనంతరం దరఖాస్తులపై ప్రభుత్వ ఆదేశాల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుం దని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, ఎల్లారెడ్డి ఆర్డీఓ మన్నే ప్రభాకర్, తహసీల్దార్ సురేష్, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# శీర్షిక : ఏం లాభం...

ఎంత
మంచు కురిస్తే
ఏం లాభం?
సెగలు కక్కుతున్న
తీవ్రవాదం మనసు
చల్లబడనప్పుడు...
ఎంత
కుంకుమపువ్వు పండిస్తే
ఏం లాభం?
నుదుట రాలుతున్న
కుంకుమ విలువ తెలియనప్పుడు...
ఎంత
ఎత్తయిన పర్వతాలుంటే
ఏం లాభం?
మానవత్వం లోయలలో
బిక్కుబిక్కుమంటున్నప్పుడు.
ఎంత
అత్తరు గుభాళిస్తే
ఏం లాభం?
నెత్తురు హోలీ
ఆడుతున్న
కత్తులున్నప్పుడు...
ఎంతటి
మెత్తటి శాలువాలు కప్పుకున్నా
ఏం లాభం?
పరమత ద్వేషపు కంపు
పైకి ఎగదన్నుతున్నప్పుడు...
ఎంత
పచ్చదనం చుట్టూ ఉన్నా
ఏం లాభం?
గుండె
ఎడారిలా తడారినప్పుడు...
ఎంత
అజాను చదివినా
ఏం లాభం
ఉన్మాదపు మజానే
తలకెక్కినప్పుడు...
ఎంత
భూతల స్వర్గమైనా
ఏం లాభం?
కనిపించని జన్నత్ కై
నరకానికి
తోరణాలు కడుతున్నప్పుడు...
ఎంత
దేవ దారు నిచ్చెనలేసినా
ఏం లాభం?
పాములై
కాలకూట విషాన్ని
చిమ్ముతున్నప్పుడు...
ఎంత
కలుపుకోవాలని
ప్రయత్నించినా
ఏం లాభం?
కలుపు మొక్కలా
తయారైనప్పుడు...
ఎంత
నా వాడని
జన్యుపరంగా అనుకున్నా
ఏం లాభం?
దుస్తులు విప్పి
జననాంగాలపై
గుర్తులు చూసి
గురిపెట్టి కాల్చినపుడు...
ఎంత
గొప్ప దేవుడైనా
ఏం లాభం?
సైతానుల తలలు
తెగ నరకనప్పుడు...
ఏం లాభం...
ఎవరికి లాభం...
పహల్ గామ్ మృతులకు నివాళి

కొరిడె. పవన్ కుమార్, గజ్వేల్ సిద్దిపేట జిల్లా.
సెల్: 9849354462

# వడ దెబ్బకు జాగ్రత్తలు తీసుకోవాలి

## మండల వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి



గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ 25 ఎండలు ముదురుతున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ,బయటకు వెళ్లినప్పుడు ఎండదెబ్బ బారిన పడకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని మండల వైద్యధి కారి డా.వేణు గోపాల్ రెడ్డి తెలిపారు, ఉదయం 10 గ, లోపు మళ్ళీ సాయంత్రం 4 గంటల తర్వాత ప్రయాణాలు మరియు వ్యవసాయ రైతులు పనులు చేసుకోవాలన్నారు, అలాగే తాగు నీరు తప్పనిసరిగా వెంట తీసుకెళ్లాలని, ఎక్కువసేపు ఎండలో ఉండకూడదని , తలకు రుమాలు లేదా టోపీ , కాటన్ దుస్తులు ధరించాలని చెప్పారు.ఒకవేళ వడదెబ్బ కలిగితే తక్షణమే సమీపంలోని ప్రభుత్వ దవాఖానకు వెళ్లాలన్నారు. లేదా 108 అంబులెన్స్‌కు సమాచారం చేరవేయాలని తెలిపారు. ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు, గర్భిణుల, బిపి, షుగర్ వ్యాధిగ్రస్తులు విషయంలో కుటుంబ సభ్యులు మరింత అప్రమత్తంగా ఉండాలని, వారిని జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. అధిక వేడి, వడగాల్పులతో ప్రజలు అనారోగ్యం బారిన పడే అవకాశం ఉంది కాబట్టి ఈ క్రమంలో ఎండాకాలం వేడిమి, వడగాల్పుల బారిన పడకుండా, ఒకవేళ పడితే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి.. వడదెబ్బ వంటి ఆనారోగ్యం కలిగితే ఏం చేయాలి వంటి విషయాల గురించి తగు జాగ్రత్తలు సూచించారు,అవి..

వడదెబ్బ లక్షణాలు..
కండరాల తిమ్మిరి
భారీగా చెమట పట్టడం
విపరీతమైన బలహీనత
తలనొప్పిజి
వాంతులు
అధిక హార్ట్ బీట్
ముదురు రంగు మూత్రం
పాలిపోయిన చర్మం

వడదెబ్బ తగిలితే ఇలా చేయండి..
వడదెబ్బ తలిగిన వ్యక్తిని నీడలో ఉంచాలి.
బిగుతుగా ఉన్న బట్టలు విప్పాలి.
శరీర భాగాలకు చల్లటి గాలి తగిలేలా చూడాలి.
బట్టను చల్లని నీటిలో ముంచి శరీరంపై అద్దుతూ ఉండాలి.
ఉప్పు కలిపిన నీరు, మజ్జిక, గంజి లేదా గ్లూకోజ్ నీళ్లు తాగించాలి.
స్పృహ కోల్పోయినట్లయితే పడుకున్న బెడ్ పై కాళ్లవైపు ఎత్తైన మెత్తలు ఉంచాలి.
శరీర పైభాగంకంటే పాదాలు ఎత్తుగా ఉండేలా చూడాలి.

వడదెబ్బ తగలకుండా ఉండాలంటే..
సాధ్యమైనవంతవరకు నీడపట్టున ఉండాలి.
అవసరమైతే తప్పా బయటికి వెళ్లకూడదు.
ఎండనుంచి వచ్చిన వెంటనే తీపి పదార్ధాలు, తేనె వంటి వంటి తీసుకోకూడదు.
పుచ్చకాయం జూస్ తీసుకోవాలి. కొబ్బరినీళ్లు కొంచెంకొంచెం గా తాగాలి.
వదులుగా ఉండే తెల్లటి బట్టలు ధరించాలి.
నిమ్మరసం, మజ్జిగ,చెరుకు రసం వంటి పానీయాలు తీసుకోవచ్చు.

వడదెబ్బను నివారించడానికి చిట్కాలు..
చల్లని ద్రవాలు, నిమ్మరసం త్రాగండి ,డీ హైడ్రేషన్ కు గురికాకుండా చూసుకోవాలి.
మద్యం తీసుకోకూడదు అది డీహైడ్రేట్ చేస్తుంది ,దోసకాయ, పుచ్చకాయలు, దానిమ్మ ,అరటిపండు వంటి పండ్లను తినాలి.
వేడి వాతావరణంలో అధిక వ్యాయామం చేయొద్దు, టోపీ, సన్ గ్లాసెస్ ,సన్ స్క్రీన్ నుంచి రక్షించుకోవాలి. అత్యవసర ప్రయాణాలు తప్ప ఎండలో బయటకు వెళ్లకూడదు,
ప్రతి ఆరోగ్య ఉప కేంద్రంలో %బా=బా% ప్యాకెట్లు, ఆరోగ్య కార్యకర్తలు అందుబాటులో ఉన్నారన్నారు, ఫస్ట్ ఎయిడ్ కొరకు ముందుగా ఆశాకార్యకర్తలను సంప్రదించలన్నారు.

## మూతబడిన ఎస్సీ బాలుర వసతి

# గృహాన్ని పరిశీలించిన కలెక్టర్

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 25 (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లాలోని దూల్మిట్ట మండల కేంద్రంలోని షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ బాలుర వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి శుక్రవారం క్షేత్రస్థాయిలో సందర్శించారు. కొంత కాలంగా వసతి గృహం మూసివేశారని వీటికి కావలసిన రెండు గదులు, మైదానం చదును చేయడం, మరుగుదొడ్ల నిర్మాణం జరిపి వసతి గృహం వచ్చే విద్యా సంవత్సరంలో పునః ప్రారంభం చెయ్యాలని దుల్మిట్ట భూ భారతి అవగాహన సదస్సుకు విచ్చేసిన కలెక్టర్ కు స్థానిక ప్రజాప్రతినిధులు తెలపగా వెంటనే స్పందించి క్షేత్రస్థాయిలో పరిశీలించి వసతి గృహానికి కావలసిన అన్ని సౌకర్యాలు రెండు గదులు, వాష్ రూమ్స్, మైదానం మరియు చుట్టూ పరిసరాలు శుభ్రం చేస్తానని హామీ ఇచ్చి వసతి గృహంలో స్థానిక విద్యార్థులు చేరే విదంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇంజనీర్ శాఖ అధికారులు వస్తారని వసతి గృహానికి కావలసిన అన్ని నోట్



చేసుకుని ఎస్టిమేట్ తయారు చేపించి పనులు యుద్ధ ప్రాతిపదకన పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు. కలెక్టర్ వెంట ఆర్డీవో రామ్మూర్తి, తహసిల్దార్, ఎం పి డి ఓ, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా వీడ్కోలు వేడుకలు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ 25రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ మూడవ సంవత్సరం విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి .విజయలక్ష్మి మొదటగా పహాల్గావ్ లో తీవ్రవాదుల చేతుల్లో చనిపోయిన వారికి ముందుగా నిమిషం పాటు నివాళులు అర్పించారు అనంతరం కళాశాల నుండి మూడవ సంవత్సరం విద్యను పూర్తి చేసుకున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియ చేశారు కార్యక్రమం ఉద్దేశించి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఉన్నత స్థానాలకు చేరుకొని దేశ అభ్యున్నతికి తోడ్పడాలన్నారు. అలాగే ఎర్ర రామేశం పంతులు మెమోరియల్ ట్రస్టు వారు కళాశాలలో చదువుతూ ప్రతిభ కనబరిచిన వారికి మొదటి, రెండవ బహుమతులను ఇచ్చి ప్రోత్సహించారు. అంతే కాకుండా జనరేటివ్ ఏఐపై నిర్వహించిన ఒకరోజు జాతీయ సదస్సులో భాగంగా పోస్టర్ ప్రజెంటేషన్, రంగోలి కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ



కార్యక్రమంలో మూడవ సంవత్సరం విద్యార్థులు తమ అనుభవాలను పంచుకున్నారు. అలాగే విద్యార్థులు సంస్కృతిక నృత్యాలు, స్కిట్స్ లు ఆటపాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజా ఉద్యమాలలో,నేలకొరిగిన అమరవీరుల, ఆశయాలను కొనసాగిస్తూ, ప్రజా వ్యతిరేక పాలనకు బుద్ధి చెప్పాలి..

## యం సి పి ఐ (యు)డివిజన్ ,కార్యదర్శి,ఇస్లావత్ దశరథ్ నాయక్..

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఏప్రిల్ 25,(తెలంగాణ పత్రిక) మియాపూర్ డివిజన్ లో నడిగడ్డ తాండ లో యం సి పి ఐ (యు) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఏప్రిల్ 24నుండి 30 వరకు అమరవీరుల,అమర జీవుల సంస్మరణ వారోత్సవాలను జరపాలనే నిర్ణయంలో భాగంగానే, నడిగడ్డ తండాలో పార్టీ మియాపూర్ డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు దేవనూరి నరసింహ, అధ్యక్షతన అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు, ఈ సందర్భంగా యం సి పి ఐ (యు )మియాపూర్ డివిజన్ కార్యదర్శి ఇస్లావత్ దశరత్ నాయక్, మాట్లాడుతూ,తాడిత పీడిత ప్రజల కోసం ,మనిషిని మనిషి దోపిడి చేసే వ్యవస్థ మార్పు కోసం , దొరల దోపిడి దారులకు వ్యతిరేకంగా సాగిన పోరాటంలో అమరులైన వీరులను స్మరిస్తూ ఇండ్లు లేని పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు కావాలని ఉప్పెనల ఉధృతమైన ప్రజా పోరాటాలను చూసిన నాటి పాలకవర్గ పార్టీ అయినా కాంగ్రెస్ అండదండలతో భూస్వాములు , ప్రజా కంఠకులు , పీడిత ప్రజా ఉద్యమాలపై కక్ష కట్టి సాగించిన మారణ హోమంలో ఆణిముత్యం లాంటి విప్లవ ముద్దుబిడ్డలు నేలకొరిగారని గుర్తు చేశారు .కష్టజీవుల రాజస్థాపన కోసం రాజీలేని పోరాటాలు నిర్మించి , ఈ దోపిడి రాజ్యం సృష్టించిన అనేక నిర్బంధాలను ,




దాడులను , పోలీస్ చిత్రహింసలను ఎదుర్కొని సుదీర్ఘ పోరాటాలలో ప్రయాణిస్తూ అనారోగ్యాలతో మరణించిన కామ్రేడ్స్ అందరిని స్మరిస్తూ వారు చూపిన బాటలో వాటి నిర్మాణాన్ని బలోపతం చేయడానికి అమరవీరుల త్యాగాలు ముందు తీసుకెళ్లడానికి ఎర్ర జెండాను అంకితమై పనిచేసిన అమరవీరుల ఆశయాల చాలా గొప్పవి పేద ప్రజలకు వైద్యం విద్య ఉచితంగా అందించే వరకు ఈ పాలకవర్గ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజలను సమీకరించి ఉద్యమాలు నిర్మించి పోరాటం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి మైదం శెట్టి రమేష్, కార్యవర్గ సభ్యులు కర్ర దానయ్య, కమిటీ సభ్యులు దేవనూరి లక్ష్మి, డివిజన్ నాయకులు ఎస్ కే గౌసియా బేగం, స్థానిక పార్టీ సభ్యులు, ఖైరునిషా బేగం, జేబునిస బేగం, ముఖేశ్వరి మనీషా, సంధ్య పాల్గొన్నారు ..

# నిల్వ నీరు ఉంచకండి...దోమల్ని పెంచకండి..

## డీఎంహెచ్ఓ డాక్టర్ నరేందర్ రాథోడ్

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- ఏప్రిల్ 25 :- ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ దోమలు వ్యాప్తి చెందకుండా తగు జాగ్రత్తలు పాటించాలని, తద్వరా వ్యాధుల నియంత్రణకు ఆస్కారం ఉంటుందని డీఎంహెచ్ఓ డాక్టర్ నరేందర్ రాథోడ్ అన్నారు. శుక్రవారం ప్రపంచ మలేరియ దినోత్సవాన్ని పురస్కరించుకోని డీఎంహెచ్ఓ కార్యాలయంలో వైద్య సిబ్బందికి అవగాహన కల్పించారు. పవర్ పాయింట్ ప్రొజెక్టర్ ద్వారా మలేరియ వ్యాధికి కారణమయ్యే అంశాలను తెలియజేశారు. అనంతరం కీటక జనిత వ్యాధుల నివారణ, అవగాహన కల్పించేల ముద్రించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియ అధికారి శ్రీదర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ డాక్టర్ నరేందర్ రాథోడ్ మాట్లాడుతూ... జిల్లాలో ఈ సంవత్సరం ఒక్క మలేరియ కేసు నమోదు కాలేదని, దీనికి వైద్య సిబ్బంది కృషి ఎంతో ఉందన్నారు. వర్షా కాలం సమీపిస్తున్న నేపథ్యంలో దోమల



వల్ల మలేరియ, ఫైలేరియ, డెంగ్యూ, చికెన్ గూన్య, మెదడు వాపు లాంటి వ్యాధులు వస్తాయన్న విషయాన్ని ప్రజలకు తెలియజేయలన్నారు. వీటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలన్నారు. దోమలను నివారించడానికి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు నీరు నిల్వ లేకుండా చూడాలన్నారు. వారంలో ఒక రోజు నిల్వ ఉన్న నీటిని పారబోయాలని సూచించారు.

# రూ.100 కోట్లతో వ్యవసాయ విద్యాలయం ఏర్పాటు.!

## - తోటపల్లిలో స్థలాన్ని పరిశీలించిన రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల విద్యా సంస్థల కార్యదర్శి అలుగు వర్షిని, జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 25 (తెలంగాణ పత్రిక): తోటపల్లిలో రూ.100 కోట్లతో వ్యవసాయ విద్యాలయాన్ని ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుందని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యా సంస్థల కార్యదర్శి అలుగు వర్షిని అన్నారు. శుక్రవారం సాంఘిక సంక్షేమ గురుకుల వ్యవసాయ కళాశాల ఏర్పాటు కోసం సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలం తోటపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల విద్యా సంస్థల కార్యదర్శి అలుగు వర్షిని, జిల్లా కలెక్టర్ ఎం మను చౌదరి, మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ స్థలాన్ని పరిశీలించారు. స్థానిక శాశనసభ్యుల చొరువతో అన్ని పరిపాలన అనుమతులు పూర్తయ్యాయని, పది రోజుల్లో జిల్లా కలెక్టర్ భూమిని అందజేస్తారని మరొక పది, పదిహేను రోజులలో ముందస్తుగా 47 కోట్ల రూపాయల వ్యయాన్ని వెచ్చించి కళాశాల భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తామని తెలిపారు. ఈ కళాశాలను అత్యాధునిక టెక్నాలజీతో ఏర్పాటు చేస్తామని, తెలంగాణా సాంఘిక సంక్షేమ గురుకుల సంస్థలలో చదివిన విద్యార్థులకు ఈ కళాశాలలో 75 శాతం రిజర్వేషన్ కల్పించడం



జరుగుతుందని తెలిపారు. మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ సాంఘిక సంక్షేమ గురుకుల వ్యవసాయ విద్యాలయాన్ని ఏర్పాటు చేసేందుకు సహకరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి, తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాసంస్థల కార్యదర్శి అలుగు వర్షినికి, జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరికి కృతజ్ఞతలు తెలిపారు.

## తుర్కయంజాల్ లో

# జై బాపు,జై భీమ్,జై సంవిదాన్ కార్యక్రమం




తుర్కయంజాల్ మున్సిపాలిటీ ఏప్రిల్ 25 (తెలంగాణ పత్రిక):-ఏఐసీసీ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,పిలుపు మేరకు ఇబ్రహీంపట్నం నియోజకవర్గ శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి ఆదేశాలనుసారం శుక్రవారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్ ఆధ్వర్యంలో జై భాపు,జై భీమ్,జై సంవిదాన్ కార్యక్రమం తుర్కయంజాల్ కూడలిలో నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తనయుడు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన దేశ రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. నేడు పేద,బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరటం లేదని,ప్రధానికి పేద ప్రజల కంటే బడాబాబులు ముఖ్యమన్నారు. రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదని,అంబేద్కర్, గాంధీ,పూలే లాంటి గొప్ప వాళ్ళ ఆలోచనలతో కూడిన ఒక పవిత్ర గ్రంథమన్నారు. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అనగదొక్కాలని చూస్తుందన్నారు. అమిత్ షా అంబేద్కర్ ను పార్లమెంట్ సాక్షిగా అవమానించారన్నారు. గ్రామ,మండల స్థాయిలో ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరారు. గాంధీ అంబెడ్కర్ ఆశయాలను సిద్ధాంతాలను దేశంలో అమలు చేయాల్సిన సమయం వచ్చిందన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య,టిపిసిసి ప్రచార కమిటీ సభ్యులు కొత్తకుర్మ శివకుమార్,రాష్ట్ర సేవాదళ్ వైస్ ప్రెసిడెంట్ మంకాల దాసు,గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భాస్కర చారి,తెలంగాణ స్టేట్ సెక్రెటరీ కొత్త కురుమ యశ్వంత్,తాజా మాజి కౌన్సిలర్లు కుంట గోపాల్ రెడ్డి,మర్రి మహేందర్ రెడ్డి,సామ భీమ్ రెడ్డి,కాకుమను సునీల్,లిక్కి వెంకట్ రెడ్డి శ్యామల,గుండా శ్రీశైలం,భాస్కరరావు,గుండ్ల అర్జున్,ఎరుకలి రవి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సాహిత్య జగత్తులో మొదలైన కొత్త చరిత!

# మహాకవుల పుణ్యభూమి సాహితీ యాత్ర!!

పాలకుర్తి ఏప్రిల్ 25(తెలంగాణ పత్రిక):తెలుగు సాహిత్య చరిత్రను తిరగరాస్తూ ఓ కొత్త ఒరవడి తెలంగాణలో మొదలైంది. ఇప్పటి వరకు చారిత్రక, అధ్యాత్మిక, ఆహ్లాదక, పర్యాటక పర్యటనలను మాత్రమే చూస్తున్నాం. కానీ, కొత్తగా సాహిత్య, సాంస్కృతిక పర్యాటకం కూడా మొదలైంది. కొద్ది నెలల క్రితం కరీంనగర్ జిల్లా కవులు, రచయితలు కలిసి సుసంపన్న సాహిత్య చరిత్ర కలిగిన పాలకుర్తిని సందర్శించారు. ఆ ఒరవడిని కొనసాగిస్తూ, పాలమూరు జిల్లా తెలుగు పండిత సమూహం ఆధ్వర్యంలో, తెలంగాణ తెలుగు పాఠ్యపుస్తక మండలి సభ్యుడు, కవి పండితుడు పల్లెర్ల రామమోహన రావు నాయకత్వంలో 23మంది ఉమ్మడి పాలమూరు జిల్లా కవి పండితులు, ఉపాధ్యాయులు కలిసి తెలుగు మహా కవుల కన్న పుణ్యభూమి పాలకుర్తి సాహితీ యాత్ర -2025ను రెండు రోజుల పాటు ఉమ్మడి వరంగల్ జిల్లాలో పర్యటించి దిగ్విజయంగా ముగించారు. పాలమూరు జిల్లాకు చెందిన 23 మంది తెలుగు పండితులు, కవులు, రచయితలు, రచయిత్రులు కలిసి ఒక ప్రత్యేక బస్సును ఏర్పాటు చేసుకుని తెలంగాణలో మహాకవుల పుణ్యభూమి సాహితీ యాత్రను నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా గురు, శుక్రవారాలు ఆ బృందం ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పలు చారిత్రక, అధ్యాత్మిక, సాహిత్య కవులు పుట్టిన ప్రాంతాలను సందర్శించింది. అలాగే ఆయా ప్రాంతాల ప్రాముఖ్యాలను, ప్రాధాన్యతలను అధ్యయనం చేసింది. తెలుగు మహాకవుల పుణ్యభూమి యాత్రకు జనగామ వద్ద జనగామ రచయిత సంఘం (జరసం), పాలకుర్తిలో సోమనాథ కళాపీఠం అధ్యక్షుడు డా. రాపోలు సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు, అడుగు చీఫ్ ఎడిటర్ డా. మార్గం లక్ష్మీ నారాయణలు, బమ్మెరలో పోతన సాహిత్య కళావేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు మాన్యపు భుజేందర్, దేవసాని ఉపేందర్, రామాచారిలు ఘనంగా స్వాగతం పలికారు. ఆయా చోట్ల ఆయా కవులు, రచయితలు యాత్రకు స్వాగతం పలికి ఆయా ప్రాంతాలను వెంట ఉండి మరీ చూపించారు. ఈ సందర్భంగా తెలుగు పండితులు పల్లెర్ల రామ మోహన్ రావు మాట్లాడుతూ, యాత్ర ఉమ్మడి వరంగల్ జిల్లాతో ప్రారంభించామని, మహాకవుల పుణ్యభూమి సాహితీ యాత్ర హన్మకొండలోని కాళోజీ, మడికొండలోని వానమామలై వరదాచార్యులు, ధర్మసాగర్ మండలం దేవునూరు లోని బిరుదరాజు రామరాజు, చిన్నగూడూరులోని దాశరథి సోదరుల జన్మస్థలాలను సందర్శించి పుష్పాంజలి ఘటించింది. అలాగే హన్మకొండలోని చారిత్రాత్మక రాజరాజనరేంద్ర గ్రంథాలయం, రాయప్రోలు సుబ్బారావు ప్రిన్సిపాల్ గా పని చేసిన హన్మకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ లను సందర్శించి, వారి చరిత్రను తెలుసుకుని, వారి రచనలను చదివి వినిపించారు. ప్రత్యేకంగా చిన్నగూడూరులో దాశరథి సోదరుల పద్యాలు, పాటలు పాడుతూ ఊరేగింపు నిర్వహించారు. ఆయా చోట్ల ఆయా కవులు నడయాడిన ప్రాంతాలను సందర్శించారు. వారి శిష్యప్రశిష్యులను కలిసి చర్చించి, వారి కవితాగానం చేశారు. తెలంగాణ ఆదికవి పాల్కురికి సోమనాథుడు, బమ్మెర పోతన ల జన్మ స్థలాలకు వెళ్ళారు. పాలకుర్తిలో శ్రీ సోమేశ్వర లక్ష్మీనర్సింహ స్వామి దేవాలయాన్ని సందర్శించారు. సోమనాథుడి స్మారక కేంద్రం, శివైక్యం చెందిన ప్రాంతంలో సమావేశం నిర్వహించారు. సోమనాథుడి రచనలను స్మరించుకుంటూ, పద్యాలను పఠించారు. బమ్మెరలో పోతన దున్నిన పొలాలు, బావి, పోతన తల్లి లక్కమాంబ పేరుమీద ఏర్పడిన లక్క సముద్రం చెరువును, సమాధిని సందర్శించారు. పోతన పూజలు చేసిన శివాలయం, ఆరాధించిన రామాలయాలను సందర్శించారు. అక్కడే కొద్దిసేపు పోతన పద్యాలను చదివారు. అనంతరం గూడూరుకు చేరి, అక్కడే ఉన్న 900 ఏండ్ల కింది శాసనాన్ని సందర్శించారు. ఆతర్వాత పాలకుర్తి సమీపంలోని వాల్మీకి మహర్షి నడయాడిన నేల వాల్మీకి పురం (వల్మిడి) ని సందర్శించారు. అక్కడ శ్రీసీతారాముల గుడిని దర్శించారు. అనంతరం అక్కడి చారిత్రక ప్రాశస్త్యాన్ని తెలుసుకున్నారు. ఆయా చోట్ల వేర్వేరుగా ఆయా కవి పండితులు మాట్లాడుతూ, మన మహాకవులు పుట్టిన పుణ్యభూమిని సందర్శించడం, వారిని స్మరించుకోవడం, వారి సాహిత్య విశిష్టతలను తెలుసుకున్నవారిగా వాటిని చదివి పరస్పరం తెలుసుకోవడం, ఆయా ప్రాంతాల వారికి వారిని, వారి చరిత్రను, వారి సాహిత్యాన్ని పరిచయడం చేయడం లక్ష్యంగా ఈ యాత్ర



చేపట్టినట్లు ఈ యాత్రకు నాయకత్వం వహించిన పల్లెర్ల రామమోహన రావు, సమన్వయం చేసిన డా. శంకరమంచి శ్యామ్ ప్రసాద్ లు తెలిపారు. వాల్మీకీ, పాల్కురికి సోమనాథుడు, బమ్మెర పోతన, వానమామలై వరదా చారి, బిరుదరాజు రామరాజు, కాళోజీ, దాశరథి సోదరులు, ఇనుగుర్తి ఒద్దిరాజు సోదరులు లాంటి కవి పండితులు చేసిన సాహిత్య సేవ మరువలేనిదన్నారు. ఎవరికి వారే మహామహులన్నారు. కాగా ఈ సందర్భంగా సోమనాథ కళాపీఠం పాలమూరు కవులను ఘనంగా సత్కరించింది. ఈ కార్యక్రమంలో కట్టా గిరిజారమణ శర్మ, కట్టా అనిత, సిద్ధాంతి రాజశేఖర శర్మ, తిరుపతమ్మ, నారజ, ఉమాదేవి, డా. మాడా పుష్పలత, కమలేకర్ శ్యాం ప్రసాద్ రావు, శ్వేత, నరేశ్, అనితా కుమారి, సువర్ణ, కె.సుజాత, తిరుపతయ్య, శ్రీదేవి, శ్రీలత, బలరాం గౌడ్, పుట్టి గిరిధర్, సభాపతి చంద్రమౌళి, పుష్పలత, దేవగిరి రామన్న శివాచార్య, సునిల్ శివాచార్య, ఇమ్మడి దామోదర్, మెరుగు మధు, కేవీజీకే క్రిష్ణమాచార్య, చిక్కమఠం వీర సోమమ్మ, గూడూరు లెనిన్, సాయి సందీప్ తేజ మార్గం, రమేశ్ రాజా తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ మలేరియా దినోత్సవం



సుల్తానాబాద్, ఏప్రిల్25, (తెలంగాణ పత్రిక) – ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున ప్రపంచ మలేరియా నిర్మూలన దినోత్సవం సందర్భంగా, సుల్తానాబాద్ అశోక్ నగర్ (సబ్ సెంటర్) జవహర్ నగర్ లో , డ్రై డే తో పాటు మలేరియా నిర్మూలనపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, ఇంటి పరిసరాల్లో నీరు నిలువ లేకుండా చూసుకోవాలని, దోమలు వృద్ధిని అరికట్టాలని, తద్వారా కీటక వ్యాధులు నివారించడం సాధ్యమవుతుంది డాక్టర్ దివ్య చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ, దోమల అంతం – మన పంతం దోమతెరలువాడండి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రతి శుక్రవారం డ్రైడేను పాటించాలని, నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని, నీటి విలువలపై మూతలు పెట్టుకోవాలని, మలేరియా వ్యాధి అంతం అది మనతోనే సాధ్యమని మలేరియా వ్యాధి నియంత్రణలో ప్రజలు భాగస్వాములు అయినప్పుడే మలేరియా వ్యాధి అరికట్టవచ్చని వైద్య ఆరోగ్యశాఖ సంయుక్తంగా పనిచేసే మలేరియా వ్యాధి వ్యాప్తి నియంత్రించవచ్చునని తెలిపారు. వైద్య సిబ్బంది డాక్టర్ దివ్య, ఆశాలు స్వరూప, సుజాత, సుగుణ, ఆశా కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమం



తుర్కపల్లి, ఏప్రిల్ 25 (తెలంగాణ పత్రిక)తుర్కపల్లి మండలం బద్దు తండ లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్యాంగం పట్ల ప్రజలలో అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి ,జిల్లా ఓబీసీ కోఆర్డినేటర్ దేవరుప్పల ఐలయ్య, నాయకులు ఎలగల వెంకటేష్, మహేందర్ రెడ్డి, వల్లపు రమేష్ ,పట్టు నాయక్ ,వెంకటేష్, శ్రీను నాయక్, పిడుగు రమేష్,గోనే మధు , పాల్గొన్నారు

## భక్తి శ్రద్ధలతో బొడ్రాయి ప్రధమ మహొత్సవం



డోర్నకల్ ఏప్రిల్ 25(తెలంగాణ పత్రిక): మరిపెడ మండలం ఆనేపురం గ్రామంలో శుక్రవారం గ్రామ రక్షణకు గ్రామ అష్టైశ్వర్యాలు సిద్ధికి బొడ్రాయి గౌరీ శీతల మాత దేవతలకు ప్రత్యేక పూజలు ఘనంగా వైభవంగా నిర్వహించారు. గ్రామపంచాయతీ లో గల ప్రధాన బొడ్రాయి వద్ద పేద పండితులు అర్చక బృందం ఆధ్వర్యంలో వేద మంత్రాలు చరణాల మధ్య బొడ్రాయి పండుగ మొదటి వార్షిక పూజలను గ్రామస్తులందరూ పూజలు చేస్తూ ప్రారంభించారు. బొడ్రాయి వద్ద ప్రత్యేకంగా పంచమృత అభిషేకాలు కుంకుమార్చన విశేష పూజలు వేదబ్రహ్మణులు నిర్వహించారు గణపతి మృత్యుంజయ గౌరీ మాత శీతల వహించారు గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొని అభిషేకాలు నిర్వహించారు అమ్మవార్లకు ప్రత్యేక వేదన అభ్యర్థులను సమర్పించారు బొడ్రాయి మహొత్సవం సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొన్నది అనంతరం జీవిత ప్రసాదాలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా భక్తులు బొడ్రాయికి నీళ్లు పోసి పూజ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉపసర్పంచ్ వేపచెదుల శ్రీనివాస్,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లి కంటి యాకయ్య, పులిగుజ్జ నవీన్,రవి ,వీరన్న, నారాయణ ,ఎల్లయ్య, శ్రీశైలం ,వెంకటనారాయణ, అర్జున్ , తదితరులు మహిళలు భక్తిశ్రద్ధలతో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లి ఉత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే

దుబ్బాక ప్రతినిధి, ఏప్రిల్25(తెలంగాణ పత్రిక):దుబ్బాక నియోజకవర్గం తోగుట మండలం గుడికందుల గ్రామంలో జరుగుతున్న పెద్దమ్మతల్లి ఉత్సవాలలో శుక్రవారం దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నియోజకవర్గ ప్రజలందరినీ సల్లంగ చూడాలని ఆయన ఆ తల్లినీ వేడుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏ గ్రామంలో చూసిన గ్రామ దేవతల పండుగలతో కళకళలాడుతుందన్నారు. ప్రజలు అందరూ ఆయురారోగ్యలతో, సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నారు. అనంతరం ముదిరాజు సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఛైర్మెన్ హరికృష్ణరెడ్డి, మాజి సర్పంచ్ మల్లయ్య, రమేష్ గౌడ్, మాజి రైతుబందు మండల అధ్యక్షుడు కనకయ్య, ఎల్లం, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.



# ఉగ్రవాదంపై సిపిఐ ఉవ్వెత్తున నిరసన

### - దేశ పౌరులపై హత్యాకాండ పిరికిపంద చర్య - ఉగ్రవాదాన్ని అంతం చేసే చర్యలు చేపట్టాలి- టెర్రరిస్టు దాడికి కేంద్రమే బాధ్యత వహించాలి- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా- సిపిఐ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ, మానవహారం

కొత్తగూడెం టౌన్ ఏప్రిల్ 25 ( తెలంగాణ పత్రిక) జమ్మూ-కాశ్మీర్ పెహల్గామ్ పర్యాటక ప్రాంతంలో జరిగిన ఉగ్రదాడిని నిరసిస్తూ సిపిఐ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం పెద్ద ఎత్తున నిరసన చేపట్టారు. సిపిఐ జిల్లా కార్యాలయం 'శేషగిరిభవన్' నుంచి బస్టాండు సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించిన అనంతరం బస్టాండ్ సెంటర్ అమరవీరుల స్థూపం వద్ద ఉగ్రదాడిని కండిస్తూ మానవహారం నిర్మించి నినాదాలు చేశారు, మృతులకు శ్రద్ధాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా మాట్లాడుతూ ఉగ్రవాదులు దేశపౌరులపై జరిగిపిన జరిపిన దాడి, హత్యాకాండ పిరికిపంద చర్యని, ఈ చర్యను భారత పౌరసమాజం సహించబోదన్నారు. ఉగ్రవాదానికి మతం ఉండదని, పహల్గమ్లో హిందూ, ముస్లిం అనే తేడా లేకుండా చంపేశారని, అత్యంత ఘోరమైన మరణహోమాన్ని కూడా రాజకీయ లబ్ది కోసం వాడుకోవాలని చూసే దుర్మార్గుల పన్నాగాలను ప్రతి ఒక్కరు ఖండించాలన్నారు. వారం రోజుల క్రితమే పాకిస్థాన్ సైన్యాధికారు, ఉగ్రవాద కమాండర్ రెచ్చగొట్టే ప్రసంగాలు చేస్తున్నప్పటికీ వాటిని పసిగట్టడంలో కేంద్ర బలగాలు, ప్రభుత్వం ఎందుకు ఫైఫల్యం చెందారో దేశ ప్రజలకు బిజెపి ప్రభుత్వం సమాధానం చెప్పాలని, ఇంటిలిజెన్స్ సంస్థ దాడుల విషయాన్ని ముందే కేంద్రానికి , ఈ




దాడికి కేంద్రంలోని మోడీ ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. కేంద్రప్రభుత్వం ఇప్పటికైనా కళ్ళు తెరిచి ఉగ్రవాదాన్ని అంతం చేసేందుకు కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, కె సారయ్య, జిల్లా సమితి సభ్యులు దమ్మాలపాటి శేషయ్య, కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, మునిగడప వెంకటేశ్వర్లు ఎస్ కె ఫహీమ్, పొలమూరి శ్రీనివాస్, పట్టణ పార్టీ, ప్రజా సంఘాల నాయకులు ధర్మరాజు, యూసుఫ్, బోయిన విజయ్ కుమార్, గౌనె మని, మాతంగి లింగయ్య, నూనావత్ గోవిందు, ఖయూమ్, జాకబ్, గుత్తుల శ్రీనివాస్, దాట్ల శ్రావణ్, రాంజీ, గౌనె సురేష్ పాల్గొన్నారు.

## ఆదివాసులపై హత్య కాండాలను తక్షణమే నిలిపివేయాలి అఖిలభారత ఆల్ ఇండియా రైతు కూలీ సంఘం డిమాండ్

ఉమ్మడి వరంగల్ జిల్లా ఏప్రిల్ 25 (తెలంగాణపత్రిక) దేశంలో ముఖ్యంగా మధ్య భారతంలో ఆదివాసులపై కేంద్ర ప్రభుత్వం దాడులు హత్యాకాండలను తక్షణమే ఆపాలని, అడవులను అటవీ ఖనిజ సంపదలను బడా కార్పోరేట్ల కట్టపెట్టడాన్ని ఉపసంహరించుకోవాలని, ఆదివాసీలపై జరుగుతున్న అత్యాకాండలపైన సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జిచే విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని,1/70 పేసా, అటవీ హక్కుల చట్టం 2006 అమలుకు పోరాడాలని, ఆదివాసుల భూమి హక్కును, జీవించే హక్కును ప్రశ్నించే హక్కును, పోరాడే హక్కును కాలరాడాన్ని ప్రతిగాటించాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత రైతు కూలీ సంఘం, ఆలిండియా కేత్ మద్దూర్ కిసాన్ సభ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం లోని ఉర్దూగర్ ఫంక్షన్ హాల్ లో కామ్రేడ్ బొర్ర ఆనంద్ కామ్రేడ్ బానోతు వూక్లా,సురేందర్,బల్లా వెంకటేశ్వర్లు,పున్నం చందు, అధ్యక్షతన జరుగుతున్న జిల్లా సదస్సు హాజరైన ఆదివాసి కార్యకర్తలు వక్తలు, ప్రధాన వక్త అయిన ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు ప్రసంగించారు. , ,కామ్రేడ్ ప్రసాద్ అన్న ఏఐకేఎంకేఎస్ నాయకులు, ఇరు రైతు కూలీ సంఘాల నాయకులు, కేమిడి ముప్పలయ్య తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, భాస్కర్ ఏఐకేఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎస్ కే నవీన్ పాషా సిపిఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ మచ్చ వెంకటేశ్వర్లు సిపిఎం జిల్లా కార్యదర్శి వాసం రామకృష్ణ ఆదివాసి జేఏసీ రాష్ట్ర కన్వీనర్, మేరెల్లి వసంత ఎక్స్ జెడ్పిటిసి లక్ష్మీదేవి పల్లి, ఎట్టి ప్రశాంత్ ప్రజా ఫ్రంటూ ఉమ్మడి ఖమ్మం జిల్లా కార్యదర్శి, భానుతు రాం సింగ్ ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు, కామ్రేడ్ కే విశ్వనాథ్ సిపిఐ ఎం ఎల్ ఎండి రాష్ట్ర నాయకులు కామ్రేడ్ ఈర్ల పైడి



తెలంగాణ రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకులు కామ్రేడ్ నున్న కృష్ణ ఏఐఎఫ్టీ యు న్యూ రాష్ట్ర నాయకులు మద్దెల రామనాథం టీజేఎస్ రాష్ట్ర నాయకులు, తదితరులు పాల్గొన్నారు.దేశంలో ముఖ్యంగా మధ్య భారతంలో ఆదివాసులపై కేంద్ర ప్రభుత్వం దాడులు హత్యాకాండలను తక్షణమే ఆపాలని, అడవులను అటవీ ఖనిజ సంపదలను బడా కార్పోరేట్ల కట్టపెట్టడాన్ని ఉపసంహరించుకోవాలని, ఆదివాసీలపై జరుగుతున్న అత్యాకాండలపైన సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జిచే విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని,1/70 పేసా, అటవీ హక్కుల చట్టం 2006 అమలుకు పోరాడాలని, ఆదివాసుల భూమి హక్కును, జీవించే హక్కును ప్రశ్నించే హక్కును, పోరాడే హక్కును కాలరాడాన్ని ప్రతిగాటించాలని డిమాండ్ చేస్తూ గుమ్మడి నరసయ్య మాట్లాడినారు.

## మిషన్ భగీరథ పైప్ లైన్ పనులు వేగవంతం చేయాలి:కామారెడ్డి జిల్లా కలెక్టర్

కామారెడ్డి , ఏప్రిల్ 25,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) మిషన్ భగీరథ పైప్ లైన్ పను లు వేగవంతంగా నిర్వహించాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. మిషన్ భగీరథ, మున్సిపల్ అధికారులతో శుక్రవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అర్గుల్ నుండి కామారెడ్డి కి సరఫరా చేసే మిషన్ భగీరథ 14 కిలోమీటర్ల పైప్ లైన్ పనులు వేగంగా పూర్తిచేయాలని అన్నారు. కామారెడ్డి మున్సిపల్ ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలకు నీటి సరఫరా చేస్తున్న వివరాలు ఎరోజుకు ఆరోజు సమర్పించాలని మున్సిపల్ అధికారులకు ఆదేశించారు. రోజువారీ కామారెడ్డి కి వస్తున్న నీరు వార్డుల వారీగా సరఫరా చేస్తున్న వివరాలు ప్రతీరోజు సమర్పించాలని అన్నారు. పట్టణ ప్రాంతంలో రీచార్జ్ స్ట్రక్చర్స్ నిర్మాణాలు చేపట్టాలని, ఇంకుడు గుంతలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, వచ్చే వర్షాకాలం నాటికి రేచర్జీ స్ట్రక్చర్స్ నిర్మించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక



సంస్థల అదనపు కలెక్టర్ చందర్, మిషన్ భగీరథ ఎస్ఈ రాజేంద్ర కుమార్, ఈఈ నరేష్, మున్సిపల్ కమీషనర్ రాజేందర్ రెడ్డి, ఏఈఈ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం



తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ-ఏప్రిల్ 25 :- ఇచ్చోడ మండలంలోని గాంధీ నగర్, జున్ని గ్రామంలో గల పాడి పశువులు అలాగే ఎడ్లలో టీకాలు వేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది చంద్రశేఖర్,దేవరావు తో పాటు రైతులు పాల్గొన్నారు..

## మే డే పోస్టర్ నీ ఆవిష్కరించిన ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు




వేములవాడ,ఏప్రిల్,25, తెలంగాణ పత్రిక. వేములవాడ పట్టణంలో ,లేబర్ అడ్డా వద్ద మే డే పోస్టర్ నీ ఆవిష్కరించిన ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు.మాట్లాడుతూ 139 వ మే డే సందర్భంగా కార్మికులకు 8 గంటల పని విధానం,8 గంటల వినోదం,8 గంటల విశ్రాంతి నినాదంతో ఆనాడు చికాగో నగరం ,హే మార్కెట్లో సమ్మె కార్మికులను మే 1,1886 లో పెట్టుబడి దారుల కాల్పుల్లో మరణించిన వారి రక్తంలో తడిపి ఎగరేసిన జెండా ఎర్ర జెండా అని నేటికి 8 గంటల పని విదానం అమలు కాక పోవడం లేబర్ డిపార్ట్మెంట్ వైఫల్యం అని ,ప్రతినెలా కార్మికులతో లేబర్ ఆఫీసర్లు నెలలో ఒక రోజు సమావేశాలు ఉండాలని కార్మిక నాయకులు అన్నారు.ఈ సమావేశంలో ఏఐటీయూసీ మరియు భవన నిర్మాణ కార్మిక సంగం జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి.రాములు,సిరి.లక్ష్మన్, రాజన్న, తోట.వెంకటేశం, సంధ్య,రాజవ్వ, లక్ష్మి,పొసవ్వ తదితరులు పాల్గొన్నారు.

## గతంలో బేస్మెంట్ పిల్లర్స్ కట్టినవారు హార్వులు కారు

### జిల్లా పరిషత్ సీఈవో రామ్ రెడ్డి

నర్సంపేట ఏప్రిల్ 25 (తెలంగాణ పత్రిక) దుగ్గొండి మండలం లో ఇందిరమ్మ ఇళ్ల సర్వే ను పరిశీలించిన జిల్లా పరిషత్ సీఈఓ రామ్ రెడ్డి చంద్రయ్య పల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే తీరును పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా సీఈవో రామ్ రెడ్డి మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయబడతాయని 60 గజాలకు తక్కువ స్థలం ఉండకూడదని గతంలో బేస్మెంట్ కట్టిన వారు పిల్లర్స్ తీసినవారు అర్హులు కారని ఇప్పుడు అందరు కూడా నూతనంగా ముగ్గు పోసి స్టార్ట్ చేయాలని వారే అర్హుల జాబితాలో ఉంటారని స్పష్టం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి లెక్కల అరుంధతి పంచాయతీ కార్యదర్శి రాజేంద్రప్రసాద్ చంద్రయ్యపల్లి పంచాయతీ కార్యదర్శి రాజేష్ తదితరులు పాల్గొన్నారు



## ఆత్మకూరులో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక సర్వే



ఆత్మకూర్ వనపర్తి జిల్లా తెలంగాణ పత్రిక ఏప్రిల్ 25 ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డు ఖానాపూర్ లో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక సర్వే శుక్రవారం నిర్వహించారు ఇదివరకు నిర్వహించిన సర్వే గైడ్ లెన్స్ ప్రకారం ఇందిరమ్మ ఇల్లు ఎంపిక చేయనున్నట్లు ఆత్మకూర్ మున్సిపల్ కమిషనర్ శశిధర్ ఒక ప్రకటనలో తెలిపారు వారితోపాటు ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది రమాదేవి వార్డు ప్రజలు పాల్గొన్నారు

## ఇస్మాల్ ఖాన్ పేటలో ముస్లింల నిరసన

సంగారెడ్డి (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి. కాశ్మీర్ పహాల్గం లో ఉగ్రవాదులు టూరిస్టులపై జరిపిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ సంగారెడ్డి మండలం ఇస్మాయిల్ ఖాన్ పేట గ్రామంలో జమీయ మసీద్ వద్ద ముస్లిం యువకులు, పెద్ద ఎత్తున పెద్దలు కలిసి శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. పర్యాటకులపై కాల్పులు జరిపిన టెర్రరిస్టులను కాల్చి చంపాలని గ్రామ ముస్లింలు డిమాండ్ చేశారు. అలాగే మరణ హోమం లో చనిపోయిన వారికి ఆత్మకు శాంతి చేకూరాలని అల్లాని ప్రార్థించారు. రెండు నిమిషాల పాటు మౌనం పాటించడం జరిగినది. ముస్లిం సోదరులు కానీ ఎవరు గానీ ఊరుకునేది లేదని ఇస్మాయిల్ ఖాన్ పెట్ దర్గా వద్ద చేసినటువంటి కాశ్మీర్ ఉగ్రవాదులకు టూరిస్టులపై జరిపిన దాడిని ఖండిస్తూ మజీద్ మత పెద్దలు అందరు కలిసి ప్రతిజ్ఞ చేశారు.

## ఇస్మాల్ ఖాన్ పేటలో ముస్లింల నిరసన.



సంగారెడ్డి (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధికాశ్మీర్ పహాల్గం లో ఉగ్రవాదులు టూరిస్టులపై జరిపిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ సంగారెడ్డి మండలం ఇస్మాయిల్ ఖాన్ పేట గ్రామంలో జమీయ మసీద్ వద్ద ముస్లిం యువకులు, పెద్ద ఎత్తున పెద్దలు కలిసి శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. పర్యాటకులపై కాల్పులు జరిపిన టెర్రరిస్టులను కాల్చి చంపాలని గ్రామ ముస్లింలు డిమాండ్ చేశారు. అలాగే మరణ హోమం లో చనిపోయిన వారికి ఆత్మకు శాంతి చేకూరాలని అల్లాని ప్రార్థించారు. రెండు నిమిషాల పాటు మౌనం పాటించడం జరిగినది. ముస్లిం సోదరులు కానీ ఎవరు గానీ ఊరుకునేది లేదని ఇస్మాయిల్ ఖాన్ పెట్ దర్గా వద్ద చేసినటువంటి కాశ్మీర్ ఉగ్రవాదులకు టూరిస్టులపై జరిపిన దాడిని ఖండిస్తూ మజీద్ మత పెద్దలు అందరు కలిసి ప్రతిజ్ఞ చేశారు.

## ఉగ్ర దాడిని ఖండిస్తూ ముస్లింల నిరసన



సత్తుపల్లి, ఏప్రిల్ 25 (తెలంగాణ పత్రిక)పెహల్గాం ఉగ్రదాడికి నిరసనగా జామే మసీదు కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ముస్లింలు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మసీదు అధ్యక్ష,కార్యదర్శులు నాయబ్ రసూల్, ఎండీ కమల్ పాషా లు మాట్లాడుతూ ఉగ్రవాదం అనేది మతానికి సంబందించినది కాదని, మనస్తత్వానికి సంబంధించినది అన్నారు. పర్యాటకుల పై అత్యంత దారుణంగా కాల్పులు జరిపి హత మార్చడం దారుణం అంటూ ఖండించారు. ప్రతి ప్రాణం విలువైనదని, ఇటువంటి సమయంలో ప్రతి ఒక్కరూ శాంతి కోసం కంఠం కలపాలన్నారు. ఈ కార్యక్రమంలో మసీద్ కమిటీ సభ్యులు ఎండి ఫయాజ్ అలీ, సయ్యద్ సలీం, ఎండి రియాజుద్దీన్, ఎస్కే అయూబ్ పాష, ఎస్కే మౌలాన, ఎండీ షేరాజ్, షౌకత్, ఎండి నసీమ్, సయ్యద్ ఖలీల్, అబ్దుల్ ఖాదర్, ఫయాజ్, ముబారక్, ఇబ్రాహీం తదితరులు పాల్గొన్నారు.

## సమ్మర్ వన్డే క్రికెట్ పోటీలు

వనపర్తి జిల్లా పెబ్బేరు24 ఏప్రిల్( తెలంగాణ పత్రిక)పెబ్బేరు మండల కేంద్రంలో సమ్మర్ అకేషన్ ఒన్ డే క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్న శంకర్ క్రికెట్ అకాడమీ ఈ కార్యక్రమంలోభరత్ కుమార్ రెడ్డి కృష్ణ కుమార్ రెడ్డి కొంతం దయాకర్ రెడ్డి అన్న క్లాసర్ రామచంద్రయ్య అప్సర్ భాస్కరాచారి గోనెల సహదేవుడు తోకల సత్యనారాయణ జీన్స్ సార్ కాంగ్రెస్ యువ నాయకుడు శివ టీచర్ దుర్గాప్రసాద్ ఎండి ఇర్ఫాన్ ఎండి షాకీర్ మధు కానిస్టేబుల్ కాంగ్రెస్ యువ నాయకుడు రాజేష్ పాల్గొన్నారు.



# ఉగ్రవాదాన్ని తుదముట్టించాలి

**- కొత్తగూడెం పౌర సమాజం ఆధ్వర్యంలో నిరసన దీక్ష - పాకిస్తాన్ ఉగ్రవాదులకు వ్యతిరేకంగా మిన్నంటిన నిరసనలు- మేం తలచుకుంటే పాకిస్తాన్ రూపురేఖలు కూడ మిగలవు - ఉగ్రవాదులకు కాంగ్రెస్ నేతల వార్నింగ్**

కొత్తగూడెం టౌన్ ఏప్రిల్ 25( తెలంగాణ పత్రిక) ఉగ్రవాదాన్ని తుదముట్టించాలనేది భారత్ విధానమని, ఉగ్రవాదులను ఎదుర్కొనే విషయంలో దేశ ప్రజలంతా ఐక్యంగా ఉన్నారని కాంగ్రెస్ పార్టీ నేతలు అన్నారు. భద్రాద్రి జిల్లా కేంద్రం కొత్తగూడెం రైల్వే స్టేషన్ సెంటర్ లో కాశ్మీర్‌లో పాక్ ప్రేరేపిత మత ఛాందస ఉగ్రవాదుల దాడిలో అశువులు బాసిన అమాయక పర్యాటకులకు కొత్తగూడెం పౌర సమాజం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నిరసన దీక్ష కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించి, పాకిస్తాన్ ఉగ్రవాదులకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. పహిల్గమ్ ఘటనలో ఉగ్రవాదుల చేతిలో మృతి చెందిన కుటుంబాలకు శ్రద్ధాంజలి ఘటిస్తూ వారి కుటుంబాలకు సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దేవి ప్రసన్న, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ళ మురళి, జెవిఎస్ చౌదరి యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్, టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు మాట్లాడుతూ ఈ దారుణానికి పాల్పడిన వారిని, కుట్ర పన్నిన వారిని బయటకు లాగి తగిన గుణపాఠం చెప్పాలని పహల్గాం ఉగ్రదాడి ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉగ్రవాదులు, వారి వెనుక ఉన్న శక్తులను విడిచిపెట్టకూడదని, ఇలాంటి పిరికిపంద చర్యలకు పాల్పడే వారికి త్వరలో గట్టి సమాధానమిచ్చి ఉగ్రవాదాన్ని తుదముట్టించాలన్నారు. ఉగ్రవాదులను ఎదుర్కొనే విషయంలో దేశ ప్రజలంతా ఐక్యంగా ఉన్నారని, భారత్ అతి



పురాతన దేశమని, ఉగ్రవాదానికి భయపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. దేశ ప్రజలు ఈ సమయంలో ఉగ్రబాధిత కుటుంబాలకు సంఘీభావంగా అండగా నిలబడాల్సిన అవసరం ఉందన్నారు. అత్యంత పాషవికంగా మతం ఏంటో అడిగి మరీ భారత ప్రజలను కాల్చి చంపడం హేయమైన చర్య అని అభివర్ణించారు. ముఖ్యంగా ఉగ్రవాదులు పర్యాటకుల వస్త్రాలు విప్పి వారు ఏ మతం వారు గుర్తించి మరి వేటాడి చంపారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రైల్వే బోర్డు సభ్యులు వై శ్రీనివాస్ రెడ్డి, సుజాతనగర్ మండల అధ్యక్షులు చింతలపుడి శేఖర్, కెకె శ్రీనివాస్, పోస్టాఫీస్ వాసు, బాల పాసి, పూనెం శ్రీనివాస్, మైనారిటీ నాయకులు గౌస్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## ఫామ్ పాండ్స్ ద్వారా భూగర్భ జలాల అభివృద్ధితో పాటు రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు.

### -జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ఏప్రిల్ 25 (తెలంగాణ పత్రిక) కొత్తగూడెం : వ్యవసాయ భూముల్లో ఫామ్ పాండ్స్ నిర్మాణాల ద్వారా భూగర్భ జలాల అభివృద్ధితోపాటు రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు అని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. శుక్రవారం చంద్రుగొండ పర్యటనలో భాగంగా స్థానికంగా ఉపాధి హామీ పథకం లో రైతు చేపల మడుగు తిరుపతి వ్యవసాయ క్షేత్రంలో 20/20 విస్తీర్ణంలో సుమారు రెండు లక్షల 25 వేల రూపాయల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న ఫామ్ పాండ్ నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రైతు తన వ్యవసాయ క్షేత్రంలో ఈ ఫామ్ పాండ్ నిర్మాణాలు కచ్చితంగా చేపట్టాలని దీని ద్వారా భూగర్భ జలాలు అభివృద్ధి చెందుతాయి అన్నారు. ఈ ఫామ్ పాండ్ లద్వారా చేపల పెంపకం చేపట్టి రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు అన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా రైతులకు కల్పిస్తున్న ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం పరుచుకోవాలని కలెక్టర్ సూచించారు. రైతులు ఒక్క పంట పైనే ఆధారపడకుండా అంతర పంటగా చేపల పెంపకం, మునగ, అజోల్ల వంటివి సాగు చేయడం ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు అని అన్నారు. అనంతరం కలెక్టర్ చేపలమడుగు నాగేంద్ర బాబు అనే రైతు ఉపాధి హామీ పథకం ద్వారా ఒక ఎకరంలో సాగు చేస్తున్న మునగ సాగును పరిశీలించి మునగ సాగు చేయడానికి ముందుకు వచ్చినందుకు రైతుని అభినందించారు . ఈ సందర్భంగా కలెక్టర్ రైతుకు మునగ సాగు లో తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు పద్ధతులు గురించి వివరించారు. ఉపాధి హామీ పథకం ద్వారా ఎకరం పొలంలో 1000 మొక్కలను నాటినట్లు ఆయన తెలిపారు. మునగ



మొక్కలు నిటారుగా పెరగడం ద్వారా గాలి దుమ్ము వంటి సమయాల్లో మొక్కలు విరిగిపోయే అవకాశం ఉందని కాబట్టి చిన్న ముక్కలుగా ఉన్నప్పుడే తలవిరుపు చేపట్టాలని రైతుకు సూచించారు. మునగ సాగు వలన వచ్చే లాభాలను గురించి వివరించారు. మునగాకు పౌడర్ ద్వారా లాభాలు ఆర్జించవచ్చని రైతులకు తెలిపారు. మునగ సాగు చాలా లాభసాటి మరియు పర్యావరణ అనుకూలమైన పంట అని అన్నారు. మునగ ఆకులు, కాయలు, విత్తనాలు, పూలు మరియు వేర్లు అన్నింటిలోనూ పోషకాలు సమృద్ధిగా ఉంటాయన్నారు. ఇది చిన్న, సన్నకారు రైతులందరికీ ఒక మంచి ఆదాయ మార్గం, ఎందుకంటే దీనికి తక్కువ నీరు మరియు కూలీల అవసరం ఉంటుందని,అంతేకాకుండా, ఎరువులు, పురుగు మందులు కూడా ఎక్కువగా వాడాల్సిన అవసరం ఉండదు. తక్కువ విస్తీర్ణంలో సాగు చేసుకుంటారు కాబట్టి , కాయలను సులభంగా, తకువ కాలంలోనే స్థానిక మార్కెట్లకు తరలించవచ్చు అని కలెక్టర్ తెలిపారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట చంద్రుగొండ తాసిల్దార్ సంధ్యారాణి, ఎంపీడీవో అశోక్ మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు చేయాలని తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా

తల్లాడ, ఏప్రిల్ 25 (తెలంగాణ పత్రిక):తల్లాడ మండలంలో మల్సూర్ తండా రైతులు గత నెల రోజుల నుండి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఆరబోసిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రం నిర్వాహకులు సరైన సమాధానం చెప్పకుండా తాత్సారం చేసిన ఫలితంగా తెలంగాణ రైతు సంఘం తల్లాడ మండల కమిటీ ఆధ్వర్యంలో తల్లాడ తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నాచేపట్టారు. ఈ ధర్నాను ఉద్దేశించి రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు సేలం సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ సన్న రకాలు పండించాలని ప్రభుత్వం నిర్ణయం మేరకు రైతులు పండించిన ధాన్యం కొనుగోలు సెంటర్లలో కొనుగోలు చేయకుండా మిల్లర్లతో మాట్లాడుకోమని బాధ్యత లేని సమాధానం చెబుతున్నారన్నారు. మిల్లర్లు క్వింటా ధాన్యానికి 10 కేజీలు చొప్పున కటింగ్ ఇస్తే దించుకుంటామని చెప్పటం ప్రభుత్వం తమ బాధ్యత నుండి తప్పుకున్నట్లు ఉందని అన్నారు. ఆరబోసిన ధాన్యానికి అకాల వర్షాలు ధాన్యం చెడిపోయే ప్రమాదం ఉందని టార్పాలిన్ పట్టాలు కొనుగోలు సెంటర్లో అందుబాటులో ఉంచాలని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రతి గింజను కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలని లేని పక్షంలో రైతులతో కలిసి రోడ్డు దిగ్బంధం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ ధర్నాను ఉద్దేశించి తహశీల్దార్



వెంటనే కొనుగోలు చేసే ప్రయత్నం చేస్తామని రైతుల సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి నల్లమోతు మోహన్ రావు, పులి కృష్ణయ్య, చల్లా నాగేశ్వరరావు, షేక్ మస్తాన్, దశరథ నాయక్, మాలోత్ హనుమ, బానోతు సైదా, బానోతు బా,ల మాలోత్ మాన్సింగ్, భూక్య పీకు, భూక్య రవి, భూక్య శీను తదితరులు పాల్గొన్నారు.

## కొంకనివాని పల్లెలో తాగునీటి ట్యాంకుల వద్ద బురదమయం ... పట్టించుకోని అధికారులు



వనపర్తి జిల్లా ఆత్మకూర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 25: అమరచింత మండల పరిధిలోని తాగునీటి ట్యాంక్ వద్ద లీకేజీ నీరుతో బురదమయమైన సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని కొంకనివానిపల్లి సిపిఐ మాజీ ఉపసర్పంచ్ అంక్య మహేశ్వరి ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎండి కుతుబ్ ఆరోపించారు. శుక్రవారం గ్రామంలోని ఎనిమిదో వార్డులో ఉన్న మంచినీటి ట్యాంకుల పరిసర ప్రాంతాలన్నీ బురదమయం అయ్యాయని దీనివల్ల కాలనీవాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు ఆరోపించారు. ట్యాంకు నుండి లీకేజీ అయిన నీరు ఈ వార్డులో బురదగా మారి రాత్రివేళ దుర్వాసనతో పాటు దోమల బెడదతో కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. గ్రామంలో ఇంత పెద్ద సమస్యను సంబంధిత పంచాయతీ కార్యదర్శికి ఎంపీడీవో దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఈ పరిసర ప్రాంతాలను శుభ్రపరచి తాగునీటి లీకేజీని అరికట్టాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సిపిఐ, ఏఐవైఎఫ్ ఎంపీడీవో కార్యాలయం ముందు ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాధవి, సత్యమ్మ, మన్నెమ్మ, చంద్రి, మంగమ్మ లక్ష్మమ్మ పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ రాజర్షి షా ను శాలువాతో సత్కారించి పూల మొక్కను అందించినసిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి సిర్ర దేవేందర్





తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ-ఏప్రిల్ 25 :-ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లోని కలెక్టర్ కన్ఫరెన్స్ హలులో సివిల్ సర్వీసెస్ డేను పురస్కరించుకొని దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా అవార్డు అందుకున్న సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా గారిని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సిర్ర దేవేందర్ మరియు మున్సిపల్ జవాన్ లు సిపిఐ జిల్లా నాయకులు ఏఐటీయూసీ జిల్లా నాయకులు . నరేష్, గంగయ్య, రమేష్, మంతెన కాంతారావ్, ఆనంద్, రాజేశ్వర్,. శంకర్, దీపక్, గంగరాజు, ప్రేమ్, వెంకటి, హనుమాన్ దాస్, లు కలిసి జిల్లా కలెక్టర్ రాజర్షి షా ని శాలువాతో సత్కారించి పూల మొక్కను అందించినఅనంతరం మున్సిపల్ జవాన్ లు ఎదురుకుంటున్న సమస్యల వినతిపత్రం అందించడం జరిగింది.

## బారాస పార్టీ రజతోత్సవ బహిరంగ సభకు నాచారం నుండి పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అత్యధిక సంఖ్యలో పాల్గొనాలి




మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఏప్రిల్ 25 ( తెలంగాణ పత్రిక)ఈ సందర్భంగా నాచారం డివిజన్లోని వివిధ కాలనీలలో సుమారు 32 జెండాలను ఆవిష్కరించేందుకుగాను జెండా దిమ్మెలకు డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్ రంగులు వేయించడం జరిగింది. ఆదివారం రోజు ఉదయమే ప్రతి కాలనీలో ఉన్న ఆ కాలనీ యొక్క ముఖ్య నాయకుడు జెండా ఆవిష్కరించి బహిరంగ సభకు తరలి వెళ్ళనున్నట్టు నాచారం డివిజన్ కార్పొరేటర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బారసా రాష్ట్ర నాయకులు సాయి జన్ శేఖర్ మేకల ముత్యంరెడ్డి విఠల్ యాదవ్ దాసరి కర్ణ కెప్టెన్ కృష్ణ లడ్డు నరసింహ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## మద్దెల చెరువు పిట్లం రోడ్డు పనులు వేగవంతం చేయాలి:కామారెడ్డి జిల్లా కలెక్టర్



కామారెడ్డి , ఏప్రిల్ 2 5,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) మద్దెల చెరువు నుండి పిట్లం వరకు గల రోడ్డు విస్తరణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శుక్రవారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో అటవీ, రోడ్లు భవనాల శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మద్దెల చెరువు నుండి పిట్లం వరకు గల రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయాలని, అడవి కానీ ప్రాంతంలో చెట్లు నరికివేతకు అటవీ శాఖ అనుమతి జారీ చేయడం జరిగిందని తెలిపారు. అడవి కానీ ప్రాంతంలో ఉన్న చెట్లను శాఖాపరమైన పద్ధతిలో పరిహారం చెల్లించి తొలగించవలసిందిగా రోడ్లు భవనాల శాఖను కలెక్టర్ ఆదేశించారు. అట్టి ఫారెస్ట్ రీచ్ లో స్టేజి 1 పర్మిషన్ కొరకు వెంటనే చర్యలు తీసుకొని పనులు మొదలు పెట్టవలసిందిగా ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీఓ వీణ, రోడ్లు భవనాల శాఖ ఈఈ రవి శంకర్, ఎఫ్.డి. ఒ. రామకృష్ణ, ఎఫ్.ఆర్. ఒ. రవి, ఏఈఈ శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 27న వరంగల్ లో బిఆర్ఎస్ పార్టీ బహిరంగ సభను విజయవంతం చేయాలి

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం ఏప్రిల్ 25.ఈనెల 27న ఆదివారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వరంగల్ లో నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు లక్షలాది ప్రజలు విచ్చేసి విజయవంతం చేయాలని కోరిన వలిగొండ మండల పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకట్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ ఏర్పడి 24 సంవత్సరాలు పూర్తి చేసుకుని 25వ వసంతంలో వస్తున్న సందర్భంగా భారత రాష్ట్ర సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ ఆధ్వర్యంలో రజతోత్సవవేడుకలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని వలిగొండ మండలంలోని అన్ని గ్రామ శాఖల ఆధ్వర్యంలో ఉదయం 9. గంటలకు పార్టీ జెండా ఆవిష్కరణ చేసి బయలుదేరవలసిందిగా కోరడం జరిగింది

# సాగులో ఉన్న ప్రతి రైతుకు భూమిపై హక్కు కల్పించడమే భూభారతి లక్ష్యం :శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి

## ఉగ్ర దాడిని తీవ్రంగా ఖండించిన పాలకుర్తి ముస్లింలు...



పాలకుర్తి ఏప్రిల్ 25(తెలంగాణ పత్రిక):కాశ్మీర్ పహల్గామ్ లో టెర్రరిస్టులు సృష్టించిన నరమేధంలో 26 మంది ఆసవులు బాసిన నేపథ్యం లో ఎం .ఐ.ఎంచీఫ్ అసదుద్దీన్ ఓవైసీ ముస్లింలకు ఇచ్చిన పిలుపు మేరకు శుక్రవారం జుమ్మా నమాజ్ 1.30 ని%××%లకు పాలకుర్తి గ్రామ ముస్లిం సోదరులు నల్ల బ్యాడ్జీలు ధరించి నమాజ్ చేశారు. ఉగ్ర దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని అలా చేయడం సరైనది కాదని ఉగ్ర దాడిని తీవ్రంగా పరిగణిస్తున్నామని అందుకు నిరసనగా జామ మస్జీద్ ఆవరణలో నిరసన తెలియజేయడం జరిగింది. ఈ నిరసన కార్యక్రమం లో మొహమ్మద్ వహీద్, మొహమ్మద్ అబ్బాసలి, మొహమ్మద్ సలీం, మొహమ్మద్ సర్వర్,మొహమ్మద్ బాబా ఖాన్,మొహమ్మద్ ఇమామ్,మరియు మొహమ్మద్ రాజ్ మొహమ్మద్ ఇంకను గ్రామా ముస్లిం సోదరులు దాదాపు 150 మంది హాజరయ్యారు. ఈ నిరసన కార్యక్రము మొహమ్మద్ వహీద్ పర్యవేక్షణలో చేయడం జరిగింది.

## ప్రపంచ మలేరియా దినోత్సవ ర్యాలీ




ఎలిగేడు, ఏప్రిల్25, (తెలంగాణ పత్రిక) – ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున ప్రపంచ మలేరియా నిర్మూలన దినోత్సవం సందర్భంగా, మండల పరిధిలోని అన్ని హెల్త్ వెల్నెస్ సెంటర్లోని అన్ని గ్రామాల పరిధిలో , డ్రై డే తో పాటు మలేరియా నిర్మూలనపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, ఇంటి పరిసరాల్లో నీరు నిలువ లేకుండా చూసుకోవాలని, దోమలు వృద్ధిని అరికట్టాలని, తద్వారా కీటక వ్యాధులు నివారించడం సాధ్యమవుతుంది డాక్టర్ నిస్సి క్రిస్టియాన చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ, దోమల అంతం – మన పంతం దోమతెరలువాడండి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రతి శుక్రవారం డ్రైడేను పాటించాలని, నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని, నీటి విలువలపై మూతలు పెట్టుకోవాలని, మలేరియా వ్యాధి అంతం అది మనతోనే సాధ్యమని మలేరియా వ్యాధి నియంత్రణలో ప్రజలు భాగస్వాములు అయినప్పుడే మలేరియా వ్యాధి అరికట్టవచ్చుని వైద్య ఆరోగ్యశాఖ సంయుక్తంగా పనిచేసే మలేరియా వ్యాధి వ్యాప్తి నియంత్రించవచ్చునని తెలిపారు. వైద్య సిబ్బంది డాక్టర్ నిస్సి క్రిస్టియాన, హెల్త్ సూపర్వైజర్, ఆశా కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## నేడు సత్తుపల్లి పట్టణ బంద్ - సహకరించాలని కోరిన బిజేపి



సత్తుపల్లి, ఏప్రిల్ 25 (తెలంగాణ పత్రిక)జమ్ము కాశ్మీర్ లోని పెహల గం లో తీవ్రవాదులు దుశ్చర్యకు పాల్పడి హిందువులను హతమార్చిన సందర్భంగా మృతి చెందిన వారికి నివాళులర్పిస్తూ నేడు సత్తుపల్లి పట్టణ బంద్ కు బారతీయ జనతా పార్టీ పిలిపినిచ్చింది. ఈ సందర్భంగా బాజాపా నాయకులు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఉన్న 140 కోట్ల మంది ప్రజలు మద్దతు తెలియజేస్తున్న సందర్భంగా, సత్తుపల్లి పట్టణ ప్రజలు,వ్యాపారవేత్తలు అందరూ స్వచ్ఛందంగా మీ యొక్క వ్యాపార సముదాయాలను మూసివేసి అమరులైన 28 మంది కుటుంబాలకు అండగా ఉండాలని కోరుతూ సత్తుపల్లి పట్టణం బంద్ ప్రకటించడం జరిగిందన్నారు.

## హెూమ్ టౌన్ ఫుడ్ కోర్టును ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆది



వేములవాడ,ఏప్రిల్,25, తెలంగాణ పత్రిక. వేములవాడ పట్టణంలోని రెండవ బైపాస్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన హెూమ్ టౌన్ ఫుడ్ కోర్టును ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యమైన, రుచికరమైన ఫుడ్ ను అందించడం సంతోషకరమన్నారు. హెూమ్ టౌన్ ఫుడ్ కోర్టులో ఏర్పాటు చేసిన ఐటమ్స్ చాలా రుచికరంగా ఉన్నాయన్నారు. దక్షిణకాశీగా పేరుగాంచిన వేములవాడ పట్టణానికి రాష్ట్ర నలుమూలల నుండి భక్తులు వస్తారని, ఇలాంటి సమయంలో ఈ హెూటల్ ప్యూర్ వెజిటెబుల్ టిఫిన్స్, భోజనం అందించడం పట్ల హెూటల్ నిర్వాహకులు మొట్టల మహేష్ ను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ రామతీర్థపు మాధవి రాజు, ఎస్ఆర్ఆర్ అధినేత తోట రాంకుమార్, ఏఎంసీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్, మాజీ కౌన్సిలర్ నరాల శేఖర్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్, పట్టణ సీఐ వీరప్రసాద్, మాజీ ఎంపీపీ రంగు వెంకటేష్, పట్టణ ఎస్ఐలు, పట్టణ మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కుటుంబసభ్యులు ఉన్నారు.



## ధరణిలో లేని అనేక వెసులుబాట్లు భూ భారతిలో.... కలెక్టర్ ఇలా త్రిపాఠి

తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ ఏప్రిల్ 25:సాగులో ఉన్న ప్రతి రైతుకు భూమిపై హక్కు కల్పించాలన్న ఉద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. భూభారతి చట్టం( భూమి హక్కుల చట్టం –2025) పై రైతులకు అవగాహన కల్పించేందుకు ఉద్దేశించి నిర్వహిస్తున్న అవగాహన సదస్సులలో భాగంగా శుక్రవారం నల్గొండ జిల్లా, మిర్యాలగూడ మండల కేంద్రంలో భూ భారతిపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం ధరణిలో ఉన్న భూ సమస్యలన్నింటిని గమనించి ధరణిని పక్కనపెట్టి ధరణిస్తానంలో కొత్త చట్టాన్ని తీసుకురావాలని భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి రోజున చారిత్రాత్మక భూ భారతి చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చినట్లు తెలిపారు. దీంతో తమ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని నిరూపించుకుంది అని అన్నారు. ధరణిలో అనేక లోటుపాట్లు ఉన్న దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం కొత్త చట్టం తీసుకురావాలన్న ఉద్దేశంతో పలువురు మేధావులు, రైతులు, రైతు సంఘాలు అందరితో చర్చించి ముందుగా కొన్ని మండలాలను పైలట్ మండలాలుగా తీసుకున్నదని, అందులో నల్గొండ జిల్లాలోని తిరుమలగిరి సాగర్, అడవిదేవులపల్లి కూడా ఉండేవని ,అయితే అనంతరం తిరుమలగిరి సాగర్ మండలంలో అన్ని రకాల భూ సమస్యలు ఉన్నందున ఆ మండలాన్ని పైలెట్ మండలం గా తీసుకున్నట్లు తెలిపారు.

సాగులో ఉన్న రైతుకి, కబ్జాలో ఉన్న వారికి పట్టా ఇవ్వాలన్న ఉద్దేశంతోనే భూ భారతి చట్టాన్ని తీసుకురావడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం ఇచ్చిన హామీల మేరకు అన్నింటిని నెరవేరుస్తున్నదని, ముఖ్యంగా ఇల్లులేని నిరుపేదలకు ఇంటి పట్టాలనివ్వడం, ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇచ్చే కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. శాసనమండలి సభ్యులు శంకర్ నాయక్ మాట్లాడుతూ ధరణి స్థానంలో తీసుకువచ్చిన భూ భారతి చట్టం రైతులకు అన్ని రకాల మేలు కలిగిస్తుందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ధరణిలో లేని అనేక వెసులుబాట్లు భూ భారతిలో ఉన్నాయని, భూముల వివరాలన్నింటినీ భూ భారతి లో ఆన్లైన్లో ఉంచే వ్యవస్థ ఉందని తెలిపారు. వై వాటా వివాదాలలో భాగంగా చుట్టూ పక్కల ఉన్న భూములన్నింటిని సర్వే చేసే అవకాశం భూ భారతిలో ఉందని ,అలాగే సంవత్సరంలో రికార్డులను సవరణ చేసే అవకాశం సైతం భూ భారతి కల్పిస్తుందని, ధరణిలో అప్పీల్ వ్యవస్థకు అవకాశం లేకుండెదని, అంతేకాక అనుభవ దారుకి ప్రాధాన్యత లేదని, భూభారతిలో కిందిస్థాయిలో న్యాయం జరగకపోతే పై స్థాయిలో అప్పీలు చేసుకోవచ్చని ,అంతేకాక భూ భారతి చట్టంలో అనుభవదారుకు ప్రాధాన్యత ఉంటుందని ఆమె వెల్లడించారు. రిజిస్ట్రేషన్ ,మ్యుటేషన్ తదితర వాటికి భూ భారతి చట్టంలో రైతు ఎలాంటి ఫీజులు చెల్లించాల్సిన అవసరం లేదని తెలిపారు. భూమి కొనుగోలు చేసిన 30 రోజులలో మ్యుటిషన్ కాకపోతే 31వ రోజు ఆటోమేటిక్ గా మ్యుటేషన్ అవుతుందన్నారు. రికార్డులను సరి చేసె అధికారంఆర్డీవో కు ఉందని తెలిపారు. ప్రతి సంవత్సరం



డిసెంబర్ 31న రెవెన్యూ గ్రామ పరిధిలో భూముల వివరాలన్నింటినీ రైతులందరికీ కనిపించే విధంగా ప్రదర్శించడం జరుగుతుందని, వీటి ద్వారా ఏవైనా సవరణలకు దరఖాస్తు చేసుకోవచ్చని ఆమె తెలిపారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్,మిర్యాలగూడ తహసిల్దారు హరిబాబు భూ భారతి చట్టంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తరిగొప్పుల సైదులు, పట్టణ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి,ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు తమ ప్రదర్శన ద్వారా భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించారు.

# ఉగ్రవాదులకు మనం తగిన బుద్ధి చెప్పాలి

## సైనిక దుస్తుల్లో వచ్చి హత్యలు చేయడం పిరికిపందచర్య.- కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పులిపలుపుల రాములు గౌడ్ వేములకొండ గ్రామం.

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం ఏప్రిల్ 25. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పులి పలుపుల రాములు గౌడ్. మీడియాతో మాట్లాడుతూ “ఇది యుద్ధం కాదు%ౌ% ఇది మతంపై, మానవత్వంపై, శాంతిపై విరూపమైన దాడి. అమాయక హిందూ పర్యాటకుల్ని లక్ష్యంగా చేసుకొని కాల్చి చంపిన విధానం పైశాచికం. ఉగ్రవాదుల ఈ పాశవిక చర్య మానవ చరిత్రలో మచ్చలేని ముద్రగా నిలవనుంది,” అని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. “భారతదేశం శాంతి, సంస్కృతి, సహనానికి నిలయమైన దేశం. ఇలాంటి దాడులు మన విలువలకు సవాళ్లుగా మారుతున్నాయి. ప్రజలంతా ఐక్యంగా నిలబడి ఈ అసూర శక్తుల్ని ఎదుర్కొనాల్సిన సమయం ఆసన్నమైంది. ప్రతి పౌరుడు ఈ ముప్పును సీరియస్‌గా తీసుకోవాలి,” అంటూ పిలుపునిచ్చారు. “పుణ్యభూమిలో శాంతిని ఛిద్రం చేయాలనే కుట్రలు సాగుతున్నాయి. కానీ చీకటికి ఎప్పుడూ వెలుతురు గెలుస్తుంది. భారతీయుల ఐక్యతే చివరికి విజయం సాధించనుంది” అని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ దాడుల్లో సుమారు 30 మంది వరకు మృతిచెందినట్లు, ఎంతోమంది



తీవ్రంగా గాయపడినట్లు, ఇంకా కొంతమంది చావుబతుకుల మధ్య పోరాడుతున్నారనీ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో,“ఉగ్రవాదులపై చర్యలకు ఆర్మీ ఏవిధంగా ముందుకు వెళ్లినా మేమంతా ఆ పరాక్రమానికి అండగా నిలుస్తాం. మానవతా విలువలకు మద్దతుగా, ఉగ్రవాద వ్యతిరేక పోరాటంలో భాగస్వాములమవుతాం,” అని స్పష్టం చేశారు. “ఇప్పుడు సమయం ఒకటే... ఉగ్రా వాదాన్ని తుడిచిపెట్టాలి. ప్రపంచం మొత్తం కలసి ఈ అసహ్య ఉగ్రవాద ధోరణులకు చెక్ పెట్టాలి. అమాయకుల జీవితాల్ని లక్ష్యంగా చేసుకున్న ఉగ్రవాదులకు మనం తగిన బుద్ధి చెప్పాలి” అని మీడియాతో అన్నారు.

## భారత ప్రజలు ఐక్యంగా

# నిలబడి ఉగ్రవాదాన్ని తరిమికొట్టాలి

## వేములకొండ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఏర్పుల వెంకటేశం

తెలంగాణ పత్రిక న్యూస్ వలిగొండ మండలం ఏప్రిల్ 25. ఎరుపుల వెంకటేశం వేములకొండ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మీడియాతో మాట్లాడుతూ “ఇది యుద్ధం కాదు%ౌ% ఇది మతంపై, మానవత్వంపై, శాంతిపై విరూపమైన దాడి. అమాయక హిందూ పర్యాటకుల్ని లక్ష్యంగా చేసుకొని కాల్చి చంపిన విధానం పైశాచికం. ఉగ్రవాదుల ఈ పాశవిక చర్య మానవ చరిత్రలో మచ్చలేని ముద్రగా నిలవనుంది,” అని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. “భారతదేశం శాంతి, సంస్కృతి, సహనానికి నిలయమైన దేశం. ఇలాంటి దాడులు మన విలువలకు సవాళ్లుగా మారుతున్నాయి. ప్రజలంతా ఐక్యంగా నిలబడి ఈ అసూర శక్తుల్ని ఎదుర్కొనాల్సిన సమయం ఆసన్నమైంది. ప్రతి పౌరుడు ఈ ముప్పును సీరియస్‌గా తీసుకోవాలి,” అంటూ పిలుపునిచ్చారు. “పుణ్యభూమిలో శాంతిని ఛిద్రం చేయాలనే కుట్రలు సాగుతున్నాయి. కానీ చీకటికి ఎప్పుడూ వెలుతురు గెలుస్తుంది.



భారతీయుల ఐక్యతే చివరికి విజయం సాధించనుంది” అని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ దాడుల్లో సుమారు 30 మంది వరకు మృతిచెందినట్లు, ఎంతోమంది తీవ్రంగా గాయపడినట్లు, ఇంకా కొంతమంది చావుబతుకుల మధ్య పోరాడుతున్నారనీ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో,“ఉగ్రవాదులపై చర్యలకు ఆర్మీ ఏవిధంగా ముందుకు వెళ్లినా మేమంతా ఆ పరాక్రమానికి అండగా నిలుస్తాం. మానవతా విలువలకు మద్దతుగా, ఉగ్రవాద వ్యతిరేక పోరాటంలో భాగస్వాములమవుతాం,” అని స్పష్టం చేశారు. “ఇప్పుడు సమయం ఒకటే... ఉగ్రా వాదాన్ని తుడిచిపెట్టాలి. ప్రపంచం మొత్తం కలసి ఈ అసహ్య ఉగ్రవాద ధోరణులకు చెక్ పెట్టాలి. అమాయకుల జీవితాల్ని లక్ష్యంగా చేసుకున్న ఉగ్రవాదులకు మనం తగిన బుద్ధి చెప్పాలి” అని మీడియాతో అన్నారు.

# భూభారతి చట్టం అవగాహన సదస్సు కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు



(వెంకటాపురం తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 25 ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో పాత్రాపురం పంచాయతీ రైతు వేదికలో ఏర్పాటు చేసిన భూభారతి చట్టం – 2025 అవగాహన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు రైతులకు అవగాహన కొరకు ఏర్పాటుచేసిన యొక్క సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ భూమి హక్కులు భద్రం, భూ సమస్యల సత్వర పరిష్కారం, రైతుల మేలు కోసం ప్రజాపాలనలో చారిత్రక మార్పుఈ చట్టం డిజిటలైజేషన్ చేసి రూపొందించడం వల్ల రాష్ట్ర ప్రజలు ఎవరికీ ఎటువంటి ఇబ్బందులు ఉండవు. కావున దీనిని గ్రామీణ మారుమూల ప్రాంత ప్రజలకు కూడా భూభారతి చట్టం గురించి అవగాహన కొరకు మండల అధికారులు ప్రజలకు అర్థమయ్యే విధంగా తెలియజేశారు. అనంతరం కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కలెక్టర్



దివాకర్ టిఎస్ ,మండల అధికారులు, ఎమ్మార్వో లక్ష్మీ రాజయ్య, ఎంపీడీవో రాజేంద్రప్రసాద్, మండల నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, రైతులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు...

## మద్ధ్యలో చెరువు నుండి పిట్లం వరకు విస్తరణ పనులను వేగ వంతం చేయాలి:కామారెడ్డి జిల్లా కలెక్టర్



కామారెడ్డి , ఏప్రిల్ 25,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) మద్దెల చెరువు నుండి పిట్లం వరకు గల రోడ్డు విస్తరణ పనులను వేగవంతం చేయాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శుక్రవారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో అటవీ, రోడ్లు భవనాల శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మద్దెల చెరువు నుండి పిట్లం వరకు గల రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయాలని, అడవి కానీ ప్రాంతంలో చెట్లు నరికివేతకు అటవీ శాఖ అనుమతి జారీ చేయడం జరిగిందని తెలిపారు. అడవి కానీ ప్రాంతంలో ఉన్న చెట్లను శాఖాపరమైన పద్ధతిలో పరిహారం చెల్లించి తొలగించవలసిందిగా రోడ్లు భవనాల శాఖను కలెక్టర్ ఆదేశించారు. అట్టి ఫారెస్ట్ రీచ్ లో స్టేజి 1 పర్మిషన్ కొరకు వెంటనే చర్యలు తీసుకొని పనులు మొదలు పెట్టవలసిందిగా ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీఓ వీణ, రోడ్లు భవనాల శాఖ ఈఈ రవి శంకర్, ఎఫ్.డి. ఒ. రామకృష్ణ, ఎఫ్.ఆర్. ఒ. రవి, ఏఈఈ శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## సోలార్ విద్యుత్ లైట్ ను ధ్వంసం చేసిన దుండగులు



డోర్నకల్, ఏప్రిల్ 25(తెలంగాణ పత్రిక) మరిపెడ మండలం స్టేజి తండా గ్రామపంచాయతీ బుడ్డ తండా నందు గత ప్రభుత్వం లక్ష 75 వే ల రూపాయల వ్యయంతో ఎంపీ కవిత నిధులనుండి సోలార్ విద్యుత్ లైట్ ను అమర్చడం జరిగింది. తండా నందు కొంతమంది యువకులు ఆవాల డబ్బుకు అలవాటు పడి నల్ల బెల్లం వ్యాపారం చేస్తున్న క్రమంలో వాళ్ల వ్యాపారానికి అడ్డుగా ఉన్నందున. సోలార్ విద్యుత్ లైటును దుండగులు ధ్వంసం చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి గ్రామంలో విద్యుత్ కాంతులు ఉండాలని ఉద్దేశంతో మరిపెడ మండలంలో ప్రతి గ్రామంలో సోలార్ విద్యుత్ లైను అమర్చడం జరిగింది. కానీ ఆ విద్యుత్ లైటు వాళ్ల వ్యాపారానికి అడ్డుగా ఉన్నందున గత రాత్రి సోలార్ విద్యుత్ లైట్ ను మిషిన్ సహాయంతో దుండగులు ధ్వంసం చేశారని గ్రామస్తులు వాపోతున్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు వరం - చెరుకు శ్రీనివాస్ రెడ్డి

దుబ్బాక ప్రతినిధి, ఏప్రిల్25(తెలంగాణ పత్రిక):దుబ్బాక నియోజకవర్గం తొగుట మండల కేంద్రంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను శుక్రవారం దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మండలంలో లబ్ధిదారులకు రూపాయలు 877000/– విలువ గల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందించారు. ఇది నిరుపేదలకు గొప్పవరం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి, మాజి ఎంపిపి గాంధారి లత నరేందర్ రెడ్డి, దుబ్బాక కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ విజయ్ రెడ్డి అమర్, మండల పార్టీ ఉపాధ్యక్షులు బెజ్జనబోయిన అనిల్, సీనియర్ నాయకులు కొండల్ రెడ్డి, సోలిపేట ప్రసాద్ రెడ్డి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### ఆర్థిక భరోసాతో మహిళల భద్రతకు

# భరోసా కల్పిస్తున్న జిల్లా ఎస్పీ

### ఆర్థిక భరోసాతో ఇంటర్'లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినీలను సన్మానించిన ఎస్పీ -విద్యతోనే విజయం సాధించాలి ఎస్పీ:రావుల గిరిధర్ ఐపీఎస్



వనపర్తి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 25 తెలంగాణ పత్రిక: వనపర్తి జిల్లాలో పోక్సో అత్యాచార బాధితులకు వైద్య, న్యాయ, సైకాలజికల్ సపోర్ట్ వంటి సేవలు ఒకే గొడుగు కిందకి తీసుకు వచ్చి పోలీసు శాఖలోని ఉమెన్ సేఫ్టీవింగ్ తమ వంతు సేవలు అందిస్తోంది. ఈ భరోసా కేంద్రము బాధితులు ఆర్థికంగా ఎదిగేలా స్వశక్తిపై జీవించేలా సహాయ సహకారాలు అందజేస్తుందని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ తెలిపారు. జిల్లా పోలీసు కార్యాలయం పక్షాన ఫోక్సో, అత్యాచార కేసుల్లో ఉన్న ఎంతోమంది బాధితులకు అన్ని రకాలుగా వారి ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని తక్షణ సహాయం అందిస్తోంది. ఈ నిధి కింద పీజీ చదవడానికి హాస్టల్ ఫీజు కట్టడానికి ఆర్థిక సహాయం చేస్తోంది. పోలీస్ శాఖ అందించే ఈ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకొని మంచిగా చదివి మంచి మార్కులు సాధించిన విద్యార్థినీలను శుక్రవారం తమ చాంబర్లో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఫోక్సో అత్యాచారం భరోసా కేంద్రం అండగా నిలుస్తుంది అని అలాగే భరోసా సిబ్బంది బాధితుల యొక్క నివాస ప్రాంతాలను సందర్శించి వారి సాంఘిక ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలను భరోసా బాధిత సహాయ నిధి కింద 5 వేల నుంచి 20 వేల రూపాయల వరకు తక్షణ పరిహారం ఇవ్వడం జరుగుతుందని ఆర్థిక భరోసాతో ఉన్నత చదువులు చదివి అన్ని రంగాలలో రాణించి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి ఆర్థికంగా ఎదిగి తమ కాళ్లపై నిలబడగలిగి మహిళ సాధికారతలో భాగం కావాలని ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ అదనపు ఎస్పి, ఉమామహేశ్వరరావు, ఎ హెచ్ టి యు, ఎస్సై, అంజద్, భరోసా సెంటర్ కోఆర్డినేటర్, శిరీష, భరోసా సిబ్బంది పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# చిరుతపులి కనిపిస్తే అధికారులకు తెలపాలి

### - దుబ్బాక ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ సందీప్ కుమార్.



దుబ్బాక ప్రతినిధి, ఏప్రిల్25(తెలంగాణ పత్రిక):దుబ్బాక నియోజకవర్గం రాయపోల్ మండలం వడ్డేపల్లి గ్రామ శివారు అటవీ ప్రాంతంలో చిరుత పులి మరోసారి కలకలం రేపింది. రెండు కుక్కలపై దాడి చేసింది. మళ్లీ చిరుత సంచరించడంతో గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు. ఈ సంఘటన అటవీశాఖ అధికారులకు సమాచారం అందించగా వారు చిరుత పులి ఆచూకీ కోసం ప్రయత్నాలు మొదలుపెట్టారు. శుక్రవారం దుబ్బాక ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ సందీప్ కుమార్ వడ్డేపల్లి గ్రామ అటవీ ప్రాంతాన్ని సందర్శించి గ్రామ ప్రజల నుంచి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలోలాగే వడ్డపల్లి అటవీ ప్రాంతంలో చిరుత పులి సంచరిస్తున్నట్లు అడవి పక్కన వ్యవసాయ పొలాలు ఉన్న రైతులు తెలిపారు. వేముల రాజమల్లయ్య వ్యవసాయ పొలం వద్ద రెండు కుక్కలపై దాడుచేసి చంపేసిందన్నారు. శుక్రవారం ఉదయం యాదగిరి అనే రైతు వ్యవసాయ పొలం వద్దకు వెళ్లి దాడికి గురైన కుక్కలను అక్కడ ఉన్న పాదముద్రలను గమనించి అటవీశాఖ అధికారులకు సమాచారం అందించడం జరిగిందన్నారు. సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించగా కుక్కల పై దాడి చేసింది, అక్కడ ఉన్న పాదముద్రలు పరిశీలించి చిరుత పులిగా గుర్తించడం జరిగిందన్నారు. చిరుత పులి జాడ కోసం అడవిలో ట్రాప్ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని చిరుత పులి ఎప్పుడు ఒకే చోట నివాసం ఉండదని తరచూ తిరుగుతుంటుందని తెలిపారు. అడవికి దగ్గరగా వ్యవసాయ పొలాలు ఉన్న రైతులు గొర్రెలు, మేకలు, పశువులను పొలాల వద్ద ఉంచకుండా ఇండ్లలోకి తీసుకొచ్చుకోవాలన్నారు. గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, చిరుత పులి కనిపిస్తే వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. చిరుత పులి జాడ కోసం అటవీశాఖ అధికారుల ప్రయత్నాలు కొనసాగుతూనే ఉన్నాయి. పొలాల వద్దకు వెళ్లేవారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. రైతులెవరూ పొలాల చుట్టూ విద్యుత్ కంచెను ఏర్పాటు చేసుకోవద్దని విజ్ఞప్తి చేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రమేష్, బీట్ ఆఫీసర్ వేణు తదితరులు పాల్గొన్నారు.

## జమ్మూ కాశ్మీర్ లోని పల్గామ ఉగ్రవాద దాడిని నిరసిస్తూ విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ శాఖ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ



గొల్లపల్లి ఎప్రిల్ 25 (తెలంగాణ పత్రిక ) జమ్ము కాశ్మీర్ లోని పహల్గాం దగ్గర పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడిని నిరసిస్తూ గొల్లపల్లి మండలం కేంద్రం లో శుక్రవారము రాత్రి బస్టాండ్ లొ విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ శాఖ ఆధ్వర్యంలో గ్రామ యువకులు కొవ్వొత్తుల ర్యాలీ అనంతరం దిష్టిబొమ్మ దహనం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాశ్మీర్లో జరిగిన ఉగ్రవాదుల దాడిలో సుమారు 26 మంది చనిపోయారని, 20 మందికి పైగా క్షతగాత్రులు అయ్యారని ఉగ్రవాదులు జరిపిన ఈ హేయమైన చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామని అదేవిధంగా ఈ చర్యకు ప్రతి చర్యగా దేశం మొత్తం ఐక్యంగా వారికి తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. అలాగే మన దేశంలో ఉంటూ మన ఉప్పు తింటూ పరాయి దేశానికి వంతపాడే కొందరు నీచులను కేంద్ర ప్రభుత్వం మన దేశం నుంచి తరిమికొట్టాలని డిమాండ్ చేశారు. మతాల మధ్య చిచ్చు పెడుతూ దేశాన్ని విచ్ఛిన్నం చేయాలని చూసే ఇలాంటి చర్యల పట్ల దేశ ప్రజలంతా అప్రమత్తంగా ఉంటూ ఐకమత్యంతో ఎదుర్కోవాలని అన్నారు. ఉగ్రదాడికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఇలాంటి సంఘటనలు పునారవృతం కాకుండా మన దేశ శక్తిని ప్రపంచానికి తెలిసేలా చేయాలని అన్నారు. అనంతరం ఉగ్రదాడిలో అసువులు బాసిన వారికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో హిందూ వాహిని జిల్లా అధ్యక్షులు వేముల సంతోష్ విశ్వహిందూ పరిషత్ బజరంగ్ శాఖ కుంబర్ కార్ అరుణ్, అంకం సతీష్, కోల వెంకటేష్, ఎనగందుల రమేష్, నల్ల సతీష్ రెడ్డి, నిరంజన్ ,యువకులు తదితరులు పాల్గొన్నారు

### కామారెడ్డి పట్టణంలోని 49 వార్డుల్లో

# ఎక్కడా కూడా త్రాగు నీటి సమస్య రావద్దు

### ఎక్కడ సమస్య ఉన్నా ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేపట్టాలి- వార్డు ఆఫీసర్లు తమ వార్డుల్లో నీటి అవసరాలపై ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలి- కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి

కామారెడ్డి ,ఏప్రిల్ 25,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి పట్టణంలో వేసవి నీటి ఎద్దడి దృష్టిలో పెట్టుకొని త్రాగు నీటి సమస్యలపై వార్డు అధికారులు, వాటర్ మెన్ లతో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వార్డు అధికారులు, వాటర్ మెన్ లతో వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ కామారెడ్డి పట్టణంలోని 49 వార్డుల్లో ఎక్కడా కూడా త్రాగు నీటి సమస్య రావద్దనీ, ఎక్కడ సమస్య ఉన్నా ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేపట్టాలనీ సూచించారు. ఇంటింటికి నీటి సరఫరా సమయంలో ఇంటి యాజమానుల నుండి డబ్బులు వసూలు చేయరాదనీ ఒక వేళ అలా చేస్తే కటిక చర్యలు ఉంటాయని అన్నారు. వార్డు ఆఫీసర్లు తమ వార్డుల్లో నీటి అవసరాలపై ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలనీ అన్నారు. ఏ వార్డులో నీటి సమస్య ఉందని పిర్యాదు వచ్చిన సంబంధిత వార్డు అధికారి బాధ్యత వహించాల్సి వస్తుందని అన్నారు. ఇంటింటికి నీటి సరఫరా సమయంలో సామాన్య ప్రజలకు ఎలా నీటి సరఫరా చేస్తామో అలాగే మాజీ తాజా ప్రజాప్రతినిధులైన అన్ని పార్టీ ల నాయకులు కూడా అలాగే సరఫరా చేయాలి కానీ రాజకీయ నాయకుల ఇళ్లల్లో గాని, అధికారుల ఇళ్లలో గాని సంపులో నీటిని పోయారాదనీ సూచించారు. పోస్తే కఠిన చర్యలు తప్పవు అని హెచ్చరించారు



### కాంగ్రెస్ పార్టీని బద్నామ్

# చేస్తే చూస్తూ ఊరుకునేది లేదు

### - ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం అంటే ఏమైనా మీ పార్టీ కార్యాలయమా..?- కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు టేకుల శ్రావణ్.



హుజరాబాద్ ఏప్రిల్ 25 (తెలంగాణ పత్రిక)బి ఆర్ ఎస్ సభను అడ్డుకుంటామని బి ఆర్ ఎస్ నాయకులు నిన్న క్యాంపు కార్యాలయం లో పాత్రికేయుల సమావేశం నిర్వహించి కాంగ్రెస్ పార్టీ సభను అడ్డుకుంటుందని ఆరోపించడం హాస్యాస్పదం గా ఉందని కాంగ్రెస్ పార్టీ యువనాయకుడు టేకుల శ్రావణ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు మతిభ్రమించి మాట్లాడుతున్నారని, బి ఆర్ ఎస్ సభను కాంగ్రెస్ పార్టీ అడ్డుకుంటే మీకు అనుమతులు ఎలా వచ్చేవని అన్నారు. ఇటీవల హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి గుండెడు గ్రామం వద్ద క్వారీ యజమానిని బెదిరించి డబ్బులు అడగడం తో అట్టి క్వారీ యాజమాని కేసు పెట్టడంతో ఆ.. కేసు ను దృష్టి మల్లించడం కోసం కాంగ్రెస్ పార్టీ పై బురద జల్లే ప్రయత్నం చేయడం విడ్డురంగా ఉందని అన్నారు. బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులకు ఎమ్మెల్యే క్యాంపులో పార్టీ సమావేశాలు నిర్వహించకూడదని తెలియదా అని ప్రశ్నించారు? ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం అంటే మీ పార్టీ కార్యకలాపాలు నిర్వహించుకోవడం కోసం కాదని నియోజకవర్గ ప్రజల సమస్యలు మరియు ప్రభుత్వ కార్యకలాపాలు కోసం అందుబాటులో ఉంటుందని అంతే కానీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం మీ పార్టీ ఆఫీస్ కాదని ఇక మీదట క్యాంపు కార్యాలయం లో పార్టీ సమావేశాలు, పత్రిక సమావేశాలు నిర్వహిస్తే అధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

### నిరుపేదల సొంతింటి కల

# సహకారమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం

### - రాష్ట్రానికే మిర్యాలగూడ రోల్ మోడల్-80 మంది నిరుపేదలకు ఇంటి పట్టాలు పంపిణీ... కలెక్టర్ ఇలా త్రిపాఠి



తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ ఏప్రిల్ 25: ఇండ్లు లేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు కట్టించి ఇవ్వడమే తమ ప్రభుత్వ ధ్యేయమని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు.శుక్రవారం అయన నల్గొండ జిల్లా, మిర్యాలగూడ నియోజకవర్గం పరిధిలోని మిర్యాలగూడ మండలం, లక్ష్మీపురం గ్రామంలో ఇండ్లు లేని 80 మంది నిరుపేదలకు ఎం ఎల్ సి శంకర్ నాయక్, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తో కలిసి ఇండ్ల పట్టాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారులను ఉద్దేశించి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, తమ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం ఇచ్చిన వాగ్దానాలన్నింటిని నెరవేరుస్తున్నదని తెలిపారు. ముఖ్యంగా 6 గ్యారెంటీలను అమలు చేసి ప్రజా ప్రభుత్వమని నిరూపించుకుంటున్నదని చెప్పారు. ప్రత్యేకించి లక్ష్మీపురంలో నిరుపేదలకు ఇంటి పట్టాలు ఇచ్చేందుకుగాను 2022 లో 437 సర్వే నంబర్లో నాలుగు ఎకరాల 37 కుంటల భూమిని భూమి కొనుగోలు పథకం కింద కొనుగోలు చేసినప్పటికీ గత ప్రభుత్వం అప్పటినుండి పెండింగ్ లో పెట్టడం జరిగిందని తెలిపారు.తాను ఎం ఎల్ ఏ అయిన తర్వాత గుట్టలతో నిండి ఉన్న ఈ స్థలాన్ని చదును చేయించి, లే అవుట్ ఏర్పాటు చేసి పట్టాలివ్వడం జరిగిందన్నారు. ఇందుకు కృషి చేసిన స్థానిక రెవెన్యూ అధికారులు సబ్ కలెక్టర్, తహసిల్దార్ ల పాత్ర మరువలేనిదన్నారు. తమ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా ఎక్కడా లేనివిధంగా 80 మంది నిరుపేదలకు ఇంటి పట్టాలివ్వడం సంతోషంగా ఉందన్నారు. పట్టాలు ఇచ్చిన ఈ ఇంటి స్థలాలలోనే ఇందిరమ్మ ఇండ్లను సైతం నిర్మించి. ఇస్తామని, ఇందిరమ్మ కాలనీగా ఏర్పాటు చేస్తామనిచెప్పారు. దీనిని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని పట్టాలు పొందిన వారందరికీ ఇండ్లు కట్టిస్తామని తెలిపారు.ఎం ఎల్ సి శంకర్ నాయక్, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, మిర్యాలగూడ తహసిల్దారు హరి తదితరులు ఉన్నారు.

### ఆలయ అభివృద్ధి కోసం

# తన వంతు కృషి చేస్తానన్నా- కాయితి ఆశదీప్ రెడ్డి


తెలంగాణ పత్రిక:నాగర్ కర్నూల్ జిల్లా చారకొండ మండలంలోని శ్రీరామనవమి సందర్భంగా సిరిసినగండ్ల సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవలు పది రోజులపాటు ఘనంగా ఉత్సవాలు జరిగాయి. సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలకు తాంద్ర గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు ఆశాదీప్ రెడ్డి బ్రహ్మోత్సవాలు కోసం రెండు లక్షల రూపాయలు విరాళంగా సీతారామచంద్రస్వామి ఆలయాన్ని అందజేసినట్టు ఆలయ అర్చకులు లక్ష్మణ్ శర్మ తెలిపారు. అర్చకులు లక్ష్మణ్ శర్మ , నిరంజన్ ప్రత్యేకంగా కాయితి ఆశదీప్ రెడ్డి నివాసంలో శుక్రవారం రోజున మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వదించి ధన్యవాదములు తెలిపారు. లక్ష్మణ్ శర్మ మాట్లాడుతూ కాయతి ఆశాదీప్ రెడ్డి సిరసనగండ్ల శ్రీ సీతారామ చంద్ర ఆలయానికి రెండు లక్ష రూపాయలు విరాళం ఇవ్వడం జరిగింది. రెండు లక్షలతో భక్తులకు ఇబ్బంది పడకుండా బాత్రూమ్స్ పరిశుద్ధంగా రిపేర్లు చేయించడం జరిగింది, ఆలయంలో అక్కడక్కడ మైనర్ రిపేర్లు చేయించడం జరిగిందని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కాయతి ఆశాదిపి రెడ్డి మాట్లాడుతూ సీతారామచంద్రస్వామి ఆశీర్వాదం తెలంగాణ ప్రజలందరికీ ఉండాలని కోరారు తెలంగాణ రాష్ట్రంలోని రెండో అపర భద్రాద్రిగా వెలిసిన శ్రీ సీతారామచంద్రస్వామి కి ఎంతో మహిమ ఉందని శ్రీరాముడి ఆశీర్వాదంతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని కాయితి ఆశాదీప్ రెడ్డి కోరారు. నా శక్తి ఉన్నంత వరకు ఆలయ అభివృద్ధి కోసం నా వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు.

### జిల్లా జైలు ను ఆకస్మిక తనిఖీ, ఏర్పాట్లు పరిశీలన

# ఖైదీలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

### రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్ పర్సన్ -డాక్టర్ జస్టిస్ షమీం అక్తర్





తెలంగాణ పత్రిక,నల్గొండ ఏప్రిల్ 25:నల్గొండ జిల్లా జైలులో ఖైదీలకు అన్ని వసతులతో పాటు, జైలు పరిశుభ్రంగా ఉందని రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ జస్టిస్ షమీం అక్తర్ తెలిపారు. నల్గొండ జిల్లా పర్యటనలో భాగంగా శుక్రవారం అయన నల్గొండ జిల్లాకేంద్రం లోని జిల్లా జైలును సందర్శించారు.జైలులోని అన్ని బ్యారక్స్ ను, వంటగదిని, ఖైదీలకు పెట్టే ఆహార పదార్థాలను, భోజనాన్ని అన్నిటిని పరిశీలించారు. అంతేకాక ఖైదీలతో మాట్లాడి సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు.అనంతరం జైలు బయట మీడియా ప్రతినిధులతో ఆయన మాట్లాడుతూ నల్గొండ జిల్లా జైలులో సుమారు 177 మంది ఖైదీలు ఉన్నారని, అందులో 21 మంది మహిళా ఖైదీలు ఉన్నట్లు తెలిపారు. జైలులో సౌకర్యాలన్నీ పరిశీలించడం జరిగిందని, అన్ని బ్యారక్స్ ను పరిశీలించానని, అధికారుల ప్రవర్తన, సౌకర్యాలు, తదితర వివరాలగురించి ఖైదీలతో మాట్లాడి తెలుసుకోవడం జరిగిందని, జిల్లా జైలు పరిశుభ్రంగా ఉండటమే కాకుండా, నిబంధనల ప్రకారం ఖైదీలకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారని,ముఖ్యంగా ఖైదీలకు భోజనం ,ఇతర సౌకర్యాలు బాగున్నాయని ,వంటగది బాగుందని , జైలులోఎలాంటి ఇబ్బందులు లేవని చెప్పారు. ఖైదీల నుండి ఎలాంటి ఫిర్యాదులు లేవని తెలిపారు.ఖైదీలలో కొంతమంది నైపుణ్యం కలిగిన వారు ఉన్నారని తెలిపారు. నియమ ,నిబంధనల ప్రకారం జిల్లా జైలును బాగా నిర్వహిస్తుండడం పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. మానవ హక్కుల కమిషన్ చైర్ పర్సన్ కు జిల్లా జైలు సూపరింటెండెంట్ ప్రమోద్ జైలులో ఖైదీల వివరాలు ,సౌకర్యాలు, ఏర్పాట్లు, తదితర వివరాలను తెలియజేశారు. ఖైదీల సంక్షేమంలో భాగంగా వారి కోసం చేపట్టే కార్యక్రమాలను వివరించారు .జిల్లా జైలర్ బాలకృష్ణ ఉన్నారు.అంతకుముందు ఆర్ అండ్ బి అతిథి గృహం వద్ద రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్ పర్సన్ కు నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, అడిషనల్ ఎస్పీ రమేష్, డిఎస్పి శివరామిరెడ్డి, తహసిల్దార్ శ్రీనివాస్, తదితరులు పూల మొక్కలు అందజేసి ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆయన జిల్లాలో ధాన్యం కొనుగోలు, ప్రభుత్వ ఆసుపత్రులద్వారా అందిస్తున్న సేవలు, సంక్షేమ హాస్టల్ల ద్వారా అందిస్తున్న సేవలు, ఇతర కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు.అడిషనల్ ఎస్పీ రమేష్ ,ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి ,డి.ఎస్.పి శివరాంరెడ్డి, నల్గొండ తహసిల్దార్ శ్రీనివాస్, తదితరులు వీరి వెంట ఉన్నారు.

